Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కవిత్రయభారతం-రాజనీతి

నేతి అనంతరామ శాస్త్రి



CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

amaj Foundation Chen

కవిత్రయ భారతం - రాజనీతి . నీతి (సీతారామ శాస్త్రి)

ain. Gurukul Kangri C

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

गुरुकुल कांगड़ी विश्वविद्यालय, हरिद्वार
कृपया पुस्तक के ऊपर कोई निशान आदि
न लगायें।

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

D 6873

पुस्तकालय

गुरुकुल काँगड़ी विश्वविद्यालय, हरिद्वार

वर्ग संख्या........................आगत संख्या...............

पुस्तक-वितरण की तिथि नीचे अंकित है। इस तिथि सहित २० वें दिन तक यह पुस्तक पुस्तकालय में वापिस आ जानी चाहिए। अन्यथा १० पैसे के हिसाब से विलम्ब-दण्ड लगेगा।

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కవిత్రయభారతం - రాజనీతి

6873

"Forwarded Free of Cost, and with the Compliments of The Department of Education, Government of India New Delhi."

DONATION

पुस्तकालय
पुस्तकालय
गुरुकुल कांगड़ी विश्वविद्यालय

తెలుగు విశ్వవిద్యాలయం వారు నిర్వహించిన పోటీ
(1985-86)లో ఉత్తమ గ్రంథరచన
బహుమతి పొందిన గ్రంథం

★

డా॥ నేతి అనంతరామశాస్త్రి
రీడర్ - తెలుగుశాఖ,
నాగార్జున విశ్వవిద్యాలయం, నాగార్జుననగర్.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"KAVITRAYA BHARATAMU-RAJANEETI"
(Selected for Best Book award by Telugu University for the year 1985-86)
by

Dr. Neti Anantha Rama Sastry
Reader, Dept of Telugu,
Nagarjuna University, Nagarjuna Nagar-522 510.

ప్రథమ ముద్రణము :
ఆషాఢ పూర్ణిమ, 1988

సర్వహక్కులు రచయితవి.

ప్రతులు : 1000

వెల : రూ. 50/-

ప్రతులకు :
అరుణా పబ్లికేషన్స్,
బి 1-82, పట్టాభిపురం,
గుంటూరు-522 006.

ముఖపత్ర చిత్రణ :
బాలి

ముద్రణము :
శ్రీ సత్యనారాయణ ప్రింటర్స్ & బైండర్స్,
లాలాపేట, గుంటూరు-3.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అంకితం

గురుఃబ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవేనమః

గురువర్యులు, తెలుగు విశ్వవిద్యాలయ కులపతులు ఆచార్య తూమాటి దోణప్పగారికి ఈ గ్రంథం భక్తి పురస్సరంగా కృతజ్ఞతా సూచకంగా అంకితం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"Forwarded Free of Cost, and with the Complements of The Department of Education, Government of India New Delhi."

THIS BOOK IS PUBLISHED
WITH THE FINANCIAL ASSISTANCE OF
TIRUMALA TIRUPATI DEVASTHANAMS
UNDER THEIR SCHEME
"AID TO PUBLISH RELEGIOUS BOOKS"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"ధర్మతత్త్వజ్ఞులు ధర్మశాస్త్రంబని
యధ్యాత్మ విదులు వేదాంతమనియు
నీతి విచక్షణుల్ నీతిశాస్త్రంబని
కవివృషభులు మహాకావ్యమనియు
లాక్షణికులు సర్వలక్ష్య సంగ్రహమని
యైతిహాసికు లితి హాసమనియుఁ
బరమ పౌరాణికుల్ బహుపురాణసముచ్చ
యంబని మహిఁగొనియాడుచుండ

వివిధవేదతత్త్వవేది వేదవ్యాసుఁ
డాదిముని పరాశరాత్మజుండు
విష్ణు సన్నిభుండు విశ్వజనీనమై
పరఁగు చుండఁ జేసె భారతంబు"

[1.1.32]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'ధర్మో రక్షతి రక్షితః'

ఏ దేశంలో అయినా, ఏ కాలంలో అయినా, రాజకీయ వ్యవస్థ వర్తమాన సమాజానికి ప్రతిబింబం. సంప్రదాయబద్ధమైన భారతీయ రాజకీయ వ్యవస్థకు ఈ సూత్రం మరింత ఎక్కువగా వర్తిస్తుంది. ప్రాచీన భారతీయ వైజ్ఞానిక సంపదలో రాజకీయ సామాజిక తత్త్వవిచార అధ్యయనానికి ఎంతో కీలకమైన స్థానం ఉంది. మానవసమాజం సర్వతోముఖంగా వికసించడానికి ఏవిధమైన వాతావరణం నెలకొనాలో నిర్ణయించటంలో రాజకీయ, సామాజిక తత్త్వవిచారం అత్యంత విశిష్ట ప్రాధాన్యం వహిస్తున్నది.

మహాభారతం భారతదేశజాతీయేతిహాసం. వ్యాసుడు భారతాన్ని ఇతిహాసంగా తీర్చిదిద్దగా కవిత్రయంవారు కాంతాసమ్మితమైన కావ్యంగా రూపొందించారు. వైదికమార్గ వర్తనానికనుగుణమైన విషయాలేకాక సంప్రదాయ, సాంఘిక, నైతిక, రాజకీయాది అంశాలు మహాభారతంలో విపులంగా ప్రస్తావించబడ్డాయి. మహాభారతం కావ్యంగా కన్నా ఒకజాతి జీవన విధానంగా రూపం సంతరించుకొని జాతిజీవన స్రవంతిలో ఒక విడదీయలేని భాగంగా పెనవేసుకుపోయింది.

భారతంలో అధికభాగం రాజనీతికి ప్రాధాన్యం వహిస్తున్నది. అందువల్ల కవిత్రయభారతంలో రాజనీతి ఏవిధంగా ప్రతిబింబించిందో సమగ్రంగా వివరించడమే ఈ గ్రంథ ప్రధానోద్దేశ్యం.

భారతీయ రాజనీతి శాస్త్రానికి ధర్మమనేది పట్టుకొమ్మ. "ధర్మోధారయతే ప్రజాః"-ధర్మం ప్రజలను ధరించేది. ప్రజలకు ధర్మం ఒక స్థితిని, గతిని కల్పిస్తుంది. ధర్మం సార్వత్రికమైంది. అది ఒక జాతికిగానీ, ఒక దేశానికిగానీ, ఒక సమాజానికి గానీ పరిమితంకాదు. అదిసమస్త మానవజాతి కళ్యాణానికి దోహదం చేస్తుంది. వారిని ప్రమాదం నుండి కాపాడి రక్షించేది ధర్మం అని భారతం నిర్వచించింది.[1]

1. శాంతి 3.42;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సత్యంచేత, వివేకంచేత, సత్ప్రవర్తనచేత, కార్యాకారణముల సమన్వయంచేత ధర్మం రక్షింపబడుతుందని భారతం వివరిస్తున్నది.[2] భారతం వ్యక్తి శ్రేయస్సుకన్నా సమాజశ్రేయస్సుకోసం, అవసరమైతే వ్యక్తిని అధర్మమార్గంలో రూపుమాపటం ధర్మమే అని భారతం ప్రతిపాదించింది.

"ధర్మమతం" కృతయుగంలో ఉండేదనీ-ఆ వ్యవస్థలో రాజులు లేరని

"విను; తొల్లి కృతయుగంబున
మనుజులయెడ దండనీతిమంతుండై రా
జన నొకఁడు గలిగి యరయుట
మనుజేశ్వర! లేదు ధర్మమతమండ్రు తగన్"[3]

అని చెప్తూ, ఆనాటి ప్రజలు పరస్పర రక్షకులుగా ఉండేవారని చెప్పబడింది. కానీ

"క్రమమునఁ గామము రాగము
దమ మనముల నొదవఁగా మదం బెక్కిన వి
భ్రమ మొందుచు విచ్చలవిడి
విమార్గ చరితములఁ వేదవిధ్వంసకులై"[4]

ఇట్లు ఆ ధర్మం భ్రష్టమైనట్లుగా భారతం తెల్పుతుంది. ఈ విధంగా ఏర్పడ్డ అవ్యవస్థను తొలగించి పునఃధర్మమతవ్యవస్థను ఏర్పరచటానికి రాజనీతి ఏర్పడింది'

"....రాజధర్మానుశాసకులు రాజత్వ మూలకారణంబు ప్రజాసంరక్షయయనిరి; కావున నెత్తెఱంగుననైనను లోకరక్షణంబు రాజున కవశ్యకర్తవ్యంబు"[5]

"ధనదారాదికముల నె
వ్వనికివి రక్షించి కొనఁగవశమే రక్షా
మనుడగు పతికల్గిన గా
కనఁదే శుక్రుండు సుమతులభినందింపన్"[6]

అని అంటుంది భారతం. అందుకు ఈ రక్షాధర్మాన్ని నిర్వర్తించే రాజుకు నిర్దేశక సూత్రాలవసరం. ఈ సూత్రాలన్నీ రాజనీతిశాస్త్రం అయింది.

---

2. శాంతి 3-43-45; 3. శాంతి 2.199; 4. శాంతి 2.201; 5. శాంతి 2.19?; 6. శాంతి 2.191;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాజ్యవ్యవస్థను అధ్యయనం చేసేది రాజనీతిశాస్త్రం. ఈ శాస్త్రంలో రాజ్యావతరణ, రాజ్యలక్షణాలు, రాజ్యాధికారం, పౌరుల సమత్వస్వాతంత్ర్యాలకు రాజ్యాధికారంతో గల సంబంధం, రాజ్యపాలనా విధానం, రాజ్యంయొక్క కర్తవ్యాలు మొదలైన విషయాలను గూర్చిన నిగూఢమైన వివరణ ఉంటుంది.

ప్రాచీనకాలంలో భారతదేశ పరిపాలనా విధానం పరిపూర్ణ అవగాహనకు కౌటిల్యుని అర్థశాస్త్రమే ముఖ్యాధారం. ఈ గ్రంథంలో కేవలం ఆర్థిక విషయాలేకాక, దేశపరిపాలనావిధానమంతా సవివరంగా వర్ణింపబడింది. రాజనీతిపై మన దేశంలో వెలువడ్డ గ్రంథాలన్నింటిలో అగ్రస్థానం వహించింది కౌటిల్యుని అర్థశాస్త్రం. కౌటిల్యుని తర్వాత రాజనీతిపై వచ్చిన గ్రంథాల్లో కామందకుని నీతిసారం, సోమదేవుని నీతి వాక్యామృతం, వైశంపాయనుని నీతిప్రకాశిక, శుక్రనీతి ప్రసిద్ధి వహించాయి. ఇవికాక మహాభారతంలోని శాంతిపర్వంలో రాజనీతిని గురించిన వివరణ ఉంది.

రాజులకు నీతిని బోధించడం ఎందువల్లనంటే మానవసమాజాన్ని అరాజకం-అవ్యవస్థలపాలు చేయకుండా ఉండటానికే. తద్వారా తిరిగి మానవ సమాజం వసుధైక కుటుంబకంగా మనుగడ సాగించడానికే. ఈ విషయాన్ని తెల్పుతూ భారతం

"భూరమణుఁడు గాలమునకుఁ
గారణ; మె ట్లన్న ధర్మగతి పూర్ణత నొ
ప్పారంగ దండనీతి స
మారంభము నడపు గృతయుగాగతినధిపా"[7]

అని అంటుంది.

కృతయుగపద్ధతి - ధర్మమతం - సిద్ధాంతం - ఈ సిద్ధాంతానికి తెలుగుకావ్యాలు అనుషంగికంగా రాజనీతిని ప్రబోధించాయి. నీతిని నిర్లక్ష్యపరచి భ్రష్టత పొంద వద్దని రాజులకు సూచన చేసింది. అందుకోసమే "ధర్మమతం" సిద్ధాంతంగా చెప్పే కావ్యాలు రాజుల్ని హెచ్చరించాయి. దండన జాగ్రత్తగా చెయ్యాలి. వ్యసనుడు కావద్దు. ఆత్మజయాన్ని పొందాలి. దండయాత్రలకన్నా ఇది ముఖ్యం. ప్రజల్ని కష్టాలపాలు చేయవద్దు. రాజులకు తపస్సులు, యజ్ఞాలకన్నా కూడా

7. శాంతి 2.2.88;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"దయఁ బ్రజ రక్షించుటకు నె
నయ తపములు నధ్వరములు నరవర! దానన్
జయమును లక్ష్మియునుం గీ
ర్తియు సుగతియుఁ గలుగు వసుమతీనాథునకున్"8

అని భారతం ప్రబోధిస్తున్నది. కాబట్టి రాజు భ్రష్టాచారుడు, వ్యసని, క్రూరుడు, అన్యాయపరుడు, స్వార్థపరుడు, కాకుండా "ధర్మమతం" సిద్ధాంతాన్ని ప్రాచీన తెలుగు కావ్యాలు ప్రబోధించాయి.

30-7-88

నేతి అనంతరామశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కృతజ్ఞతా కుసుమాంజలి

"కవిత్రయభారతం-రాజనీతి" - అనే అంశంమీద పోటీగా గ్రంథాన్నిరాస్తే, దీన్ని సర్వశ్రేష్ఠంగా నిర్ణయించింది న్యాయ నిర్ణేతలు. బహుమతి నందించింది తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాదువారు -

ఈ కృతిని అంకితం స్వీకరింప దయతో అంగీకరించిన తెలుగు విశ్వవిద్యాలయ కులపతులు, గురుదేవులు ఆచార్య తూమాటి దొణప్పగారు -

పోటీకోసం గ్రంథం రాస్తున్నానంటే "జయంనీదే" అని అంతులేని ఆప్యాయితతో వెన్నుతట్టి, రాజనీతి శాస్త్రానికి సంబంధించిన ఆంగ్లగ్రంథాల్ని తెలుగులో నాకవగాహన కలిగించిన ఆంగ్లోపన్యాసకులు, ప్రియమిత్రులు శ్రీ ధారా రాధాకృష్ణమూర్తిగారు -

ఈ గ్రంథాన్ని తీర్చిదిద్దటంలో ఎప్పటికప్పుడు సలహాలిస్తూ ముందుకు నడిపించిన సహవ్రతులు డా॥ ఎం. బాపూజీ, (రీడర్, రాజకీయ శాస్త్రవిభాగం) డా॥ బేతవోలు రామబ్రహ్మం (రీడర్, తెలుగుశాఖ)గార్లకు -

విషయసేకరణ సందర్భంలో సహకరించిన ఆంధ్ర, శ్రీ వేంకటేశ్వర, ఉస్మానియా, నాగార్జున విశ్వవిద్యాలయ గ్రంథాలయాధికారులకు -

ముద్రణకు ఆర్థిక సాహాయ్యం గావించిన తిరుమల తిరుపతి దేవస్థానం కార్యనిర్వహణాధికారులు; శ్రీ కె. సుబ్బారావు (సంపాదకులు)గార్లకు -

ముఖ చిత్రానికి ఔచిత్యసుందరంగా రూపకల్పన చేసిన కళాకారులు శ్రీ బాలిగారు -

ముచ్చటగా ముద్రించిన శ్రీ సత్యనారాయణ ప్రింటర్స్ అండ్ బైండర్స్ అధినేతలకు -

ముద్రణలో అన్నివిధాలా సహకరించి ప్రూఫులు దిద్దడంలో నాతోపాటు శ్రమించిన పరిశోధక విద్యార్థి మిత్రులు శ్రీ ఐ. మాధవరావుకు -

అందరికీ కృతజ్ఞతాభివందనములు.

గుంటూరు
30-7-88

— నేతి అనంతరామశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విషయానుక్రమణిక

(i)	అంకితం	
(ii)	"ధర్మోరక్షతి రక్షితః"	v
(iii)	కృతజ్ఞతా కుసుమాంజలి	ix
(iv)	విషయానుక్రమణిక	x
౦	కవిత్రయభారతం-రాజకీయనేపథ్యం	1
0.0.0	భారతాంధ్రీకరణం	1
0.1.0	నన్నయ	1
0.1.1	నన్నయనాటికాలం-రాజకీయ పరిస్థితి	2
0.1.2	నన్నయ-రాజ్యతంత్రవిజ్ఞానం	3
0.2.0	తిక్కన-మత, రాజకీయ పరిస్థితులు	6
0.2.1	తిక్కన రాజనీతిజ్ఞత	7
0.3.0	ఎఱ్ఱన	12
0.3.1	ఎఱ్ఱన-అరణ్యపర్వ విశేషాలు	12
1.	రాజ్యం-సప్తాంగాలు	15
	(ఏ) రాజ్యావిర్భావం	15
1.0.0	రాజ్యం	15
1.1.0	రెండు సిద్ధాంతాలు	15
1.1.1	దైవదత్తాధికార సిద్ధాంతం	16
1.1.2	దైవదత్తాధికారసిద్ధాంతం-విశ్లేషణ	21
1.2.0	ఒడంబడిక సిద్ధాంతం	21
1.2.1	ఒడంబడికసిద్ధాంతం-అంశాలు	22
1.3.0	రాజ్యావిర్భావ స్థితి	30
	(బి) రాజ్యం-స్వభావం	30
1.4.0	సప్తాంగాలు	30
1.4.1	సప్తాంగాలు నిర్వచనాలు	31
1.4.2	రాజు	33

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1.4.3	అమాత్యులు	35
1.4.4	రాష్ట్రం	38
1.4.5	కోశం	40
1.4.6	సైన్యం	42
1.4.7	మిత్రుడు	45
1.4.8	దుర్గము (లేక) పురము	48
1.4.9	రాజ్యానికి వివిధాంగాలకున్న సంబంధం	52
1.4.10	రాజ్యం దండనీతి	53
1.5.0	రాజ్యంయొక్క విధులు-ధ్యేయం	54
1.5.1	రాజ్యంయొక్క విధులు	55
1.5.2	రాజ్యంయొక్క ధ్యేయం	56
2.	రాజు-రాజధర్మాలు-స్వరూప స్వభావాలు	58
2.0.0	రాజు	58
2.1.0	రాజు పుట్టుక	58
2.1.1	రాజుకుండాల్సిన అర్హతలు	59
2.1.2	రాజు-నిర్వచనం	59
2.1.3	రాచరికం	60
2.1.4	రాజు-ఎంపిక	61
2.1.5	రాజుల అధికారాలు-అవధులు	64
2.1.6	రాజు-అధికారలక్షణ సమన్వయం	67
2.1.7	రాజులు-విద్యలు	68
2.1.8	రాజులు-పట్టాభిషేకాలు	69
	యుధిష్ఠిర పట్టాభిషేకం	70
2.1.9	రాజుకుండాల్సిన విశిష్ట లక్షణాలు	71
2.1.10	రాజులు-వ్యసనాలు	72
2.1.11	రాజులు-అధికారాలు-విధులు	73

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2.2.0 దండనీతి-పర్యాయపదాలు 78

2.2.1 రాజధర్మం-భారతం 78

2.2.2 దండనీతి-స్వరూప స్వభావాలు 79

2.2.3 ధర్మం-నిర్వచనం-స్వరూపం 79

2.2.4 భారతం-ధర్మం 81

2.2.5 రాజు-ధర్మం 82

2.2.6 అర్థం-స్వభావం 84

2.2.7 రాజ్యం-అర్థం 84

2.2.8 కామం-స్వభావం 85

2.2.9 ధర్మార్థకామతారతమ్యం 85

2.2.10 రాజు ధర్మార్థకామాల్ని ఎలా సేవించాలి 86

2.3.0 దండము-స్వరూపం 86

2.3.1 దండము-శక్తి 88

2.3.2 దండనీతి-స్వరూపం 89

2.3.3 దండోత్పత్తి 92

2.3.4 దండనీతి-ఆంధ్రమహాభారతం 92

2.4.0 రాజధర్మం 95

2.4.1 మనువు రాజధర్మం 97

2.4.2 రాజు-రాజధర్మం 98

2.4.3 రాజ్యాంగ వ్యవస్థ-మంత్రరక్షణం 102

2.4.4 రాజధర్మాలు-తిర్యగ్జాదులకు సంబంధించిన ఉపాఖ్యానాలు 103

2.4.5 రాజధర్మ పరిజ్ఞానం 105

రాజధర్మం-విజ్ఞత 105

3. రాజ్యపాలనా యంత్రాంగం 108

3.0.0 రాజ్యపాలనా యంత్రాంగంలోని అంశాలు 108

3.1.0 రాజసభల నిర్మాణం-వాని విధులు 108

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3.1.1 పౌరసమస్యలకు సంబంధించిన సమావేశాలు జరిపే సమితులు 109
3.1.2 రాజుచే ఏర్పాటు చేయబడ్డ రాజసభలు 112
3.1.3 రాజుకు సంబంధించిన చిన్న సలహాసంఘం 115
3.2.0 మంత్రిపరిషత్తు యొక్క నిర్మాణం-విధానాలు 117
3.2.1 మంత్రుల పరిమితి 117
3.2.2 మంత్రుల విధులు 118
3.2.3 రాజబంధువులే మంత్రులు 118
3.2.4 అనర్హులైన మంత్రులను నియమించరాదు 120
3.2.5 మంత్రి-గోపనశక్తి 121
3.2.6 మంత్రుల నియామకంలో తీసికోవాల్సిన జాగ్రత్తలు 122
3.3.0 గూఢచారుల పాత్ర 123
3.3.1 గూఢచారుల నియామకం-వారి కర్తవ్యం 124
3.3.2 ఆంధ్రమహాభారతం-గూఢచారుల పాత్ర 125
3.4.0 చతుర్విధోపాయాలు 127
3.4.1 ఉపాయాల విభజన-వాని లక్ష్యాలు 128
3.4.2 సామము-లక్ష్యాలు 130
3.4.3 దానము-లక్ష్యాలు 132
3.4.4 భేదము-లక్ష్యాలు 133
3.4.5 దండము-లక్ష్యాలు 135
3.4.6 మాయ-లక్ష్యాలు 136
3.4.7 ఉపేక్షానైపుణ్యం-లక్ష్యాలు 137
3.4.8 ఇంద్రజాలం 138
4. పరిపాలనా వ్యవస్థ-ఆచరణ 140
4.0.0 పరిపాలనా నిర్వహణ-నియమాలు 140
4.1.0 అధికారుల గుణగణాలు 141
4.1.1 సేవాధర్మాలు 141

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4.1.2	భృత్యుల నియామకం-రాజుల కర్తవ్యం	145
4.1.3	గణజనులను పాలించువిధానం	148
4.1.4	రాజపురోహితుడు	149
4.1.5	పురోహితుని లక్షణాలు	150
4.1.6	పురోహితుడు పూజింపదగినవాడు	151
4.1.7	భారతం-ధౌమ్యపురోహిత పాత్ర	153
4.1.8	పురోహితుడు-రాజకీయ ప్రాముఖ్యం	154
4.1.9	తపస్వి బ్రాహ్మణులు	156
4.1.10	దైవజ్ఞులు-వైద్యులు-వృద్ధుల లక్షణాలు-వారిపట్ల రాజు ప్రవర్తన	156
4.1.11	బ్రాహ్మణ క్షత్రియుల సంబంధాలు	157
4.1.12	యాగపర్యవేక్షణా విధానం	159
4.2.0	విత్తపాలనా వ్యవస్థ	162
4.2.1	రాబడి-పన్నులు	163
4.2.2	రాజ్యంలో రాబడివచ్చే వనరులు	168
4.2.3	విత్తపరిపాలనకు సంబంధించిన సూత్రాలు	170
4.3.0	న్యాయపాలనా వ్యవస్థ	171
4.3.1	రాజు-న్యాయపాలన	171
4.3.2	న్యాయాధికారుల అర్హతలు	172
4.3.3	చట్టం-ఆవిర్భావం	173
4.3.4	న్యాయపరిపాలనా సూత్రాలు	174
4.3.5	శిక్షలు-పరిణామం	175
4.3.6	మరణదండన	176
4.3.7	శిక్షలు-విభజన	177
5.	యుద్ధతంత్రం	180
5.0.0	(ఏ) యుద్ధతత్వం	180

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

5.1.0	భారతం-యుద్ధతంత్ర విజ్ఞానం	181
5.1.1	యుద్ధంవల్ల దుష్ఫలితాలు	183
5.1.2	క్షత్రియులు-యుద్ధం	184
5.1.3	భారతీయ యుద్ధతంత్రం	187
5.2.0	(బి) యుద్ధసాధనాలు	187
5.2.1	సైనిక వ్యవస్థ-క్రమశిక్షణ	187
5.2.2	చతురంగబలాలు	189
5.2.3	సైన్య వివరణ	193
5.2.4	యోధుల లక్షణాలు	194
5.2.5	సేనాధిపతుల వివరాలు	196
5.2.6	ఆయుధాలు-కవచాలు	200
5.2.7	అస్త్రాలు-ప్రయోగం	207
5.2.8	జండాల ప్రాముఖ్యం	211
5.2.9	సమర సంగీతం-జయధ్వానాలు	214
5.2.10	సేనల పురోగమనం-శిబిరాలు	215
5.3.0	(సి) వ్యూహరచనావిధానం-సమరకళ	219
5.3.1	వ్యూహ నిర్వచనం	220
5.3.2	యుద్ధయుక్తి	220
5.3.3	వ్యూహ విభజన	222
5.3.4	ఉత్తర గోగ్రహణం-దుర్భేద్యమైన వ్యూహం	223
5.3.5	కురుక్షేత్ర సంగ్రామం-వ్యూహాలు	224
5.3.6	యుద్ధరంగాలు-నియమాలు	238
5.3.7	భారతం-యుద్ధ పద్ధతులు	239
5.4.0	యుద్ధనీతి	244
5.4.1	ఉపసంహారం	247

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

6. అంతర్‌రాజ్య సంబంధాలు 248

6.0.0 అంతర్‌రాజ్య సంబంధాలు-దౌత్యనీతి 248
6.1.0 అంతర్‌రాజ్య సంబంధాల సిద్ధాంతాలు-ఆచరణ 248
6.1.1 రాజునకు మిత్రుని ఆవశ్యకత 249
6.1.2 పాండవుల పక్షాన చేరిన రాజులు-వివరాలు 254
6.1.3 కౌరవుల పక్షాన చేరిన రాజులు-వివరాలు 254
6.1.4 మండలం సిద్ధాంతం-లక్ష్యాలు 253
6.1.5 షాడ్గుణ్యం-రాజ్యరక్షణ 253
6.1.6 అంతర్‌రాజ్యాల సంబంధాల నిర్దేశక సూత్రాలు 255
6.2.0 దౌత్యనీతి 259
6.2.1 దూత లక్షణాలు 260
6.2.2 ఆంధ్రమహాభారతం-దౌత్యపద్ధతి 262
6.3.0 సామ్రాజ్యవాదం 270
6.3.1 రాజ్యకాంక్ష-రాజు ప్రవర్తించాల్సిన పద్ధతులు 271
6.3.2 ఓడించిన శత్రువుపట్ల రాజెలా ప్రవర్తించాలి 272
6.3.3 రాజుల బిరుదులు-వైశిష్ట్యం 273
6.3.4 రాజులు-చక్రవర్తిత్వకాంక్ష 274
6.4.0 రాజసూయ-అశ్వమేధ-వాజపేయ యాగాల వైశిష్ట్యం 277
6.4.1 రాజసూయము-నిర్వహణ 277
6.4.2 అశ్వమేధయాగము-నిర్వహణ 278
6.4.3 వైష్ణవ యాగం 280

ఉపయుక్త గ్రంథాలు
(ఏ) సంస్కృతము 282
(బి) ఆంధ్రము 283
(సి) ఆంగ్లము 285
గమనిక 287

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

౧. కవిత్రయ భారతం - రాజకీయ నేపథ్యం

౧.౧.౧. భారతాంధ్రీకరణం :

సంస్కృతంలో కృష్ణద్వైపాయన వ్యాసుడు రచించిన మహాభారతాన్ని నన్నయ్యభట్టు, తిక్కనసోమయాజి, ఎఱ్ఱాప్రెగ్గడ అనే ముగ్గురు మహాకవులు ఆంధ్రీకరించారు. వారిలో క్రీ.శ. 11వ శతాబ్ది మధ్యభాగంలో నన్నయ ఆది సభాపర్వాలను, అరణ్యపర్వం మూడాశ్వాసాలపై నూటనలుబదిరెండు పద్యాలను రచించి దివంగతుడయ్యాడు. తర్వాత క్రీ. శ. 13వ శతాబ్ది నడిమి భాగాన భారతాంధ్రీకరణ మహాకార్యాన్ని చేపట్టి తిక్కనసోమయాజి విరాట పర్వమాదిగా స్వర్గారోహణ పర్వాంతం వరకుగల పదునైదు పర్వాలను రచించాడు. పిమ్మట క్రీ.శ. 14వ శతాబ్దిలో ఎఱ్ఱాప్రెగడ నన్నయ్య రచించగా మిగిలిన అరణ్యపర్వశేషాన్ని పూరించి ఆంధ్ర మహాభారత రచనను పూర్తిచేశాడు. ఈ ముగ్గురు కవులను కవిత్రయం అని పిలుస్తారు. భారతకర్తలు 'తు.చ.' తప్పకుండా ఆంధ్రీకరించక చాలవరకు స్వతంత్ర మార్గాన పోవటంచేత ఆంధ్రమహాభారతం మూలంకన్నా రసవత్తరమైన కావ్యమైంది.

ఆంధ్రభారతరచనకు ప్రేరేపించిన నిగూఢమొకటుంది. పదకొండవశతాబ్దంలో వైదికమతాన్ని పునరుద్ధరించడానికి చేయబడ్డ ప్రయత్నాలకు ఈ గ్రంథమెంతో తోడ్పడిందని చెప్పవచ్చు.

౧. ౨. ౧. నన్నయ :

ఆంధ్రమహాభారతాది పర్వారంభంలో నన్నయ రచించిన అవతారిక తప్ప నన్నయ ఉదంతాన్ని తెలిసికోవడానికి చారిత్ర కాధారాలేమీ లేవు. ఆ అవతారికనుబట్టి మనం అతని చరిత్రను గ్రహింపవలసి ఉంది.

నన్నయ రాజరాజు నాస్థాన విద్వాంసుడని ఆ అవతారికనుబట్టి తెలుస్తున్నది. నన్నయ తాను రాజరాజుకు కులబ్రాహ్మణుడనని చెప్పకొన్నాడు. 'కులవిప్రః పురోహితః' అనువాచస్పత్య నిర్వచనాన్ని బట్టి కులబ్రాహ్మణుడంటే అల్పధనానికి కుక్కర్తివడే నేటి పురోహితునివంటివాడు కాడు. కులబ్రాహ్మణుడనేది ఆనాటి రాజాస్థానాల్లో ఒక ఉద్యోగం వంటిదికావచ్చు. ఆకాలంలో రాజకులంలో విశేషపాండిత్యం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కలవాడ్నీ, సచ్ఛీలుడ్నీ బ్రాహ్మణుడైన వాడ్ని నియమించేవారు. అతడు రాజుకు అనురక్తుడై స్వీయ విద్యాచాతుర్యంచేత అతన్ని వినోదింపచేస్తూ, శాసనాల్ని రచిస్తూ, సంధివిగ్రహాద్యవసరాలయందు రాజనీతిని ప్రదర్శిస్తూ ఉండేవాడు. నన్నయ కూడ రాజరాజు కాలంలో శాసన కావ్యకర్తగా ఉండి నందంపూడి శాసనాన్ని రచించాడు. నన్నయ రాజరాజున కలాంటి కులబ్రాహ్మణుడు, అనురక్తుడు. మత్యమూరాధిపా చార్యుడు. అన్నింటికీ మించి అతడు లోకజ్ఞుడు, అతడిట్టివాడు కాబట్టే భారతాంధ్రీ కరణ కార్యానికి పాత్రుడనిపించుకున్నాడు.

౦. ౧. ౧. నన్నయ నాటికాలం - రాజకీయ పరిస్థితి :

ఆంధ్రమహాభారతం రచించే కాలం నాటి రాజకీయ పరిస్థితులెలాంటివి అనే విషయాన్ని స్థూలంగా వివరిస్తాను.

చాళుక్యులకాలంలో ఆంధ్రదేశానికి వేంగిదేశమని పేరు. రాజరాజనరేంద్రుడు క్రీ. శ. 1022వ సంవత్సరంలో పట్టాభిషిక్తుడై ఎనిమిది సంవత్సరాలకాలం సర్వజనానురంజకంగా పాలించాడు. దురదృష్టవశాత్తు సవతి తమ్ముడైన విజయా దిత్యునివల్ల చుట్టుపట్ల ఉన్న శత్రుకృత విప్లవాలవల్ల రాజరాజు సింహాసన భ్రష్టు డయ్యాడు.

ఆహవమల్ల సోమేశ్వరుడు కర్ణాటక రాజ్యానికి ప్రభువైనాడు. ఆహవమల్లుని ప్రధానులలో ఒకడైన నన్నయకు సహాధ్యాయుడును, మహాపండితుడును, అష్టభాషా విశారదుడును కవిశేఖరుడును అయిన నారాయణ భట్టు మహాభారతాంధ్రీకరణములో నన్నయ్యకు తోడ్పడ్డట్లు భారతావతారికవల్ల తెలుస్తున్నది. రాజరాజ నరేంద్రునకు సోమేశ్వరునకు సంధి ప్రయత్నంలో నారాయణ భట్టుకూడా సహాయంచేసిఉంటాడు.

నన్నయ ఆదిపర్వ చతుర్థాశ్వాసంలో రాజరాజ నరేంద్రుని సత్యాశ్రయ కుల శేఖరుడని, సమస్త భువనాశ్రయ కులశేఖరుడని ప్రశంసించాడు.[1] రాజరాజ నరేంద్రుడు తన జీవిత కాలంలో పాండవులు కౌరవులచే దాయభాగ విషయంలో పీడింపబడ్డట్లు తమ్ముడైన విజయాదిత్యునితో సామ్రాజ్య కాంక్ష ప్రబలిన పశ్చిమ చాళుక్యులతో నిరంతరం పోరాడవలసి వచ్చింది. తత్కారణంగా వేంగిరాజ్యం రణరంగంగా మారింది.

---

1. ఆది. 4.274.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నన్నయ నాటికి తూర్పుచాళుక్యుల యాధిపత్యం సుస్థిరమై, పరరాజులదాడులను, తుపానులనుండి విముక్తిపొంది, రాజరాజనరేంద్రుడు అంతఃకలహాలుకాని పెరవారి భయంగాని లేక నలభై సంవత్సరాలు శాంతియుతంగా రాజ్యం చేశాడు.

ఆ విధంగా చాళుక్యుల అధికారం వ్రేళ్ళూని దేశం ప్రశాంతంగా ఉన్న రోజుల్లో నన్నయ భారతాంధ్రీకరణకు పూనుకున్నాడు. భారతాన్ని బహుభాషల బహువిధముల బహుజనములవల్ల వింటూ తృప్తిపొందలేక పోయాడు. కాబట్టే రాజరాజేంద్రుడు 'తెనుఁగున రచింపు మధికధీయుక్తి మెయిన్' అన్నాడు.

చాళుక్య యుగంలోని శాసనాల్నిబట్టీ, నన్నయ భారతంలోని అవతారికనుబట్టీ ఆశ్వాసాంతపద్యాల్నిబట్టీ గ్రంథంలో అక్కడక్కడ స్వతంత్రంగా వ్రాసినభాగాల్నిబట్టీ నాటి సాంఘిక రాజకీయ, మతపరిస్థితులను కొంతవరకు తెలిసికోవచ్చు.

౧. ౧. ౨. నన్నయ - రాజ్యతంత్ర విజ్ఞానం :

రాజ్యతంత్ర విజ్ఞానం ప్రకటించే స్థలాల్లో నన్నయ అసాధారణ ప్రజ్ఞ ప్రదర్శించాడు.

మయసభోపవిష్టుడైన ధర్మరాజును చూచి నారదుడడిగిన ప్రశ్నల్లో అద్వితీయ రాజకీయ ప్రతిభ గోచరిస్తున్నది. అందును సంస్కృత మూలంలో సంగ్రహంగా అంటివిడిచిన ముఖ్యాంశాలను తెలుగు ప్రజల మేలుగోరి నన్నయ ఎంతచక్కగా వివరించి వ్రాశాడో పాఠకులకు చెప్పటం అత్యావశ్యకం. ఉదాహరణకు :

1. 'బలాబలేన సమ్యక్ త్వం చతుర్దశ పరీక్షసే' (2 5.22)

అని మాత్రం సంస్కృతమూలంలో ఉంది. రాజదోషాలు పదునాల్గు ఏవేవో చెప్పక ఆ దోషాలసంఖ్య పదునాల్గనిమాత్రం మూలంలో చెప్పబడింది.

రాజరాజనరేంద్రుడు :

'జననుత కృష్ణద్వైపాయన
ముని వృషభాభి హిత మహాభారత బ
ద్ధ నిరూపితార్థ మేర్పడఁ
దెనుఁగున రచియింపు మధిక ధీయుక్తి మెయిన్'[2]

2. ఆది. 1.16.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అని నన్నయను కోరి ఉన్నాడు. కాబట్టి నన్నయ ఇక్కడ పదునాలుగు సంఖ్యను ఉగ్గడించి ఊరకుండక ఆదోషాల నిట్లా వివరించి తెలిపాడు. 'నాస్తికం నృతంబు ప్రమాదం బాలస్యం బనర్థజ్ఞులతోడి చింతనంబు క్రోధంబు దీర్ఘచింత దీర్ఘ సూత్రత యెఱుకగలవారి నెఱుంగమి యర్థంబులయందనర్థకచింత నిశ్చితకార్యంబుల సేయమి మంత్రంబుల రక్షింపమి శుభంబుల బ్రయోగింపమి విషయంబుల దగులు యనం బరగిన పదునాలుగు రాజదోషంబుల బరిహరింతె' 3

2. ఆంధ్రమహాభారతంకాలంనాటికి ప్రజాభిప్రాయ ప్రాముఖ్యం కొంతవరకు కోల్పోయి రాజుల ఆధిక్యం సుస్థాపితమయింది. సంస్కృత భారతంలో రాజుల వంశనామాలుకాని వారిపేర్లుగాని తరచుగా పేర్కొనబడవు. తరచుగా ప్రజలనామముల వినబడుతుంటాయి. కురువులు, పాంచాలురు, మాగధులు, యదువృష్ణి, భోజులు, వంగకళింగ కాశ్మీర కాంభోజ గాడాంధ్రులు -ఈ ప్రకారం రాజులు తాము పరిపాలించు ప్రజల నామాలచే తెలియబడుతుండేవారు.

రాజరాజ నరేంద్రుడు ఉత్తమ చాళుక్యుడు. విమలాదిత్య తనూజుడు. రాజ మహేంద్రుడు అని నన్నయ సంబోధిస్తాడే కాని ఆంధ్రుల పేరుతో పిలవడు.

3. మూలంలో పౌరుల కివ్వబడ్డ ప్రాముఖ్యాన్ని నన్నయ ఇవ్వకపోవడం చూస్తే ఆతనికాలంలో ప్రజాభిప్రాయాని కెంత విలువ ఉండేదో తెలుస్తున్నది. ఉదాహరణకు :

పాండురాజు మునిశాపంవల్ల అరణ్యంలో ఉండాలని నిశ్చయించుకొని తన నిశ్చయాన్ని ధృతరాష్ట్రాదులకు వార్తను పంపుతూ —

"కౌసల్యా విదురః క్షత్తారాజాచ సహబంధుభిః
పౌరవృద్ధాశ్చయే తత్ర విలసంత్యస్మదాశ్రయాః" అని మూలంలో

ఉంటే నన్నయ 'హస్తినాపురంబునకుం జని నా తపోవృత్తి నునికి రాజునకు,సత్యవతీ దేవికి, భీష్మనకు, విదురునకు వృద్ధ పురోహిత బ్రాహ్మణులకుం జెప్పి' అని రచించాడు. పౌరవృద్ధులకును భృత్యులకును రాజు కబురు పెట్టుట రాజ గౌరవానికి విరుద్ధమని భావించి నన్నయ వారిని విడిచిపెట్టాడు.

4. ధర్మరాజును యువరాజుగా చేయాలని ధృతరాష్ట్రుడు ప్రజలయొక్క కోర్కెలనుకూడా మనసులో ఉంచుకున్నాడు. ధర్మరాజు సద్గుణాల్నిబట్టి అతన్ని యువరాజుగా చేసినట్లు మూలంలో ఉంటే

3. సభా. 1.56

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'ధృతి స్థైర్యసహిష్ణుత్వాదు నృశంస్యాత్తథార్జనాత్
భృత్యానామనుకరపార్థం'—

నన్నయ 'ధృతరాష్ట్రుడు యుధిష్ఠిరు రాజ్యభార దురంధరునిగా నెఱింగి భీష్మ విదురులతో నాలోచించి యౌవరాజ్యాభిషిక్తుని జేసిన'.

నన్నయ కాలంలో యువరాజును చేయటానికి ప్రజాభిప్రాయమక్కరలేదు. రాజకుమారుడైనంతమాత్రంచేత యువరాజగుట సహజమని అతని అభిప్రాయం కావచ్చు.

5. రాజులను ప్రతిష్ఠించి తీసివేసే శక్తి పౌరులకున్నది కాబట్టే ఆ కాలపు ప్రజలు రాజులను తీవ్రంగా విమర్శించేవారు. ఏకచక్రపురవాసియైన పేదబ్రాహ్మణుడు బకాసురునికి ఆహారంగా పంపటానికి తనవంతు వచ్చినపుడు శోకిస్తూ రాజు నిట్లా నిందించాడు.

'వేత్రకీయే గృహే రాజానాయం నయమిహాసితం
ఉపాయం తం న కురుతే యత్నాదపి నమంద్రధీః
అనామయం జనస్యాస్యయే నస్యాదద్యశాశ్వతమ్
ఏతదర్హావయం నూనం వసామోదుర్బలస్యయే'

కాబట్టి, 'రాజానం ప్రథమం విందేత్' అని అంటున్నాడు. రాజు తన ఇంట్లో కూర్చుని ఇవిచూడడు. ఆ మందబుద్ధి ఉపాయాంతరాన్నైనా ఆలోచింపడు ఈ జనపదం ఈవిధంగా విజనమైపోతుంది. దుర్బలుడైనరాజుకింద మేమిట్లా అనుభవించటం సహజమే. కాబట్టి మొదట రాజును ఎన్నుకోవాలి' అని మూలంలో ఉంచే ఆంధ్రీకరణంలో 'ఈనాటి రాజును దలప దసురనోర్వ బలిమి లేమి?, అని ఉంది

రాజు ఉపేక్షపరుడైనా ప్రజలకు అతణ్ణి విమర్శించే అధికారం లేదని తలంచే నన్నయ ఇంత సంక్షిప్తంగా ఈ అంశాన్ని ముగించాడు.

6. పౌరులు తమ అధికారాన్ని గుర్తించి సభల్లోను, చతుష్పథాలయందు తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చేవారు రాజును చెయ్యటానికి, వారిని సింహాసన భ్రష్టులను చేయటానికి వారికి అధికారం ఉన్నట్లు మూలభారతం వల్ల తెలుస్తున్నది. కాని నన్నయకాలంనాటి ప్రజలు రాజులను సింహాసన మెక్కించటం పదభ్రష్టులను చేయటం తమ హక్కని ఎరుగరు. అందువల్లనే మూలంలో ఉన్న విషయాలకు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భిన్నంగాను తన కాలానికనుగుణంగాను ఉన్నవిషయాల్ని నన్నయ భారతంలో చొప్పించి తనకున్న రాజ్యతంత్ర విజ్ఞానాన్ని ప్రదర్శించాడు.

౧.౨.౧. తిక్కన - మత రాజకీయపరిస్థితులు :

నన్నయ తరువాత తిక్కన మరల మహాభారతాంధ్రీకరణాన్ని చేపట్టటానికి సుమారు రెండు శతాబ్దాలకాలం పట్టింది. ఇంత దీర్ఘ వ్యవధానం కలగటానికి దేశంలో అప్పుడేర్పడ్డ రాజకీయ మత సాంఘిక పరిస్థితులే కారణం. అప్పుడాంధ్ర దేశంలో వీరశైవమత మొకవంక వ్యాప్తిచెందుతుంటే యింకొకవంక విశిష్టాద్వైత మతం వ్యాపింప ఆరంభించింది.

వీరశైవమతం వేదప్రామాణ్యాన్ని వేదోక్తకర్మలను అంగీకరించదు.అందువల్ల తన్మతానుయాయులు వేదధర్మ ప్రచారకమైన భారతాన్ని ఆంధ్రీకరించలేదు. వైష్ణవులు వీరశైవుల్లాగా వేదప్రామాణ్యానికి విరుద్ధాలు కాకపోయినప్పటికీ స్వమత సిద్ధాంత ప్రచారకమైన గ్రంథాల్ని వ్రాశారు.

తిక్కన మొదట మహేశ్వరాంఘ్రికమలధ్యానైకశీలుడే. అతని శివభక్తి వీరశైవ మతానయాయుల శివభక్తివలె విష్ణుదూషణ పరాయణమై ముదురుపాకంలో పడ్డది కాదు. శివకేశవులను ఇంచుమించు సమభావంతో కొలిచేవాడు. కాబట్టే తిక్కన హరిహరనాథ ఆరాధకుడయ్యాడు.

తిక్కన చిన్నతనంలోనే తల్లిదండ్రులు దివంగతులవటంతో నెల్లూరులో మంత్రిపదవిలో ఉన్న పెదతండ్రి సిద్ధనామాత్యుని దగ్గర విద్యాబుద్ధులు నేర్చుకున్నాడని చెప్తారు. ఆకాలంలో వేదవేదాంగాలతోపాటు మనుమసిద్ధికి సహపాఠియై రాజనీతిని కూడా అభ్యసించి ఉంటాడు. కేతన దశకుమారచరిత్రలో తిక్కననుగూర్చి వాడిన 'సామాద్యుపాయవిదుడు, రాజనయవిధాప్రయోజన విశారదుడు, నరపతివయ విద్యా నైపుణ్య ప్రౌఢభావుడు. నీతి చాణక్యుడు' మున్నగు విశేషణాలు ఈ విషయాన్ని బలపరుస్తున్నవి. వయసులో తిక్కన మనుమసిద్ధితో సమానుడో లేని కొంచెం పెద్దవాడో అయివుంటాడు. మనుమసిద్ధి అతన్ని వరుసకు మామా అని పిలుస్తుండేవాడని నిర్వచనోత్తర రామాయణంలో చెప్పబడి ఉండటంచేత అతడు కొంచెం పెద్దవాడై ఉంటాడని ఊహింపవచ్చు. తిక్కరాజు మరణానంతరం మనుమసిద్ధి రాజ్యాభిషిక్తుడుకాగానే తిక్కన మంత్రిపదవి నధిష్ఠించి ఉంటాడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తిక్కన కేవలం మంత్రేకాక దండాధీశుడుకూడా అయినట్లు కేతన వాడిన 'తిక్క దండాధీశున్' 'తిక్కచమూపా' అనే సంబోధనలవల్ల తెలుస్తున్నది. అతడట్లా కుల క్రమాగతమగు మంత్రిపదవియందు వర్తిల్లుతూ —

'అందలంబు గొడుగు లడపంబు మేల్కట్టు
చామరములు జమిలి శంఖములును
గంబగట్లు భూమికానిక గాగ బెం
పేసగు రాచపదవులెల్ల'4

పొంది సమస్త సంపత్సమేతుడై రాజ్యసుఖా లనుభవించాడు. తిక్కన రాజకీయంగా మంత్రిపదవి కలిగి ఉన్నాడు. మనుమసిద్ధి రాజ్యం పోయిన తర్వాత ఆయన కవిగా మిగిలిపోయాడు. అందువల్ల తిక్కన రాజనీతిజ్ఞుడనిచెప్పవచ్చు.

౧.౨.౧. తిక్కన రాజనీతిజ్ఞత :

తిక్కన రాజనీతిజ్ఞత ఆతని జీవితంలోను కావ్యాల్లోను సమానంగా భాసించింది. నివృత్తిమార్గాన్ని ప్రతిపాదిస్తూ వ్రాయబడ్డ వ్యాసభారతాన్ని తిక్కన చక్కని కావ్యంగా తీర్చిదిద్దాడు.

తిక్కన కార్యదక్షుడైన మహామంత్రిమాత్రమే కాదు. అవసరమైతే కవచ ఖడ్గధారియై రణరంగంలో వీరవిహారం చేసిన సేనాధిపతి అనికూడా కొందరు చెప్తారు. తిక్కన వీరులవంశంలో జన్మించాడు. తన కండ్ల ఎదుటే మనుమసిద్ధికి కాటమరాజుకు జరిగిన ఒక అపర కురుక్షేత్రయుద్ధన్ని తిలకించాడు. మనుమసిద్ధి సేనాపతియగు ఖడ్గతిక్కన, కవితిక్కన పెదతండ్రియైన సిద్ధనమంత్రి కొడుకు. వీర పత్నియైన వదినెను, వీరమాతయైన పినతల్లిని, మహావీరుడైన సోదరుని స్వగృహ మందే ప్రత్యక్షంగా చూచిన తిక్కనకు వీరవృత్తమైన మహాభారతాన్ని రచించడానికి ఉత్తమాధికారం లభించింది.

తిక్కన కేవలం కవియేకాక దండనాథుడుకూడా అయినందున యుద్ధంలోని వ్యూహాలను - అస్త్రశస్త్ర ప్రయోగక్రమాన్ని విశదంగా వర్ణించి ఆ యా యుద్ధ దృశ్యాలను పఠితల మనోనేత్రాలను సాక్షాత్కరింపజేశాడు. వ్యూహనిర్మాణం సంస్కృతభారతంకంటె తెలుగున ఎక్కువస్పష్టంగాను హృద్యంగాను వర్ణింపబడింది.

4. దశ.1.21.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తిక్కన సంగ్రామ కళావ్యూహరచనములందు అగ్రేసరుడు. అతని భారతం లోకోత్తరమైన వీరకావ్యం. విరాటుడు ఉత్తరుని యుద్ధపద్ధతిని అడిగే సందర్భంలో తిక్కన వర్ణించినతీరును గమనించండి.

'బాసట లేదు క్రొవ్వడర బంటు తనంబునఁ దాఁకితేనియుం
బాసినచోట వాయుఁ జెఱపట్టుల వీరులు దగ్రవృత్తి మై
మూసికొనంగ వతురొక మోహర మమ్ముల గ్రమ్మగనేని నా
సౌసల నొక్కరుండ యనునాగ్రహవృత్తిబలంబు పై బడున్.'5

ఇందు ఒకవీరుడు పలువురు యోధులను తాకు సందర్భంలోని చిక్కులను తిక్కన విశదంగా వివరించాడు. ఇతరకవులవలె పాఠకులకును కేవల బాణసంఖ్యా వివరాల్తోను, సైనికుల కోలాహలంతోను, విసిగింపక తిక్కన ఆ యా సందర్భాల యందలి క్లిష్టపరిస్థితులను యోధుల శౌర్యధైర్యాలను, ధర్మాధర్మాల చర్చను, దైవ పౌరుష చర్చలను, హృదయసంవాదాలను చక్కగా వివరించి సహజత్వాన్నాపా దించాడు.

తిక్కన ఇరుపక్షాలలోని ప్రధానవీరు లెవరెవరితో తలపడి యుద్ధం ఎట్లా సాగిందారో నిపుణంగా వర్ణించాడు. అతడు ఏకైక వీరవిజృంభణాన్ని, జంటవీరుల యుద్ధక్రమాన్ని, సంకుల సమరాన్ని, ద్వంద్వయుద్ధాన్ని, శస్త్రగదాయుద్ధాలను ప్రత్యేక నైపుణ్యంతో విశదీకరించాడు. యుద్ధభూమియందు నిహతులైన వీరుల ఖండితావ యవాల్ని నెత్తురుచేర్లను వసామాంసాదులను వర్ణించాడు.

అనాడు రాచరికం సుస్థిరమైంది. ఆ ప్రభువులకు కొన్ని రాజలాంఛనాలుండేవి. మూలభారతంలో లేని వీటిని తిక్కన వర్ణించాడు. ఈ రాజలాంఛనాలు తిక్కన కాలానికి సంబంధించినవై ఉంటాయి. కాని విరాటుని కాలంనాటివి కావని భావించవచ్చు.

'కరచరణాద్యంగకంబు లెలొకొ రత్న
భూషణప్రకరంబు పొందు దొఱఁగె
నుభయపార్శ్వంబుల నిభఘట లేలొకొ
చనుదేవు సమదాళిసమితి మొరయఁ

5. విరాట. 5.280.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బాయు తొలంగు మంజాయతవేత్ర హ
స్తుల మొత్త మేలొకో తోడరాదు
ధవళాతపత్రిముల్ దఱచుగా నేలొకో
పట్టరు మౌక్తికప్రభలు వెలుఁగ
నిఁతడు రాజగు రాజను నింతమాత్రి
గాదు మూర్ధాభిషిక్త వర్గంబుఁ దనదు
చరణ యుగ్మంబు గొలిపింపఁజాలు సార్వ
భౌమపదవికిఁ దగియెడు భంగివాడు.[6]

ఇట్లాంటిదే —
'ఏనుంగు నెక్కి పెక్కేనుంగు లిరుగడ
రాఁ బురవీధులఁ గ్రాలఁగలదె
మణిమయంబైన భూషణజాలముల నొప్ప
యోడ్డోలగంబున నుండఁగలదె[7]

ఈ మాటలు మూలంలో లేకపోవటంచేత ఇవి తిక్కనకాలం నాటివని భావించవచ్చు.

స్వయంగా రాయబారాలు నెరపి విజయాన్ని సాధించిన లౌకికుడు తిక్కన. రాయబారిగా గణపతిదేవుని ఆస్థానానికి వెళ్ళిన అనుభవం భారతంలోని రాయబార ఘట్టాలను చిత్రించేటప్పుడు తిక్కనకు ఉపకరించింది. రాయబార ఘట్టాలలో తిక్కన ప్రదర్శించిన రాజనీతి పరిజ్ఞానం, వాక్చాతుర్యం, సంభాషణౌచిత్యం, మేధాశక్తి అసమానములు.

భారతంలోని సంజయ శ్రీకృష్ణ రాయబారాలను వర్ణించేటప్పుడు తిక్కన మూలంలో లేని పెక్కు భావాలను కల్పించాడు. సంజయరాయబారంలోని పాత్రలు ఒకరి కందకుండా మరొకరు మాట్లాడుతారు. సంజయుడు ధృతరాష్ట్రుని మంత్రివర్గం లోనివాడు. మేధావి. రాజకీయాలందు ఆరితేరిన నీతిజ్ఞుడు. ముఖప్రీతిగా మాట్లాడటంలో నేర్పరి. సంజయుని కార్యానుకూల సంభాషణా చతురునిగా, కూట నీతిజ్ఞునిగా, సమయోచిత వర్తనునిగా రాయబారపు పని నతినిపుణంగా నెరవేర్చిన

6 విరాట 1.186 : 7. విరాట. 5.204.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వానిగా కౌరవ పక్షపాతిగా మెరమెచ్చులు పల్కువానిగా కవిబ్రహ్మ చిత్రించి తన రాజకీయపరిజ్ఞాన పాటవాన్ని ప్రదర్శించాడు.

తిక్కన చిత్రించిన ధర్మరాజు లౌక్యమును జీర్ణించుకున్న మెత్తని పులి. 'మేము తండ్రి లేని బిడ్డలము. అన్నివిధముల మాకాదరువు' అని ధర్మరాజు రాయబారానికి బయలుదేరే శ్రీకృష్ణునితో ఇట్లా అన్నాడు.

'ఆపదఁ గడవం బెట్టఁగ
నోపి శుభంబైన దానినొడఁగూర్పను మా
కీ పుట్టువునకుఁ బాండు
క్ష్మాపాలుఁడు నిన్నుఁజూపి చనియె మహాత్మా'[8]

పాండురాజు కృష్ణుణ్ణి చూపించాడో లేదోగాని తిక్క నృపతి మనుమసిద్ధికి తిక్కనను చూపాడు. ఎప్పుడు ఎవ్వరితో ఎట్లా భావగర్భితంగా మాట్లాడించాలో తిక్కనకు బాగా తెలుసు.

ధర్మరాజు కృష్ణునితో పల్కిన ఈ మాటలను పరిశీలించుడు.

'మమ్మెఱుంగు, దెదిరి నెఱుంగుదు,
నెమ్మి యెఱుంగు, దర్థసిద్ధి నెఱియెఱుంగుదు వా
క్యమ్ముల పద్ధతి నెఱుంగుదు
పొ-మ్మెప్పుఁడ నేను నీకు బుద్ధులు సెప్పన్.[9]

ఇందులో కృష్ణుని గొప్పదనంకంటే ధర్మరాజు కార్యజ్ఞత, పలుకులపొందు తేటపడగలవు. అతడు రాజైనా అతని మాటల వెనుకనుండి ఒక మహామంత్రి తొంగిచూస్తుంటాడు. మనుమసిద్ధి మహారాజు తిక్కన మహామంత్రిని గణపతిదేవ చక్రవర్తి కొలువుకూటానికి రాయబారిగా పంపేటప్పుడు ఇట్లాంటి మాటలే అన్నాడేమో? ఈమాటల్లో తిక్కన ఆత్మవృత్తం జీవనాడిలాగా స్పందిస్తున్నది.

రాయబారఘట్టంలో శ్రీకృష్ణుడు ప్రదర్శించిన చాతుర్యం రాజకీయరంగంలో తిక్కన గడించిన అపారమైన అనుభవానికి చక్కని నిదర్శనం.

8. ఉద్యోగ. 3.6   9. ఉద్యోగ 3.34.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'క్షీరోదకవృత్తి మనము
వారలునుం గలసి బ్రదుకవలదే' [10]

అని ధృతరాష్ట్రుడు సంజయునితో అంటాడు. కౌరవులు పాండవులు క్షీరోదకములవలె వేర్పాటులేకుండా సౌహార్దంతో బ్రతకాలని ధృతరాష్ట్రుని తలంపు. ఇచట కౌరవులు క్షీరము, పాండవులు నీరము అవుతున్నారు. ఇది ధృతరాష్ట్రుని భేదబుద్ధిని సూచిస్తున్నది.

రాయబారానికి వెళ్ళిన కృష్ణుడు

'క్షీరోదకగతి బాండవ
కౌరవులొడఁగూడి మనికి కార్యంబు'

అని అంటాడు. కృష్ణుని మాటలనుబట్టి పాండవులుఃక్షీరము కౌరవులుఃనీరము. ఇది అంతా రాజకీయ చాతుర్యం.

ద్రుపద పురోహిత, సంజయ, శ్రీకృష్ణ రాయబార వర్ణనా సందర్భాలయందే కాక విదురుడు ధృతరాష్ట్రునకు ధర్మోపదేశం చేసే సన్నివేశాలలో తిక్కన సందర్భోచితంగా ఆయా పాత్రలచేతపలికించిన రాజనీతి సూత్రాలు కాలదేశ వివక్షత లేక ప్రభువులందరికీ శిరోధార్యాలైనవి.

'జనులకు నొడఁబాటగు విధ
మున నడచుచు, లోకనింద్యముల నుడుగుచు, మీ
దని యొకని కలిమి కులుకక,
మనుజులతోఁ బొంది పాసఁగి మను టొప్పునృపా' [11]

ఇత్యాది ధర్మసూత్రాలు తిక్కన అసంఖ్యాకంగా ప్రవచించాడు.

తిక్కన రాజనీతిని సాంగోపాంగంగా తెలుసుకోవటమేకాకుండా స్వయంగా రాయబారాల్ని నెరపి ఆచరణలోని కనువదించిన కడునేర్పరి అవటంచేత భారత రచనాధికారి యైనాడు.

10. ఉద్యోగ. 1.263 : 11. ఉద్యోగ. 2.31.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

౦.౩.౦. ఎఱ్ఱన :

ఆంధ్ర మహాభారత నిర్మాతల్లో చివరివాడైన ఎఱ్ఱాప్రెగడ చివరివాడు కాము. వాఙ్మయ తపస్సునందేమి మహా వైదుష్యమునందేమి ఉన్నత ప్రతిభయందేమి గ్రంథవిస్తృతియందేమి ఈ కవి నన్నయ తిక్కనలకు తీసిపోవువాడు కాడు.

ఎఱ్ఱన కవి కాకతీయసామ్రాజ్యపతనానంతరం ప్రాగాంధ్రదేశాన్ని ఉద్ధరించిన ప్రోలయ వేమారెడ్డి ఆస్థానకవి కాబట్టి ఈతడు 1323-49 సం॥ల నడుమ జీవించి ఉంటాడని ఊహించవచ్చు. ఎఱన కవితామూర్తినేగాని అతని జీవిత విశేషాలను తెలిసికోవడానికి మనకు ఆధారాల్లేవు.

నన్నయ తిక్కనల యందు మిక్కిలిభక్తికలవాడు కాబట్టి వారి కవితాదర్శాలే ఎఱ్ఱన ఆదర్శాలు కూడా అనడంలో తప్పులేదు. 'ఉన్నత సంస్కృతరీతులు, చతురోక్తి పదంబుల'తో కావ్యాన్ని వ్రాసినట్లు సూచించాడు.

ఎఱ్ఱాప్రగడ అరణ్యపర్వ శేషాన్ని పూరించాడు. ఇది ఒక పర్వశేషమైనప్పటికి 1600 గద్యపద్యాలుకలిగి ఆది, ద్రోణ, శాంతి, అనుశాసనిక పర్వములు తప్ప తక్కిన పర్వాలకంటె పెద్దదిగా ఉంది. ఈ భాగం నన్నయ్యే స్వయంగా రచించాడా అనే భ్రాంతి కలిగేటట్లు ఉన్నది.

౦.౩.౧. ఎఱ్ఱన-అరణపర్వ విశేషాలు :

'ధీరవిచారుడు తత్కవితారీతియు కొంతదోఁప తద్రచనయకా
నారణ్యపర్వశేషముపూరించెఁ గవీంద్ర కర్ణపుటపేయముగాన్'

అరణ్యపర్వమందు మనోహరములు, నీతిబోధకాలైన ఆఖ్యానాలు అనేకం ఉన్నాయి. సత్యా-ద్రౌపదీ సంవాదం, అత్రి-గౌతమ సంవాదం, ధర్మవ్యాధోపాఖ్యానం మొదలైనవి. కథాంశాన్ని మనోజ్ఞమైన సంభాషణరూపంలో నడిపే పద్ధతిని ఈతడు తిక్కనవద్ద నేర్చి ఉంటాడు.

అత్రి గౌతములను ఇద్దరు ఋషులు కోపావిష్టులై సంభాషించుట చక్కగా చిత్రింపబడ్డది. రాజే విధాతవంటివాడని అత్రి అంటాడు. ఒక మానవమాత్రుని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అర్థకాంక్షచే ఇంద్రుడు, చంద్రుడు అంటావా అని గౌతముడు ఖండిస్తాడు. అప్పుడు అత్రి అతన్ని అధిక్షేపించగా గౌతముడిట్లా హేళనచేస్తాడు.

'కలయ నరలు వచ్చి తల తెల్లనైనంతఁ
జేసి యెట్లు నీకుఁజేరు నెఱుక ?
జ్ఞానవృద్ధుఁడైన వాని మాటలు గదా
సభలఁ జెల్లు నార్యజనుల కెక్క' [12]

ఇందలి సహజత్వాన్ని మాటల పొందిక గమనించతగ్గది

అరణ్య పర్వమందలి ఉపాఖ్యానాలల్లో సావిత్ర్యుపాఖ్యానం మిక్కిలి మనోజ్ఞమైంది. ఆమె ఉత్తమ కష్టాంతనాయికల్లో చేర్చదగింది.

ధృతరాష్ట్రుడు పాండవులు పొందుతున్న వనవాసక్లేశానికి

'నాచేసినకీడునఁ గడు
నీచం డగు నా తనూజు నేరమి నిమ్మై
నోచెల్ల! పార్థులకుఁ బ
ణ్యాచారుల కెందు లేనియాపద వచ్చెన్' [13]

అని వాపోవడాన్నిచూస్తే ధృతరాష్ట్రుని రాజనీతిజ్ఞత వ్యక్తమవుతున్నది. ఆసందర్భంలో కర్ణశకుని దుర్యోధనాదులు మంతనంచేసి ఘోషయాత్రకై ధృతరాష్ట్రుని అనుజ్ఞ తీసుకోవడానికి ప్రయత్నిస్తారు.

ఇక్కడ 'పాండురాజు తనయుల్ రూఢప్రతాపాఢ్యులట్లగుటన్ మీ గమనంబు నామది ప్రియంబై తోప దెబ్భంగులన్ అంటూనే శకునిమాటలకు లొంగి 'గో ధనము నరసి తడయక రండని వారికి నెట్టకేల కనుమతి యిచ్చెన్' దీన్నిబట్టిచూస్తే ధృతరాష్ట్రుని గోముఖవ్యాఘ్రలక్షణం గోచరిస్తున్నది.

ఘోషయాత్రాసందర్భంలో జరిగినయుద్ధం, పాండవులు సైంధవునిఎదుర్కొని ద్రౌపదిని విడిపించిన సన్నివేశాలలో ఎఱ్ఱన తిక్కనమార్గాన్నే అనుసరించాడు.

12. అ-ణ్య. 4.200 : 13 అరణ్య. 5.327.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈప్రకారం ఉభయకవులకు మెచ్చునకు వచ్చేటట్లు రచించి ఎట్టిన ప్రబంధపరమేశ్వరు డనే కీర్తిని గడించాడు.

కవిత్రయం వారికున్న రాజకీయనేపథ్యాన్ని పరిశీలిస్తే నన్నయ ఎఱ్ఱనల కన్నా తిక్కన విషయంలో అత్యధికంగా ఉన్నట్లు గోచరిస్తుంది. తిక్కన ఆత్మీయత ప్రత్యేకంగా ఉద్యోగ యుద్ధపర్వాలలో విశదమవుతుంది. ఆత్మీయతాముద్రకన్పించడమే కాక, సంభాషణలోని వ్యంగ్యం, కాకుస్వరం, ఊదిపలికి శ్లేషార్థాన్నిసాధించటం మొదలగు తెలుగుదనాన్ని సాధించాడు. ఆంధ్రమహాభారతంలో రాజనీతి ఎట్లా ప్రస్ఫుటమైందో తర్వాత అధ్యాయాల్లో వివరించబడింది

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1. రాజ్యం - సప్తాంగాలు

(ఎ) రాజ్యావిర్భావం :

౧.౧.౦. రాజ్యం :

రాజ్యం అంటే నిర్దిష్టమైన రాజకీయాధిపత్యం కలిగిన సాంఘిక వ్యవస్థ. ఇది రాజకీయాధిపత్యం లేని సాంఘిక స్వరూపాల కంటె భిన్నమైంది.

౧.౧.౦. రెండు సిద్ధాంతాలు :

రాచరికం రాజకీయ సాంఘిక వ్యవస్థకు తప్పనిసరి. ఆంధ్రమహాభారతం రాజ్యావిర్భావాన్ని, రాచరికాన్ని గూర్చి రెండు ముఖ్యమైన సిద్ధాంతాలను ప్రతిపాదించింది.

1. దైవదత్తాధికార సిద్ధాంతం : ప్రజలకు రాజును భగవంతుడొసగిన వరమని ఈ సిద్ధాంతం ఉద్ఘాటిస్తున్నది. ఈసిద్ధాంతం దృష్ట్యా రాజంటే మానవ రూపం దాల్చిన దైవం.
2. ఒడంబడిక సిద్ధాంతం : ఒడంబడిక ననుసరించి సార్వభౌమాధికారం ఇవ్వబడ్డ ఒక సత్పురుషుడికీ, ప్రజలకూ మధ్య జరిగిన ఒడంబడిక కారణంగా రాజ్యం ఉద్భవించిందని యీ సిద్ధాంతం నొక్కి చెప్తున్నది.

ఈ ప్రపంచమంతా సర్వేశ్వరుని నిర్మాణమనే విశ్వాసంనుండి దైవదత్తాధికారం పుట్టింది.[1] రాజు రాజ్యానికి జీతంపుచ్చుకునే సేవకుడనే విశ్వాసంనుండి ఒడంబడిక సిద్ధాంతం క్రమ పరిణామం చెందింది.

ప్రాచీనభారతదేశంలోని ఆచారాన్ననుసరించి ప్రజలు రాజును ఎన్నుకోవడమో లేక ఏరుకోవడమో జరిగేది. ఆంధ్రమహాభారతం ఈ రెండు సిద్ధాంతాలలోని అంతరార్థాన్ని ఒక క్రమపద్ధతిలో వివరించడానికి ప్రయత్నించింది.

1. PV Kane - 'History of Dharma Sastra'. Vol. III, PP 32&33.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

౧.౧.౧. దైవదత్తాధికార సిద్ధాంతం (Divine Theory) :

ప్రకృతిలో మానవునికి ఎంతో ఉపకరించే శక్తులు లేక ధర్మాలే దేవతలు.[2]

ఇంద్రుణ్ణి దేవతల కధిపతిగా, త్రిలోకాధిపతిగా బ్రహ్మ నియమించాడు. ఇంద్రుని దేవలోక సార్వభౌమాధిపత్యం మానవుని భూలోక సార్వభౌమాధిపత్యానికి ప్రతిబింబం మాత్రమే అని ఆచార్య డి.ఆర్. భండార్కర్ అభిప్రాయం. ప్రపంచాన్ని పరిపాలించడానికి భగవంతుడు క్షత్రియుల్ని సృష్టించాడని, ప్రపంచాన్ని పరిపాలించడం వారి కర్తవ్యమనే సిద్ధాంతం ఆంధ్రమహాభారతంలో అనేక సందర్భాల్లో చెప్పబడింది.[3] పై రెండభిప్రాయాలూ ఆంధ్ర మహాభారతంలోని రాజ్యంయొక్క దైవదత్తాధికార సిద్ధాంతపరిణామంలో ప్రముఖపాత్ర వహించాయి.

రాచరికపు ప్రాదుర్భావాన్ని స్వభావాన్ని గురించి యుధిష్ఠిరుడు అడిగినప్పుడు భీష్ముడు రాజులయొక్క దైవదత్తాధికారాన్ని స్పష్టంగాను, నిర్ద్వంద్వంగాను శాంతి పర్వంలో వివరించాడు. ఈ సృష్టి ప్రారంభంలో రాజ్యాధికారంగాని, రాజుగాని, దండంగాని లేవని చెప్తూ రాజకీయ సాంఘిక వ్యవస్థయొక్క పరిమాణక్రమాన్ని భీష్ముడు వివరించాడు.

కృతయుగంలో దండనీతిమంతుడైన రాజు లేడు రాజ్యం లేదు. దండ్యుడు లేడు. ధర్మం ఆధారంగా ప్రజలు పరస్పరం రక్షించుకునేవాళ్ళు. జనులు సన్మార్గ వర్తనులు, సజ్జనులుగా ఉండేవారు. కాలక్రమాన శాంతియుతమైన సాంఘిక జీవనం చిన్నాభిన్నం కావటంతో సంఘవ్యతిరేక మనస్తత్వలక్షణాలు కన్పించటం మొదలు పెట్టాయి.[4] క్రమేణ మానవునిలో లోభం పెరిగి ధర్మంపట్ల విముఖులై అకార్యాలను చేయటం ప్రారంభించారు. లోభంతోపాటు దురాశ, కోరిక, కామం, మొదలైనవాటికి ప్రజలుదాసులైనారు. తత్ఫలితంగా వేదాలు, ధర్మం మంచిచెడులమధ్య వ్యత్యాసం ప్రపంచంలోనే అవతరించింది. విచ్చలవిడిగా ప్రవర్తిస్తూ వేదవిధ్వంసకు లయ్యారు. ఎక్కడ చూచినా అరాజకమే విలయతాండవ మాడుచున్నది. మానవులు ధర్మరహితు

---

2. N.C. Bandhyopadhaya - Development of Hindu Polity and Political Theory, Part I. P. 292.

3. శాంతి, 2-224.; 4. Studies in Hindu Political thought and its Metophysical Foundations 'P. 169.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లపటంవల్ల వేదవిహితకర్మలు నాశనమౌతాయనే భయంతో ఇంద్రాదులు ఈ అరాచకాన్నుండి రక్షింపమని బ్రహ్మను వేడుకున్నారు.

అప్పుడు బ్రహ్మ త్రివర్గాలగురించిచెప్పే నూరువేల అధ్యాయాలు గల గ్రంథాన్ని రచించి 'ఇది లోకచరిత్ర నిర్మలీకరణంబునకుం గారణంబగునని అనుగ్రహించి'[5] తన గ్రంథం దండం సహాయంతో ప్రపంచాన్ని రక్షిస్తుందని అభయమిచ్చాడు. పిమ్మట బ్రహ్మలలాటంనుండి పుట్టిన విశాలాక్షుడు ఈ గ్రంథాన్ని చూచి, ఈ గ్రంథాన్ని అభ్యసించ దానికి మానవులకు అయుష్బుద్ధులు చాలవని ఉమ్మలించి దాన్ని పదివేల అధ్యాయాలుగా సంక్షేపించి వైశాలక్షణ మనే పేరుతో వ్యవహరించాడు.

దేవత లావిధంగా రాజనీతి శాస్త్రాన్నిపొంది విష్ణువు దగ్గరకువెళ్ళి నీతిశాస్త్రం పుట్టుకను గూర్చిచెప్పి, దాన్ని అనుసరించ గలవాణ్ణి చెప్పమంటే విష్ణుమూర్తి తన తేజస్సుతో విరజుడనే వాణ్ణి సృష్టించాడు. వాడు రాజపటానికి ఇష్టపడలేదు. వాని కుమారుడు కర్దముడు కూడా రాజ్యాన్నపేక్షించలేదు. వాని కుమారుడు అనంగుడు రాజ్యాన్ని స్వీకరించాడు. రాజ్యాభిషిక్తుడై మృత్యుపుత్రిక సునీథను వివాహమాడి దండనీతి సిద్ధాంతాల ననుసరించి ప్రజలను ధర్మబద్ధంగా పరిపాలించాడు. అనుంగుని తర్వాత వేనుడు రాగద్వేషాలతో ప్రజలకు అన్యాయం చేశాడు. వాని అధర్మ ప్రవర్తనకు కోపించి మహామునులు మంత్రపూరితమైనజలంతో వాణ్ణి నాశనంచేశారు. వాని దక్షిణ ఊరుతలాన్ని మథించగా అందుండి నిషేధ అనేవాడుద్భవించాడు. వాడు నిషాదులకు రాజయ్యాడు. మునులు వేనుని దక్షిణబాహువని మథిస్తే 'ఉజ్జ్వలత్కవచ శరశరాసన భాసమానుండును, వేదవేదాంగ ధనుర్వేద పారగుడును నగు పరమాకారవంతుం డుదయించె'[6]. అతడినే పృథువు అన్నారు. దండనీతి ఆ పురుషుణ్ణి ఆవహించింది. ఆ మహాత్ముడు మునులకు వినయంతో నమస్కారంచేసి 'మీకిప్పని నడువవలయు దీనఁగాని నన్ను బనుపరే దాని కనిన'[7] ఆమహర్షులందరు

'మానలోభములఁ గామక్రోధములఁ బాసి
సర్వజంతువులకు సముఁడ వగుచు
నియతధర్మము నీవు నిశ్శంక నడుపుము'[8]

---

5. శాంతి. 2.203. 6. శాంతి. 2-207; 7. శాంతి. 2-208.
8. శాంతి. 2-210.

3)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనివారు అతణ్ణి ఆశీర్వదించి పట్టాభిషిక్తుణ్ణిచేశారు. ఇతడు క్రోధాన్ని, కామాన్ని, దురాశను పరిత్యజించాడు. అంతేగాక వైదికమతాన్ని రక్షించి శాంతిభద్రతలను కాపాడుతానని ప్రమాణంచేశాడు. ప్రజల్ని వర్ణసాంకర్యంనుంచి రక్షిస్తానని వాగానం చేశాడు. ధర్మబద్ధంగా ప్రజలను పరిపాలిస్తూ బ్రాహ్మణులను రక్షిస్తానని చెప్పాడు. ఈ ప్రకారం ఆ మహాత్ముడు శాస్త్రోక్తమార్గాన దండనీతితో పరిపాలించాడు. ఈవిధంగా రాజు ధర్మరక్షణ చేయడానికి సృష్టింపబడ్డాడు. ఇట్లా ప్రజలందరినీ సంతోషపెట్టి 'రాజు', బ్రాహ్మణులకు తగిలిన క్షతాలను నయంచేసి క్షత్రియుడు అయ్యాడు.

'బ్రాహ్మణ క్షతత్రాణతత్పరతఁ జేసి
క్షత్త్రియాభిధానంబు రంజనము నెల్ల
ప్రజకుఁ జేయుటకతమున రాజనామ
మును బ్రవర్తిల్లె నానృపాలునకు నధిప!'[9]

'విష్ణుండు రాజుల నిజ తేజోంశంబుల ప్రవేశించియుండు నట్లగుటం జేసి'[10] రాజు 'నావిష్ణుః పృథివీపతిః' అని పిలవబడ్డాడు. రాజు విష్ణుతేజస్సు కలిగి ఉండటంచేత దైవసూనుడనే అభిప్రాయంతో అందరిచేత పూజింపబడటానికి అర్హుడని ఆంధ్రమహాభారతం చెప్తున్నది. 'దైవ నిభుండగుచు, రాజెల్ల వారిచేతను మ్రొక్కుంగొనఁజాలు.[11] ఇట్లాదివ్యావిర్భావం కలిగి ఉండటంవల్ల ప్రజలందరూ రాజశాసనాన్ని శిరసావహించేవారు. దీన్నిబట్టి రాజుకు దేవతకు తేడా లేదని తెలుస్తున్నది. రాచరికంతో రాచరికపుటధికారంతోపాటు రాజకీయ సాంఘికవ్యవస్థ (లేక) రాజ్యం ఉద్భవించింది. దాని పరిరక్షణ రాజుయొక్క భుజస్కంధాలపై నిలచింది. రాజుల దైవదత్తాధికారాన్ని ప్రాదుర్భావాన్ని గూర్చి సూక్ష్మంగా ఆంధ్రమహాభారతంలో పై విధంగా చెప్పబడింది.

ఈ సిద్ధాంతంప్రకారం రాజు ప్రజలకు దైవదత్తమైన వరంలాంటివాడు. అంతేగాక రాజకీయ సమాజవ్యవస్థ అస్తిత్వానికీ, అభివృద్ధికీ రాజు అత్యవసరమైనవాడు. కాని ఈ రెండభిప్రాయాలు ఒకదానికొకటి సరిపడక విరుద్ధంగా కన్పిస్తున్నవి. అదేమంటే రాజుదైవదత్తాధికారం రాజ్యస్వీకృతి ప్రమాణం. రాజుకు ప్రజల

9. శాంతి. 2-215. 10. శాంతి. 2-216. 11. శాంతి. 2-216.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యెడ కలిగిన బాధ్యతలను విధులను ప్రత్యేకంగా నిర్దేశించాయి. ఎప్పుడైతే తన ప్రమాణాన్ని భగ్నపరుస్తాడో అప్పటినుంచే రాజు అధర్మపరుడై తన దివ్యలక్షణాల్ని కోల్పోతాడని పృథువు రాజ్యస్వీకృతి ప్రమాణంలో స్పష్టంగా సూచనచేశాడు. అందు వల్ల ఏ ఏ రాజులయొక్క ప్రవర్తన ప్రజల సుఖశాంతుల కున్ముఖమై ఉంటుందో అటు వంటి ధర్మాత్ములుమాత్రమే పరమేశ్వరునిచేత సృష్టింపబడి దివ్యావేశం పొందినవారుగా ఆమోదింపబడతారు. దీన్నిబట్టి రాజు పాక్షికంగా రాజ్యస్వీకృతి ప్రమాణానికి కట్టుబడి ఉంటాడని అర్థమౌతున్నది.

ధర్మపరుడైన రాజుకు, అధర్మపరుడైన రాజుకు గల తారతమ్యాన్ని ఉతథ్య మహర్షి స్పష్టంగా శాంతిపర్వంలో వివరించాడు.

'భూతవృద్ధులు ధనలాభములును గలుగు
ధర్మమునను రాజనువాఁడు ధర్మరక్ష
కై జనించెను గావున నతఁడరోష
కాముఁడై ధర్మనిరతుండు గాఁగ వలయు[12]

కాబట్టి భూలోకంలోని రాజు ధర్మస్వరూపుడు. రాజు ధర్మపరిపాలనకు శాంతి యుతమైన సాంఘిక జీవనానికి పునాదిరాయి అని ఉతథ్యుడు స్పష్టంగా సిద్ధాంతీక రించాడు. అంతేకాకుండా దుర్మార్గుడైన రాజు సంఘవ్యవస్థ విచ్ఛిన్నం కావడానికి కూడా ముఖ్య కారకుడు. రాజుయొక్క ధర్మ పరిపాలనకున్న ప్రాముఖ్యాన్ని వామదేవుడు నొక్కిచెప్తూ అతని స్వేచ్ఛాధికారాన్ని ఏవిధంగా అదుపు చెయ్యాలో చక్కగా సూచించాడు.[13] అంతేగాక, రాజు దుర్మార్గులైన మంత్రుల పొగరునుకూడా ముల్లుతో ముల్లును తీసినట్లు నాశనం చెయ్యాలి.[14] నరదేవత అనేపేరు ధర్మవర్తనులైన రాజుకే చెల్లుతుందని సి.పి. రామస్వామి అయ్యర్ సూచించారు.[15] రాజునం దారోపింపబడ్డ దైవత్వం, స్వేచ్ఛావర్తనకై ఇవ్వబడ్డ అనుమతిపత్రం మాత్రంకాదు.[16] ప్రజలను రక్షింపమని అధర్మపరుడైన రాజు కలిపురుషుడే.

12. శాంతి. 2-401 to 406. 13. శాంతి. 4-408 to 418. 14. శాంతి. 4-418.
15. Journal of Madras University Vol. IX. No.3, P. 195.
16. J. J. Anjaria – 'The Nature and Grounds of Political obligation in tbe Hindu state' P. 35.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాజకుటుంబంలోని ఒక సభ్యునికి ఉన్నతమైన రాజపదవిని కల్పించి పట్టాభిషిక్తుణ్ణిచేస్తే అతనికి సార్వభౌమాధికారాలు, బాధ్యతలు ఏర్పడుతాయి. రాజు ధర్మపరుడై తన కర్తవ్యాన్ని నిర్వహిస్తున్నంతకాలం దైవభక్తులున్నట్లు రాజభక్తులుంటారు. రాచరికం ఒక రాజకీయాధికారం కాబట్టి ప్రజల సుఖశాంతులను పెంపొందింపచేయటమే రాజు ముఖ్యకర్తవ్యం. ఆంధ్రమహాభారతంలో దైవత్వమనేది రాజపదవినలంకరించిన వ్యక్తినిగాక రాజ్యాధికారవ్యవస్థకు ఆపాదింపబడింది.

1. రాజు తన పరిపాలనద్వారా ప్రజాసేవ కంకితమవటాన్ని అనేకులు దేవతల యొక్క విధుల నిర్వహణతో పోల్చబడింది.

2. ధర్మపరుడైన వ్యక్తిని మాత్రమే ప్రజలు రాజునుచెయ్యాలని భారతంలోని రాచరికపు వ్యవస్థవెల్లడిస్తున్నది. అసలైన రాజులకు దైవదత్తమైన ప్రాదుర్భావాన్ని అంటగట్టి వ్యక్తిగా అప్రాధాన్యం ఇచ్చినట్లు తెలుస్తున్నది. రాచరికపు దైవదత్త లక్షణప్రకారం రాజు ప్రజలకు న్యాయమైన ధర్మబద్ధమైన ప్రభుత్వాన్ని రూపొందించడం దైవదత్తమైన బాధ్యతగా భారతం సూచిస్తున్నది. అంతేగాక రాజుకున్న దైవదత్త స్వేచ్ఛాధికారాలకు తోడు క్షత్రియులు ప్రపంచాన్ని ధర్మబద్ధంగా కాపాడటం ఒక పవిత్ర కర్తవ్యంగా చెప్పబడింది. కాబట్టి 'రాజు రాజ్యానికి సేవకుడే'[17] కాని, డా. ఘోషాల్ 'రాజు పరమేశ్వరునికి సేవకుడు'[18] అని చేసిననిర్ణయం అంగీకారం కాదు.

రాజ్యపరిపాలనలో నిమగ్నుడై ప్రజలను రక్షించే రాచరికపు టధికారంలోని అనేకానేక బాధ్యతలనుమినహాయిస్తే రాజు కేవలం మానవమాత్రుడే. ఈ అధికారాలు బృహత్తరమైన బాధ్యతలు ఉండటంవల్లనే రాజును నరదేవత అని పిలుస్తున్నారు. చెట్టూ - పుట్టా, రాయీ - రప్పను కొలుస్తూ సర్వమూ దైవమయమనే యీ సమాజంలో దివ్యత్వం గల రాజు స్వేచ్ఛగా తన అధికారాల్ని వినియోగించడానికి హక్కులేదని ఆచార్య ఎ.యల్. భాష్యమ్ అభిప్రాయ పడుతున్నారు.[19]

17. P. Benerjea - Public Administration in Ancient India P.72. 18. Op. cit. P. 166 (N)

19. The wonder that was India.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1.1.2. దైవదత్తాధికార సిద్ధాంతం - విశ్లేషణ :

1. రాజుకు తనఅధికారాల్ని యధేచ్ఛగా నిరంకుశంగా ఉపయోగించే హక్కు లేదని, అతణ్ణి దైవానికి ప్రతిరూపంగా భావించలేదని ఆంధ్రమహాభారతంలోని దైవదత్త సిద్ధాంతం వ్యక్తం చేస్తున్నది. ఇక్ష్వాకులు తమ అధికారాన్ని ఉపయోగించి ప్రజలను సక్రమంగా రక్షించిన ధర్మవర్తనులైన ప్రభువులే నరదేవతలుగా గౌరవింపబడ్డారు. రాజ్యాభివృద్ధి దృష్ట్యా, సంఘముయొక్క అస్తిత్వానికీ, దాని పురోభివృద్ధికీ అత్యధిక ప్రాముఖ్యం ఇవ్వబడింది. ఇది దైవదత్తాధికార సిద్ధాంతంలో ఇమిడిఉన్న సూచనలను విశ్లేషించడం ద్వారా అర్థమవుతున్నది. అది రాచరికపు వ్యవస్థను మహత్తరంగా పొగడటమే గాకుండా దాని అధికారానికి గట్టిపునాదుల్ని వేసిపెట్టింది.

2. ఈ సిద్ధాంతం అధికారాన్ని రాజుచేతులో కేంద్రీకరించడానికి గట్టి చొరవనిచ్చింది. కేంద్రీకృతవిధానం ప్రయోగంలో వివిధజాతులయొక్క స్థానిక స్వయం ప్రతిపత్తిని క్రమంగా క్షీణించేటట్లు చేసింది. అంతేగాక ఆచారసంప్రదాయాలకు వారిపై ఉన్నపట్టును సడలింపచేసింది. రాజ్యాధికారాన్ని వానిస్థానంలో నిలుపుతుంది. అంటే దీన్ని పెద్దపెద్ద రాజ్యాలు లేదా రాజ్యాధికార సంబంధమైన వ్యవస్థ నిర్వహిస్తుంది.

3. రాజంటే దైవదత్తమైన వరం అనే అభిప్రాయాన్ని ప్రజల్లో ప్రచారంచేసి రాజ్యాధికారంపట్ల గాఢమైన విధేయతను కల్పిస్తుంది. ఆ విధంగా ఇది భారతీయ చక్రవర్తుల పరిపాలనలోని నిరంకుశధోరణులను ధృఢపరచింది.

1.2.0 ఒడంబడిక సిద్ధాంతం (Contract Theory):

శాంతిపర్వంలోని ద్వితీయాశ్వాసంలో రాజ్యప్రాదుర్భావంలో ఉన్న ఒడంబడిక సిద్ధాంతాన్ని భీష్ముడు వివరించాడు. ఆధునిక రాజకీయశాస్త్ర పరిభాష నాధారంగా రాజు లేకుండా ఉంటే ప్రాకృతికావస్థను వర్ణించిన విధానాన్నే భీష్ముడు ఒడంబడిక సిద్ధాంతంలో చెప్పాడు. అటువంటి అరాచకస్థితి నెలకొంటే ప్రజలు నశిస్తారు. బలవంతులు బలహీనుల్ని బాధిస్తారు. మత్స్య న్యాయాన్ననుసరించి పెద్దచేపలు చిన్నచేపల్ని తినే పరిస్థితి సంఘంలో ఎక్కడ చూచినా కన్పట్టుతుంది[20] ఆపరిస్థితుల్లో జీవనంసాగించేప్రజలు తమలో తమకు విశ్వాసం కలగడానికి కొన్ని ఒప్పందాలు

20. శాంతి. 2-255.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చేసుకున్నారు. క్రౌర్యం, దొంగతనం, రంకుతనం కూడదనుకున్నారు. ఆవిధంగా చేసిన దుర్జనుణ్ణి అందరూ కలిసి శాసించాలని నిశ్చయించుకున్నారు. తమమీద ఒకడు రాజుగా అక్కరలేదనుకున్నారు. కాలక్రమేణ వారిలో ఏర్పడ్డ నైతిక పతనం కారణంగా పై నియమాల్ని ఉల్లంఘించారు. అరాచకపు దుష్ఫలితాలకు భయపడ్డ ప్రజలు బ్రహ్మదగ్గరకువెళ్ళి తమను పరిపాలించడానికి తరు కొక వ్యక్తిని రాజుగా ప్రసాదించమని కోరారు. దానికి బ్రహ్మ మనువును సృష్టించాడు. కాని మోసగాండ్రైన ప్రజల్ని పరిపాలించడం కష్టమనీ మనువు ఆ బాధ్యతను తిరస్కరించాడు. అప్పుడు ప్రజలు 1/50 వంతు పశువులను, విలువైన బంగారాన్ని 1/10 వంతు ధాన్యాన్ని కప్పంగా ఇస్తామని వాగ్దానం చేశారు. అంతేగాక యుద్ధనైపుణ్యం కలిగి, ఆయుధాలతో జీవించేవారంతా మనువును అనుసరించి ఉంటామని వాగ్దానం చేశారు. దుష్టుల్ని దండించి శిష్టులను పాలించమని, మేమంతా నీకు లోబడి నడుచుకుంటామని చెప్పారు. అధర్మంగా ప్రవర్తించినవాళ్ళు నీచేదండింపబడతారని, ధర్మపరులుచేసిన ధర్మంలో ఆరోవంతు నీకు చేరుతుందని చెప్తూ, ఈ నియమా లన్నింటికీ మేమంగీకరిస్తున్నామన్నారు. దేవేంద్రుడు దేవతల్ని రక్షించినట్లు నీవు మమ్మల్ని రక్షించమని ప్రజలు కోరారు.[21] అత దందులకు సమ్మతించి తన ప్రజలకు సుఖశాంతులను ప్రసాదించాడు. కాబట్టి అభివృద్ధిని కాంక్షించే ప్రజలు ఒకవ్యక్తిని రాజుగా నియమించుకొని రాజ్యపాలనా కర్తవ్యాన్ని ఒప్పగించాలని భీష్ముడు చెప్పాడు.

1.2.1. ఒడంబడిక సిద్ధాంతం - అంశాలు :

ఈ ఒడంబడిక సిద్ధాంతంలో నాల్గు ముఖ్యాంశాలున్నాయి. 1. ప్రాకృతికావస్థ, 2. సాంఘిక ఒడంబడిక, 3. ప్రజలకు మనువుకు మధ్యజరిగిన ఒడంబడికస్వరూపం. 4. ఒడంబడిక సిద్ధాంతంయొక్క అంతరార్థం. పై అంశాల్నిగూర్చి ఈక్రిందవిశ్లేషణ చేసి వివరించబడుతుంది.

1. ప్రాకృతికావస్థ :

భీష్ముడు వివరించిన ఒడంబడిక సిద్ధాంతంలోని అరాచకపరిస్థితితో, పాకృతికావస్థకు తాదాత్మ్యన్ని పొంది, బలవంతుడిదే రాజ్యం అనే స్థితి ఏర్పడింది. ఆంధ్ర

21. శాంతి. 2-256 – 258.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మహాభారతంలో ప్రాకృతికావస్థనుగూర్చి లేదా రాజులేనిరాజ్యస్థితినిగురించి విపులంగా వర్ణించబడింది.[22] రాజులేకపోతే జనులు దుశ్చేష్టితులై అన్యోన్య దారాపహరణం ఆచరిస్తారు. స్త్రీలకు మానరక్షణముండదు. బలవంతులు అల్పుల్ని పీడిస్తారు. అట్లాంటి ప్రాకృతికావస్థయందు కుటుంబం, ఆస్తి మాయమవుతాయి. అనేక దుష్కార్యాలు ప్రబలటమేకాకుండా వ్యవసాయం, వర్తకం, గోరక్షణ మొదలైన ముఖ్యకార్యాలకే భంగం వాటిల్లుతుంది. అప్పుడు నీతి, వేదధర్మం అంతరిస్తాయి. తత్ఫలితంగా సంఘం ఉనికి దెబ్బతింటుంది. కాబట్టి రాజకీయాధికారం లేనట్టి ప్రాకృతికావస్థయందు పైన వివరింపబడ్డ దుర్భర పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇట్టి భయంకరమైన పరిస్థితులనుండి విముక్తి పొందటానికి పరస్పర విశ్వాసంతో కూడిన సాంఘిక ఒడంబడిక చేసుకున్నారు.[23] ఇటువంటి పరస్పర అంగీకారంతో పరిపాలింపబడే సంఘానికి రాజకీయ పరమైన ఉన్నతాధికారాలు గల వ్యక్తి ఉండదు. ఒడంబడిక సిద్ధాంతపరిణామంలో పరస్పర విశ్వాసంతోకూడిన సాంఘిక ఒడంబడికకు అత్యధికప్రాముఖ్యం ఉంది. పై ఒడంబడిక ప్రకారం ప్రజలు పరస్పరం శాంతియుతంగా జీవిస్తూ వారి కార్యక్రమాల్ని నిర్వహించుకుంటారు. రాజకీయంగా స్పష్టమైన ఉన్నతాధికారాలు లేకపోయినప్పటికీ పరస్పర విశ్వాసంచేత సాంఘికాచారాలు జాతుల సంప్రదాయాల వల్ల లాభం పొందిన వారయ్యారు. సంజయుడు ధృతరాష్ట్రునకు భారతదేశంలోగల విశేషాల్ని చెప్పిన సందర్భాన్నిబట్టి 'పాంచాల బర్బర.... నేపాల ఘూర్జర, కుంత, లావంతికానూపాది జనపదంబుల' లో ప్రజలు వారివారి కర్తవ్యాలను నిర్వహించుకుంటూ తమ్మతాము రక్షించుకునేవారని తెలుస్తున్నది.[24] ఇంకా ఈ సిద్ధాంతం రాజకీయ సాంఘిక ఒడంబడికలు ఏర్పడటానికి పూర్వదశలోని మానవుని పరిణామస్థితిని తెలియజేస్తున్నది.

2. శాంతి 2-55.

23. Dr. Ghoshal UN - A History of Hindu Political Theories, P.178. Prof. Bhandarkar Dr-Some Aspects of Ancient Indian. Polity ., P.135.

24. శాంతి. 1-40 - 41

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2. సాంఘిక ఒడంబడిక :

ఈ విధమైన ఒడంబడిక కాలక్రమాన కొన్ని కారణాలచేత విజయవంతం కాలేదు. కొంతమంది దుర్మార్గానికితోడు రాజకీయాధికారం లేకపోవటమనే దొక కారణమైంది. చివరిదశలో ప్రజలు యోగ్యమైనవ్యక్తిని రాజుగాఎన్నుకొని అతనితో ఒప్పందం చేసుకున్నారు. ఈ ఒప్పందంద్వైపాక్షికమైంది. ఎందుకంటే ప్రజలు వారిశక్తియుక్తులను, సిరిసంపదలను రాజు అధీనంలో ఉంచుతారు. తత్ఫలితంగా రాజు వారిని రక్షిస్తాడు. ఈ ఒడంబడికలలో అంతర్నిహితంగా రాజు ప్రజలను రక్షిస్తానని చేసిన వాగ్దానం ఇమిడి ఉంది.

ప్రజారక్షణ మనువుబాధ్యతని ప్రత్యేకంగాచెప్పబడింది. మనువునుండి రక్షణ పొందడానికి ప్రజలు వారి శక్తియుక్తులను, సంపదను అందించారనే విషయం మనువుకు స్పష్టంగా తెలుసు. ఈనియమాల్ని అనుసరించి ఒడంబడికకు సమానంగా మనువు రాచరికాన్ని అంగీకరించడం, ధర్మాత్ములైన ప్రజల్ని రక్షించడానికి ఒప్పుకోవడం జరిగింది.

'అతఁ డొడఁబడి యత్తెఱఁగున
నతిబలవంతుఁ డయి నీతి సంచితమగు ను
ద్ధతవిక్రమమునఁ దగ నీ
క్షితిఁ బాలించె; సుఖులై రశేషజనములున్'[25]

రాజు ప్రజలను రక్షించడమంటే శాంతిభద్రతల నిర్వహణకు బాధ్యత వహించడమే. ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండటం రాజు బాధ్యత. ఆవిధంగాఉంటూ ఆయన ధర్మాన్ని ఉల్లంఘించి పాపంచేసిన ప్రజలను పట్టుకోవాలి. రాజు తప్పకుండా ప్రజలను రక్షించడానికి దండశక్తి నుపయోగించాలి. ప్రజల యోగ్యతలో కొంత భాగం రాజును పొందుతుంది. తత్ఫలితంగా అతడు ప్రజలను రక్షిస్తాడు. దీనికి ప్రతిఫలంగా వారు పన్నులు చెల్లిస్తారు. రాజు తనకర్తవ్యాన్ని విధులను సక్రమంగా నిర్వహిస్తూ ప్రజలు పాపాలు చేసినపుడు వారిని తగినవిధంగా శిక్షిస్తూఉంటే ప్రజల పుణ్యపాపాలు రాజు కంటవు. ఇదే భారతీయ ఒడంబడిక సిద్ధాంత తత్త్వం.

25. శాంతి. 2-259;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఏకపక్షంగా చేసుకున్న ఒడంబడిక ఆధారంగా తాము రాజుకు నిర్ణయించుకున్న భాగాన్ని చెల్లించాల్సి వచ్చినపుడు ప్రజలు తమ పాపాలకు సంబంధించిన బాధ్యతలను తమనుండి విముక్తులను చేసుకున్నారని డా. ఘోషాల్ చెప్పిన అభిప్రాయం అసమంజసంగా ఉంది[26]. ఎందువల్లంటే ఒడంబడికపట్ల రెండు పక్షాలవారు సమానంగా కట్టుబడి ఉండాల్సిన బాధ్యత కలిగి ఉన్నారు.

భారతీయ రాజ్యంలో రాజకీయవిధుల ఆద్యంతాలే యీఒడంబడిక యొక్క ద్వైపాక్షికస్వభావం. రాజుకు ప్రజలకు మధ్యఉన్న సంబంధం పరస్పర ప్రయోజన ప్రాతిపదిక ఆధారంగా ఏర్పడిందని ఆచార్య ఇ.డబ్లు.హాప్కిన్స్ అభిప్రాయం.[27]

3. ప్రజలకు మనువుకు మధ్య ఒడంబడిక :

భారతంలోని ఈ క్రింది మూడంశాలకు ప్రత్యేక ప్రాధాన్య మున్నట్లు తెలుస్తున్నది.

1. శూద్రుడుగాని మరే వర్ణానికి చెందినవాడుగాని ప్రజలకు రక్షణ కల్పిస్తే అతనే రాజుగా తగినవాడని ప్రజలు భావించి అతని యెడల విధేయత చూపిస్తారని భీష్ముడు ప్రతిపాదించాడు.

2. మనువు అధికారానికీ శక్తికీ మూలమైంది ప్రజల యొక్క అధికారబల సంపదలే. దీన్నిబట్టి రాజుఅధికారం ప్రజలనుండి ఏర్పడిందని తెలుస్తున్నది. 'ప్రధానంగా రాచరికపు లక్ష్యమేమంటే విలువైన, ప్రయోజన వంతమైన మానవ వ్యవస్థను నిర్మించటమే'[28].

3. అధర్మపరులైన రాజులు తమ విధినిర్వహణలో విఫలురై నియంతలుగా మారినపుడు ప్రజల కట్టివారిని పరిమార్చే అధికారాన్ని ఆంధ్రమహాభారతం సమర్థిస్తున్నది. దీన్నే నియంతృత్వ సిద్ధాంత మంటారు.

26. op.cit. P.178. Vide పి.వి.కాణే అభిప్రాయానుసారం ప్రజలకూ రాజుకూ మధ్య ఏవిధమైన ఒడంబడిక లేదని శాంతిపర్వంలోని ద్వితీయాశ్వాసం చెప్తున్నది. J.J.Anjaxia. op. cit. P.64 to 66 27. JAOS Vol XIII P.78.
28. KB Krishna-Theories of Kingship in Ancient India P.43.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4. ఒడంబడిక సిద్ధాంతం-దాని అంతరార్థం :

రాజ్యాన్ని దానికి సంబంధించిన వ్యవస్థలను గాఢంగా ప్రభావితంచేసిన ప్రధానమైన విషయాలు ఒడంబడిక సిద్ధాంతంలో ఉన్నవి.

1. ఒడంబడిక సిద్ధాంతంలో రాజే రాజ్యానికధికారి అనే భావన కలిగి రాజు తాను చేసిన సేవలకు ప్రజలిచ్చే ప్రతిఫలాన్ని స్వీకరిస్తుండేవాడు. ఈ అభిప్రాయాన్ని శాంతిపర్వం స్పష్టంగా వ్యక్తంచేసింది.

ఒడంబడిక సిద్ధాంతానికి సంబంధించిన రాచరిక పరిణామాన్ని గూర్చి చెప్పిన రెండు ఉపాఖ్యానాలు ఆంధ్రమహాభారతంలో ఉన్నాయి. (1) ఏకచక్రపురి పరిహద్దుల్లో ఉండి రాజ్యాన్ని రక్షిస్తున్న బకుడనే రాక్షసునితో ఒడంబడిక చేసుకున్నారు.

'మనుజభక్షుఁ డిదియ తనకు నప్పనముగా
నొరులవలనిబాధ నొరయ కుండ
దీనిఁ గాచుచుండు నీనాటిరాజును,
దలఁపఁ డసుర నోర్వ బలిమి లేమి.[29]

ఒడంబడిక సిద్ధాంతం యొక్క ప్రాథమికస్థితి ఒకోపాఖ్యానం వల్ల తెలుస్తున్నది.

2. కాపవ్యుడు-దొంగలకథ శాంతిపర్వంలో చెప్పబడింది. కాపవ్యుడు ధర్మబుద్ధి కలవాడు. శత్రువులను ఉపేక్షించేవాడుకాదు. యుద్ధంలో ఉగ్రుడై పోయి ఒక్కడే వెయ్యిమందిని హతమార్చేవాడు. అతడి ప్రతాపం చూసి ఆ దేశంలో దొంగలందరూ

'బలవిక్రమసంపన్నుఁడు
నలఘు చరిత్రుఁడవు మమ్ము నందఱఁ బ్రభువై
తలకొని రక్షింపుము; నీ
వలచినపని గొనుము పుత్త్రివర్గము బోలెన్.[30]

29. ఆది. 6-269; 30. శాంతి. 3-180

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అంటూ మాకు నాయకుడిగా ఉండి కాపాడాల్సిందని విన్నవించుకున్నారు. అప్పుడు కాపవ్యుడు వారి నాయకత్వాన్ని అంగీకరించడానికి కొన్ని నియమ నిబంధనలను విధించాడు.

'శిశుజన మునిజన స్త్రీజనంబులఁ జంపఁ
గా; దెట్టివాఁడైనఁ గడఁగి మీఁదఁ
గవియక పొడుచుట కల్మషం; బుగనఁ
జెఱపట్టఁ దగదు; విశేష మొకఁడు
విను; డెల్లసత్త్వంబులను బెంటిఁ జంపుట
పాపంబు; గోవుల బ్రాహ్మణులను
సంకటపెట్టంగఁ జనదు; తదీయహి
తము గోరి పూని యుద్ధంబు సేత....
పుణ్యగతి నది వాలియుంగఁ బోలియు నతడు.[31]

దొంగలీ నిబంధనలకు అంగీకరించగా కాపవ్యుడు నాయకత్వం స్వీకరించడానికి సమ్మతించాడు. ఈకథలో దొంగలే స్వచ్ఛందంగా తమ నాయకుణ్ణి ఎన్నుకొని విధేయులై ఉన్నారు. దొంగలకు కాపవ్యునికి మధ్యగల సంబంధం మూలంగా రెండు పక్షాలవారి కోరికలు అంగీకరించబడ్డాయి. రాచరికం యొక్క ఒడంబడిక సిద్ధాంతానికి అంగీకారమే ప్రధాన సాధనమని ఈ కథవల్ల తెలుస్తున్నది.

2. ఈ సిద్ధాంతంలో రాజ్యం అంటే విశ్వాసం అనే భావం ఇమిడి ఉంది. ప్రజలకు ప్రభుత్వంపట్లగల బాధ్యతలు, పాలితులపట్ల ప్రభువు నిర్వర్తింప వలసిన విధులు రాజ్య విషయంలో క్రియాశీలకమైన విషయాలుగా భావించబడ్డాయి. ఇందులోని అభిప్రాయాల్లోని సారాన్ని గుర్తించడానికి ఆంధ్రమహాభారతంలో ఒకే ఒక ఉదాహరణ ఉంది.

ధృతరాష్ట్రుడు ఆశ్రమవాసపర్వంలో వానప్రస్థాశ్రమాన్ని స్వీకరించే సందర్భంలో 'బ్రాహ్మణక్షత్రియ వైశ్య శూద్రసంకులం బైన యన్నగర జన ప్రకరంబు నుద్దేశించి' తన రాజ్యంలో పాలకులకు పాలితులకు మధ్య నెలకొన్న సుహృద్భావాన్ని

31. శాంతి 3-182

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గూర్చి మాటిమాటికీ ప్రస్తావించాడు[32]. అంతేగాక యుధిష్ఠిరునకు సుఖ దుఃఖాల్లో మీరంతా అండగా నిలవాలని వారికి విజ్ఞాపన చేశాడు. తన తర్వాత యుధిష్ఠిరుడు సింహాసనానికి వారసుడని, అతడు ప్రజల చేతుల్లో ఉంచబడ్డాడని, రాజ్యమే అతనికి 'అప్పగించిన వాఁడ' నని ధృతరాష్ట్రుడు ప్రజలకు తెలిపాడు[33]. అప్పుడు అక్కడ సమావేశమైన జనులందరూ తమ ఏకగ్రీవామోదాన్ని వ్యక్తం చేయగా, వారి ప్రతినిధి యైన శంభుడు తప్పకుండా సుఖదుఃఖాల్లో రాజ్యప్రజలంతా పాండవులకు అండగా నిలుస్తామని వారియెడ విధేయత చూపుతామని ధృతరాష్ట్రునకు సమాధానం చెప్పారు[34]. రాజ్యాన్ని రక్షించడంలో పాండవులకున్న శక్తి సామర్థ్యాల గురించి తమకున్న విశ్వాసాన్ని శంభుడువ్యక్తం చేస్తూ, యుధిష్ఠిరుడు సింహాసనాన్ని అధిష్ఠించడం పట్ల ప్రజలయొక్క మౌనఅంగీకారమే దానికికారణ మని ధృవపరిచారు. ఇంతేకాకుండా రాజ్యంపట్ల ప్రజలకున్న బాధ్యతలు, ప్రజల పట్ల ప్రభుత్వానికున్న విధులను గూర్చి ఆంధ్రమహాభారతంలోని అనేక సందర్భాల్లో స్పష్టంగా వివరించబడింది. రాజును ఎన్నుకోవడం, పట్టాభిషిక్తుణ్ణి చేయడం ప్రజల ప్రాథమిక బాధ్యత[35]. పట్టాభిషేకమహోత్సవ సందర్భంలో ప్రజలు ప్రకటించే ఆమోదానికి తగిన ప్రాముఖ్యం ఇవ్వబడింది. రాజుకు ప్రజల పట్ల బాధ్యతలున్నా యని, అతడు వానిని సక్రమంగా నిర్వహించడం, అతని నుండి ఆశించబడ్డాయని చెప్పబడింది.

3. ప్రజలకు రాజుకు మధ్య ఏ పొరపొచ్చాలు లేని సంబంధాన్ని ఈసిద్ధాంతం సూచిస్తున్నది. ప్రజలకు రాజుకు మధ్య ఉండాల్సిన ఆదర్శప్రాయమైన సంబంధం బిడ్డలకు తండ్రికి మధ్య ఉండే అనుబంధం లాంటిదని భారతం చెప్తున్నది. రాజు ప్రజల్ని రక్షిస్తే ప్రజలు ఆయన యెడ విధేయత చూపుతారు. పాలకులకు పాలితులకు మధ్య ఉండే సంబంధం పరస్పర ఆశ్రయత్వం అనేవి మంచి రాజ్యానికి ఆరోపించబడ్డ లక్షణాలుగా ఈ సిద్ధాంతం తెలియజేస్తున్నది. ఆంధ్రమహాభారతంలోని శాంతిపర్వంలోను, మరికొన్ని సందర్భాల్లోను రాజుకు ప్రజలకు మధ్య ఉండాల్సిన సత్సంబంధాల గురించి అనేకమైన ఉదంతాలు ఉదాహరించబడ్డవి. రాజును తరచుగా ప్రజల 'తల్లిదండ్రులు'గా ప్రస్తుతించేవారు. రాజ్యసంబంధమైన వ్యక్తిగత వ్యవహారాల్లో ప్రజల సుఖసంతోషాలను వృద్ధిచేయటానికి, శాస్త్రసంబంధ పద్ధతిలో అతనిని అనుసరించడానికి, బహుశ రాజుకు పితృసంబంధమైన అధికారం

32. ఆశ్రమ. 1-85-87; 33. ఆశ్రమ. 1-93; 34. ఆశ్రమ. 1-98

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉంది. ఈ భావం రాజు అధికారాన్ని బలపరచటమే కాక, ప్రజల్లో గాఢమైన ప్రభుభక్తిని సృష్టించింది.

4. యధేచ్ఛాధికారంతో ప్రవర్తించడానికి రాజుకు హక్కులేదని యీ సిద్ధాతం సూచిస్తున్నది. ఇది జగద్విదితమైన కొన్ని ఉపదేశాలు నిబంధనలపై ఆధారపడి పరిమితమైన అధికారాలున్న ప్రభుత్వాన్ని గురించి చెప్తోంది. రాజు విధించిన నియమాల నన్నింటిని అతడాచరించాలని శాంతిపర్వం చెప్తోంది. అరాజకం చెలరేగినపుడు అన్ని వర్ణాలవారు తిరుగుబాటు చెయ్యటాన్ని ఆంధ్రమహాభారతం చట్టబద్ధమైందిగా సమర్థించింది. ధర్మవిధ్వంసకుడైన రాజును ప్రజలు వధించాలి. ఎప్పుడైతే రాజులు తమ రాజ్యపాలనలో సంప్రదాయమైన ఆచారనియమాల్ని ఉల్లంఘించి, అధర్మ మార్గాన నడుస్తారో అపుడు ప్రజలకు మరొక మార్గంలేనపుడు ఆ రాజు కెదురు తిరిగి అతన్ని వధించి నూతనమైన రాజును ఎన్నుకోవాలి[36]. రాజు అధికారం కొన్ని ఆచారాల మీద ఆధారపడి కొన్ని పరిధుల్లో కొనసాగుతుంది. కొన్నిమానవాతీత శక్తులను దేవతలనుండి పొంది, స్వర్గాధిపత్యాన్ని అంగీకరించిన నహుషుని కథ ఈ అంశాన్ని స్పష్టంగా విశదీకరిస్తుంది[37]. నహుషుడు దేవతలను ధర్మబద్ధంగా కొంతకాలం రక్షించాడు. కొంతకాలం గడిచేసరికి నియమాల్ని ఉల్లంఘించి అధికారగర్వంతో నిరంకుశంగా పరిపాలించడం ప్రారంభించాడు. అతణ్ణి ధర్మమార్గంలో ఉంచాలని దేవతలు చేసిన ప్రయత్నాలన్నీ విఫలమైనాయి. చిట్టచివరకు భృగుమహర్షి అన్ని నియమాల్ని ఉల్లంఘించిన కారణంగా నహుషుని రాజ్యభ్రష్టుణ్ణి చేశాడు. తత్ఫలితంగా దేవతల్ని పరిపాలించే అధికారాన్ని పోగొట్టుకున్నాడు. అప్పుడు వారు బ్రహ్మ అనుమతితో ఇంద్రుణ్ణి అధిపతిగా చేసుకున్నారు. ఖనీనేత్రుడనే రాజును సింహాసన భ్రష్టునిచేసి అతని కుమారుడైన సువర్చసునికి ప్రజలు పట్టాభిషేకం చేశారు[38]. అంతేగాక గర్వాంధకారంతో మదించిన వేనుడనే రాజును ఋషులు తామే స్వయంగా చంపిన కథను కూడా ఆంధ్రమహాభారతం చెప్తోంది.

ఒడంబడిక సిద్ధాంతంలోనిఅంతరార్థం పైన సూచించిన ఉదంతాల వల్ల వ్యక్తమౌతున్నది[39].

---

35. శాంతి. 2-255; 36. Dr. P.V. Varma-op.cit. P.178
37. ఉద్యోగ. 1-148 38. అశ్వమేధ. 1-18; 39. శాంతి. 2. 205 to 208.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1.3.0 రాజ్యావిర్భావ స్థితి :

రాజ్యావిర్భావాన్ని గురించి ఆంధ్రమహాభారతంలో చెప్పబడ్డ ఈ రెండు సిద్ధాంతాలూ రాజనీతి భావాలకూ, అవ్యవస్థపొందిన విస్తృత పరిమాణాలకూ అద్దం పట్టాయి. వీటిల్లో తమ ఆస్తిని, కుటుంబాన్ని రక్షించుకోవాలని ప్రజలకుండే కోరిక, ప్రజలను రాజ్యంపట్ల విధేయులుగా ఉండేటట్లు చేయడానికి ముఖ్యకారణ మౌతున్నది. రాజ్యావిర్భావ విషయంలో ఆస్తికి కుటుంబానికి ప్రత్యేకమైన ప్రముఖపాత్ర ఉంది. రాజ్యావిర్భావాన్ని గురించి చెప్పిన పైరెండు సిద్ధాంతాల్లోను. మానవునికున్న దుర్మార్గత్వాన్ని అరాచకంలో ఉండే దుష్టత్వాని సూచించడ్నం జరిగింది. దీన్నిబట్టి రాజ్యంయొక్క ధ్యేయమేమంటే మానవుణ్ణి ధర్మమార్గంలో నడిపించడమో, సంఘంలో శాంతియుత మార్గాన్ని అన్వేషించడమో చేయాలి. తిరిగి ఈ రెండు సిద్ధాంతాల్లోను దైవత్వాన్ని (లేక) దేవుణ్ణి ప్రవేశపెట్టారు. దైవ దత్త సిద్ధాంతంలో దేవుని సాక్షాత్కారం అత్యవసరమని అందరెరిగిందే. ఒడం బడిక సిద్ధాంతంలో రెండు పక్షాలు చేసుకున్న ఒడంబడికను ధృఢపరచు కోవడానికి దేవుని ప్రవేశం కల్పించబడింది. ఏది ఏమైనప్పటికీ ఒడంబడిక సిద్ధాంతంపై దైవ దత్తాధికారసిద్ధాంత ప్రభావం చెప్పుకోదగినంతగా కన్పించదు. దైవదత్తసిద్ధాంత ప్రకారం రాజును ప్రజలకు దేవుడిచ్చిన వరంగా సంభావిస్తే రెండోసిద్ధాంతం రాజ రికాన్ని మానవులపట్ల కర్తవ్యనిర్వహణ వ్యవస్థగా గుర్తించటం ఈ రెండు సిద్ధాంతాల మధ్య ఉన్న తారతమ్యం.

(బి) రాజ్యస్వభావం :

1.4.0 సప్తాంగాలు :

రాజ్యం సప్తాంగాలతో వర్ధిల్లాలని ఆంధ్రమహాభారతం చెప్తున్నది.

'స్వామ్య మాత్య జనపద కోశ సైన్య మిత్ర దుర్గంబులను రాజ్యాంగ సప్తకంబు గన్నిడి యరయవలయునది'40.

1. స్వామి : సుస్పష్టమైన సార్వభౌమాధికారం గల రాజు.
2. అమాత్యులు : మంత్రులు, కార్యనిర్వాహక వర్గం.

40. శాంతి. 2-255

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3. రాష్ట్రం : ప్రదేశం, లేక రాజ్యవిస్తీర్ణం.
4. కోశం : రాజ్యం యొక్క ధనాగారం.
5. సైన్యం : రాజుయొక్క సైన్యం.
6. మిత్రుడు : రాజుయొక్క మిత్రరాజులు, దేశాలు.
7. దుర్గం (లేక) పురం : రాజుయొక్క కోట (లేక) రాజధాని.

ఈ ఏడు సహజమైన, అత్యవసరమైన రాజ్యాంగాలని భారతం చెప్తోంది. ఇవి వాటి వాటి విధులను ఏకకాలంలో క్రమంగా నిర్వహిస్తూ, రాజ్యరక్షణకు నిర్వహణకు ఈ అంగాలన్నీ తోడ్పడతాయి.

1.4.1. రాజ్యం సప్తాంగ సంయుతమని శాస్త్రాలన్నీ ఏకీభవిస్తున్నవి.

'స్వామ్యమాత్యౌ పురం రాష్ట్రం కోశం దండౌ సుహృత్తథా ।
సప్త ప్రకృతయోహ్యేతాః సప్తాంగం రాజ్యముచ్యతే' ॥
అని మనుస్మృతి.[41]

'స్వామ్యమాత్య జనపద దుర్గ కోశ దండ మిత్రాది ప్రకృతయః'
అని కౌటిల్యుడు.[42]

'స్వామ్యమాత్యా జన దుర్గం కోశో దండ స్తథైవచ ।
మిత్రాణ్యేతాః ప్రకృతయో రాజ్యం సప్తాంగముచ్యతే' ॥
అని యాజ్ఞవల్క్యస్మృతి.[43]

'స్వామ్యమాత్య దుర్గ కోశ దండ రాష్ట్ర మిత్రాణి ప్రకృతయః' అని విష్ణుధర్మసూత్రం.[44]

'స్వామ్యమాత్య సుహృద్ దుర్గ కోశ దండ జనాః'
అని గౌతమస్మృతి.[45]

41. మనుస్మృతి 9-294; 42. కౌటిల్యుని అర్థశాస్త్రం; 43. యాజ్ఞవల్క్యస్మృతి 1-353; 44. విష్ణుధర్మసూత్రం 3-33 45. గౌతమస్మృతి-సరస్వతీవిలాసం-45.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మత్స్య అగ్ని పురాణాలుకూడా రాజ్యం సప్తాంగ సంయుతమనే చెప్తున్నవి. స్మృతి శాస్త్రకారులు సప్తాంగాలను ఒక క్రమంలో వివరించనప్పటికీ రాజ్యం సప్తాంగ యుక్తమనే విషయంలో నాటెవ్వరికీ భేదాభిప్రాయాలు లేవు.

కాని వ్యాసభారతం ఆశ్రమవాసపర్వంలో :

'అప్రమాద స్త్వయా కార్యః సర్వధా కురునందన ।
అష్టాంగే రాజశార్దూల రాజ్యే ధర్మపురస్కృతే ॥'

అని రాజ్యం అష్టాంగయుక్త మంటున్నది[46]. అయినప్పటికీ వ్యాసుడు మహాభారతం లోని శాంతిపర్వంలో రాజ్యం సప్తాంగయుక్తమనే చెప్పాడు. కవిత్రయ భారతంలో ఆశ్రమ వాస పర్వమందు రాజ్యం సప్తాంగ యుక్తమని చెప్పబడింది. దీన్ని బట్టి అష్టాంగయుతమని చెప్పిన పాఠం ప్రక్షిప్తం కావచ్చు నని ఊహించవచ్చు.

1. వృద్ధి(రాజ్యాభివృద్ధి), 2. స్తన(రాజ్యస్తంభన), 3. క్షయరాజ్యనాశం అనే మూడురాజ్యాంగాలను కూడా కలిపి రాజ్యం దశాంగయుక్తమని నీలకంఠుడనే వ్యాఖ్యాత వివరించాడు.

సప్తాంగాలను విమర్శనాత్మకంగా విశ్లేషిస్తే వీటిలో ప్రతిదాని ప్రాముఖ్యం, వీటి పరస్పరత్వం, రాజ్యం యొక్క స్వరూప స్వభావాలు చక్కగా విశదమవుతాయి.

శుక్రనీతిసారం సప్తాంగాలను మానవశరీరంతో పోలుస్తున్నది[47]. రాజు-శిరస్సు, మంత్రులు-కన్నులు, మిత్రులు-చెవులు, కోశం-నోరు, సైన్యం-మనస్సు, దుర్గం-చేతులు, రాష్ట్రం-పాదాలు. రాజ్యం యొక్క వివిధమైన అంగాలకు సంబంధించిన విశ్లేషణవల్ల రాజ్యం యొక్క ముఖ్యలక్షణాలు స్పష్టంగా ఆంధ్రమహాభారతంలో భావింపబడ్డవి.

రాజ్యనిర్వహణలో సప్తాంగాలన్నీ ముఖ్యమైనవే. ఒకదానికంటె మరొకటి అధికమని చెప్పటం కష్టం. ఏఒక్క అంగం లోపించినా రాజ్యం యొక్క మనుగడ సాగదు. ఆయాకార్యాలు చేసేటప్పుడు ఆయాఅంగాలు ప్రధానమవుతున్నవి. ఆ కార్యం ఇతరాంగం చేయలేదు. కాబట్టి ఏకార్యమందా యంగమే ప్రధానమౌతుంది. దీన్ని మనుస్మృతి ఇట్లా అంటున్నది.

46. మహాభారతము. ఆశ్రమ 5-8; 47. శుక్రనీతిసారం. 1 61-62.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'సప్తాంగస్యేహ రాజ్యస్య విష్టబ్ధస్య త్రిదండవత్
అన్యోన్యగుణవైశేష్యాన్న కించిదతిరిచ్యతే'48

శాంతిపర్వంకూడా రాజ్యనిర్వహణలో ఇవి సమప్రాధాన్యాన్నే కలిగి వున్నాయి అంటున్నది. సప్తాంగాలు కూడి పనిచేస్తే రాజ్యం సుభిక్షమౌతుంది.

1.4.2. రాజు :

సప్తాంగ సమన్వితమైన రాజ్యవ్యవస్థకు ఆత్మ లేక రాజ్యం యొక్క మార్గదర్శక శక్తి రాజు. రాజ్యాంగాలలో ఆయన ప్రథమాంశమే కాదు ప్రధానాంశంకూడా. దండనీతి సిద్ధాంతాలతో పరిచయమున్న విజ్ఞుడు. ధర్మపరుడైనరాజు, రాజ్యం యొక్క అస్తిత్వానికి, అభ్యున్నతికి ప్రధానంగా కారకుడవుతాడు. రాజు లేకపోతే నియమరహితమైన యధేచ్ఛా వర్తనంగల ప్రజలు అరాచకపు దుష్ఫలితాల్ని అనుభవిస్తారు. రాజు రాజ్యానికి సర్వంసహాధికారి. రాజ్యంలో జరుగుతున్న సర్వ విషయాల్ని సహస్రనేత్రాలతో సాకల్యంగా తెలిసికొని ప్రజలను దయతో రక్షిస్తూ న్యాయంగా ఆర్జించిన ఆదాయాన్ని వృద్ధిచేసుకుంటూ తగినట్లు పరిపాలిస్తే భూమి కామధేనువులాగా సకల కోరికల్ని అభివర్షిస్తుంది.

రాజకీయ సమాజస్వరూపాన్ని పరిరక్షించడమే రాజుయొక్క ప్రధానధ్యేయం. ప్రజల శ్రేయోభివృద్ధే ఆయన ప్రధానలక్ష్యం. ధర్మపరుడై నడుచుకుంటూ ఆయన ప్రజలకు సమర్థవంతమైన ప్రభుత్వాన్ని అందించాలి. ఆయన శౌర్యపరాక్రమాలను కలిగివుండడంతోపాటు రాజకీయ తంత్రజ్ఞతను కూడా అభ్యసించాలి. రాజ్యంలో ప్రభుత్వానికి సంబంధించిన సమస్త విషయాలు. సమాజం, ప్రజలు వారి నైతిక ప్రవర్తన మొదలైనవన్నీ రాజుయొక్క ప్రజ్ఞాపాటవాలపైన శీలసంపదపైన ఆధారపడి ఉంటాయని చెప్తూ, రాజు యుగనిర్మాతగా ఆంధ్రమహాభారతం వర్ణించింది. రాజ్యపాలనలో దండనీతిని తగినరీతిని ప్రయోగించడం రాజుయొక్క గొప్పదనాన్ని చాటుతుంది. రాజ్యంలో దండనీతి కున్న ప్రాముఖ్యాన్ని బట్టి రాజు తరచుగా ఆత్మనిగ్రహాన్ని, అహమహమికతో కూడిన సత్ప్రవర్తనను కలిగి ఉండాలని సలహా ఇచ్చింది.

48. మనుస్మృతి. 9-296.

5)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాజుపరిపాలనా విధానానికి మూలస్తంభం. ప్రభుత్వంలోని వ్యవసాయం, వాణిజ్యం, న్యాయం మొదలైన వివిధశాఖలకు సంబంధించిన అధికారులు ఐక్యంతో పనిచేస్తూ ప్రజాసంక్షేమాన్ని పెంపొందింప చేయటానికి ఏకోన్ముఖంగా ప్రయత్నం చేసేట్లు రాజుపర్యవేక్షించాలి. గూఢచారులద్వారా తన అధికారుల కార్యకలాపాలను నిరంతరం గమనిస్తుండాలి. రాజ్యం సుస్థిరత. అధికారుల పరిపాలనా సామర్థ్యం ఇతర రాజ్యాంగాల మీద ఆధారపడి ఉంటాయి. కాబట్టి రాజు తన కోశాన్ని అధికం చేసుకుంటూ సైన్యాన్ని, మిత్రవర్గాన్ని, రాజ్యపరిధిని పెంచుతూ తన మంత్రులను అధికారులను సంతోషపెడుతూ ప్రజల విశ్వాసాన్ని చూరగొంటూ రాజ్యపాలన చెయ్యాలి. రాజ్యంలో మొదటి అంగమైన రాజు విజ్ఞుడు. ధర్మజ్ఞుడై మిగిలిన అంగాల్ని సక్రమంగా అదుపులో పెట్టుకుంటూ దాన్ని అభివృద్ధిపరచుకోవాలి.

రాజు సప్తాంగాలను జాగరూకుడై రక్షించాలి. సంధి విగ్రహ, యానాసనము లనే షడ్గుణాల్ని ప్రయోగించాలి. ధర్మార్థకామాలనే మూడు పురుషార్థాలను పాటించాలి. మంత్రాగాన్ని, ప్రభుత్వాన్ని, సైన్యాన్ని తన అధీనంలో ఉంచుకోవాలి. ధర్మాన్ని నిరంతరం సేవించాలి. ప్రమాదవశంచేత అర్థకామాలు హీనమైనప్పటికీ, ధర్మనిష్ఠతో ధరణిని పాలించాలి. బుద్ధీంద్రియాల్ని కర్మేంద్రియాల్ని జయించి, వ్యసనాలయందు తగుల్కొనక, యజ్ఞాధ్యయన దానతత్పరుడై, దుర్మంత్రుల కుటిల వాక్యాలను వినక, నయవిక్రమ క్రమజ్ఞులైన మంత్రులతో దైవమానుషచింతన చేయాలి. దేవబ్రాహ్మణుల పూజలుచేస్తూ, అబలలకు శుభమైన దానాలు చేస్తూ ప్రజలను పాలించేరాజు ఉభయలోకాలయందు కీర్తిని పొందుతాడు[49].

రాజుత్రయీ విద్యాసంపన్నుడు కావాలని మనువు చెప్తాడు.

త్రైవిద్యేభ్యస్త్రయీం విద్యాం దండనీతించ శాశ్వతీం।
అన్వీక్షికీం చాత్మవిద్యాం వార్తారంభాంశ్చ లోకతః॥'[50]

రాజు దైవాంశసంభూతుడని చెప్పబడుతున్నప్పటికీ రాజు ప్రజలకు సేవకుడు మాత్రమే. ప్రజాపాలనమే అతని ముఖ్యధర్మం. ఉచిత విధానాన దండాన్ని ప్రయోగిస్తూ ధర్మచరితులైన మహాజనులను రక్షిస్తూ అధర్మపరులను శిక్షిస్తూ, సద్వృత్తితో ప్రజలు వర్ణధర్మాన్ని తప్పక నడుచుకునేటట్లు చెయ్యాలి. సమబుద్ధితో శత్రువులను నాశనం చేస్తూ భూమిని రాజు శాసించాలి.[51]

49. శాంతి. 2-285; 50. మనుస్మృతి. 7-43; 51. ఆది. 6-101.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రభువు అనేక వ్యక్తులతో ఉదయం నుండి అస్తమయం వరకు వ్యవహరించవలసి ఉంటుంది. అందుచేత మితంగాను, హితంగాను, సత్యంగాను, ప్రియంగాను, మాట్లాడాలి. రాజుకు మనస్సులో, కరుణ, ఆర్జవం, సత్యం శమం పదిలంగా ఉండాలి. అతడు అంతరంగ శత్రువుల్ని జయిస్తే బాహ్యశత్రువుల్ని శ్రమ లేకుండా జయిస్తాడు. ఆత్మరక్షణ తత్పరుడై రాజు సతతం బాహ్య, అంతర జనులను ఒక కంటితో కనిపెట్టి చారులవల్ల పరమహీపతుల చరిత్ర తెలిసికోవాలి.[52]

లోకవ్యవహారాలను రాజు నిరంతరం విద్వజ్జనులను సమావేశపరచి వారితో గోష్ఠిచేసి అశేషధర్మకుశలుడై సమబుద్ధితో నిర్వహించాలి. ఆయా రంగాల్లో దక్షులైన విద్వాంసుల సాయం రాజు ఎల్లప్పుడు పొందాలి. 'శరీర మాద్యం ఖలుధర్మ సాధన'మ్మను న్యాయాన్ననుసరించి రాజు ప్రజారక్షణ చేయటంవల్ల ధర్మసాధన కనువైన తన శరీరాన్ని రక్షించుకోవాలి. ప్రజలు తనకు రక్షణ కలిగించే రాజుపై విశ్వాసాన్నుంచి అతన్ని అర్చించాలి. ఈ విధంగా ప్రభువును ప్రజలను పరస్పర ఆశ్రితభావాలతో పరిపాలన సాగించాలి. ప్రభుత్వ స్వరూప స్వభావాలు మారవచ్చును గాని ప్రజా పాలనకు సంబంధించిన ఈ సార్వకాలిక సత్యంమాత్రం మారదు.

1.4.3. అమాత్యులు :

సప్తాంగాల్లో రెండవది అమాత్యపదవి. రాజ్య నియంత్రణమునందు రాజు తర్వాత అమాత్యుని పాత్ర చాలా ప్రముఖ స్థానాన్ని ఆక్రమించింది. రాజ్యపరిపాలనా నిర్వహణలో వీరు రాజుకు చురుగ్గా తోడ్పడతారు. రాజు స్వయంగా సమస్యలన్నింటిపైనా ప్రత్యేక శ్రద్ధచూపటం సాధ్యం కానపుడు పరిపాలనా బాధ్యతలను విధిగా మంత్రులను నియోగించడం జరుగుతుంది. ఎంత చిన్నపనైనా ఒంటరిగా చేయడం కష్టం. రాజు రాజ్యాన్ని సహాయం లేక పరిపాలించలేడు. మంత్రి సహాయంలేకుండా రాజ్యపాలన లేదని మనుస్మృతి.

'అపియత్సుకరం కర్మ తదప్యేకేన దుష్కరమ్ ।
విశేష ఉసహాయేన కింతు రాజ్యం మహోదయమ్ ॥[53]

52. సభా. 1-47; 53. మనుస్మృతి. 7-55.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాజు మంత్రులతో కూడి సామాన్యములైన సంధి విగ్రహాలు, కోశం, చతురంగబలాల పోషణ, దుర్గం, రాష్ట్రం, రాజ్యరక్షణ, ఆత్మరక్షణ మొదలైన సమస్త విషయాల్ని మంత్రులతో ఆలోచించే చెయ్యాలి. సప్తాంగాల్లో కీలక స్థానా న్నాక్రమించిన మంత్రి లక్షణాన్ని ఆంధ్రమహాభారత మిట్లా చెప్తున్నది.

'జ్ఞానపరుఁడు, పౌరజనపదా ప్తుండుఁ
గార్యజ్ఞుఁడును, ధైర్యశౌర్యఘనుఁడు
నక్రూరుఁడును, విశుద్ధాత్ముండుఁ, బతియెడ
భక్త్యానురాగసంభ్రమము లెసఁగ
సమసుఖదుఃఖుఁడై చెమరు నెత్తురుగాఁగఁ
దలచుచు సరయక తప్పు మీఁదఁ
బెట్టిన సలుకమైఁ దిట్టినఁ గలఁక దా
నొందక తేర్చుచోఁ బొందుసెడక
మెలఁగువాఁడును, నిజరంధ్రములకు మాటు
సేఁయఁ బరరంధ్రములు గని చిక్కువఱుపఁ
జాలునిపుణుండు నైన విశాలబుద్ధి
గావలయు మంత్రిముఖ్యుండు గౌరవేంద్ర'54

'విను, మట్టి మంత్రి గామం
బునఁ గ్రోధంబునను లోభమున భయమునఁ గా
ర్యనిరూపణంబు వదలక
వినీతుఁడై నడచు టధికవిభవముఁజేయున్'55

మంత్రిజ్ఞానపరుడును, పౌరజనపదాప్తుడును, కార్యజ్ఞుడును, ధైర్యశౌర్య ఘనుడును, అక్రూరుడును, పవిత్రమైన హృదయం కలవాడును, రాజుపట్ల గౌరవం, భక్తి, అనురాగం కలవాడును, సమదృష్టి కలవాడును, పొగడ్తలకుబ్బక, అవమానా లకు క్రుంగక, తన రాజ్యానికి మంచిని పరరాజులకు చిక్కులు కలుగజేసే నిపుణు డును, తప్పుమీదపడినా, కలత చెందనివాడును, తన దోషాన్ని కప్పికొని, పర

54. శాంతి. 2-369; 55. శాంతి. 2-354.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దోషాన్ని పసికట్టేవాడును, విశాలభావంగల బుద్ధితో చరించేవాడే మంత్రి. రాజు మంత్రులను చూచి భయపడాలి. అట్టి గౌరవాన్ని మంత్రులు రాజు దగ్గర ఉంచుకోవాలి.

కామం, క్రోధం, లోభం, భయాలవల్ల కార్యనిర్ణయాన్ని వదలక వినీతుడై నడుచుకునే మంత్రివల్ల వైభవం కలుగుతుంది.

సభాపర్వంలో మంత్రి లక్షణాలీవిధంగా వివరింపబడ్డాయి.

'అనఘుల శాస్త్రవిధిజ్ఞుల
ననురక్తులఁ బితృపితామహక్రమమున వ
చ్చిన విపుల మంత్రులఁ గా
నొనసరించితె కార్యసంప్రయోగము పొంపెన్'[56]

ఆశ్రమవాస పర్వంలో కూడా మంత్రి లక్షణాలిట్లాగే చెప్పబడ్డాయి.

ధార్మికత్వాది గుణ విశిష్టసంపన్నుడైన బ్రాహ్మణుడే ఉత్తమ మంత్రియని మనుస్మృతిలో చెప్పబడ్డది.

'సర్వేషాంతు విశిష్టేన బ్రాహ్మణేన విపశ్చితా'[57]

అంతేగాక మునులు, పితృపితామహాది కులక్రమాగతులు సంతానవంతులు, ధనవంతులు, ప్రాజ్ఞులు, దక్షులు, బంధుసమృద్ధి గలవారు, స్వదేశవాసులు, శాస్త్రవేత్తలయినవారిని చక్కగా పరీక్షించి నియమించాలి. నిజాయితీ పరులై తెలివితేటలు కలిగిన మంత్రులను నియమించి వారిపై తగిన అదుపును కలిగి ఉండటం, రాజ్య సమగ్రతను నిలబెట్టటానికి అత్యవసర లక్షణంగా నిర్ణయించబడింది.

అమాత్య శబ్దానికి మంత్రులు, కార్యనిర్వహణోద్యోగులనే అర్థం ఉందని ఆచార్య ఇ.డబ్లు. హాప్కిన్స్[58], డి.ఆర్. భండార్కర్[59] చెప్పారు. రాజ్య పరిపాలనలో మంత్రుల కధిక ప్రాధాన్యముంది. రాజు తీసుకునే నిర్ణయాలపై వీరి ప్రభావం ఉంటుంది. అంతేగాక అమాత్యులచే ముఖ్యాంగం ద్వారానే రాజ్యానికి సంబంధించిన విధానాలు అమలు జరుపబడేది.

---

56. సభా. 1-27; 57. మనుస్మృతి. 7-58;
58. JAOS. Vol. XIII. P. 101; 59. op. cit. p. 65.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అమాత్యుడు-సచివుడు-మంత్రి అనే మూడు పదాలు సమానార్థకాలుగా ఆంధ్ర మహాభారతంలో ప్రయోగింపబడ్డాయి. మంత్రి మరియు ఉన్నతోద్యోగిగా ఉన్న వాడినే అమాత్యుడన్నారు[60]. శ్రేష్ఠమైన ఉన్నతోద్యోగిని మాత్రం సచివుడనే పేరుతో పిలుస్తున్నారని ఆచార్య హాప్కిన్స్ అభిప్రాయం[61]. రాజ్యప్రధాన మంత్రాంగాలను నడిపేవాటిని మంత్రి అన్నారు[62]. రాజ్యపరిపాలనా విధానాలలో రాజుకు సహకరించేటటువంటి అంతరంగ సభలోని సలహాదారుడే మంత్రిగా ఉండాలి.

కులీన వంశజుడు, అనుభవశాలి, వేదాలు, శ్రుతిస్మృతి శాస్త్రాలను అధ్యయనం చేసినవాడు. ఆత్మనిగ్రహశాలి, వివేకమనే ఆరో ఇంద్రియం కలవాడు, సంకల్పాల యందు, ఆచరణయందు పవిత్రతకలవాడు, సత్ప్రవర్తన, వినయం, కృతజ్ఞత, ఔన్నత్యం, విధేయత, ధార్మికత్వం, ప్రతిష్ఠ. వాగ్ధాటి, కార్యాచరణయందు పట్టు దల, దేశకాలజ్ఞత, సంజ్ఞలను, అంగవిక్షేపాదులను వివరించి చెప్పగల సామర్థ్యం, ఓర్పు, స్థైర్యం, దయ, మండలాల యొక్క రహస్య గోపనం, సంధి ఒడంబడిక లను సమకూర్చటం, అన్ని యుద్ధవ్యూహాలతో పరిచయం, సప్తవ్యసనాల్ని జయిం చినవాడు, కాముకత్వం, క్రోధం, గర్వం, లంచగొండితనం మొదలైన గుణాలు లేనివారు మంత్రులుగా ఉండాలని భారతం చెప్తున్నది.

రాజ్యం అంటే ప్రజావ్యవహారాలకు సంబంధించిన బృహద్వ్యవస్థ. ఆచరణ సౌలభ్యం దృష్ట్యా మంత్రులకు అధికారాల్ని అప్పగించాలని ఆంధ్రమహాభారతం శాసిస్తోంది. మంత్రి పరిషత్తు-విధులు-అధికారాల గురించి సోదాహరణంగా రాజ్య పాలనా యంత్రాంగం అనే అధ్యాయంలో చర్చించబడింది.

1.4.4. రాష్ట్రం :

ప్రదేశం లేక రాజ్యవిస్తీర్ణాన్ని రాష్ట్రమంటారు. భూభాగం. అందలి ప్రజలు కలిసి రాజ్యానికి భౌతిక ప్రాతిపదికలౌతారు. ఇవి రాజ్యం యొక్క అస్తి త్వానికి, అభివృద్ధికి విస్తారంగా ప్రభావితం చేసే నిర్దుష్టమైన అంశాలు.

ఋగ్వేదంలో రాష్ట్రమనేపదం కన్పడుచున్నది. 'రాష్ట్రోరాజన్య'.

60. infra. P. 46; 61. JAOS Vol. XIII. P. 101;
62. JBBRHS Vol. XIII. N.S. P. 47.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'జాంగలం సస్యసంపన్నమార్యప్రాయ మనావిలమ్ ।
రమ్యమానత సామంతం స్వాజీవ్యం దేశమావసేత్ ॥'[63]

సారవంతమైంది, నీటివసతి కలది, పుష్కలంగా గడ్డికలది, మంచిగాలి, ఎండగలది, ధనధాన్యసంపన్నమైంది, ఉపద్రవాలు లేంది, పుష్పఫల తరులతాదులచే మనోహరమైంది, కృషివాణిజ్యాది జీవనోపాయంగల దేశాన్ని రాజు ఆశ్రయించాలని మనుస్మృతిలో చెప్పబడింది.

యాజ్ఞవల్క్యస్మృతి, విష్ణుధర్మ సూత్రాలుకూడా సర్వసమృద్ధమైన ప్రదేశాన్నే రాజాశ్రయించాలని చెప్పబడింది. ప్రదేశం సప్తాంగాలలో అతిముఖ్యమైందని అగ్ని పురాణం చెప్తున్నది. ప్రదేశం లేకపోతే రాజేలేడు. కాబట్టి రాష్ట్రం అతిప్రధానమైంది. అడవులు, ఎడారులు, వర్షాధారభూములు, పాములధికంగా గల భూములు రాష్ట్రశబ్దానికి అనర్హాలు. ధార్మికులధికంగా నివసించే ప్రదేశమే రాష్ట్రమని మనువు. వైశ్యులు, శూద్రులు అధికంగా కలదే రాష్ట్రమని విష్ణుధర్మసూత్రాలు[64]. ఏ రాష్ట్రం శూద్రులతో నాస్తికులతో నిండి ద్విజశూన్యంగా ఉంటుందో అది దుర్భిక్ష రోగపీడితమని మనుస్మృతి చెప్తున్నది.

'యద్రాష్ట్రం శూద్రభూయిష్ఠం నాస్తికాక్రాంత మద్విజమ్ ।
తస్యసీదతి తద్రాష్ట్రం పంకే గౌరవపశ్యతః ॥'[65]

రాష్ట్రాన్ని గూర్చి ఆంధ్రమహాభారతం స్వల్పంగా వివరించింది.

రాజులకు భూభాగాన్ని విస్తృతం చేయాలనే తీవ్రమైన ఆకాంక్ష ఉండటం చేత వారు తమ సరిహద్దు ప్రాంతాలను విస్తృతపరచడానికి ప్రయత్నించేవారు. ఒకరాజు ఓడిపోయినప్పుడు శత్రువుకు లొంగిపోయి, ఫలసాయం సరిగ్గా యివ్వని తన రాజ్యభాగాన్ని ధారదత్తం చెయ్యాలని రాజుకు హితవు చెప్పబడింది. శత్రువు నుంచి పుచ్చుకొనేటప్పుడు మాత్రం సారవంతమైన భూమిని స్వీకరించాలి.

రాజ్యం యొక్క అధికారశక్తికి ఉన్న ఆధారాన్ని విశ్లేషిస్తూ, యాంత్రికమైన సైనికశక్తి, ప్రజలకు సంబంధించిన వాణిజ్యశ్రేణులు భృత్యసైనిక బలాలకు సమానమౌతుందని చెప్పబడింది. ప్రజల సహకారంవల్ల లభించేశక్తి దుర్భేద్య

63. మనుస్మృతి. 7-69; 64. విష్ణుధర్మసూత్రాలు; 65. మనుస్మృతి. 8-22.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మైన కోట లాంటిదని రాజులు దానిపై నిశ్చింతగా ఆధారపడవచ్చని చెప్పబడింది. ఎవరిరాజ్యంలోని ప్రజలు శాంతియుతమైన ప్రవర్తనతో విధేయులైన వ్రాతతో, ఉదారతతో వివాదాల్లోకి దిగకుండా ఉంటూ తమ విధులను ఆచరిస్తూ ఉంటారో ఆ రాజు యొక్క రాజ్యం ఆదర్శవంతమైందని చెప్పబడింది.

1.4.5. కోశం :

'అమాత్యే దండ ఆయత్తౌ దండే వైనయికీ క్రియా ।
నృపతౌ కోశ రాష్ట్రేచ దూతే సంధి విపర్యయౌ ॥'66

దండం సేనాధిపతి అధీనం. కోశం, రాష్ట్రం లేక పురంరాజాధీనాలు. రాజ్యానికి కోశమాధారమని గౌతముడు చెప్పాడు. రాజుయొక్క ఆదాయవ్యయాలను కోశం స్వయంగా పరిశీలించాలని యాజ్ఞవల్క్యుడు అభిప్రాయ పడ్డాడు.

కోశం రాష్ట్రానికి ప్రాణంవంటిది. రాష్ట్రసమృద్ధి కోశసమృద్ధి పైనే ఆధారపడి ఉంది. భాండారం నిండుగా ఉన్నప్పుడే సైన్యాలు ఉత్సాహంతో ప్రవర్తిస్తాయి. కోశాభివృద్ధి చేయటం కోసం రాజు ప్రజలను పీడించరాదు. ఆదాయం వచ్చే మెరపుల్ని వృద్ధి పొందించాలి. దుష్టులైన ధనవంతుల సంపదల్ని రాజు కోశంలో చేర్చవచ్చు. కాని అకడు తన పాలిత వర్గంలోని సంపన్నులతో ఈర్ష్య వహింపరాదు. ధనాన్ని సేకరించి దుర్వ్యయం చేస్తే ప్రయోజనమేముంది ? ఉచితమైన వ్యయమే రాజ్యశ్రీకి రక్షణ. అర్థసిద్ధికంటె ధర్మసిద్ధి అధికం అని వాసుదేవుడనే ముని వసుమనుడనే రాజుకు బోధించాడు. భాండారం పెరగని రాజుకు మిత్రసంపద కొరవడుతుంది. కాబట్టి రాజు కోశాన్ని ఏ విధంగానైనా వృద్ధి పొందించు కోవాలి. అట్లని తనశక్తికి మించిన ఉద్యమం తలపెడితే పూర్వపు సంపదకే హాని కలుగుతుంది.

సమాహర్త కోశాన్ని సంగ్రహిస్తాడు. వివిధ ముఖాల నుండి రాజుకు రావలసిన ఆదాయాన్ని వసూలు చేయడం దాన్ని వృద్ధి చేయడం వ్యయాన్ని తగ్గించటం విపర్యయాన్ని నివారించడం మొదలైనవి వారి కర్తవ్యాలు. యుద్ధం, దుర్భిక్షం మొదలైన ఉపద్రవాలవల్ల కోశానికి నష్టం వస్తే సమాహర్త స్వబుద్ధిని ఉపయోగించి ఏదో ఒక మిషతో యాచనచేసి మోసానికి దిగి, బెదరించి ప్రజనుండి ధనాన్ని

66. మనుస్మృతి. 7-65.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాబట్టాలి. కోశాన్ని నింపటానికి పన్నులొక ప్రధాన సాధనం. కాని కోశాన్ని అంతా పన్నుల మూలకంగా నింపటానికి ప్రయత్నిస్తే ప్రజలపై వారు భరించలేనంతటి భారం పడుతుంది. అందువల్ల కోశ సంగ్రహానికి సాధనాంతరాల్ని అన్వేషించాలి.

'ప్రభువుల నుపచారంబుల
విభుఁ డనురాగిల్లిఁ జేసి వెదగొనుఁ గాఁపుల్
సభయులు గాకుండ ధనం
బుభయజగత్సిద్ధి పొందు నుర్వీనాథా'67

ధర్మమార్గంలో ప్రజలనుండి ధనాన్ని సంపాదించడం వల్ల రాజుకు మేలు కలుగుతుంది. ఈ విధంగా ప్రవర్తించిన కోశ మిత్ర రాష్ట్ర బలాలు వృద్ధి పొందుతాయి. దరిద్రులైన రాజులను రక్షించాలి. ధనం కోసం రాజు అధర్మాలు ఆచరించరాదు.

'ధనమునకై ధర్మముదెస
ననాదరము సేసె నేని నానృపతికి న
ధ్ధనమును జెడు, దుర్యశముం
బనుగొనుఁ, దుది దుర్గతియును బాటిలు ననఘా!'68

భాండారం సమృద్ధిగా ఉంటేనే రాజుకు బలం, మిత్ర సంపద కలుగుతాయి. సంపద లేకుంటే మిత్రసంపద ఉండదు. ధర్మబద్ధములైన ఉపాయాలవల్ల ధనవంతుడవటం ఉత్తమం. నిర్ధనుని ప్రజలు, విరోధులు కూడా లెక్కచెయ్యరు.

'తన భూమిఁ బరులభూమిని
ధనము లుపార్జింపవలయు ధరణీశునకున్;
ధనములు మూలము రాజ్యం
బునకును మూల మగు ధర్మమునకు నరేంద్రా!69

67. శాంతి. 2-397; 68. శాంతి. 2-409; 69. శాంతి. 3-169.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాబట్టి రాజు వివిధోపాయాలతో ప్రజలను నొప్పించకుండా, తానొవ్వకుండా ఉండేవిధంగా కోశాన్ని అభివృద్ధి పరచాలి.

రాజ్యానికి వచ్చే ఆదాయంలో నాల్గవ భాగంకాని, మూడవ భాగంకాని, అర్ధ భాగంకాని రాజు ఖర్చు చేయాలి. అంతకంటె మించి చేయరాదు. వట్టిపోయిన ఆవు అందరికి చులకన అయినట్లు కోశం రిత్తపోతే రాజ్యం చిక్కుల్లో పడుతుంది. సర్వ కార్యాలు ధనైక సాధ్యాలు. ధన సంచయం రాజ్యవ్యవస్థకు మూలం. ఆయుధాగారాలను, ధనకోశాలను చతురంగబలాలను పోషించే స్థానాలయందు, భాండారాల యందు పరమ విశ్వాస పరులను దక్షులను నియోగించాలి[70]. కోశాగారానికి సంబంధించి రాజు తీసుకున్న నిర్ణయాలను, విధానాలను స్వభావాలను ఆచరణలోకి తేవడం మంత్రులపై ఆధారపడిఉంది.

రాజ్యం యొక్క వ్రేళ్ళు కోశం ద్వారానే ప్రాకి విస్తరిస్తాయని చెప్తారు. దేశీయ వ్యవహారాల పరిపాలన, సమర్ధవంతమైన రాజ్యరక్షణ. రాజ్యం యొక్క కోశంపై ఆధారపడి ఉంటాయి. ధనసమృద్ధమైన కోశాన్ని తన అధీనంలో పెట్టుకొని రాజ్యం యొక్క ఆర్థిక సంబంధమైన విషయాలను తన ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించాలని రాజుకు మాటిమాటికీ హితవు చెప్పబడింది. రాజకీయ సుస్థిరత్వానికి సైన్యానికి అర్థమే ప్రధాన కారణం. అది సమర్థులైన వ్యక్తుల సేవను రాజుకు సమకూరుస్తుంది. రాజ్యంలోని శక్తికి ఇది ప్రాథమికమైన ఆధారం. రాజు యొక్క ధర్మసాధనకు ఇది మూలం. శత్రువు యొక్క కోశం హరించడం శత్రువుని జయించడానికి ముఖ్యమైన మార్గంగా రాజుకు సూచింపబడింది. కోశమే రాజ్యం యొక్క శాంతి సౌభాగ్యాలకు మూలం.

1.4.6. సైన్యం :

ఋగ్వేదంలో యుద్ధాలు, సైన్యం తరచుగా కన్పించే పదాలు. సేనాని అనే పదం ఋగ్వేదంలో ఉంది.

'సహస్య సేనానిర్నః'[71]

70. సభా. 1.47; 71. ఋగ్వేదం. X. 84.2.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బహిరంతరింద్రియ శత్రువుల నుండి ప్రజల్ని రక్షించడానికి రాజుకు సైన్యం సహాయకారిగా ఉంటుంది. చతురంగబల సమన్వితమైన సేనలేకుండా ఏ రాజ్యం కూడా మనుగడ సాగించలేదు. చతురంగ బలాలనడంవల్ల సైన్యం నాల్గు విధాలు. అశ్వబలం, గజబలం, రథబలం, కాల్బలం, రాజ్యం యొక్క విస్తరణకు ఇదే ముఖ్యమైన సాధనం. రథగజ, తురగ పదాతి దళాలతో కూడిన సైన్యాన్ని మహాభారతం వర్ణించింది. రథాలపైనుండి, ఏనుగులపైనుండి, అశ్వాలపైనుండి, భూమి మీదనుండి యుద్ధం చేసేవారు వ్యూహాలు సైనికుల లక్షణాల, సామదానభేదదండోపాయాలు మొదలైన యుద్ధధర్మాలన్నీ ఆంధ్రమహాభారతం పేర్కొంది.

మానుష, అచల, క్రౌంచ, గరుడ, అర్ధేందు, మకర, శ్యేన, మండల, వజ్ర, కూర్మ, శృంగాటక, సర్వతోభద్ర, శకట, మండలార్ధ, చక్ర, సూచి, దుర్జయ అనే పేరుగల వ్యూహాలు పద్దెనిమిది దినాలు జరిగిన భారత యుద్ధంలో పాండవ కౌరవులు పన్నారు.

రథికులు చేసిన యుద్ధాన్ని గూర్చి విస్తృతమైన వర్ణన ఉంది. మనువు ఓడలపై చేసే యుద్ధాన్ని కూడా పేర్కొన్నాడు.

'స్యందనాశ్వైః సమే యుద్ధ్యే దనూపే నౌ ద్విపైస్తథా
వృక్ష గుల్మావృతే చాపైరసి చర్మాయుధైః స్థలే'72

చతురంగ బలసమన్వితమైన సైన్యాన్ని శిక్షణాయుతంగా నడిపించడానికి సైన్యాధ్యక్షుడుండాలి. సర్వసైన్యాధ్యక్షుని క్రింద సేనానులుంటారు. సైన్యాధ్యక్షుడు రాజు యొక్క విజయాన్ని కాంక్షించే శూరుడు ధీరుడు కావాలి.

'మొన దీర్చువెరవు యంత్రము
లనేకము లొనర్చు నేర్పు నాయుధముల వి
న్ననువును బోటుల కర్జం
బును సేనాపతికి నైజములు గావలయున్'73

72. మనుస్మృతి. 7-192; 73. శాంతి. 2.380.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సైన్యాధ్యక్షుని లక్షణాలు సభా, ఆశ్రమవాస పర్వాల్లో ఇట్లా చెప్పబడ్డాయి.

'నానావిధరణవిజయ మహానిపుణు లవార్యవీర్యు లన దగువారిన్
సేనాధ్యక్షులఁ జేసితె. నీనమ్మినవారి మానసీయుల హితులన్'74

'నీవలనను భక్తిస్నేహావేశముగలగి శూరుఁడై యలజడికిం
దావిసువని సత్కులజుం గావింపుము సైన్యవిభునిఁ గా
గురుముఖ్యా'75

'రాజ్యతంత్రంబునకెల్ల నాధారభూతంబులగు సామదాన భేద దండంబులం బ్రయోగించు తెఱంగెఱింగించెద నాకర్ణింపు' మంటూ భీష్ముడు సామదానభేదదండాలను శత్రువుల్ని జయించే విధానాన్ని, సమరంవల్ల కలిగే ఫలితాన్ని రణోపాయాల్ని గూర్చి పేర్కొన్నాడు.

మనువు (11.109), యాజ్ఞవల్క్యుడు (1-346) మొదలైనవారు ఉపాయాలు నాలుగన్నారు. మత్స్య, అగ్నిపురాణాదులందు ఈ నాల్గింటిని మాయ, ఉపేక్ష, అంటే చూసీ చూడనట్లుండటం. ద్రౌపదిని కీచకుడు పరాభవించినపుడు విరాటుని మౌనాన్ని ఉపేక్ష అంటారు. శుక్రుని ప్రకారం భారతం ఉపేక్షను కూడా ప్రయోగించవచ్చని చెప్పబడింది. మనువు సామదాన భేదాలతోనే కార్యాన్ని సాధించాలనీ, చివరి అస్త్రంగా దండాన్ని ప్రయోగించాలని అభిప్రాయపడ్డాడు.

'సామ్నాదానేన భేదేన సమస్తై రథవాపృథక్ ।
విజేతుం ప్రయతే తారీ న్నయుద్ధేన కదాచన ॥'76

సామదాన భేదాలచేతనే శత్రువును జయించాలి. ఉపాయాంతరముంటే యుద్ధాన్ని పరిత్యజించాలి. ఈ మూడు ఉపాయాలు పనిచేయక ఉపాయాంతరం కన్పడకపోతే యుద్ధం అనివార్యంగా ఆచరించాలి.

మూలబలం సంతుష్టమై లాలితమైతే దండాన్ని ప్రయోగించటం ఉత్తమం. శత్రువు తనతో సమానుడైతే సామం హితమైంది. తన సైన్యం తీక్ష్ణయుతం కాకపోతే

74. సభా. 1-31; 75. ఆశ్రమ. 1.65; 76. మనుస్మృతి. 7.198.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శత్రువు అల్పుడైతే దాన ముత్తమమైంది. ఈ రెండు ఉపాయాలు అనువుగానిచోట భేదమాచరించాలి. శుక్రుని మతాన్ననుసరించి ఉపేక్ష పంచమోపాయం.

'కలహంబుల్ దమలోన జేసిన నుపేక్షానైపుణం బొప్ప
శత్రువులజూడం దగు భూత దానవుల పోరుం జూచి
నశ్లెమ్మెయి....'

పదాతి దళంలో వంశపారంపర్యంగా రాజు జీతమిచ్చి పోషించే సైనికులు (మౌల), భృతినిచ్చియుద్ధం చేయడానికి నియోగింపబడ్డ సైనికులు (భృత్య), మిత్ర రాజుల సేనలు (మిత్ర) ఆటవికులతో కూడినసేన ఉన్నారు. ధైర్యశాలురు, రాజభక్తిపరాయణులు, మేధావులు, క్షమాగుణ సంపన్నులు, కులీనులు, యుద్ధవిద్యలో ఆరితేరినవారు అయిన సేనాధిపతులు కాని, ముఖ్యాధికారులుగాని సైన్యాన్ని నడుపుతుండేవారు. జీతభత్యాల్ని ఆహార పదార్థాల్ని సక్రమంగా సైన్యానికి అందజేయాలి. లేకపోతే రాజసైనికులు చేసే తిరుగుబాటును ఎదుర్కోవలసి వుంటుంది. రాజ్యం కోసం తమ ప్రాణాలు త్యాగం చేసిన వీరుల భార్యాబిడ్డల్ని పోషించాల్సిన బాధ్యత రాజ్యంపై ఉంది. క్రమశిక్షణతోకూడి, సరియైన సాధన సంపత్తి గలిగి, విశ్వాసంతోడి సంతృప్తిగలిగిన సైన్యం రాజ్య రక్షణకు అభివృద్ధికి ఎంతో అవసరం.

1.4.7. మిత్రుడు :

మిత్రుడంటే మరొక రాజ్యానికి సర్వంసహాధికారం కలిగిన పాలకుడు. ఇతర రాజ్యాలతో ఏర్పడ్డ వైవాహిక సంబంధాలవల్ల మండల సిద్ధాంతంతో కూడిన సంబంధ బాంధవ్యాలవల్ల కలిగిన మైత్రీవిధానం ఆంధ్రమహాభారతంలో కన్పిస్తున్నది.77 మిత్రులు రాజ్యరక్షణకు అత్యవసరంగా పనికి వస్తారు. ప్రత్యేకంగా మిత్రులు యుద్ధసమయాల్లో ఒక రాజ్యానికి ముఖ్యమైన బలాధారంగా ఉంటారు. ఒక రాజ్యానికి మిత్రులవల్ల ఏర్పడ్డశక్తి, కోశాగారంవల్ల లభించిన శక్తితో సమానంగా ఉంటుందని భారతం నిర్వచించింది. ఒక రాజ్యం ఉనికికి మిగిలిన రాజ్యాల గుర్తింపు అత్యవసరంగా భావింప బడింది. రాజు తన మిత్రవర్గాన్ని పెంపొందించు కోవాలని హితవు చెప్పబడింది.

77. మండల సిద్ధాంతాన్ని గురించి ఆరవ అధ్యాయంలో విపులంగా చర్చించబడింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మిత్రుని గూర్చి, మిత్త్రిధర్మాన్ని గూర్చి యీ విధంగా చెప్పబడింది.

'మిత్త్రిం డైహికములు నా
ముత్త్రికములు నైన భద్రములు దలకొలుపున్
మిత్త్రిధనంబులలోనను
మిత్త్రిఁడ యెక్కుఁడనుమాట మెత్తురు ప్రాజ్ఞుల్'78

'మైత్రిం బోలెడు ధర్మము
ధాత్రీదివిజులకు లేదు; దాని నడిపినం
బుత్రా; యేకర్మంబు ప
విత్రతయును వలవ; దది వివేకముఁ జేర్చున్'79

రాజుకు స్థిరమైన మిత్రుడు లభిస్తే కలిగే లాభం సువర్ణాదులు లభించిన దాని కంటె ఎక్కువ. ధర్మజ్ఞుడు, కృతజ్ఞుడు, రాజునెడ అనురాగం కలవాడు, కార్యం పట స్థిరమైన భావం కలవాడు ఉత్తమ మిత్రుడని మనువు చెప్పాడు.

'హిరణ్యభూమి సంప్రాప్త్యా పార్థివో నతథైధతే ।
యథామిత్రం ధ్రువం లబ్ధ్వా కృశామప్యాయితిక్షమమ్ ॥'

'ధర్మజ్ఞంచ కృతజ్ఞంచ తుష్టప్రకృతియేవచ
అనురక్తం స్థిరారంభం లఘుమిత్రం ప్రశస్యతే'80

నాడీజంఘుని కథలో 1. మిత్రునికుండవలసిన లక్షణాలను గురించి, 2. మిత్ర ద్రోహిని గురించి, 3. మానవుని దరిద్ర్యాన్ని పోగొట్టే విషయంలో మిత్రుడొక కారణభూతుడవుతాడని ఆంధ్రమహాభారత మిట్లా చెప్తున్నది.

1. ఉత్తమకులజుఁడు సుగుణా
యత్తుండు సస్నేహమతియు నగు మిత్త్రినకుం
జిత్త మెలర్చు తెఱంగునఁ
బొత్తు మనఁగవలయు శుభముఁ బొందవలసినన్'81

78. శాంతి. 3-526; 79. శాంతి. 5-102; 80. మనుస్మృతి. 7-208,209.
81. శాంతి. 3-527.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2. 'అరయ మిత్రద్రోహము
దారుణ మగుపాతకము; గృతఘ్నతకంటెన్
వైరము గొని విడువవలయు
నారెండుదెఱఁగులవారి నాప్తుల నైనన్'82

3. 'విను, మిత్తుఁడును రజతముఁ
గనకము బుద్ధియును నాల్గుకారణములు మ
ర్త్యుని దారిద్ర్యము వాయుట
కని దేవగురుండు సెప్పె నన్నిటిలోనన్'83

ఆది పర్వంలో సమానుల మధ్యనే మిత్రత్వం సాగుతుందని పేర్కొనబడింది.

'ధనపతితో దరిద్రునకుఁ దత్త్వవిదుం డగువానితోడ మూ
ర్ఖునకుఁ బ్రశాంతుతోడఁ గడుఁ గ్రూరునకున్ రణశూరునితోడ భీ
రునకు వరూథితోడ నవరూథికి సజ్జనుతోడఁ గష్టదు
ర్జనునకు నెన్విధంబునను సఖ్యము దానొడఁగూడ నేర్చునే'84

మిత్రుడు లేకుండా రాజుండ కూడదని భీష్ముడు చెప్తే దానికి ధర్మరాజు భీష్మునితో

'నృపుడెట్టిభంగి వానిమెదఁగరంబునమ్మదగ
నిక్కపుమిత్రుడు లేనిభర్తకున్ నయగతి నెల్లనేర'85
దని అడగ్గా,

నమ్మట, నమ్మకుండుట అనేవి రెండూ రాజుకుండ కూడదనీ నమ్మీ నమ్మకుండా చరించటమే ఉత్తమ మార్గమని భీష్ముడు సమాధానమిచ్చాడు.

82. శాంతి. 3-525; 83. శాంతి. 3.484; 84. ఆది. 5.204; 85. శాంతి. 2.350

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'నమ్మమి మృత్యువు, పెద్దయు
నమ్మట యపమృత్యువగుట నరపతి నమ్మీ
నమ్మక పనిగొనునది ని
త్యమ్మను సూక్ష్మమతిఁ దాను నరయగవలయున్'86

తనకు మేలుచేసే మిత్రుని చేత రాజు ఎల్లపనులు నడిపించాలి. మానావమానాలకు చలించక, విగత కిల్బిషుడై పనులుచేసే మిత్రుని రాజు తన రూపంగా తలస్తే సుఖసంపదలు కలుగుతాయి.

1.4.8. దుర్గము లేక పురము :

రాజ్య సంరక్షణ వ్యవస్థకు దుర్గం ఆధారం. రాజు యొక్క సకలసంపదలు దుర్గమందే కేంద్రీకరించబడ్డాయి. మన్వాదులు దుర్గానికి అధిక ప్రాముఖ్యాన్నిచ్చారు. యాజ్ఞవల్క్యుడు 'జనకోశాత్మగుప్తయె' అన్నాడు. ప్రజలను తనను, తన సంపదను రక్షించుకోవడానికి దుర్గమత్యవసరం. ఐదు-ఆరు-ఆమడల భూమితోను నిర్జలంగా ఉన్నచోట ధనదుర్గాన్ని రాళ్ళతో ఇటుకలతో దళసరికి రెండు రెట్లు. 12 మూళ్లకు తక్కువకాని పొడవుగలిగి, యుద్ధసమయంలో పైన తిరగడానికి వెడల్పుకలిగిన గవాక్షాలతో కూడింది మహీదుర్గం. అగాధమైన నీటిచే ఆవరింపబడ్డది అబ్దుర్గం. చుట్టూ ఆమడదూరం వృక్షకంటక గుల్మలతాదులతో వ్యాపించిన దాన్ని వార్షదుర్గం అంటారు. చతురంగ బలాలతో, యోధులతో కూడింది నృదుర్గం. చుట్టూ కొండలతో పర్యవేష్టింపబడి, ఇతరులు ప్రవేశించటానికి శక్యం కానట్టిది, అంతర్గత జలయుక్తమై బహు సస్యఫలవృక్షాదియుక్తమైనట్టిది గిరిదుర్గం. ఈ దుర్గాలన్నింటిలోకీ గిరిదుర్గ ముత్తమమైందని మనువు చెప్పాడు.

'ధన్వదుర్గం, మహీదుర్గ మబ్దుర్గం వార్క్షమేవ వా।
నృదుర్గం గిరిదుర్గంవా సమాశ్రిత్యవసేత్పురమ్'87
'సర్వేణతు ప్రయత్నేన గిరిదుర్గం సమాశ్రయేత్'

86. శాంతి. 2.351; 87. మనుస్మృతి. 7-70-71.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వ్యాసభారతం కూడా మనువు చెప్పిన దుర్గాల్నే చెప్పి, వాటిల్లో నృదుర్గం శత్రువుల కభేద్యమని పేర్కొన్నది. ఆంధ్రమహాభారతంలోకూడా 'దుర్గంబులనేక విధంబులు గలవు వానియందు నరదుర్గంబు వరిష్ఠంబు'88 అని చెప్పబడింది.

'పురము భంగియెట్లైన మేలు సెప్పంగ వలయు' నని ధర్మరాజు అడిగిన ప్రశ్నకు సమాధానంగా భీష్ముడు పుర, దుర్గ లక్షణాల్ని ఈ విధంగా చెప్పాడు.

'పరవులోఁతును గలపరిఘతోఁ బొడవును
ఘనమును నగుకోట గలిగి తగిన
వాకిళ్ల బలవుఁ గావలి నొప్పు రమ్యగృ
హవ్రాతములు గొమరారువీథు
లందంబులగు మేటియంగళ్లు నెల్లవ
స్తువులను శోభిల్ల సుజనబహుళ
మై ధాన్యములును ఘృతాదిరసద్రవ్య
ములును నాయంత్రములును బహువి
ధాయుధములు బిరుదు లగుయోధులును బండి
తులు విలాసినులును దూతముఖ్య
పరిజనములునెఱయఁ బరమోత్సవంబులు
మెఱయఁ బురము చెలువు మిగుల వలయు'89

చుట్టునూ లోతుగల పరిఘ, ఘనమగు కోట, రమ్యగృహాలు, అందమగు వీథులు, అన్ని వస్తువులచే నిండిన అంగళ్ళు, నానావిధ ధాన్యాలు, ఘృతాదిరస ద్రవ్యాలు, పరాక్రమ వంతులగు యోధులు, పండితులు, దూత, ముఖ్యపరిజనం మొదలగు వానిచేత పట్టణం శోభిస్తూ ఉండాలి.

88. శాంతి. 2-177; 89. శాంతి. 2-383.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'స్థలముఖ్యము లయ్యెడు పే
ర్కలయూళ్లల నెల్ల వెరపు గలిగిన విశ్వా
సులఁ బ్రభుత యిచ్చి భూపతి
నిలువవలయు వర్ణరక్షణీయత వెలయన్'[90]

కాబట్టి పెద్దపట్టణాల్ని ప్రముఖ స్థలాల్ని చూడటమంటు ఏమఱక యుండాలి. వెరవుగలట్టి విశ్వాసం గలవారిని నియమించి, వారిచే ప్రభుత్వం సాగించాలి. 'పుర రక్షణము దృఢంబుగ నరవర చేయంగ వలయు'[91] అని ఆశ్రమవాసపర్వంలో చెప్పబడింది స్వయం సమృద్ధమైన పురాన్ని కలిగిన రాజు యొక్క రాజ్యం ప్రకాశిస్తుంది. పురపరిపాలన రాజు స్వయంగా చెయ్యాలి.

'బహుధనధాన్యసంగ్రహము బాణశరాసనయోధవీర సం
గ్రహము నిరంతరాంతరుదకంబులు ఘాసరసేంధనౌఘసం
గ్రహము ననేకయంత్రములుఁ గల్గి యసాధ్యము లై ద్విషద్భయా
వహము లగు చుండ నొప్పునె భవత్పరిరక్ష్యము లైనదుర్గముల్'[92]

పరాయివాడు ప్రవేశించడానికి వీలులేకుండా కట్టుదిట్టంగా ఉండాలని, ధన ధాన్యాలతో, ధనుర్బాణాలతో, యంత్రాలూ వాటితోనూ, వీరభటులతోను సమృద్ధిగా ఉండాలని, నీళ్లకు, పశుగ్రాసానికీ వంటచెరకు మొదలైన వాటికి లోపం లేకుండా ఉండి దుర్గమంటే శత్రువులకు భయం కలిగేదిగా ఉండాలని నారదుడు ధర్మరాజుకు చెప్తాడు.

ఇట్లాంటి పురమందు రత్నము స్వర్ణము మొదలైన వాటితో నింపి బంధువుల కందరికీ సంతోషం కలిగేట్లు రక్షించాలి. రాజ్యంలో ముఖ్యమైన ఊళ్లను విశ్వాస పాత్రులైన వారికిచ్చి పాలించేట్లు చెయ్యాలి. అట్లాంటి ముఖ్యపట్టణాలు చోరులచే చెడకుండా క్రూరుల దాడినుండి కాపాడుతూ, పన్నులధికంగా పుచ్చుకోక, ప్రజలు సంతోష పూర్వకంగా ఇచ్చిన అర్పణాలను గ్రహిస్తుండాలి.

'చోరులచేఁ జెడకుండం
గ్రూరులచేఁ జావకుండఁ గువలయజనులన్

90. శాంతి. 2-380; 91. ఆశ్రమ. 1-57; 92. సభా. 1-53.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జారులచేఁ బడకుండ ధ
రా రమణుఁడు నేర్పు గలిగి రక్షింపఁదగుటన్'....

'అతి మిగులఁగొనుట గ్రేపులఁ
బొరిమాలం బిదికినట్ల భూవర కడుపున్
వెంపునఁ బెనిచిన యట్టగు
నరపతి ప్రజచేత నప్పనము దగఁగొనినన్'93

ప్రతి గ్రామమందూ లౌక్యులను, విద్వాంసులను కలిపి కూటంగా చేసి వారు గ్రామాలకు కావలసిన సౌఖ్యాలను విచారించి, నేరస్థులను విచారిస్తూ వివిధాంశాలను పరిష్కరించేవారు. ప్రతి గ్రామమందూ దేవాలయం, సత్రం మొదలైన పుర మందిరాలున్నట్లూ, గ్రామనౌకరులూ, వివిధశ్రామికులూ మొదలైన సౌకర్యాలన్నీ ఉన్నట్లూ భారతంలో అక్కడక్కడ కావింపబడ్డ పురవర్ణనల్ని పరికిస్తే స్పష్ట మవుతుంది.

కోటను వెయ్యికళ్లతో చూచుకోవాలి. గడ్డీ, ఉలవలూ మొదలైన పశు గ్రాసమూ, ధాన్యము,వంటచెరకు, నెయ్యి, నూనె, ఆయుధాలూ, మందులు, భయంకర మైన యంత్రాలు, నూతులు అన్నీ కోటలో పుష్కలంగా ఉండాలి. ధైర్యానికి, శౌర్యానికి పేరుపడ్డ యోధుల్ని తగినంత మందిని ఉంచుకోవాలి. పగవాళ్లు దండెత్తి వస్తే దారిలో గడ్డీ, కట్టెలు, నీళ్ళు. వడ్లు లేకుండా చెయ్యాలి94.

ధనధాన్యాదులను, జలాశ్రయాలను ఆయుధాల్నే కాక ఇతరవస్తు జాలాన్ని కోటలో రాజులు భద్రపరిచేవారు. ఎత్తైన కోటగోడలు కలిగి, అన్నివైపులా నీటిచే పరివేష్టితమైన కందకాలు గలిగి, ఒకేఒక ద్వారం ఉన్న దుర్గం రక్షణ విషయంలో చాలా ప్రశస్తమైందని శాంతిపర్వంలో చెప్పబడింది. రాజ్య భూ భాగంలో అన్ని విధాలైన దుర్గాలు నిర్మింపబడ్డాయి. ముఖ్యంగా సరిహద్దు ప్రాంతాల్లో రాజ్య రక్షణకు మూలమై అవి విలసిల్లాయి.

సార్వభౌమాధికారానికి కేంద్రస్థానమై, రాజ్య యంత్రాంగానికి రాజధాని కీలకస్థానమైంది.95 రాజధాని కోటచే సంరక్షింపబడేది. గిరివ్రజం, రావణుని

93. శాంతి. 2.387 to 389; 94. శాంతి. 2.284;
95. P.V. 1Kane - op. cit. p. 78

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాజధానిమైన లంకానగరం. ఇంద్రప్రస్థం మొదలైన నగరాలు ఎత్తైన గోడలచే, అగడ్తలచే రక్షింపబడేవి. యుద్ధసమయాల్లోను అత్యవసర పరిస్థితుల్లోను, నగర ద్వారాలవద్ద ఆగంతకుల ప్రవేశాన్ని రాజు హస్తినాపురంలో, ఇంద్రప్రస్థపురంలో, ద్వారకానగరంలో, రాజగృహాల్లో నిరోధించినట్లు చెప్పబడింది.

'ఉరుతర హర్మ్యమాలికల నొప్పు గిరివ్రజ మన్పురంబుఁ గాం
చిరి నవసౌరభప్రసవచిత్రవనావళి గల్గుదాని నె
వ్వరికి దురాసదంబు లగు వజ్రమయోన్నత వప్ర చారుగో
పురములదాని, నయ్యలకఁ బోలెడుదాని మహార్థసంపదన్'96

గిరివ్రజ పట్టణం ప్రవేశసాధ్యం కానిది. దుర్గ బలంచేత ఎవ్వరూ దీన్ని జయించలేరని భీమార్జున కృష్ణులు చైత్యకగిరి శృంగానికి వెళ్లి భేరులను భేదించి ప్రవేశించినట్లు చెప్పబడింది.

నలుడు తన నిషధదేశానికి తిరిగి వచ్చేటప్పుడు, దక్షిణ గోగ్రహణ సందర్భంలో విరాటుడు కౌరవులను ఓడించి పశుగణంతో తిరిగి వచ్చేటప్పుడు, కల్మాషపాదుడు తన రాజ్యానికి తిరిగి వచ్చేటప్పుడు, కృష్ణుడు పాండవ దూతగా హస్తినాపట్టణానికి వెళ్లినపుడు, కురుక్షేత్ర సంగ్రామానంతరం యుధిష్ఠిరుడు విజయాన్ని సాధించి హస్తినా పట్టణానికి తిరిగి వచ్చినపుడు, నగరాలు అలంకరింపబడ్డాయి.

రాజధానిని సంరక్షించడమే రాజుకున్న ముఖ్యవిధుల్లో ఒకటి.

1.4.9. రాజ్యానికీ వివిధాంగాలకున్న సంబంధం :

రాజ్యాన్ని ఒక సజీవమైన వ్యవస్థగా భారతం భావించింది. రాజ్యం యొక్క వివిధాంశాలు లేక అంగాలు ఒక దానిపై ఒకటి ఆధారపడ్డట్లు తెలుస్తున్నది. ప్రతి అంశానికి ప్రత్యేకమైన విధులున్నాయి. అయితే వాని మధ్య ఐక్యం సంఘటిల్లితే రాజ్యం ఏర్పడుతుంది.

సార్వభౌమాధికారానికి ప్రతీకమైనరాజు, చక్కగా నిర్వహింపబడే పరిపాలనా

96. సభా. 1.173.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యంత్రాంగం. పుష్కలమైన వనరులతో కూడిన భూభాగం, దానికి తోడు జన బాహుళ్యం, ఆర్థిక సుస్థిరత లేక స్వయం సమృద్ధి, సైన్యాన్ని కోటలను రక్షించుకునే చక్కని రక్షణ వ్యవస్థ, చక్కని రాజధానీనగరం, మిగిలిన రాజ్యాలందరి చేత గుర్తింపును పొందటం మొదలైన లక్షణాలు రాజ్యం యొక్క అస్తిత్వానికి అత్యవసరమని ఆంధ్రమహాభారతంలో విశదీకరింప బడ్డది.

రాజుకు రాజ్యానికి మధ్య వివిధాంగాలు పరస్పర సహాయ సహకారాలుగా ఉండటం అత్యవసరమైన ధర్మం. రాజు యొక్క శక్తికి కోశాగారం, సైన్యం మూలం. సైన్యం కోశంపై ఆధారపడి ఉంది. రాజ్యంలోని ఆర్థిక ఇబ్బందులు సైన్యంమీద దెబ్బతీస్తాయి. తమ లక్ష్యం సాధించడంకోసం సామ, భేద, దండ ఉపాయాల్లో రాజ్యం చేపట్టే పద్ధతిని విధానమంటారు. శత్రువుల్ని జయించి రాజ్యాన్ని రక్షించడానికే కోశం, సైన్యం ఉద్దేశింపబడ్డాయి. రాజ్యంయొక్క సప్తాంగాలు ఒక దానిమీద ఒకటి ఆధారపడి ఒక్కొక్కటి మరో అంగంయొక్క సహకారాన్ని పొందుతుంటాయి. ఒకదాని యొక్క గుణాలు మరొక దానియొక్క గుణాలద్వారా వ్యక్తమవుతాయి.

1.4.10. రాజ్యం - దండనీతి :

రాజ్యం అంటే ఆంధ్రమహాభారతం దృష్టిలో ప్రాథమికంగా దండనావ్యవస్థ. రాజ్యాధికారం శక్తిమంతంగా ఉండటానికి కారణం దండనే. దండన యొక్క భయంతో ప్రజలు వారివారి కర్తవ్యాల్ని నిర్వహిస్తూ కొన్ని నియమాల్ని పాటిస్తూ ప్రశాంతంగా సంఘంలో జీవిస్తారు. రాజ్యాన్ని అభివృద్ధి చేయడంలోనూ, సుస్థిరం చెయ్యడంలోనూ, రక్షించడంలోనూ అధికారశక్తి ప్రముఖపాత్ర వహిస్తున్నది. రాజ్యాభివృద్ధిచేసి రాజు తన బలాన్ని పెంచుకోవాలని పదేపదే చెప్ప బడింది. దండానికి గాని, శిక్షకుగాని అధికారశక్తే ఆధారం. ఆంధ్రమహాభారతం రాజ్యాన్ని శక్తి వర్గానికి చెందినట్లు భావించింది. అంతేకాక సంఘంలోని శక్తి ద్వారాలన్ని రాజ్యం అదుపులో ఉంచడమేగాక పర్యవేక్షిస్తుందని మహాభారతం చెప్తున్నది. రాజ్యం ఒక కేంద్రీకృతమైన వ్యవస్థ. రాజ్యపరిపాలనా విధానానికి రాజు శిఖరప్రాయంగా ఉంటాడు. విస్తృతమైన అధికారాల్ని తన చేతుల్లో పెట్టుకొని రాజు చారులద్వారా తన అధికారులు ఎలా పని చేస్తున్నారో గమనిస్తాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1.5.0. రాజ్యం యొక్క విధులు-ధ్యేయం :

ప్రజలను రక్షించడం రాజ్యం యొక్క ప్రథమ కర్తవ్యం. ఇక్కడ రక్షించడం అనే దాన్లో రాజ్యం యొక్క విధులు చాలా ఇమిడి ఉన్నాయి. రాజ్యం యొక్క అంతరంగిక వ్యవహారాల్లో సాంఘిక వర్గాల మధ్య ఏర్పడ్డ గందరగోళాన్ని నివారించాలి. ప్రజాజీవనంలో నెలకొన్న శాంతి భద్రతలను, ప్రజల ఆస్తిపాస్తులను దొంగిలించే దోపిడీ గాండ్రను, దొంగలను సమూలంగా నాశనం చెయ్యటం రాజ్యం యొక్క బాధ్యత. మోసం, నయవంచన, దుర్మార్గం మొదలైన వాటిని రాజ్యం నుండి తరిమి వెయ్యాలి. ముఖ్యంగా రాజ్యం స్త్రీలను, వారి ఆస్తిని, పిల్లలను, అనాధలను, వృద్ధులను వితంతువులను వికలాంగులను రక్షించాలి. దారిద్ర్యాన్ని భిక్షాటనాన్ని రాజ్యం నుండి పారద్రోలాలి. న్యాయపరిపాలన ద్వారా ధర్మవ్యతిరేకులైన దుర్మార్గులను శిక్షించడం, అదుపు చెయ్యటం రాజ్యం యొక్క కర్తవ్యం. రాజ్యంలో సాంఘిక పరమైన అశాంతిని, గందరగోళాన్ని సృష్టించే పానశాలలను వేశ్యలను, విటులను, నటులను జూదరులను, జూదగృహ నిర్వాహకులకు సంబంధించిన కార్యక్రమాల్లో జోక్యం చేసుకుని నిరోధించే శక్తి రాజ్యానికి ఉంది.

ప్రజల ఆర్థిక జీవన విధానంలో రాజ్యానికి ప్రముఖపాత్ర ఉంది. రాజ్యం బంజరు భూముల్ని వ్యవసాయ యోగ్యంగా ఫలవంతంగా తయారు చెయ్యాలి. అడవులను కాల్చి వ్యవసాయ నిమిత్తం పరిశుభ్రపరచటం అనేదానికి కృష్ణార్జునులు ఖాండవ వనాన్ని దహించడమనేదే ఉదాహరణమని ఆచార్య డి.డి. కోశాంబి అభిప్రాయం. పాండవులు ఖాండవప్రస్థానికి వెళ్ళి అక్కడ తమ రాజ్యాన్ని ఏర్పాటు చేసుకుని స్థిరపడ్డారు. దుర్భిక్ష పరిస్థితుల్లో రాజు ప్రజలనుండి తనకు చెల్లించవలసిన ధనాన్ని స్వీకరించరాదు. విద్వాంసులకు ధర్మాత్ములకు రాజ్యం ఉద్యోగాన్ని కల్పించాలి. వారివారి రంగాల్లో ఉద్దండులైన వారిని రాజ్యం ప్రోత్సహించి తగిన సహాయాన్ని అందించాలి. వ్యాపార వాణిజ్యాభివృద్ధికి రాజ్యం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలి. వర్తక వాణిజ్యాలు చేసేవారికి అధికమైన పన్నులు వేయకుండా వారు నిర్భీతితో జీవింపగలిగే ఏర్పాటు రాజ్యం చెయ్యాలి.

దేశికులను, పురోహితులను, ధానుష్కులను, ఖగోళ శాస్త్రవేత్తలను, వైద్యులను, జ్యోతిశ్శాస్త్రవేత్తలను, వాస్తుశాస్త్రనిపుణులను, మిగిలిన శాస్త్రాల్లో పండితులైన వారిని రాజ్యం పోషించాలి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాజ్యం నిర్వహించే కార్యక్రమాలను ఆంధ్రమహాభారతం పితృస్వామ్య దృష్టితో దర్శించింది. రాజును ప్రజలయొక్క తల్లిదండ్రులనుగా అభివర్ణించింది. రాజు ప్రజలపట్ల అనురాగాన్ని చూపిస్తూ వారిశ్రేయస్సుకు పాటుపడుతూ తన సొంత బిడ్డలపట్ల ప్రవర్తించినట్లు రాజు ప్రజలపట్ల ప్రవర్తించాలి.

'విను, గర్భిణి ప్రజబ్రదుకున
కనురూపము లైనయట్టి యాహారంబుల్
గొనుగతిఁ బతి ధరణీప్రజ
మనికికిఁ దగ నడుచునది తమకిగా కెప్పుడున్'97

గర్భిణీ స్త్రీకి ముఖ్యమైన విషయాల నన్నింటిని ప్రక్కకు నెట్టి తన గర్భంలో ఉన్న బిడ్డయొక్క ఆరోగ్య క్షేమాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చినట్లు రాజుకూడా ప్రజల అభివృద్ధిని సంక్షేమాన్ని సుఖాన్ని తమ ఏకైక లక్ష్యంగా భావించాలని భీష్ముడు హితోపదేశం చేశాడు.

1.5.1. రాజ్యం యొక్క విధులు :

ఈ విధంగా రాజ్యం వ్యక్తి యొక్క ప్రాథమికావసరాల్ని తీర్చి సుఖసంతోషాల్ని సమకూరుస్తుంది. ఇక రాజ్యం యొక్క విధులను సంగ్రహంగా ఈ విధంగా పేర్కొనవచ్చు.

1. అంతర్ రాజ్యాల దండయాత్రలనుంచి, ఆంతరంగిక రుగ్మతలనుంచి ప్రజలను కాపాడటం.

2. ఆస్తులకు రక్షణ కల్పించి, కుటుంబం, వర్ణము మొదలైన సాంఘిక వ్యవస్థలను కాపాడి వర్ణాశ్రమ ధర్మాన్ని నెలకొల్పడం.

3. బలహీనులను, వృద్ధులను, పేదలను వికలాంగులను, అసహాయులైన పిల్లలను, వితంతువులను అనాధలను కాపాడటం.

4. సంఘంలో నెలకొన్న వివిధదురాచారాలను నిరోధించి నిర్మూలించటం.

97. శాంతి. 2.179.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

5. ఆర్థికాభివృద్ధికి దోహదం చేసే కార్యకలాపాల్ని ప్రోత్సహించి, ప్రజల జీవనాన్ని సుఖమయం చేయటం

6. విద్వాంసులను ఆదరించటం

మొదలైనవి రాజ్యం యొక్క ముఖ్యమైన విధులు

1.5.2. రాజ్యం యొక్క ధ్యేయం :

మానవులకు సుఖసంతోషాలతో కూడిన జీవితాన్ని కలగజేయడమే రాజ్యం యొక్క ముఖ్యలక్ష్యమని ఆంధ్ర మహాభారతంలో వర్ణింపబడింది. ప్రాచీన భారతీయుల యొక్క ఆదర్శవంతమైన ఉత్తమజీవితం చతుర్విధ పురుషార్థాలైన ధర్మార్థ కామమోక్షాల ననుసరించిసాగింది. ప్రతివ్యక్తీ పైన చెప్పిన చతుర్విధ పురుషార్థాలను అనుసరిస్తూ రాజ్యంలో సుఖసంతోషాలను పొందాలి.

1. ధర్మం : స్వధర్మానుష్ఠానమే ధర్మంయొక్క సారం. బాగా ఆచరించే టటువంటి స్వధర్మం పాలించాలని ఆంధ్ర మహాభారతం చెప్తున్నది. సంఘంలోఉండే షడ్గతుల్ని నివారించే గందరగోళం కంటే వ్యక్తులు తమ తమ ధర్మాల్ని చక్కగా అనుష్ఠించి ధర్మసాధనం చేసేటట్లు రాజ్యం శాసించాలి.

2. అర్థం : అర్థానికి ప్రయోజనం మానవుడార్జించుకున్న సుఖసంపదలతో భౌతికమైన ఆనందాన్ని పొందడమే. రాజ్యం మొదట ప్రజల ఆస్తిని సంరక్షించి, తర్వాత ఆర్థిక కార్యకలాపాలవల్ల సంపదను పొంది, ప్రజాజీవితానికి-భౌతిక ప్రాతిపదిక అవుతుంది. ఆ విధంగా ప్రజలు తమ సంపదను అనుభవించేటట్లు చేస్తుంది.

3. కామం : కామం అంటే స్త్రీ పురుషులు తమ వాంఛల్ని తృప్తిపరచుకొని సుఖాన్ని పొందటం. వివాహం, కుటుంబం, వర్ణం మొదలైన సాంఘిక వ్యవస్థలను రాజ్యం సంరక్షించాలి. అప్పుడే వ్యక్తులు తమ కోరికలను దృఢపరచుకొని సురక్షితమైన పద్ధతిలో సుఖాన్ని పొందుతారు. ఈ విధంగా ప్రజలందరూ సుఖశాంతులతో జీవిస్తూ వారివారి వృత్తులను సాగిస్తూ, వారివారి ఆచారవ్యవహారాలను స్వధర్మాన్ని ఆచరిస్తూ, వారిశ్రమకు తగ్గట్టు తాము సంపాదించుకున్న ఆస్తిని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఏ ఆటంకం లేకుండా అనుభవిస్తూ ఉండటమే భారతదేశ రాజ్యంయొక్క లక్ష్యమని ఆచార్య పి.వి. కాణే అభిప్రాయం.[99]

4. మోక్షం : రాజ్యంయొక్క తుదిలక్ష్యం మోక్షమే. జననమరణాలనే అంతులేని చక్రంనుండి జీవాత్మ పొందే ఉత్తమస్థితినే మోక్షం అంటారు. అంతరిక్ష లోకాల్లో శాశ్వతంగా ఉండాలంటే సరియైన మార్గాన్ని దర్శించేటందుకు మానవ విజ్ఞాన వికాసాలను పెంచాలి.ఈలక్ష్యాలను సాధించడానికి ప్రసిద్ధమైన ఋషులు తమ ఆశ్రమాలయందు నిర్వహిస్తున్నట్టి శాస్త్రీయమైన ఆధ్యాత్మిక కార్యకలాపాలను రాజ్యం ప్రోత్సహించి పోషించాలని డి.ఆర్. భండార్కర్ వక్కాణించాడు.[100]

99. P.V. Kane-op. Cit. p. 238-239;
100. DR Bhandarkar-op. cit. p. 199.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2. రాజు-రాజ ధర్మాలు-స్వరూప స్వభావాలు

2.0.0. రాజు :

ఆంధ్రమహాభారతం ప్రకారం రాజు రాజ్యానికి ప్రధానాంగం. రాజ్యంఅనే రాజకీయ సౌధానికి రాజు పునాదిరాయివంటివాడు. రాజులేకుండా రాజ్యంలేదు అనే విషయం శాంతిపర్వంలో రాజధర్మాలను గురించి చెప్పిన సందర్భంలో చెప్పబడింది. రాజరికం సమాజంలోని రాజకీయ నైతికప్రవర్తనను ప్రతిబింబింపచేస్తుంది. ఆంధ్రమహాభారతంలోని రాజకీయ, యుద్ధతంత్రాలు ముఖ్యంగా రాజుయొక్క వ్యక్తిగత లక్షణంపై ఆధారపడ్డాయి.

'యథారాజా తథా ప్రజా'- అన్నట్లు పవిత్రుడైన రాజును ప్రజలు ఆరాధిస్తారు కాబట్టి రాజు పవిత్రమైన నడవడి కలిగి ఉండాలని భారతం వాంఛిస్తున్నది.

'ప్రాచీన భారతదేశంలో సార్వభౌమాధికారం రాజులలో నిబిడీకృతమై ఉండేదని, రాజుయొక్క సార్వభౌమాధికారం రాజ్యాధికారానికి చిహ్నమని'- ఆచార్య హెచ్.ఎన్.సిన్హా అభిప్రాయం.[1] రాజు ద్వంద్వస్వభావాన్ని కల్గియుంటాడు. ఒక వ్యక్తిగా రాజుయొక్క నడవడి, శిక్షణ, సాధించిన విజయాల్ని బట్టి అతడు మొదటికోవకు చెందుతాడు. ప్రాచీన భారతదేశంలో రాజునిర్వహించే విధులను బట్టి, చెలాయించే అధికారం స్వభావాన్నిబట్టి క్రమంగా తదితర సమస్యం పరిష్కారం వల్ల అతడు రాజకీయ ప్రతినిధిగా రెండవకోవకు చెందుతాడు. ఆంధ్రమహాభారతంలో రాజరికాన్ని గూర్చి అనేకసందర్భాల్లో విస్తృతంగా వివరించబడ్డ విషయాల్ని ఇందులో విశ్లేషిస్తాను.

2.1.0. రాజు పుట్టుక :

రాజనీతి ఉద్భవాన్ని గూర్చి చర్చించే సందర్భంలో రాజుపుట్టుక వివరించబడింది. రాజుయొక్క పరమధర్మం ప్రజలను రక్షించడమే. మాన, లోభ. కామ, క్రోధాదులను జయించి, సమస్తజీవజాలాన్ని సమదృష్టితో పాలించి, నియమిత

1. Sovereignty in ancient Indian Polity. p. XVIII.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ధర్మాన్ని, నిశ్శంకతో ఆచరించే రాజును ప్రాచీనులు 'నావిష్ణుః పృథివీపతిః' అని కొనియాడారు. రాజు దైవాంశ సంభూతుడని భారతం కొనియాడినప్పటికీ రాజుపై కఠినమైన ఆంక్షలు విధించింది. ప్రజలను పాలించటానికి రాజుకుండాల్సినఅర్హతలను విపులంగా భారతం చెప్పింది.

2.1.1. రాజుకుండాల్సిన అర్హతలు :

"కులము గలవాఁడు శౌర్యము
గలవాడును నధికసేన గలవాఁడును భూ
తలమున రా జనునామము
విలసిల్లఁగఁ దాల్చు మూఁడువిధములపేర్మిన్"[2]

అని భారతంలో కులంగలవాడు, శౌర్యంకలవాడు, అధికసేనకలవాడు మాత్రమే రాజను నామానికర్హుడని చెప్పబడింది.

కాని శుచిమంతుడు, లోభరహితుడు, సత్యసంధుడు, శాస్త్రంతెలిసినవాడు, మంచిసహాయంకలవాడు, తత్వజ్ఞుడు, సకల లక్షణోపేతుడు, సుసంపన్నుడైనవాడే రాజను నామానికర్హుడని మనుస్మృతి అభిప్రాయపడుతున్నది.

"శుచినా సత్యసంధేన యథాశాస్త్రానుసారిణా।
ప్రణేతుం శక్యతే దండః సుసహాయేన ధీమతా"॥[3]

2.1.2. రాజు-నిర్వచనం :

రాజన్ శబ్దానికి 'రాజృదీప్తౌ' మూలమని నిరుక్తం. 'రాజ్' అంటే ప్రకాశించేదని అర్థం. ప్రజలను రంజింపజేసేవాడు. కాబట్టి 'రంజ్' అనే మూలధాతువు వచ్చిందని శాంతిపర్వం చెప్తున్నది. అతన్నే క్షత్రియుడంటారు. 'క్షత్' 'త్రయ్' అనేధాతువునుండి నిష్పన్నమైంది. అంటేగాయంనుండి, ఉపద్రవంనుండి స్వస్థత చేకూర్చేవాడు.

"బ్రాహ్మణ క్షత్రత్రాణతత్పరతఁ జేసి
క్షత్త్రియాభిధానంబు రంజనము నెల్ల

2. ఆది. 6.46; మనుస్మృతి. 7.31.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రజకుఁ జేయుటకతమున రాజనామ
మును బ్రవర్తిల్లె నానృపాలునకు నధిప!"[4]

2.1.3. రాచటికం :

రాచటికం వారసత్వంప్రకారం లభించినప్పటికినీ రాజ్యం రాజుసొంతంకాదు.

'సార్వభౌమస్యాపి నతస్యాం స్వత్వం' అని ధర్మశాస్త్రాలు స్పష్టంగా చెప్తున్నవి. ధర్మశాస్త్రాల ననుసరించిరాచటికం ప్రజాతంత్రం. ప్రజలకు రాజుపై అపరిమితమైన అధికారం ఉంది. ప్రజల అభీష్టానుసారమే రాజు తన వారసుడ్ని నిర్ణయించాలి. అధర్వవేదం రాజు ఎంపికను ప్రస్తావించింది [5] పి.వి.కాణే కూడా ఇదే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

"In the Atharvaveda [111.4.2] there is a reference to the election of a king, by the people. The people [visah) chose thee to govern kingdom, these quarters, the fire goddesses [chose thee].

In Atharvaveda [111.5 6,7] also there is a faint allussion to the election of a king by nobles. kingmakers; sutas and head men of villages, by the clever makers of chariots and the skilled workers in metals. These 'king makers' are called 'ratnins' in other vedic texts and the Tai. Br. 1.7.3 states in conncetion with the twelve offerings in the Rayasuya called 'ratninas' havinisl that the 'ratnins' give the [rastro] kingdom [to the king] so it appears that the conception was that the king got the kingdom from nobles high functionaries and the common people."[6]

---

4. శాంతి. 2.215; 5. అధర్వవేదం. 111.4.2; 111.5-7-8;
6. P.V. kane : History of Dharma Sastra :Vol. III. page.29

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2.1.4. రాజు : ఎంపిక

ప్రజలు తమ పరిపాలకుడ్ని తామే ఎన్నుకుంటారు. ఉత్తములైన మహర్షులు, జ్ఞానులు, గ్రామపెద్దలు, సామాన్యప్రజలు రాజును నియమిస్తారు. రామాయణంలో దశరధుడు ప్రజాభిప్రాయాన్ని తెలిసికొన్న తర్వాతే రాముడ్ని పట్టాభిషిక్తుడ్ని చెయ్యటానికి నిర్ణయించాడు.

ఇట్లాంటి ఘట్టాలు మహాభారతంలో అనేక సందర్భాల్లో కన్పిస్తున్నవి.

రాజు తన వారసుడ్ని నియమించే సందర్భాల్లో ప్రజలు తమ అభిప్రాయాల్ని తెల్పుతారు. ఆనాటి ఆచారాన్ననుసరించి జ్యేష్ఠుడే రాజ్యార్హుడు. రాజుకాని కెట్టి వాడర్హుడనే విషయాన్ని చర్చించాలి. రాజంటే క్షత్రియుడుకాడు. క్షత్రియవంశస్థుడైన పరిపాలనకు రాజనేపేరు వస్తుంది. మనుధర్మశాస్త్ర ప్రకారం వేదాధ్యయన, ఉపనయనాదిసంస్కారాల్ని పొందిన క్షత్రియుడే ఈజగద్రక్షణ న్యాయం తప్పకుండా నిర్వహించాలని ఉంది.

"బ్రాహ్మంప్రాప్తేన సంస్కారం క్షత్రియేణ యథావిధి।
సర్వస్యాస్య యథాన్యాయం కర్తవ్యం పరిరక్షణమ్"॥7

క్షత్రియశబ్దం ఉత్తమక్షత్రియునికే రాజార్హతను తెల్పుతున్నది. బ్రాహ్మణునకు ఆపద్ధర్మంగానే క్షత్రియ ధర్మం చెప్పబడింది.

క్షత్రియుని ధర్మం ప్రజాపాలనం. ప్రజారక్షణం. అని నాటివారు భావించారు. క్షత్రియుల్లో దుష్టులు, దురాగ్రహ ప్రేరితులు బయలుదేరి ప్రజాపీడనం చేసేవారు. వీరి ఔద్ధత్యాన్ని అణచడానికి సంఘంలో ఇతర వర్గాలవారు పూనుకునేవారు.

త్రేత ద్వాపర సంధికాలంలో పరశురాముడు క్షత్రియజాతిపై కోపించి ఇరువై ఒక్కసారి వారిని చంపి రక్తపు మడుగులు కట్టించాడని చెప్పబడింది. దీన్నిబట్టి ఆనాటి కొందరు క్షత్రియుల ఓద్ధత్యం తెలుస్తున్నది.8

ద్రోణ ద్రుపద వృత్తాంతాలు కూడా దీన్నే బలపరుస్తున్నవి. దుర్భర దారిద్ర్య పీడితుడై ద్రోణుడు తన్నుసమీపించినప్పుడు ద్రుపదుడన్న మాటలు క్షత్రియజాతి యౌద్ధత్యానికి నిదర్శనం.9

7. మనుస్మృతి 7-2-6; 8. ఆది. 1-78,79; 9. ఆది. 5-203.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాబట్టి ఇట్లాంటివారు కొందరున్నప్పటికీ ఆనాటిక్షత్రియులందరూ ప్రజా పీడకులు కారు. భీష్ముడు, ధర్మరాజు మొదలైన వినీతులైన క్షత్రియసత్తములెందరో ఉన్నారు.

మనువు పన్నెండవ అధ్యాయంలో వేదం తెలిసిన బ్రాహ్మణుడు రాజార్హుడన్నాడు. జ్యేష్ఠపుత్రునకేరాజర్హత చెప్పబడింది. జ్యేష్ఠుడు శారీరక మానసిక లోపాలు కలవాడయితే ఆతని తర్వాతవాడు రాజార్హుడు.

శంతన, పాండురాజులావిధంగానే సింహాసనమధిష్ఠించారు. జ్యేష్ఠునకెలాంటి లోపంలేక తన అభీష్టానుసారం రాజుకాకపోతే ఆతనికుమారులకు రాజ్యాధికారముంటుంది. అట్లాంటి అధికారం ప్రశ్నించలేనట్టిది. భీష్ముడు రాజ్యాధికారంపై హక్కును వదలుకొన్నప్పటికీ సంతృప్తిపడక దాశరాజు-

"నీ వఖిలధర్మవిదుఁడవు
గావున నీ కిట్ల చేయఁగా దొరకొనియెన్
భావిభవత్సుతు లిట్టిరె
నీవిహితస్థితియు సలుప నేర్తురె యనినన్"10

అని అనుమానాన్ని వెలిబుచ్చాడు. దానికి సమాధానంగా భీష్ముడు బ్రహ్మచర్యవ్రతాన్ని అవలంబించాడు. శారీరక మానసిక లోపాలచేత రాజ్యార్హుడు కాని జ్యేష్ఠుని కుమారులకు మాత్రం రాజ్యాధికారం లేదు. ఈ కారణంచేతనే పాండురాజు తర్వాత ధర్మరాజు యువరాజయ్యాడు. ధృతరాష్ట్రుని గ్రుడ్డితనంవల్ల దుర్యోధనాదులురాజ్యాధికారాన్ని కోల్పోయారు.

రాజ్యం వారసత్వ సంప్రదాయన్ననుసరించినప్పటికీ, దానికి కొన్ని హద్దులు కన్పిస్తున్నవి. వారసుని ఎన్నుకోవడంతో వృద్ధరాజు పూర్తిగా స్వతంత్రుడయినా పౌరులతో సంప్రదించందే వారసుడ్ని నియమించే అధికారం రాజుకు లేదు. ప్రజలు తమకున్న యీహక్కును ఉపయోగించిన ఘట్టాలు భారతంలో అనేకం. యయాతి కథలో ప్రజలు రాజుతో ఇట్లా అన్నారు.

10. ఆది 4-189.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"అవిచారం బని పల్క నోడెదము ధర్మాభిజ్ఞ నీయగ్రసం
భవు(డత్యున్నతశక్తియుక్తు(డు మహీభారప్రగల్భుండు భా
ర్గవదౌహిత్రు(డు పాత్రుడీయదు (డు లోకఖ్యాతు డుండంగ నీ
భువనేశత్వభరంబు(బూన్ప(దగునే పూరున్ జఘన్యాత్మజున్"11

యయాతి తన జరాభారాన్ని తాల్చినవాడే రాజార్హుడని, దీనికి శుక్రుని నియమం ఉందని, పితృవచనాన్ని పాటించే ఉత్తముడే రాజుగా ఉండటానికి అర్హుడని ప్రజలను సమాధాన పరిచాడు.

ప్రతీపునకు దేవాపి, శంతన, బాహ్లికులనే ముగ్గురు పుత్రులున్నారు. అందులో జ్యేష్ఠుడైన దేవాపికి చర్మరోగ ముంది. ఈ దోషాన్ని పేక్షించి ప్రతీపుడు దేవాపిని రాజుగా చేయదలచుకున్నాడు. కాని ప్రజలు తమ అసమ్మతిని తెల్పారు. బ్రాహ్మణులు, వృద్ధులు, పౌరజానపదులు ప్రతీపుని ప్రయత్నాన్ని నివారించారు, ప్రజాభిప్రాయాన్ననుసరించి రాజు దేవాపి పట్టాభిషేకాన్ని ఆపివేశాడు. మూడవవాడైన బాహ్లికునకు మేనమామ రాజ్యం సంక్రమించింది. అన్న ఆజ్ఞతో, ప్రజానుమతితో శంతనుడు తండ్రి అనంతరం రాజయ్యాడు. వ్యాసభారతంలో ఇట్లా ఉంటే దేవాపి బాల్యంలోనే తపోవనానికి పోవడంచేత శంతనుడు రాజయ్యాడని అనువాదంలో ఉంది.12

విచిత్ర వీర్యుని పుత్రులైన ధృతరాష్ట్ర పాండురాజులలో ధృతరాష్ట్రుడు గుడ్డివాడవటంచేత పాండురాజు రాజయ్యాడు. ధృతరాష్ట్రుడు తన కిష్టం లేకపోయి నప్పటికీ ప్రజలు తన్ను దండిస్తారనే భయంచేతనే ధర్మరాజును యువరాజుగా చేశాడు.

ధర్మమార్గంలో రాజ్యాన్ని పొందిన రాజుకు ప్రధాన కర్తవ్యం ప్రజాపాలనమే. 'ప్రజకనురాగమొంద పరిపాలనసేత' రాజుయొక్క ముఖ్యధర్మం. రాజు కితరధర్మాలకంటే ప్రజాపాలనమే శ్రేష్ఠమైన ధర్మమని మనువు చెప్తాడు.

"క్షత్రియస్యపరోధర్మః ప్రజానామేవపాలనం"

---

11 ఆది. 3-196; 12. ఆది. 4-114.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాజు సర్వులను పాలిస్తూ వర్ణాశ్రమధర్మాల్ని శాస్త్రానుసారంగా రక్షించాలని గౌతముడంటాడు. సధర్మంతో పాలించే రాజుకు

"ధర్మవర్తనులు సేనధర్మంబుననాలువపాలు, దండరహితుడైన మహావిభుని వారల (ప్రజల) చేసిన పాతకంబుల నాల్గవపాలు" చెందుతుంది.

"ఈఁగ కాలియంతయేనియు వీసర
పోవకుండ ధర్మమున నడచి
రయ్య తొంటిరాజు; లక్రోధ కామప్ర
యుక్త దండధరణ మొప్పఁగాక!"13

ఏ రాజును ప్రజలు సన్మానిస్తారో ఆ రాజే రాజనామానికి అర్హుడని భారతం ఘోషిస్తున్నది. ధర్మబద్ధుడైన రాజును సింహాసనార్హునిగ చేయాలని భారతకర్త అభిప్రాయం.

"కపటము లేక వైభవము గప్పక యొందొరుమీఁద రాజుపై
నపరిమితప్రియం బెసఁగ నల్గక యుండు ముదంబుఁ బొంది యే
నృపు విషయంబునం బ్రజ వినిర్మలవృత్తతఁ బుత్రభంగి నా
నృపు నృపుఁ డండ్రు గా; కితరునిం దగువా రెద నియ్యకొందురే."

2.1.5 రాజుల అధికారాలు-అవధులు :

రాజును సార్వభౌముడని కీర్తించి నప్పటికీ అధికార విషయంలో కొన్ని అవధులు విధింపబడ్డవి.రాజ్యంలో రాజుకు యధేచ్ఛాధికారాలు లేవు.రాజుచేసే నిర్ణయాలపై సలహాల నిస్తూ రాజును ప్రభావితంచేసే రాజపురోహితమార్గానికి చెందిన బ్రాహ్మణులు రాజుయొక్క దౌర్జన్యానికి మొదట ఆటంకం.

వర్ణాశ్రమ ధర్మాల దృష్ట్యా సాంఘిక వ్యవస్థలో ప్రత్యేకంగా ప్రయోగింపబడ్డ ధర్మం మానవుడుచేసే కర్తవ్యాన్ని నిర్వచిస్తుందని భావింపవచ్చు.రాజుయొక్క అధికారాలను పరిమితం చేసేవాటిల్లో ఇది రెండవది.

13. శాంతి. 2.335; 14. శాంతి. 2-190.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాజ్యంలోని వివిధ ప్రాంతాలలో పూర్వుల ఆచార సంప్రదాయ చట్టాలు రాజుయొక్క అధికారాలను పరిమితం చేసేవాటిల్లో ముఖ్యమైనది.

పట్టాభిషేకోత్సవ సమయంలో చేసే ప్రమాణం, మంత్రులతో చేసే సంప్రదింపులు, రాజదర్బారులో చేసే నిర్ణయాలు, ప్రజాభిప్రాయం మొదలైన అంశాలు రాజుయొక్క విధానాలచర్యలపై ప్రభావాన్ని చూపుతాయి.

రాజుయొక్క అధికారంపై ఉండే ఆటంకాలను రెండు తరగతులుగా విభజింపవచ్చు.

1. నీచమైన నిరంకుశత్వం నుండి రాజులను నిరోధించడం.

2. రాజు తన విధులను నిర్వర్తించక నిర్లక్ష్యం చేస్తే శిక్షించడం.

గౌతమ స్మృతి బ్రాహ్మణులను శిక్షించే అధికారం రాజుకు లేదంది. రాజు బ్రాహ్మణుల యెడల వినయంతో చరించాలి. వినీతాత్ముడైన రాజు నశింపడని మనుస్మృతి చెప్తున్నది.

"తేభ్యోఽధిగచ్ఛేద్వినయం వినీతాత్మాపి నిత్యశః
వినీతాత్మా హి నృపతిర్న వినశ్యతి కర్హిచిత్"॥[15]

అంతేగాక అవినయవంతుడై బ్రాహ్మణులను గౌరవించని రాజు సపుత్రబాంధవంగా నశిస్తాడని మనుస్మృతి.

"బహవోఽవినయాన్నష్టారాజానః సపరిచ్ఛదాః।
వనస్థాఅపి రాజ్యాని వినయాత్ప్రతిపేదిరే"॥[16]

బ్రాహ్మణులను గౌరవించక అగౌరవపరిచేరాజులు అపకీర్తి పాలవుతారని భారతం నొక్కి చెప్తున్నది.

"ధరణీసుర ధనహరణము
దురిత తమము నృపున కధికదోషము నృగగో

15. మనుస్మృతి. 7.39; 16. మనుస్మృతి. 7.40;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

హరణక్రియ విప్రస్వా
హరణము భూపాలవరున కాపద దెచ్చున్"17

అంతేగాక

"శిలఁ ద్రెంపఁబోయి యినుమును
జలములు గొని కాల్పఁ గడఁగి చవి యనలంబుం
బొలియును రాజును విప్రుల
కలిగి చెఱుపఁబోయి తాన యనయంబు జెడున్"18

బ్రాహ్మణుల నవమానించి మరణించిన రాజుల చరిత్రలు ఆంధ్ర మహాభారతంలో కన్పిస్తున్నవి.

1. శమీకునిపై చచ్చిన సర్పాన్ని మెడలో వేసి అవమానించిన పరీక్షిత్తు విప్రుని శాపకారణంగా మరణించాడు.

2. దుర్యోధనుడు మైత్రేయ మహర్షిని అవమానించడంచేత శాపాన్ని పొందాడు.

3. కర్ణుడు విప్రుని శాపంవల్లనే మరణించాడు.

విప్రులను అవమానించడంచేత రాజులు నశిస్తారని చెప్పిన భారతం శాంతుడు, ధర్మపరుడైన విప్రుడే గౌరవానికర్హుడని స్పష్టపరిచింది.

విప్రులలో దండార్హులను గూర్చి శాంతిపర్వంలో ఈ విధంగా చెప్పబడింది.

"శాంతుఁడు గా కని నాయుధ
వంతుండై కవియు విప్రు వసుధేశుఁడు వే
దాంతి నయిన హింసించుట
యెంతయు ధర్మంబు శ్రుతులు నిట్లని చెప్పన్"19

"గురుతల్పగు భ్రూణహానున్
నరేంద్రవిద్వేషి బ్రాహ్మణఘ్నునిఁ బెలుచన్

17. అనుశాస. 2.440; 18. శాంతి. 2.172;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ధరణి వెడల నడువవలయు
శరీరనిగ్రహము సేయఁజన దెయ్యడలన్"[19]

2.1.6. రాజు-అధికార లక్షణ సమన్వయం :

అధికారకమైన ప్రాచీనశాస్త్రాల నాధారంగా రాజుకున్న అధికారాల్ని గురించి మూడంశాలను ఆచార్య ఇ. హెచ్. హాప్కిన్స్ ప్రతిపాదిస్తున్నాడు.[20]

1. రాజు సత్కులీన వంశ సంజాతుడై ఉండాలి.

2. బలవంతుడై ధైర్యవంతుడై స్థిరమైన నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలి.

3. సైన్యాన్ని నడపడంలో నైపుణ్య ముండాలి.

ప్రాచీన వంశచరిత్ర, వంశముయొక్క కుటుంబముయొక్క పవిత్రత, ఆదర్శవంతమైన ప్రవర్తన, సామాజికశ్రేయస్సును సాధించడంలో వారు వహించిన ముఖ్యపాత్ర, ఆ కుటుంబంయొక్క ఐశ్వర్య సంపద మొదలైనవి సత్కులీనత కుండాల్సిన లక్షణాలు. ప్రాచీన భారతీయ రాజ్యాంగ లక్షణాలు ఆదిమ తెగలకు సంబంధించినవి కాకపోవటంచేత పైలక్షణాలు ప్రముఖపాత్ర వహిస్తున్నాయి.

రాజుకు వ్యక్తిగతమైన బలపరాక్రమాలు, సైన్యాన్ని నడిపించడంలో నేర్పు, సామర్థ్యం, స్థైర్యం, సాధించిన విజయపరంపర, యుద్ధ సమయాల్లో సమాజాన్ని పరిరక్షించే సమయ స్ఫూర్తి ఉండాలి.

ఈ అర్హతల్లో ఏ ఒక్క లక్షణమైనా దేశాధిపత్యాన్ని సిద్ధింప చేయగలదని చెప్పటం ఈ సిద్ధాంతంలోని అంతరార్థం.[21]

మౌలికంగా రాచరికం, సైన్యాధ్యక్షపదవి ఒక వ్యక్తిలో ఉండేదని ఆచార్య ఇ.డబ్లు. హాప్కిన్స్ చేసిన సూచనతో మనం ఏకీభవించవచ్చు.[22]

హాప్కిన్స్ యొక్క సిద్ధాంతం రెండు అంశాలపై ఆధారపడి ఉంది. ద్రోణ నిర్యాణానంతరం కులీనులు, సైన్యాధ్యక్షులు, మంత్రులు అందరూ కలిసి కౌరవసేనకు కర్ణుని సేనాధ్యక్షునిగా ఎన్నుకున్నారు. కుమారాస్త్రవిద్యాప్రదర్శనానంతరం

19. శాంతి.2.175,176; 20. 21. N.N. Law:op.cit:p97 22. JAOS vol xiiip.215

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కర్ణునికి గావించిన పట్టాభిషేకం రాజ వంశస్థుల పట్టాభిషేకాన్ని పోలిఉంది.[23] కాబట్టి రాచరికం, సైన్యాధ్యక్షపదవి ఒకటే. లేక ఒకే వ్యక్తిని రాజుగా పట్టాభిషిక్తుడ్ని చేసే ప్రాచీన ఆచారం కర్ణునియెడల సార్థకమైంది. దీన్నిబట్టి సహజంగా రాచరికం, వ్యక్తిగతంగా సాధించిన సైనిక విజయాల ఫలితమని తెలుస్తున్నది.

యుద్ధంలో తన ప్రాణాలను రక్షించు కొనేందుకు తనతోటి సైనికులను మోసగించి వెళ్ళిన రాజును చంపాలని శాంతిపర్వంలో చెప్పబడింది. యుద్ధం చేయని రాజును, వేదాలను విస్మరించి భార్యా పుత్రులను అధికంగా ప్రేమించే బ్రాహ్మణుణ్ణి పాము ఎలుకల్ని మ్రింగినట్లు భూమాత వారిని మ్రింగుతుంది. కాలక్రమేణ రాజులు తమ అధికారాన్ని సుస్థిరపరచుకొని సైన్యాలను ఏర్పరచుకున్నారు.

క్షత్రియుల శౌర్యపరాక్రమాదులను, సైనిక సామర్థ్యాన్ని సంప్రదాయబద్ధంగా ఆంధ్ర మహాభారతం ప్రస్తుతించింది. ప్రాచీన భారతీయ రాజనీతిలో ఒక తెగనుండి ఎన్నుకోబడ్డ సైనికాధ్యక్షుడే క్రమంగా దైవత్వంతో కూడిన రాచరిక వ్యవస్థగా రూపొందుతాడు.

అధికమైన బాధ్యతలు, విస్తృతాధికారాలు, రాజు చేతుల్లో కేంద్రీకరించడం వల్ల రాజులు సక్రమంగా విద్య నభ్యసించేవారు. 'సమరము రాజులకు ఉత్తమకర్మ'మని అది స్వధర్మ మని చెప్పబడింది.

2.1.7 రాజులు-విద్యలు :

విద్యాభ్యాసకాలంలో శిష్టులయొద్ద త్రయీ (మూడు వేదాలు) అన్వీక్షకీ(తర్క శాస్త్రం) శాస్త్రాలను అధ్యక్షులయొద్ద వార్తను (అర్థానర్థవివేచనవిద్య) [వార్తయందే జగత్తంతా నిలిచి ఉంది. వార్త విషయంలో రాజు అత్యంత శ్రద్ధ వహించాలి. వార్త లేనినాడు జగత్తంతా అంధకారంతో నిండి ఉంటుంది.[24] అదే సమాచారశాఖ] సిద్ధాంతం-ప్రయోగం తెలిసిన వారివద్ద దండనీతిని రాజపుత్రుడు నేర్చుకోవాలి.

ఈకాలంలో ధనుర్విద్యాకౌశలం అపూర్వంగా విలసిల్లింది. ధనుర్వేదంలో పరిపూర్ణత పొందిన పరశురాముడు, గాంగేయుడు, ద్రోణుడు, అర్జునుడు ముఖ్యంగా పేర్కొనదగ్గవారు. అర్జునుడు అంధకారంలో కూడా బాణప్రయోగం చేయుటం నేర్చుకున్నాడు.[25]

---

23. ఆది.6.49; 24. సభా.1.51; 25. ఆది.5.228,229.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాజకుమారులకు విద్యనేర్పేందుకు సమర్థులైన ఆచార్యులను నియమించే వారు. మొదటి ఆచార్యుడు కృపుడు. ఇతడు పాండవ, ధార్తరాష్ట్రులకు,యాదవులు మున్నగు రాజకుమారులకు ధనుర్వేదం చెప్పేవాడు.[26] కౌరవపాండవులకు విద్య నేర్పేందుకు ద్రోణాచార్యుడు నియమింపబడ్డాడు.[27] ఆచార్యునకు సంపూర్ణ స్వాతంత్ర్యం ఉన్నట్లు తెలుస్తున్నది. ఉన్నత వంశీయులకు మాత్రమే ప్రవేశార్హత ఉన్నది. ఏకలవ్యుని వంటి నిశితబుద్ధికి ప్రవేశం లభించలేదు. కర్ణుడు సూతనందను డవటంవల్లనో ఏమో ఈ విద్యాస్థానమందు స్థానంలభించలేదు.

బలరాముడు, శల్యుడు, భీముడు, దుర్యోధనుడు, గదాయుద్ధవిశారదులు.

అభిమన్యుడు

"వేద మంగయుతంబుగాఁ జదివెన్ ధనంజయుతో ధను
ర్వేద మిమ్ముగ నభ్యసించెఁ బ్రవీరవైరిపతాకినీ
భేదమార్గము లెల్ల నేర్చె నభేద్యవిక్రమసంపదన్"[28]

భీష్ముడు, కర్ణుడు ఆయుధవిద్యలో పరశురాముని శిష్యులు. యుధిష్ఠిరుడు వేదాలు, ధర్మశాస్త్రాలు, స్మృతులను అభ్యసించారు. రాజులుకాక యోధుల తరగతికి చెందిన సభ్యులు ఇతర శాస్త్రాలను విస్మరించి ప్రాథమికంగా సైనికశిక్షణ పైనే తమ దృష్టిని కేంద్రీకరించారు. కానీ సింహాసనాన్ని అధిష్ఠించవలసిన రాజకుమారులు వేదాలు, దండనీతి తదితర శాస్త్రాలతో బాటు సైనిక విద్యను కూడా అభ్యసించారు.

భారతంలో రాజులు అభ్యసించిన విద్యలవల్ల రెండు ప్రయోజనాలున్నాయి.

1. రాజులు తమ విధులను ఆచరించేందుకు, సైనిక పౌరసంబంధమైన విధులను వేగంగా నిర్వహించేందుకు విద్యలు తోడ్పడేవి.
2. ఈవిద్యలు రాజుల్లో నైతిక క్రమశిక్షణను పెంపొందించడానికి, తమ ఆవేశాలను, అభిరుచులను, సక్రమమైన మార్గంలో తీర్చిదిద్దు వడానికి ఉపయోగపడతాయి. రాజ్యానికి సంబంధించిన పద్దెనిమిది తీర్థాల్లో యువరాజొకడు.

2.1.8. రాజులు - పట్టాభిషేకాలు :

రాజకుమారులు తమవిద్యను ముగించుకొన్న తరువాత అందులో రాజు యొక్క జ్యేష్ఠకుమారునిగాని, లేదా కుమారులు లేని పక్షంలో సోదరునిగాని,

26. ఆది.5.192; 27.ఆది.5.222-231; 28.ఆది.8.227;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాబోయే రాజుగా ప్రకటించే ఆచారం ప్రాచీన భారతదేశంలో ఉంది. ఆంధ్రమహాభారతంలో భరతునకు, యుధిష్ఠిరునకు, దుర్యోధనునకు, సత్యవంతునకు, భీమునకు యౌవరాజ్యాభిషేకం జరిగినట్లు తెలుస్తున్నది.

యౌవరాజ్యపట్టాభిషేక సమయానికి దుర్యోధనుడు, యుధిష్ఠిరుడు, సత్యవంతుడు మిక్కిలి చిన్నవారు. కాని భీముడు వయోవృద్ధుడు. దీన్నిబట్టి యువరాజుగా ప్రకటింపబడేందుకు వయఃపరిమితి నిబంధనలేనట్లు తెలుస్తున్నది. సింహాసనాన్ని అధిష్ఠించబోయే యువరాజు రాజ్యంలో పరిపాలనానుభవాన్ని సంపాదించుకునేవాడు. యౌవరాజ్యపట్టాభిషేకం ద్వారా సింహాసనాన్ని అధిష్ఠించే హక్కును పొందేవాడు. రాజ్యంలో ఈయువరాజు అనేకఅధికారాలను పొందడమే కాక రాజుకు సహాయపడేవాడు.

రాజు పదవీస్వీకార ఉత్సవంలో రాజ్యపాలకుడిగా ప్రతిష్ఠింపబడి పట్టాభిషేకోత్సవానికి ప్రాచీనభారతదేశంలో రాజకీయ, మతప్రాముఖ్యం ఉండేది. జరాసంధుని కుమారుడైన సహదేవుని, శిశుపాలుని కుమారుడైన శరభుని, చిత్రాంగదుని, విచిత్ర వీర్యుని, పురూరవుని, భగీరథుని, పరీక్షిత్తుని ,జనమేజయుని, శంతనుని సుగ్రీవుని, విశ్వామిత్రుని, యుధిష్ఠిరుని, పట్టాభిషేకమహోత్సవాల్ని గురించి ఆంధ్రమహాభారతంలో చెప్పబడింది. కాని ఈఉత్సవాలకు సంబంధించిన పూర్తి వివరాలు చెప్పబడలేదు.

యుధిష్ఠిరపట్టాభిషేకం :

యుధిష్ఠిరుని పట్టాభిషేకాన్ని గురించి ఆంధ్రమహాభారతం శాంతిపర్వంలో సంక్షిప్తంగా వివరించబడింది.

అభిషేకానికి అవసరమైన సంభారాలన్నీ తెచ్చారు. శ్రీకృష్ణుని అనుమతి పొంది ధౌమ్యపురోహితుడు తూర్పు ఉత్తర దిక్కుల వేదికల నలంకరించాడు. రత్నాలుపొదిగిన బంగారుభద్రపీఠాల్ని ప్రతిష్ఠించాడు. దానిమీద పులితోలు పరచి పూజించాడు. బంగారపుతీగెలతో కట్టిన ఉత్కృష్టమైన మహాశంఖాన్ని తగిన స్థండిలంమీద పెట్టి పూజించాడు. దానిమీద, దానిచుట్టూ, మృణ్మయ, రజితమయ హిరణ్మయ, రత్నమయ కుంభాలనుంచాడు. గంగాజలంతో వాటిని నింపాడు. అన్నిటికీ శుభప్రదమైన రత్నాలు, చివుళ్ళు, పువ్వులు, పంచగవ్యము మొదలైన వానితో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మంత్ర పూర్వకంగా సంస్కారం జరిపించాడు. వీర్యవంతమైన వివిధమంత్రాలు చదువుతూ ఉత్తములైన బ్రాహ్మణులతో కలసి, ధర్మరాజును తీసుకొని వెళ్లి భద్ర పీఠంమీద కూర్చోపెట్టాడు. శుభప్రదంగా అలంకరింపబడ్డ ద్రౌపదిని ధర్మరాజుకు ఎడమవైపునున్న అదేపీఠంమీద కూర్చోపెట్టాడు. అగ్నిని వ్రేల్చిహోమకార్యం నిర్వహించాడు.

శుభముహూర్తాన గంగాజలంతో నిండిన మహాశంఖాన్ని పట్టుకొని 'మహారాజువు' కమ్మని ఆశీర్వదిస్తూ ధర్మరాజును అభిషేకించాడు.

పవిత్రజలాలతో నిండిన కలశాల్లోంచి ఒక ఉజ్జ్వలమైన పూర్ణకలశాన్ని ధౌమ్యుడు, ధృతరాష్ట్రునకందించాడు. నిండుమనస్సుతో. ప్రసన్నమైన వదనంతో ధృతరాష్ట్రుడు దాన్ని అందుకొని ధర్మరాజును అభిషేకించాడు. తరువాత మరి కొంతమంది రాజులు అభిషేకించారు. శంఖాలు మొదలైన మంగళవాద్యాలు, వీరుల జయధ్వానాలు ఒక్కసారి చెలరేగాయి. ఈవిధంగా ధర్మరాజు అభిషిక్తుడై సామ్రాజ్యపదవిని పొందాడు. ఆసందర్భంలో ధర్మరాజు బ్రాహ్మణులకు దీనులకు భూరిదానాలు చేశాడు.29 యుధిష్ఠిరుని పట్టాభిషేకాన్ని ప్రజలందరూఆమోదించారు,

2.1.9. రాజుకుండాల్సిన విశిష్ట లక్షణాలు :

ప్రయత్నం, చురుకుదనం, ఇంద్రియ నిగ్రహం, యుద్ధనిర్వహణకౌశలం. ఆత్మనిగ్రహం, పరాక్రమం, మొదలైనవి రాజుకుండాల్సిన విశిష్టంక్షణాలని ఉద్యోగపర్వంలో చెప్పబడింది. రాజ్యాభివృద్ధికి, పరిరక్షణకు పైన చెప్పబడ్డ విశిష్ట లక్షణాలయందు నైపుణ్యం లేని రాజు రాజ్యపాలనకనర్హుడు. రాజ్యపరిపాలనలో నిర్ణయాలు చెయ్యడంలో రాజు స్థిరంగాను, కఠినంగాను ఉండాలి.

కోపాన్ని, కోరికల్ని అహంకారాన్ని, అసూయను రాజు వర్జించాలి. నిష్పాక్షికత, క్షమ, దయ, ధైర్యం ఆయుధ ప్రయోగ నైపుణ్యం, సరసమైన మాటలు గంభీరమైన ఆకారం, సత్యసంధత, సద్వృత్తం, సహనం మొదలైనవి రాజుకు అత్యావశ్యంగా ఉండాల్సిన లక్షణాలు, రాజు మరీకఠినుడుగాను, మరీమెతకగాను ఉండరాదు.

29. శాంతి2,373-375;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2.1.10. రాజులు: వ్యసనాలు:

రాజులలో ఉండే వ్యసనాలను గురించి చెప్పి వాటికి దూరంగా ఉండాలని ఆంధ్రమహాభారతం తరచూ రాజులకు సలహా ఇచ్చింది. దీనివల్ల రాజ్యం వినాశన పడదమే కాకుండా రాజులు అపఖ్యాతిపాలవుతారని చెప్పబడింది.

"పానము జూదము వేటయు
మానినియును భూపతులకు మధురవినోద
స్థానము లగు; నైనను దగ
నైన విధము దక్కఁ దగుల మాపద దెచ్చున్"30

మరొక సందర్భంలో పైన వివరించిన నాలుగు వ్యసనాలకు తోడు మరొక మూడు వ్యసనాలను చేర్చి సప్తవ్యసనాలను గురించి భారతం పేర్కొన్నది.

"వెలఁది, జూదంబు, పానంబు, వేఁట, పలుకు
ప్రల్లదంబును దండంబుఁ బరుసఁదనము,
సొమ్ము నిష్ప్రయోజనముగ వమ్ము సేత
యనెడు సప్తవ్యసనములఁ జనదు తగుల"31

మరొక సందర్భంలో రాజు ఈ క్రింది పద్నాల్గు దోషాల్ని పరిహరించాల్సిన ఆవశ్యకతను గురించి ప్రస్తావించింది.

"నాస్తికం, అనృతం, ప్రమాదం ఆలస్యం, అనర్థజ్ఞులతోడిచింతనం,
క్రోధం, దీర్ఘచింత, దీర్ఘసూత్రత, ఎఱుకగలవారినెఱుంగమి,
అర్థంబులయుం దనర్థకచింత, నిశ్చితకార్యంబులు సేయమి,
మంత్రంబుల రక్షింపమి, శుభంబుల ప్రయోగింపమి"32

ఈ పదునాల్గు రాజ దోషాల్ని రాజు పరిహరించాలి.

రాజులకు సంబంధించిన వ్యసనాలను ఆంధ్ర మహాభారతానుసారం రెండు తరగతులుగా విభజింపవచ్చు.

1. రాజుకు సంబంధించిన వ్యక్తిగత వ్యసనాలు-స్త్రీలోలత్వం, మద్యపానం మొదలైనవి.

30. శాంతి.3.272; 31. ఉద్యోగ.2.44. 32. సభ1.56:

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2. నిర్ణయాలను సరిగా చేయకపోవడం, సలహాదార్లు చేసిన రహస్యాలను వెల్లడించడం, మొదలైనవి రాజ్యపాలనా నిర్వహణకు సంబంధించిన వ్యసనాలు.

మొదటి తరగతికి సంబంధించిన వ్యసనాల విషయంలో రాజులకు పరిమితమైన యధేచ్ఛావిహారాన్ని, ఆనందానుభూతిని భారతం అనుమతించింది. రెండవతరగతికి చెందిన వ్యసనాలను పూర్తిగా నిషేధించింది.

భారతంలో వర్ణించిన రాజుల జీవితం ఈ ఆశయాల కనుగుణంగా ఉంది. దుర్యోధనుడు ఘోషయాత్రకై వెళ్ళిన సందర్భంలో "మృగయాకుశలులైన మృగయులను, విటవిదూషకవైతాళికాది జనులనేకు లనుగమింప"[33] దీన్నిబట్టి విట,విదూషక వైతాళికాదులంతా రాజ పరివారంలోని వారుగా చెప్పబడ్డారు. వేట, మద్యపానం, రాజులకు ప్రధానమైన రెండు వినోదాలుండేవి. వసు, దుష్యంత, యయాతి పాండు, సంవర్ణ, విశ్వామిత్ర, కల్మాషపాద, దుర్యోధనాదులు వేటకు వెళ్ళినట్లు భారతంలో చెప్పబడింది.

జూదం ఒక రాచక్రీడగా ఉండేది. యుధిష్ఠిరుడు, నలుడు ఈ క్రీడకు బానిసలయ్యారు.

2.1.11. రాజులు-అధికారాలు-విధులు :

ప్రాచీనులు రాజుకు ప్రజారంజనం ప్రధానధర్మమని ఉద్ఘోషించారు.

"ఏష ఏవ పరోధర్మో యద్రాజా రక్షతిప్రజాః"

రాజ్యతంత్రాన్ని రక్షించడమే రాజుయొక్క ముఖ్యధర్మం. భారతదేశరాజధర్మాన్ననుసరించి ప్రతిరాజు సింహాసనాన్ని అధిష్ఠించేటప్పుడు ముందు ప్రతిజ్ఞ చెయ్యాలి.

రాజు అసమర్థుడై రాజ్యపాలనమందు శ్రద్ధలేని భోగాసక్తుడైతే వానిని తొలగించాలి. అపారమైన సంకట మందెవ్వడు ప్రజలను రక్షిస్తాడో వాడు మరేజాతి వాడైనా పూజార్హుడే. రాజ్యపరిపాలనం సమర్థంగా చేసేవాడ్ని ప్రజలు తమ ప్రియబాంధవునిగా గౌరవిస్తారు. బరువుమోయని ఎద్దు,వట్టిపోయిన ఆవు,

10

33. అరణ్య 5.374;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వేదాధ్యయనంలేని బ్రాహ్మణుడు, ప్రజారక్షణ చేయలేని రాజు, వర్షింపని మేఘం నిష్ప్రయోజనం. రాజు ప్రతిజ్ఞలో ప్రత్యక్షరం పాటించాలి.

రాజు ఎప్పుడూ విద్యావంతులైన వృద్ధులను సేవించాలి. వారు ఉపదేశించిన నీతులను విని మనస్సుకు పట్టించుకొని కార్యాన్నాచరించాలి. పురరక్షణ దృఢంగా చెయ్యాలి. భోజనం, నిద్ర మొదలైన ఇంటిపనులు చూడటానికి నమ్మదగిన సజ్జనులను నియోగించాలి.34

రాజుసకల లౌకిక పారలౌకిక ధర్మాలను ఎఱుగవలసిన అవశ్యకత ఉంది. వార్ధక్యంలో-వానప్రస్థాశ్రమాన్ని స్వీకరించి మునివృత్తి నడపటం పూర్వరాజుల సంప్రదాయం. ఆ సంప్రదాయాన్ననుసరించి ధృతరాష్ట్రుడు అడవికేగి ఆశ్రమవాసాన్ని గావించాడు.

శత్రువుల్ని. ఆప్తజనుల్ని కనిపెట్టడానికి మంచి తెలివైన గూఢచారుల్ని నియోగించాలి. అన్నిపనులు మంత్రులతో ఆలోచించి నిర్వహించాలి. శుచులైన విద్వాంసులతో కలసి వ్యవహారాలు తీర్చాలి. తప్పుచేసినవారి తప్పులను పరిశీలించి యథోచితంగా దండనలు విధించాలి. ఆదాయవ్యయాలకు సంబంధించిన వివరాలను ప్రతి ఉదయం విచారించాలి. అంతకు పూర్వమే నిర్మలమైన మనస్సుతో దేవపూజ, బ్రాహ్మణపూజ పూర్తిచెయ్యాలి. ప్రొద్దుపోయాక భోజనంచేసి. ఆతరువాత గంధమాల్యాద్యలంకారాలు ధరించి వస్త్రధారణ గావించాలి. సాయంకాలసమయమందు యోధులతో కొలువు తీర్చాలి. సంధ్యాకాలంలో దూతలు, చారులు సేకరించిన వార్తలను వినాలి. రాత్రులం భోగాలనుభవించాలి.35. రాజ్యవిఘాతం చేసేవాళ్ళని తుదముట్టించాలి.

"రాజ్యవిఘాతము సేయుజనుల నెఱిఁగి చంపఁ జెఱుపన వలయున్"36

సేవకులు చేసిన మంచిపనులు సభలో చెప్పి వారిని ప్రశంసించాలి.

ఆశ్రమ ధర్మాన్ననుసరించి, రాజు అధికారాన్ని, పరిత్యజించి, విశ్రాంతి తీసుకొని తన శేషజీవితాన్ని, మోక్షసాధనకై వినియోగించాలి. వృద్ధాప్యంలోని రాజులు తమ అధికారాన్ని పరిత్యజించే అలవాటుఉందని వ్యాసుడు, ధృతరాష్ట్రుడు చెప్పారు. తమవృద్ధాప్యంలో పదవిని త్యజించి అడవులకు తరలి వెళ్ళడం రాజుల

34. ఆశ్రమ.1.56 35. ఆశ్రమ1.60,61; 36. ఆశ్రమ.1.63.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యొక్క ముఖ్యధర్మమని శాంతిపర్వంలో చెప్పబడింది. వృద్ధాప్యంలో అడవుల్లో విశ్రాంతి తీసుకున్న అనేకమంది రాజులను గురించి భారతంలో చెప్పబడింది.

యయాతి, ధృతరాష్ట్రుడు, యుధిష్ఠిరుడు, విదురుడు మొదలైన వారు అరణ్యాల్లో విశ్రాంతి తీసుకున్నారు. ఈప్రకారం రాజ్యాధికారాన్ని పరిత్యజించే ఆచారం రాచరికం యొక్క విశ్వాసాన్ని తలపించే పద్ధతని చెప్పవచ్చు.

సమాజంలో మూడు విధాలైన జీవితలక్ష్యాలకు రాజు ఆధారభూతుడు.

1. రాజు భూమిమీద అవతరించిన ధర్మస్వరూపానికి ప్రతీక.

2. ఆత్మరక్షణ రాజు యొక్క ప్రధానధర్మం.

3. వైద్యశాస్త్రంలోని అష్టాంగమార్గాల్లో నైపుణ్యం పొందిన వారిని, రాజు తన సేవకు నియోగించాలి.[37]

రాజు ప్రజలను రక్షించటంతో పాటు సామాజిక భద్రతను కూడా కాపాడాలి. రాజు మతపరమైన యాగాలు చేస్తూ, విస్తారమైన కానుకలనిస్తూ రాజ్యాన్ని ఆసురీ శక్తుల నుండి కాపాడాలి. దుర్మార్గులైన ప్రజల్ని శిక్షిస్తూ నిష్పక్షపాతంగా న్యాయంగా పరిపాలించాలి. రాజు సమాజంలోని వర్ణాశ్రమ ధర్మాల్ని అమలు పరచాలి.

ఈవిధులను నిర్వహించడంలో రాజు సామర్థ్యంతో యుద్ధంచేసి అవసరమైతే ప్రాణాల్నిసైతం త్యజించడానికి సిద్ధపడాలి. అందువల్లనే రాజులకు ధర్మబద్ధమైన యుద్ధం ప్రధానకర్తవ్యమని చెప్పబడింది. యుద్ధంలో వీరమరణం పొందిన రాజులు స్వర్గలోకాన్ని పొందుతారు.

రాజు రాజ్యానికధిపతి. రాజ్యపరిపాలనయొక్క సమన్వయాన్ని సాధించడం రాజుయొక్క కర్తవ్యం. అతడు రాజ్యంలో న్యాయవ్యవస్థకు మూల స్తంభం. అతడు ప్రజల సంక్షేమానికి సంరక్షకుడు. అతడు నానావిధ రణవిజయ నిపుణులను, మహావీరులను, విశ్వాసపాత్రులను సైన్యాధ్యక్షులుగా నియోగించాలి.[38] ఉపధాశుద్ధులను, పాపరహితులను, నిపుణులను, అర్థసేకరణాది రాజకార్యాలందు నియోగించాలి.[39]

---

37. సభా1.34: 38. సభా.1.34: 39. సభా.1.36:

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అవగ్రహభయం కలగకుండా చెఱువులను జలపరిపూర్ణంగా ఉంచాలి.[40] హీనులగు కర్షకులకు విత్తనాల్ని వణిజులకు అధిక ఋణాల్ని ఇవ్వాలి.ఆర్తులను దయతో కాపాడాలి.[41] దీర్ఘక్రోధం రాజుకు కీడొనరించడమే కాకుండా ఆత్మవినాశనాన్ని, పాపాల్ని కల్గిస్తుంది.[42]

రాజు ఇంద్రియ నిగ్రహాన్ని సాధించి ప్రజారక్షణకు పూనుకోవాలి. ఆరామాదినిజ సంచారస్థలాలకు, దేశసంధులకు, నగరానికి రాజు రక్షణకల్పించాలి. పరరాజులయొద్ద, స్వరాజ్యంలో బంధువుల, అమాత్యులయొద్ద గూఢచారులను ఏర్పరచాలి. బలవంతుడైన శత్రువు తనదౌర్బల్యాన్ని గుర్తించక ముందేవానితో సంధి చేసుకోవాలి. కయ్యానికి కాలు దువ్వరాదు. సామదాన భేదాలచే శత్రువును నాశనం చెయ్యాలి. ప్రజల్ని తండ్రిలాగా కాపాడుతూ, వనాలు, గోవులు, నిధులు మొదలైన ఆదాయసాధనాల నుండి ఆరవపాలు సేకరించాలి.తనరాజ్యంలోని కోటలను ఏమరక అఖిలయంత్రాలతో, ఆప్తవీరులతో, వస్తుసామాగ్రితో నింపిఉంచాలి. శత్రువు తనపైదండెత్తి వచ్చేమార్గంలో తృణకాష్ఠాలు, ధాన్యతోయాలు, లభించకుండా జాగ్రత్తవహించాలి.తనకు ఆప్తులను, రాజులను శత్రువుపై దండెత్తి వచ్చేట్లు చేయకూడదు. దుర్మంత్రుల కుటిల వాక్యాలకు లోనుగాక నయవిక్రమజ్ఞులైన అమాత్యులతో దైవ మానుషచింతన చేయడం విజయానికి మూలకారణ మౌతుంది. రాజు తన భృత్యులను ఏవిధంగా నమ్మాలి అన్నదానికి

"నమ్మమి మృత్యువు పెద్దయు
నమ్ముట యపమృత్యువగుట నరపతి నమ్మి
నమ్మక పనిగొనునది ని
త్యమ్మును సూక్ష్మమతిఁ దాను నరయగవలయున్"[43]

అధములైన కపటోద్యోగులు రాజ్యప్రజలను పీడింపకుండా చూడాలనడానికి కాలకవృక్షీయ క్షేమదర్శి వృత్తాంతం చెప్పబడింది.

లోకాలు, లోకధర్మాలు, రాజమూలాలు, నీతిపాలనం లేకపోతే ప్రజలు తల్లడిల్లుతారు.ప్రజలు శమ, ధన, మానప్రాణాలను కాపాడుకోవడానికి, నిర్భయంగా జీవించడానికి రాజు మూలం. రాజు లేకపోతే జనులు హాహాకారాలు చేస్తారు. 'రాజు లేమియు ఎల్లవారులేమి'[44]

---

40. సభా.1.43; 41.సభా.1.44 42.శల్య.1. 43. శాంతి2.351: 44. శాంతి.2.268

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"యాగములును భోగములును
ద్యాగములును బహువిధముల ధర్మములు మహా
భాగా! నరపతి రక్షా
యోగంబునఁ జెల్లుఁ బ్రజకు నుల్లాసముగన్"[45]

ఒకనిపై కోపించి, వానికి చెందిన సంపదను పుచ్చుకొని, తన కిష్టం వచ్చిన వాని కివ్వడంచేత రాజును కుబేరుడంటారు. చారచక్షుడై వార్తాహరులవల్ల జనులందరి విషయాలు తెలిసికోవడంచేత నవేంద్రుడంటారు. అన్ని విషయాల యందు అధికారం కలిగి ఉండటంవల్ల రాజును దేవతాత్ముడంటారు.[46]

"విను నృప! సమ్రాట్టు విరా
ట్టనియెడు శబ్దములఁ బొగడు నాగమములు నె
ట్టన భూపాలకు ననిన న
తనిఁ దగ నర్చింప కుండఁ దగునె యొరులకున్"[47]

రాజునకు ప్రజలు శరీరం వంటివారు. రాజు ప్రజల కాత్మవంటివాడు. కాబట్టి వారు అన్యోన్యంగా ఉండి రాజ్యాన్ని సుభిక్షం చెయ్యాలి.

ప్రజల రక్షణ విషయంలో పరీక్షిత్తు మహారాజు, ధర్మజ, నాభాగ, భగీరథ, దశరథ, మాంధాతృ, రామ, రఘులను పోలినట్లు చెప్పబడింది.[48]

తన విధులను సమర్థవంతంగాను, నిజాయితీతోను, నిర్వర్తించిన దానికి ఫలితంగా రాజు స్వర్గలోక ప్రాప్తి కలిగి, శాశ్వతమైన బ్రహ్మానందాన్ని పొందుతాడనే నమ్మకం ఆంధ్ర మహాభారతంలో చెప్పబడింది.

ప్రజలను రక్షించే ధర్మాత్ముడైన రాజు ప్రజలు సంపాదించిన పుణ్యంలో 1/4 వంతు లేదా 1/6 వంతుగాని పొందే యోగ్యత ఉంది. దీనికి విరుద్ధంగా తన విధులను సక్రమంగా నిర్వర్తించని దుర్మార్గుడైన రాజు ప్రజల పాపంలో కొంతభాగాన్ని అనుభవిస్తాడు.

'ప్రజాసేవ' అనే భావన, రాజ్యంలో 'సక్రమమైన పరిపాలనావిధానం' అనే ఈ రెండు రాజుయొక్క మౌలికమైన విధులు, బాధ్యతలు.

45. శాంతి2.269: 46. శాంతి.2.270,271. 47. శాంతి.2.272: 48. ఆది.2.221

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాజులయొక్క అధికారాన్ని దూషించిన వారిని గురించి ప్రజలను నిరంకుశంగా పరిపాలించిన వారిని గురించి చెప్పిన కథలుగాని, ఉదాహరణలుగాని (వేనుడు, ఖనినేత్రుడు) ఆంధ్ర మహాభారతంలో లేవనడం విశేష విషయంగా చెప్పవచ్చు.

దుర్యోధనుడు, యుధిష్ఠిరుడు, జరాసంధుడు, కర్ణుడు, ద్రుపదుడు, విరాటుడు, జయద్రథుడు మొదలైన రాజులు భారతదేశంలోని అనేక దేశాల్ని పరిపాలించిన ప్రసిద్ధులు. ఈరాజులు అధికారాన్ని వినియోగించి న్యాయసమ్మతంగా ప్రజలను రక్షించారు.

ప్రజలు రాజభక్తి గలవారై ఉండేవారు. రాజులు ప్రజలయెడ వాత్సల్యంతో ఉండేవారు. తమ రాజ్యంలోని ప్రజలను సక్రమంగా రక్షిస్తున్నామని రాజులు సగర్వంగా చెప్పుకున్నారు. ఐతిహాసిక కాలంనాటి రాజు ఏకచ్ఛత్రాధిపత్యాన్ని వహించాడని ఆచార్య ఇ.డబ్లు. హాప్కిన్స్ వివరించాడు.[49]

2.2.0 దండనీతి-పర్యాయపదాలు :

ఆంధ్ర మహాభారతంలో రాజధర్మము, రాజనీతి, రాజవిద్య, నీతిశాస్త్రము, దండనీతి, అనే పదాలను వివిధ సందర్భాల్లో తేడా లేకుండా యథేచ్ఛగా ప్రయోగించడం గమనించవచ్చు. వాడుకలో ఈ పదాలు దండనీతికి పర్యాయ పదాలుగా ప్రయోగింపబడ్డాయి. ముఖ్యంగా రాజధర్మము అనే పదం దండనీతికి సమానార్థకంగా ప్రయోగింపబడ్డది.

2.2.1. రాజధర్మం-భారతం :

ధర్మశాస్త్ర మందొక భాగమైనట్టి రాజనీతి శాస్త్రానికి ఆంధ్ర మహాభారతం ప్రాముఖ్య మిచ్చింది. అందుచేతే అనేక సందర్భాల్లో రాజధర్మం వివరించబడింది.

రాచరికమంటే విముఖత్వాన్ని పొంది, రాజత్వమంటే విరక్తి చెందిన పాండవాగ్రజుడ్ని, సింహాసనాభిముఖుని చేయడానికి ప్రవృత్తి ధర్మమైన రాచరికంయొక్క ఉత్తమతత్త్వాన్ని శాంతిపర్వం ద్వితీయ తృతీయాశ్వాసాలయందు భీష్ముడు సమగ్రంగా బోధించాడు. సభాపర్వంలో ఇంద్ర ప్రస్థపురంలో ఉన్న ధర్మరాజును రాజసూయ యాగంపట్ల ఆసక్తి కలిగించడానికి నారదుడు రాజ్యక్షేమాన్ని గూర్చి

49. Cambridge History of India, vol 1.p.27.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రశ్నించి, ధర్మరాజుకు రాజనీతి వాక్యాలను బోధించాడు.ఆశ్రమవాసపర్వంలో ధృతరాష్ట్రుడు తపస్సుకై వనవాసానికి వెళ్తూ ధర్మరాజుకు రాజధర్మాలు చెప్పాడు. ఇవి ప్రముఖంగా పేర్కొదగ్గవి.ఇవి కాక తక్కిన పర్వాల యందచ్చటచ్చట సందర్భానుసారంగా రాజధర్మాలు చెప్పబడ్డాయి.

భారతం రాజధర్మాలకు విశేషమైన ప్రాముఖ్యాన్నిచ్చింది.వైదికధర్మంయొక్క మనుగడకు రాజధర్మమత్యావశ్యకం. రాజు తన ప్రజల్ని ధర్మానుసారంగా పరిపాలిస్తూ ప్రజలందరినీ ధర్మాచరణబద్ధులనుచేసి ఇహపరాలను సిద్ధింప చేసికొనేట్లు చేయడమే రాజధర్మంయొక్క ప్రయోజనం. దీన్ని సాధించిన పరిపాలకుడే ఉత్తముడు.

భీష్ముడు ప్రధానంగా మనుధర్మశాస్త్రాన్నే అనుసరించాడు. మనుస్మృతిలోని శ్లోకాలు యథాతథంగా ప్రతి ఫలించే పద్యాలు అనేకం భారతంలో ఉన్నాయి.మనువు చెప్పిన రాజధర్మాలే కాకుండా భారతకర్త బృహస్పతి, శుక్రాదుల మతాల్ని కూడా అనుసరించాడు.

రాజనీతి సంవాదరూపంగా వెలువడింది. రాజధర్మంయొక్క మహోదాత్తమైన లక్ష్యాన్ని గమనించే తాను, తన ప్రజలు తరించడానికి ధర్మరాజు రాజ్యాన్ని స్వీకరించాడు. రాజ్యం వీరభోజ్యమే అయినప్పటికీ ఆ రాజుకు అసామాన్యమైన బాధ్యత ఉంది. రాజు ధర్మబద్ధుడు కాకపోతే ప్రజలకు వానిని తొలగించే అధికారం ఉంది. ప్రజల్ని కన్నబిడ్డల్లాగా పరిపాలించువాడే రాజని ఆంధ్ర మహాభారతం వివరించింది.

2.2.2 దండనీతి-స్వరూపస్వభావాలు

దండనీతి స్వరూపస్వభావాలపై ధర్మ, అర్థ, దండ అనే అంశాల ప్రభావం ఎక్కువగా కన్పిస్తున్నది. రాజకీయ సాంఘిక వ్యవస్థకు ప్రాతిపదికలైన ధర్మార్థాలను దండనీతి వివరిస్తున్నది. ధర్మార్థాలను రక్షించడానికి, వృద్ధి చేయడానికి దండన ఒక సాధనం. వివిధాంశాల విశ్లేషణవల్ల దండనీతికి సంబంధించిన సమస్యలు మనకు బాగా అవగతమౌతాయి.

1.2.3. ధర్మం-నిర్వచనం-స్వరూపం :

భారతీయ రాజనీతి శాస్త్రానికి ధర్మమనేది పట్టుకొమ్మ. 'ధర్మ' అనే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంస్కృత పదానికి బహువిస్తృతమైన అర్థం ఉంది.'ధృ>ధర్' అనే ధాతువునుండి ధర్మముద్భవించింది. ఈ పదానికి ధరించేది అని అర్థం. 'ధ్రియతే ఇది ధర్మః' 'ధారయతీతిధర్మః' అనడంచేత ధరించేది. రక్షించేది ధర్మమనబడుతుంది.

'ధరతివిశ్వంధర్మః' 'ధారణాద్ధర్మమిత్యాహుః'-

'ధర్మోధారయతే ప్రజాః'-ధర్మం ప్రజలను ధరించేది, ప్రజలకు ధర్మం ఒక స్థితిని గతిని కల్పిస్తుంది.

ధర్మం అంటే కేవలం నీతిశాస్త్రం కాదు. ధర్మానికి 'కర్మ' అనే అర్థం వేదాలు వివరించాయి.వ్యక్తి జన్మించినప్పటినుండి అతడు ముక్తిని పొందేవరకు ఆచరించాల్సిన సమస్త కర్మలకు ధర్మం అని పేరు.

ధర్మం సర్వస్వతంత్రమైంది. అది ఒక జాతికిగాని, ఒక దేశానికిగాని, ఒక సమాజానికి కాని, ఒక వ్యక్తికిగాని, ఒక కాలానికిగాని, సంబంధించింది కాదు.అది సమస్త జీవరాసుల అభివృద్ధిని కూర్చేది. వాటిని ప్రమాదంనుండి కాపాడి రక్షించేది ధర్మమని భారతం నిర్వచించింది.[50] ధర్మహీనుడు పశుసమానుడు.

ధర్మం సూక్ష్మమైంది. శీలమే ధర్మానికి మూలమని భారతం చెప్తున్నది. ప్రవృత్తి ధర్మం, నివృత్తి ధర్మం అని రెండు విధాలు.ఇహలోకానికి సంబంధించిన ధర్మాలన్నీ ప్రవృత్తి ధర్మాలు. రాజధర్మాలు ప్రవృత్తిధర్మాలే. ధర్మాచరణం కత్తిమీద సాముపంటిది.

సత్యంచేత, వివేకంచేత, సత్ప్రవర్తనచేత కార్యకారణముల సమన్వయంచేత ధర్మం రక్షింపబడుతుందని భారతం వివరిస్తున్నది.[51]

ధర్మమనే పదాన్ని రాజనీతి శాస్త్రానికి సంబంధించిన అర్థంలో విద్వాంసులు మూడు విధాలుగా వ్యాఖ్యానించారు.

1. అరవిందయోగి ధర్మాన్ని ప్రభువుని మించిన ప్రభువుగా అభివర్ణించాడు. అంతేగాక ప్రజల జీవనంతో పెనవేసుకుని మతపరంగా, నైతికంగా, సాంఘికంగా, రాజకీయంగా, న్యాయశాస్త్రపరంగా, సనాతన సంప్రదాయంగా, ప్రజల జీవిత

50. శాంతి.3.42; 51. శాంతి3.43,45:

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విధానాన్ని పరిపాలించేది ధర్మమని అరవిందయోగి రచించిన భారత రాజనీతి స్వరూపస్వభావాలనే గ్రంథంలో [పుట12] వివరించారు.

2. సంఘజీవిగా, వ్యక్తిగా. మానవుడ్ని తీర్చిదిద్ది క్రమవికాసాన్ని కలిగించి, అతడు కోరిన జీవితలక్ష్యాన్ని చేరడానికి, దోహదంచేసే ఒక క్రమబద్ధ కార్యకలాపాలతో కూడిన జీవిత విధానాన్ని, ప్రవర్తనా సరళిని, ధర్మమంటారని ఆచార్య పి.వి. కాణే వివరించారు.[52]

3. చతుర్విధాశ్రమాలను [బ్రహ్మచర్య, గృహస్థ, వానప్రస్థ సన్యాస]చాతుర్వర్ణ్యాలను [బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర చతుర్విధ పురుషార్థాలను [ధర్మార్థ కామ మోక్షాలు]మానవుడు నిర్వర్తించవలసిన కర్తవ్యాన్ని ధర్మమంటారని డా॥ సర్వేపల్లి రాధాకృష్ణపండితుడు నిర్వచించాడు.[53]

2.2.4 భారతం-ధర్మం :

మానవుడు ధర్మమాచరించడానికి మాత్రమే విధాత సృష్టించాడని,అది అతని కర్తవ్యమని భారతం పలు సందర్భాల్లో ఘోషిస్తున్నది.[54]

భారతం వ్యక్తిశ్రేయస్సుకన్నా సమాజశ్రేయస్సుకు అధిక ప్రాధాన్యం ఇచ్చింది. సమాజశ్రేయస్సుకోసం వ్యక్తిని అధర్మమార్గంలో రూపుమాపటం ధర్మమే అని భారతం ప్రతిపాదించింది. భీష్మ, ద్రోణ, కర్ణాదివీరులవధకు ఈసూత్రమే మూలం. దక్షులై కూడా అధర్మం జరుగుతుంటే దాన్ని ఉపేక్షించేవారు ఆ అధర్మ ఫలితాన్ని పొందుతారని ఉదాహరణ పూర్వకంగా నిరూపింపబడింది.

"సారపుధర్మమున్ విమలసత్యము- బాపముచేత బొంకుచేఁ
బారముఁ బొందలేక చెడఁబాఱిన దైన యవస్థ; దక్షులై
వ్వారలు పేక్ష సేసి రది వారలచే టగుఁ గాని ధర్మని
స్తారక మయ్యు. సత్య శుభదాయక మయ్యును దైవముండెడిన్"[55]

52. History of Dharma Sastra: vol III.P.12:
53. People and Society: P.107: 54. శాంతి.1.209: 55. ఉద్యోగ.3.273:

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భారతామ్నాయంలో ధర్మస్వరూపులు, ధర్మవేత్తలు, ధర్మబోధకులు, ధర్మప్రవర్తకులు, ఎందరో మహానుభావులున్నారు. శ్రీకృష్ణుడు, భీష్ముడు, విదురుడు, వ్యాసుడు, భృగుడు, ప్రహ్లాదుడు, ధర్మోపదేశం చేశారు. భారతం ధర్మజ్యోతి.

ధర్మదృష్టియందు కవిత్రయంవారికి ద్వైపాయనునికి భేదం లేదు.

కృష్ణద్వైపాయన మునివృషభాభిహిత మహాభారతబద్ధ నిరూపితార్థ మేర్పడునట్లుగ రచింపుమని రాజరాజు కోరటంలో మూలగ్రంథమైన వైదికధర్మ ప్రతిపాదనకు ఎట్టి వైరుధ్యం లేకుండా రచింపమనేభావం వ్యక్తమౌతున్నది.

2.2.5. రాజు-ధర్మం :

అన్ని విధాలైన సాంఘిక, రాజకీయ, కార్యక్రమాలకు, సరియైన అవగాహనను ప్రసాదించే సర్వోత్కృష్టమైన, సార్వజనీనమైన సిద్ధాంతాన్ని ధర్మమంటారని పై నిర్వచనాల దృష్ట్యా భావింపవచ్చు. పై అభిప్రాయాలతో సమన్వయిస్తూ రాజు ధర్మాన్ననుసరించి ప్రజాపాలనం చెయ్యాలని భారతం చెప్తున్నది. ధర్మం రాజ్యానికి ప్రాతిపదిక. సంఘంలో ధర్మం ప్రవర్ధమానమవడానికి రాజు ఒక సాధనం. ఈవిధంగా ధర్మం రాజుపై ఆధారపడి నడుస్తుంది. రాజు భూలోకంలో ధర్మావతారం.

"ఒరు లేమేమి యొనర్చిన
నరవర! యప్రియము దనమనంబున కగుఁ దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మ పదముల కెల్లన్"56

ధర్మస్వరూపుడైన రాజు ధర్మాల్లోని సారమంతా తెలిసికోవాలి. కౌరవులు పాండవులకు కీడు చేశారు. దానివల్ల పాండవులు కష్టాల పాలయ్యారు. ఇక్కడ పాలకులు పాలితులను హింసించటంవల్ల సంఘర్షణ ఏర్పడింది. ఇపుడు పాలితులే పాలకులైనారు. మరల వీరు పూర్వం వారుచేసిన తప్పేచేస్తే భూమిపై శాంతి ఉండదు. పరులొనర్చిన అప్రియాలు మరల ధర్మరాజు పరులకు చేయరాదు. దానికెంతో సహనం కావాలి. నియమంతో ఉండాలి. 'ఆత్మవత్సర్వభూతాని' అనే తత్త్వాన్ని రాజెరిగి ఆచరించాలి. అప్పుడు రాజునకు మనశ్శాంతి, రాజ్యానికి సుఖశాంతులు కలుగుతాయి.

56. శాంతి. 5.220;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"అర్థసిద్ధికంటె నరయ నెక్కుడు ధర్మ
సిద్ధి; దాన సకలసిద్ధులును బ్ర
శస్తభంగిఁ జేరు; శాశ్వతకీర్తియు
సంభవించుఁ; గలుగు సద్గతియును"[57]

రాజు ధనంకంటె ధర్మానికధికస్థానాన్నియ్యాలి. ధర్మంవల్ల సర్వసిద్ధులు చేకూరుతాయి. ధర్మవిరహితమైన అర్థకామాలు అనర్థహేతువు. కాబట్టి రాజుకుధర్మ వివేచనం ముఖ్యం.

"ధర్మ మధర్మముభంగి స
ధర్మము ధర్మంబుమాడ్కిఁ దనయా! తోఁచున్;
నిర్మలమతి నరయ వలయు
ధార్మికతం గోరువాఁడు తన నేర్పడఁగన్"[58]

నిర్మలమైన బుద్ధి కలవాడే ధర్మనిర్ణయం చేయగలుగుతాడు. అర్థకామదూషితమైన చిత్తం ధర్మాధర్మ వివేచనం చేయజాలదు.

ప్రభువుకు ధార్మికహృదయం అత్యావశ్యకం. ధర్మమార్గం తెలుసుకోవటం చాలా గహనమైంది. సకలప్రజలకు మార్గదర్శకుడుగ ఉండాల్సిన రాజు ధర్మాధర్మ విషయంలో మిక్కిలి జాగరూకుడై మెలగాలి. రాజు నిరంతరం సజ్జనుల తోడి గోష్ఠి చేస్తూ ధర్మానుష్ఠానాన్ని తప్పకుండా చేయాలి. ధర్మం తెలియటం ఎంత ఆవశ్యకమో ఆచరించటం అంతకంటె మిక్కిలి ఆవశ్యకం. రాజంటే ధర్మతరువు. సర్వధర్మాలు రాజధర్మాల ఎదుట అంజలి ఘటిస్తాయి.

ధర్మం శక్తివంతమైనదనీ, రాజ్యాధికారాన్ని దుర్వినియోగం చేయకుండా నిరోధించేదే ధర్మమని పైఅభిప్రాయంలోని అంతరార్థం. అధర్మపరుడైన వేణుడనే రాజును ఋషులు చంపినట్లు శాంతిపర్వంలో చెప్పబడింది.[59]

రాజనీతి ననుసరించి ధర్మమంటే సాంఘికాచరణం స్థిరపడ్డ ఆచారం.నిర్దిష్టమైన పౌరవిధి అని డి.యం. బ్రౌన్ వివరించాడు.[60]

57. శాంతి 2.408 58. శాంతి.3.71. 59. శాంతి 2.207.
60. Leadership in Political institutions in India, P 5.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భూమిమీద చలనంలేని పదార్థాలు ఆధారపడ్డట్లు ధర్మం శక్తియందు ఉద్భవించి శక్తిపై ఆధారపడి ఉంది.

సాంఘిక వ్యవస్థను పరిరక్షించడం,వర్ణాశ్రమ ధర్మాలను ఆచరింప చేయటం రాజ్యంయొక్క ముఖ్యవిధులు. ఈ ప్రకారం ధర్మం రాజ్యాధికారానికి హేతుబద్ధమైన ప్రయోజనకరమైన ప్రాతిపదికను కల్పించింది.

2.2.6. అర్థం-స్వభావం :

అర్థం అంటే జీవనాధారం, అర్థం సంఘంలో భౌతికపురోభివృద్ధికి [Material Prosperity] ఆధారం. రాజ్యానికి సంబంధించి సంపదను, శక్తిని సాధించడానికి ఆచరింపబడు ఆర్థిక కార్యక్రమాలను అర్థం అని భావింపవచ్చు.

బ్రాహ్మణులకు సంబంధించిన సంపదకు తప్ప సంఘం లోని సంపద కంతటికీ రాజుకు అధికారం ఉన్నట్లు వేదప్రమాణాన్ని భారతం పేర్కొంది. ఐశ్వర్యాన్ని సంపాదించడం రాజుయొక్క ముఖ్య ధర్మం. రాజుయొక్క సౌభాగ్యానికి ఐశ్వర్యం ఆధారం.[61] కోశాగారం రాజ్యాంగాలలో ఒక అంగం.

న్యాయంగా సంపాదించిన ధనంమానవులకు ఉభయలోక సౌఖ్యాలను కల్గిస్తుంది. దుర్యోధనాదులు వంచనచే పాండవుల ఐశ్వర్యాన్ని అపహరించి, తత్ఫలితంగా సమూలంగా నశించారు.

"ధన సంగ్రహంబు భోగార్థకృతంబు దుష్టమగుటయు గలదు. యజ్ఞార్థకృతంబై నదియ నిచ్చెన బ్రహ్మపదము నొంద."

అనేక సందర్భాల్లో పర ధనాపేక్షమహాపాతకమని చెప్పబడింది. ధనాన్ని సంగ్రహించడం కేవలం భోగానుభవం కోసం చేయాలి.

2.0.7. రాజ్యం - అర్థం :

రాజ్యంలోని సైన్యం, పరిపాలనా నిర్వహణ, శాంతి, దేశంలోని ప్రజల సౌఖ్యం, అర్థంమీదే ఆధారపడి ఉంటవి కాబట్టి రాజ్యాధికారానికి అర్థమే ఆధారం. దారిద్ర్యం ఒకవిధమైన మరణం వంటిది. సంపదను వెచ్చించి పుణ్యాన్ని

61. శాంతి.1.55;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంపాదించవచ్చు. అర్థమే ఈజగత్తుకుమూలం. అర్థంలేంది ప్రపంచమేలేదు.

రాజ్యనిర్వహణలో సంపదను ఆర్జించటం, దాన్ని నిల్వచేసుకొనే విధానాలు అర్థం అనే అంశంక్రింద వస్తాయి. దీని ఫలితంగా భారతీయ రాజ్యం ఆర్థిక రంగంలో ఎక్కువగా కృషిచేసింది.

2.2.8. కామం - స్వభావం :

ధర్మయుక్తమైన కామం శ్రేయః ప్రదము. అమితకామాసక్తి మరణప్రదం. విచిత్రవీర్యుడు దీనికుదాహరణం. ధర్మరహితమైన కామాసక్తుడైన నీచకీచకుడు భీముని చేతిలో మరణించాడు. హిడింబ భీముని ప్రేమించి పెండ్లాడమని నిర్బంధించింది. భీముడు తల్లిని, సోదరులను రక్షించి వారి అనుమతిని పొందిన తర్వాతనే ఆమెను పెండ్లాడాడు.

2.2.9. ధర్మార్థకామ తారతమ్యం :

ధర్మార్థకామాల్లో ఉత్తమ, మధ్యమ, అధమత్వనిరూపణ చేయమంటే విదురుడిట్లా చెప్పాడు.

"విను, ధర్మంబున ధన మగు,
ధనమున సిద్ధించుఁ గామతంత్రఁ, బటు గా
వున మధ్యమంబు నధమము
ధనకామము; లుత్తమంబు ధర్మం బధిపా"[62]

ధర్మంవల్ల ధనం సిద్ధిస్తుంది. ధనం వల్ల కామతంత్రం సమకూరుతుంది. అందువల్ల ధర్మం ఉత్తమం. అర్థంమధ్యమం. కామం అధమమని చెప్పాడు.

ధర్మకామవర్తనానికి మూలంధనమని అర్జునుడంటాడు.[63] సర్వకార్యాలు ధనైక మూలాలు. అర్థధర్మాలు అన్యోన్యాశ్రయాలు. ఒకేపురుషార్థాన్ని పట్టుకొని వేళ్ళాడేవాడు జగత్తుయొక్క నడవడిని నశింప చేస్తాడు. ధనం లేకపోతే కామం అప్రాప్యమంటారు నకుల సహదేవులు.[64]

62. శాంతి 3.453; 63. శాంతి 3.454; 64. శాంతి 3.456;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ధర్మార్థ కామాల్లో ఒకదాన్ని మాత్రమే గ్రహించినవాడు అధముడు. ఒకటి మానివేసి నడిచినవాడు మధ్యముడు. అన్నింటికీ సమప్రాధాన్యాన్నిచ్చినవాడు ఉత్తముడని భీష్ముని అభిప్రాయం.[65]

చివరికి వీటి నన్నింటిని విన్న ధర్మరాజు విదురుని అభిప్రాయం సిద్ధాంతమని చెప్తూ

"భూతములు జరామరణో
పేతంబులు గాన మోక్ష మెదఁ గోరుట మే
లాతతవర్గత్రయసం
జాతమనోదుఃఖభారసహుఁ డగుకంటెన్"[66]

తక్కినవారి మాటలన్నీ కొంతవరకు ఆదరణీయాలని అంటూ మోక్షం ఉత్తమధర్మం అంటాడు.

ముక్తిని పొందటానికి సంసారాన్ని త్యాగం చెయ్యనక్కరలేదు. జనకుడు, ధర్మరాజు సంసారాల్లో ఉండే జీవన్ముక్తిని పొందారు.

2.2.10. రాజు ధర్మార్థకామాల్ని ఎలా సేవించాలి :

కామపరతంత్రుడైన వాడు మంచి మార్గంలో నడవడు. కాబట్టి సాధువులు వాణ్ని పరిహరిస్తారు. ధర్మసాధనానికి అత్యవసరమైన అర్థమందు నిష్ఠ కలిగి ధర్మప్రధానంగా పరిపాలించాలి. శీలవంతుడైన రాజును సిరి వరిస్తుంది.

2.3.0. దండము : స్వరూపం :

రాజ్యాన్ని అనుశాసించే శక్తినే దండం అంటారు. దండనీతి రాజ్యాభివృద్ధిని రాజ్య సుస్థిరత్వాన్ని సాధించడానికి ప్రముఖపాత్ర వహిస్తున్నది. వశం కానివారిని దండంచేత వశం చేసుకోవాలి. దుష్టులను శిక్షించాలి. దండం మీది భయంతో మానవులు నియమాల్ని పాటిస్తారు. శాంతియుతంగా జీవిస్తారు. స్వధర్మానుష్ఠానం చేస్తారు. దండం ధరాన్ని రక్షిస్తుంది. ధర్మానికి సంబంధించిన వివిధాంశాలు దండం ద్వారా

65. శాంతి 3.461; 66. శాంతి 3.464.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రకటితమౌతాయి. దండమే త్రివర్గాలైన ధర్మార్థకామాలకు మూలాధారం. దండం మీద సుఖశాంతులు, సంపద ఆధారపడి ఉన్నాయి. దండం లేనిచోట అరాచకం ప్రబలి, కుటుంబాలు, ఆస్తిపాస్తులు నశిస్తాయి. కాబట్టి దండాన్ని రాజ్యనిర్మాత అన వచ్చు. సర్వజీవరాసులే కాదు. మర్త్య, స్వర్గలోకాలు కూడా దండం మీదే ఆధార పడ్డాయి. త్రివర్గాల్ని రక్షించడానికి బ్రహ్మ దండాన్ని సృష్టించాడు.

దండ స్వరూపాన్ని గురించి ఆంధ్ర మహాభారత మిట్లా చెప్తున్నది.

"అసితోత్పలచ్ఛాయమై దంష్ట్రికాచతు
ష్టయమును భుజచతుష్టయము జిహ్వా
కలు రెండుఁ బాదాష్ట కంబును శంకుక
ర్ణములును బహునయనములుఁ గల్గి
యూర్ధ్వరోమంబులు నుగ్రారుణాస్యంబుఁ
గపిలజటాజాలకంబు నొప్ప
నసిగదాశక్తి శరాసన ముసల చ
క్ర ప్రాస శర తోమర త్రిశూల
పరశుముఖసాధనంబులఁ బాపజనులు
దరతరంబ సంభేదనతాడనాదు
లైన వివిధ ప్రహతుల నే పడఁచుచును జ
రించు దండంబు సుజనులు ప్రియము నొంద"[67]

నల్లకలువలవంటి శరీరంతో, నాలుగు దంష్ట్రిలతో, నాలుగు చేతుల్తో, రెండు నాలుక లతో, ఎనిమిది పాదాలతో, బాణాలవంటి చేతులతో, ఎన్నో నేత్రాలతో, నిటారుగా నిలబడ్డ రోమాలతో, ఉగ్రమైన ఎర్రటి మొహంతో, కపిలజడలతో, దండుడనే దేవత కన్పిస్తాడు. వీనికి గదా, శక్తి, ధనుస్సు, ముసలము, చక్రము, ఈటె, బాణము, తోమరము, త్రిశూలము, గండ్రగొడ్డలి మొదలైనవి ఆయుధాలు. వీనితో పాపాత్ముల్ని నాశనం చేయడం ఈతని పని. సజ్జనుల్ని సంతోషపెట్టటం ఆదర్శం.

ఉత్తముడు, అసంగుడు, ధర్మపాలుడు, ధర్ముడు, విజయుడు, శాస్త్రిడు, అక్షకుడు

67. శాంతి.3.109

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాగరుడు, అతిసత్యవంతుడు, నిత్యుడు, బ్రహ్మము, తీక్ష్ణమైన కవచం ధరించినవాడు, ప్రజాశుభకరుడు, చంపేవాడు, లోకం ధరించినవాడు, చేరతరం కానివాడు, కౌముదీ, శ్రీగర్భుడు, వ్యవహారతంత్రుడు, రక్షకుడు, మంత్రము అన్న పేర్లతో ఉన్న యజ్ఞస్వరూపుడు విష్ణుమూర్తే దండమై పరిణమిస్తాడు. శ్రీఅని, సరస్వతిఅని దండనీతి పేర్లు.[68] దండానికి ఇంకా ఎనిమిది పేర్లు ఉన్నాయి.

"పురుషు(డీశ్వరుండు భూతాత్మకుండు జీ
వుండు ప్రాణు(దక్షయుండు సత్త్వ
మన(గ నేడుపేరు; లష్టమంబు ప్రజాప
తి యన(బర(గు దండదేవు పేరు" [69]

ధర్మాధర్మాలు, సుఖదుఃఖాలు, మంచిచెడ్డలు, అర్థానర్థాలు, దయనిర్దయలు, బలాబలాలు, మొదలైన అన్ని అవస్థలు దండంవల్ల చక్కబడతాయి. సరైన విధానంతో దండం ప్రయోగించడంవల్ల ప్రజలు క్రమశిక్షణా యుతులౌతారు. రాజదండానికి భయపడి అధర్మాచరణకు ప్రయత్నించరు. దాంతో రాజ్యంలో అరాచకం, అక్రమాలు లేక శాంతి నెలకొంటుంది. రాజు అభివృద్ధి పొందుతాడు. దండనీతి రాజుకు మహోత్కృష్టమైంది.[70] రాజ్యం సుభిక్షమౌతుంది. రాజ్యం సుఖశాంతులతో ఉండాలంటే రాజు దండాన్ని ఆశ్రయించాలి. దండం సాక్షాత్తు దైవస్వరూపమని తెల్పే ఇతిహాసం శాంతిపర్వంలో ఉంది.[1]

2.3.1. దండవము-శక్తి :

దండానికి ఆధారం శక్తి. ఆంధ్ర మహాభారతంలో ఈ శక్తి ఐదువిధాలుగా వివరించబడింది.

1. సైనికశక్తి 2. అమాత్యశక్తి 3. ఐశ్వర్యశక్తి 4. అభిజాత్యశక్తి 5. మేధాశక్తి. రాజ్యంలో ఉంటవి. ఆశ్రమవాసపర్వంలో మూడు శక్తులను గూర్చి చెప్పబడింది.[72] వీటిని ఉపాయంతో తెలుసుకొని నిరోధించడమో ఊరుకోవడమో చెయ్యాలి.

1. ఉత్సాహశక్తి [రాజుయొక్క సాహసం, ఉత్సాహముం శక్తి]

---

68. శాంతి 3.110; 69. శాంతి.3.114; 70. శాంతి 3.111;
71. శాంతి.3.115-119; 72. ఆశ్రమ 1.73.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2. మంత్రశక్తి [రాజ్యతంత్రం, లేక రాజ్యవిధానాల నమలు జరుపుశక్తి]

3. ప్రభుశక్తి [ప్రభుత్వముయొక్క, కోశాగారాల, సైన్యములశక్తి]

రాజ్యంయొక్క సర్వాధికారాలకు శక్తి ముడిపదార్థం వంటిది. రాజ్యానికి దండంయొక్క ఆమోదముంది. అంతరంగికంగా దండం అంటే రాజ్యంయొక్క అనుశాసనికశక్తి. బాహ్యంగా దండం అంటే ఒక రాజ్యం ఇతర రాజ్యాలపై విజయ వంతంగా సాగించే యుద్ధమని, మిగిలిన రాజ్యాలతో మైత్రిని పెంపొందింప చేసు కునేదని అర్థం.

దండం స్వరూప మిది యని తెలుసుకుంటే భారతీయ రాజనీతిలో ఇమిడి ఉన్న రెండంశాల గురించి తెలుసుకుంటాము.

1. రాజకీయ విధుల్లో శక్తి అనేది ఒక అంశం.

2. తన బలాన్ని వృద్ధి చేసికొని, రాజ్యాన్ని శక్తిమంతమైన వ్యవస్థగా అభి వృద్ధి చేయడం.

2.3.4. దండనీతి-స్వరూపం :

దండనీతి అంటే దండనను విధించే శాస్త్రం అని అర్థం. బ్రహ్మ చెప్పిన దండనీతి గ్రంథంలోని విషయాన్ని నిశితంగా అనుశీలన చేసినా, రాజధర్మాల్నిగూర్చి భారతంలో చెప్పిన విషయాల్ని పరిశీలించినా దండనీతి అంటే ప్రయోగాత్మకమైన రాజనీతి శాస్త్రమని తెలుస్తున్నది.

దండనీతిని నైతికపరిపాలనా నిబంధ నావళిగా[73] ప్రభుత్వ నిర్వహణ కౌశ లంగా[74] ప్రభుత్వ పరిపాలనాశాస్త్రంగా[75] ప్రభుత్వ విధులు యంత్రాంగంగా[76] రాజకీయశాస్త్రంగా[77] రాజనీతిశాస్త్రంగా[78] రాజనీతి శాస్త్రవేత్తలు పేర్కొన్నారు.

73. K P Jayaswal described "Dandaniti as the ethics of the executive"–Weekly, notes Vol : xv.p.275.
74. Dr.U. Ghoshal : wrote that "Dandaniti in effect means the art of Government" op. cit. P.78; 75. Prof:Beni prasad;
76. V.R. Ramachandra Deekshitar; 77. P. Benerji.
78. M.N. Law;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దండనీతి ప్రాముఖ్యాన్ని మనుస్మృతి నొక్కి వక్కాణిస్తున్నది. దండం ధర్మాంశోద్భవమైంది. బ్రహ్మతేజోమయమైన దండాన్ని రాజుకోసం బ్రహ్మ సృష్టించాడు. దండంయొక్క భయంచేత ప్రజలు పరస్పర బాధలు తొలగి ధర్మబద్ధులై స్వధర్మాన్ని విడిచిపెట్టక సుఖశాంతులతో ఉంటారు.

"సర్వోదండ జితో లోకో దుర్లభో హి శుచిర్నరః
దండస్య హి భయాత్సర్వం జగద్భోగాయ కల్పతే"[79]

లోకం దండ భయంచేతనే నియమంగా సంచరిస్తుంది. స్వభావసిద్ధంగా నియమవంతుడైన మనుష్యుడు దుర్లభుడు.కాబట్టి దండభయంవల్లనే లోకం సక్రమ మార్గంలో నడుస్తుంది. అట్టిదండాన్ని ధర్మబుద్ధితో ప్రయోగించే రాజును సత్యవాదిగాను, తత్త్వాతత్త్వము లెరిగిన వారిగాను, ప్రాజ్ఞునిగాను, ధర్మార్థకామాలు తెలిసిన వారిగాను, ధర్మకోవిదులు చెప్పారు.

రాజుకు ముఖ్యంగా ఆవశ్యకమైన సప్తాంగాల గురించి, శిక్షలను విధించే శాసనాల గురించి దూతల, గూఢచారుల ప్రవర్తనా నియమావళుల గురించి, సంధి విధానాలు,అన్నిరకాల పరిషత్తుల గురించి,వివిధరకాల కప్పాల గురించి, ఆయుధాలు, సైన్యనిర్వహణ, సైనికవ్యూహాలు, యుద్ధవిద్య యందలి నైపుణ్యం, రాజ్యంలో ఉండే శత్రువులు, మిత్రులు, తటస్థులు, క్షయం, వృద్ధి, సామరస్యం, రాజ్యాన్ని విస్తృతం చేసే మార్గాలు, శత్రురాజ్య ప్రజలను, ముఖ్యమైన అధికారులను వశం చేసుకోవటం, జాగృతమైన, నిష్పాక్షికమైన న్యాయ పరిపాలనను కొనసాగేట్లు చూడటం, బహుమతులను, కానుకల నివ్వడం, రాజుల సైనికాధికారుల నైపుణ్యం రాజులయొక్క వ్యసనాలు, కోటలను ముట్టడించడం మొదలైన వాని నన్నింటిని గురించి బ్రహ్మ రచించిన దండనీతి గ్రంథంలో విపులంగా వివరించబడింది.

బ్రహ్మ తన గ్రంథంలో వివరించిన విషయాలన్నీ కౌటిల్యుని ధర్మశాస్త్రంలో పేర్కొన్న విషయాల్తో సరిపోవడం ఆశ్చర్యకరంగా ఉందని పి.వి. కాణే అభిప్రాయం.[80]

ప్రపంచంలోని మానవులందరినీ సన్మార్గంలో నడిపించేది దండం కాబట్టి బ్రహ్మ తన గ్రంథానికి దండనీతి యని పేరు పెట్టాడు. త్రివర్గాల అస్తిత్వానికి

79. మనుస్మృతి. 7.20. 80 op. cit: Vol.111.P.4

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అభివృద్ధికి దండనీతి ఆధారం.వేదాలు మొదలైన పవిత్రమత గ్రంథాలు అభివర్ణించే ధర్మాలన్నీ దండనీతి లేకపోతే నశిస్తాయి. మానవులందరూ సత్కర్మలాచరించాలని దండనీతి శాసిస్తున్నది.

దండనీతి నాధారంగా చేసుకొని మానవుల్ని పరిపాలించే రాజు కృత, త్రేత, ద్వాపర, కలియుగచక్రాన్ని అనువర్తింప చేస్తారు. ఆయా యుగాల్లో రాజు దండనీతిని ఎంతవరకు ప్రయోగిస్తున్నాడో లేక ప్రయోగంపట్ల అశ్రద్ధ చేస్తున్నాడో అనేదాన్నిబట్టి క్రమంగా ధర్మచ్యుతి చెందటమో, తామర తంపరగా అభివృద్ధి చెందడమో జరుగుతుంది. వ్యవసాయం, వాణిజ్యం అభివృద్ధి చెందడానికి దండనీతే ఆధారం. కాబట్టి సాంఘిక వ్యవస్థ చెదిరిపోకుండా సుప్రతిష్ఠితం చేయడానికి విశృంఖలంగా ప్రవర్తించే దుర్జనులనునిగ్గించి వారిని ఇహపరాల్లో సన్మార్గవర్తులుగా తీర్చిదిద్దటానికి ప్రభువు ఉపయోగించే ముఖ్యమైన సాధనమే దండనీతి.

రాజ్యం- దాని పుట్టుపూర్వోత్తరాలు, రాజ్యానికి సంబంధించిన కార్యకలాపాల స్వరూపస్వభావాలు, రాజుల కుండాల్సిన లక్షణాలు మొదలైన అంశాల గురించి దండనీతిని అధ్యయనం చేయటంవల్ల వెల్లడౌతుంది.

రాజు సంఘాన్ని సువ్యస్థలో ఉంచడానికి దండముత్తమ సాధనం. దోషిని సక్రమ మార్గంలో పెట్టటానికి. పశ్చాత్తాపం కలిగించడానికి, ప్రజలకు అధర్మమునందు భయం కల్గించడానికి, దండాన్ని మించిన ఔషధం లేదు. గుఱ్ఱానికి కళ్లెం, ఏనుగుకు అంకుశం ఎట్లాంటివో దోషికి దండనం అట్లాంటిది.బ్రాహ్మణులు పూజార్హులైనప్పటికీ దండార్హులే. శాంతుడుగాక ఆయుధవంతుడై సమరాంగణానికి వచ్చి ఎదుర్కొంటే ఆవిప్రుడు వేదాంతియైనా రాజు చంపవచ్చు. పంచమహాపాతకాల్లో ఏపాతకాన్ని బ్రాహ్మణుడుచేసినా అతన్ని చంపక దేశబహిష్కారం చెయ్యాలి.రాజు దోషికి యుక్తదండనం విధించటం ఎంత ఆవశ్యకమో అట్లే అయుక్తదండనం విధింపకుండా అప్రమత్తుడై ఉండాలి.సకల జీవరాశి సుకృత దుష్కృతాలకనుగుణంగా శిక్షించు యమధర్మరాజు మాండవ్యమహర్షికి అల్పదోషానికి క్రూర దండనం విధించాడు. ఆ కారణంచేత యమధర్మరాజును శపించాడు. దండనం విధించడం కత్తిమీద సాముపంటిది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2.3.3. దండోత్పత్తి :

అంగ దేశాధీశుడైన వసుహోముడనే రాజు హిమశైలంతో మాంజిష్ఠమనే శైలానికి సతీసమేతుడై వెళ్ళి అక్కడ ముని సమూహంచే పూజింపబడి నివసిస్తున్నాడు. ఆ రాజు దగ్గరకు మాంధాతృడనే రాజు వచ్చి వినయంగా నమస్కారం చేసి

"సవిస్తరంగా దండ ప్రకారంబు వినుటకై నిన్నాశ్రయింపవచ్చితి"[81] అని చెప్పాడు. దానికా మహాత్ముడిట్లా అన్నాడు.

బ్రహ్మయాగం చేయదలచి, తనంతటి వాడైన ఋత్విజుని వెదకి, ఎక్కడా కన్పించక పోయేటప్పటికి, తాను గర్భం ధరించి వెయ్యేండ్లకు తుమ్మి, బాలుని పుట్టించాడు. తుమ్మటంవల్ల పుట్టిన వాడవటంచేత 'క్షుతుడు' అనే పేరుతో బ్రహ్మకు ఋత్విజుడై క్రతువు చేస్తుంటే తన ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించే దండం అంతర్హిత మైంది. దండం లేకుండటంచేత భూలోకంలో అధర్మం చెలరేగి సంక్షోభిత మైంది దీన్ని చూచి బ్రహ్మ విష్ణువుపద్దకు వెళ్ళి పరిస్థితిని వివరించాడు. వారిరువురు మహాదేవుని దగ్గరకు వెళ్ళి దండ అభావంచేత జగత్తు కల్లోల మవటాన్ని బ్రహ్మ వివరించాడు. మహాదేవుడు తన ప్రభావంతో దండాన్ని సృష్టించి, దండనీతికి ఆశ్రయుడై ఉంటున్నాడు. మహాదేవుడు 16 విద్యలను, దండాన్ని, దండనీతి శాస్త్రాన్ని విష్ణువు అంగిరసుడికిచ్చాడు. అంగిరసుడు ఇంద్ర మరీచులకు, మరీచి భృగువుకు, భృగువు అనేక మునులకిచ్చాడు. క్రమంగా అది జగమంతా విస్తరించింది.

"దండంబు జాగరణంబున లోకంబు మర్యాదా మహితంబై వర్తిల్లెఁ గపర్ది, శంకరుండు, రుద్రుండు, భవుండు, స్థాణుండుమాపతియను పేళ్ళంబరగు నద్దండదేవుని నతులధర్మంబున నయించు భూపాలుం డైహికాముష్మిక సిద్ధులం బొందు"[82] అని వసుహోముడు దండోత్పత్తిని గూర్చి మాంధాతృనకు చెప్పగా అతడు 'దండ విభవజ్ఞుడై, నీతిదండయుక్తి' వెలయునట్లుగా రాజ్యపాలనం చేసినట్లు ఆంధ్ర మహాభారతం శాంతిపర్వం తృతీయాశ్వాసంలో చెప్పబడింది.

2.3.4. దండనీతి-ఆంధ్ర మహాభారతం :

రాజకీయ సిద్ధాంతాలు, దాని ప్రయోగాలకు గల అవినాభావ సంబంధాన్ని దండనీతియొక్క ముఖ్య లక్షణంగా ఆంధ్ర మహాభారతం పేర్కొంది. భారతం

81. శాంతి.3.115; 82. శాంతి.3.120

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లోని ముఖ్యమైన సన్నివేశాలన్నింటి వెనుక దండనీతి సూత్రాల యొక్క అవగాహన కన్పిస్తున్నది.

భారతంలో రాజవంశీయుల చరిత్రలోని అధికభాగం రాజనీతి ప్రాధాన్యం వహించింది. యయాతి, భీష్ముడు, ధృతరాష్ట్రుడు, విదురుడు మొదలైనవారు రాజనీతిని ప్రబోధించారు. అందు ఉత్తమ రాజనీతితోపాటు కూటరాజనీతి కూడా ఉంది.

ధృతరాష్ట్రుడు కూటనీతిని స్వార్థంతో అవలంబించి పాండవులకు రాజ్యభాగం పంచి ఇవ్వక లోభియై తన పుత్రులకు రాజ్యమంతా కట్టబెట్టదలచాడు. నయవంచనతో పాండవులను వారణావతానికి పంపే సందర్భంలో కణికుడు ధృతరాష్ట్రునకు ఈ దండనీతిని ఉపదేశించినట్లు వ్యాసభారతంలో ఉంది. కాని నన్నయ భారతంలో కణికుడు దుర్యోధనునకు బోధించినట్లు ఉంది.[83] కణికుడు బోధించింది కూటరాజనీతి.[84] కూట రాజనీతిని ఆపద్ధర్మంగా జగత్కల్యాణంకోసం అవలంబించారు. అంతేకాని చిన్నదానికి, పెద్దదానికి కూటరాజనీతిని క్రమ ప్రాప్తమైన ధర్మంగా వాడుకోలేదు.

శ్రీకృష్ణుడు ధర్మసంరక్షణ చేయడానికి, సమాజకళ్యాణం సాధించడంకోసం ఆపత్కాలంలో కూటనీతిని అనుసరించాడు.

ప్రజలను మంచి చేసుకోవడానికి, దుర్యోధనుడువారికి గౌరవాన్ని సంపదలను ఇవ్వవలసిందిగా సూచించాడు. ఆ ప్రకారం చేయడంవల్ల కౌరవులు ప్రజల రాజభక్తి చూరగొన్నట్లు తెలుస్తున్నది.

దుర్యోధనుడు సూచించిన వంచనోపాయాలతో కూడిన విధానాలను విన్న తరువాత రాజనీతిజ్ఞుడైన ధృతరాష్ట్రుడు పాంచాలునితో స్నేహాన్ని పొందిన పాండవులకు అర్ధరాజ్య మివ్వటానికి అంగీకరించాడు.[85]

ఈ సందర్భంలో కర్ణుడు సమర విధానాన్ని సూచించగా భీష్మద్రోణ విదురులు పాండవుల అర్ధరాజ్యాన్ని వారికిచ్చి, పాండవులతో శాంతియుత స్నేహభావాన్ని పొందమని దుర్యోధనునకు బుద్ధి చెప్పారు.[86]

---

83. ఆది.6.101 to 120

84. కణికుని నీతిసూత్రాలు మెకియవిల్లి యన్ సూత్రాలను గుర్తు చేస్తున్నాయి.

85. ఆది.8 51; 86. ఆది 8.30

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాండవులు రాజ సూయయాగాన్ని ప్రారంభించే ముందు శత్రు రాజుల నందరిని ఓడించి అనేక సంపదలను పొందారు. పాండవులు మాయాద్యూతంలో ఓడిపోవటంవల్ల శక్తివంతమైన సైన్యం, సంపద మొదలైనవి కౌరవ పరమైంది. వనవాసం ద్వారా పాండవులు రాజకీయంగా బహిష్కరింపబడటాన్ని యుధిష్ఠిరుడు అంగీకరిస్తాడు.

పాండవుల అజ్ఞాత వాసకాలం ముగిసిన తర్వాత సైన్యాన్ని సమీకరించుకోవడం, తమ పక్షాన యుద్ధం చేయటానికి, మిత్రపక్షం వారిని కూర్చుకున్నారు.పిమ్మట ద్రుపద పురోహితుని, కృష్ణుని రాయబారులుగా వియోగించి, తమమధ్య ఏర్పడ్డ వైరాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోవడానికి చేసిన ప్రయత్నాలు రాజనీతి సూత్రాల ననుసరించే యున్నట్లు కవిత్రయభారతంవల్ల తెలుస్తున్నది.

తమ సైన్యంలో శత్రువుకు మూడవవంతు సైన్యం మాత్రం ఉంటే,ఆశత్రువుతో తప్పకుండా యుద్ధం చేయవచ్చని బృహస్పతి ఉపదేశాన్నిదుర్యోధనుడు ఉటంకించి యుద్ధం చేయటానికి నిర్ణయించారు. అప్పుడు పాండవులకు ఏడక్షౌహిణీల సైన్యం, కౌరవులకు పదకొండక్షౌహిణీల సైన్యం ఉంది.

దీన్నిబట్టి భారతీయ రాజకీయ సిద్ధాంతం వాస్తవిక దృక్పథం కలిగిందని ఇది ప్రయోగాత్మకమైన శాస్త్రమని స్పష్టంగా చెప్పవచ్చు.[87]

పారాశర్యుడు ధర్మరాజుకు దండనీతిచే అపవర్గాన్ని పొందిన సుద్యుమ్నుని చరిత్రను చెప్పాడు.[88]

వేదాంతానికీ- రాజకీయాలకు,రాజకీయాలకూ- నైతిక సిద్ధాంతాలకుపరస్పరం ఏ మాత్రం సంబంధం లేదని ఆంధ్ర మహాభారతంలో అడుగడుగునా చెప్పబడింది. దండనీతికీ రాజ్యప్రయోజనానికి ఇచ్చిన ప్రాముఖ్యత నైతిక సూత్రాలకు ఇవ్వలేదు. శత్రువుల్ని ఓడించి, రాజ్యాన్ని సుస్థిరం చేసుకోవడానికి రాజు ఆచరించే ఏ విధానమైనా సమర్థనీయమే. తన లక్ష్యాల్ని భంగం చెయ్యడానికి ప్రయత్నించిన తండ్రినైనా, కుమారుడినైనా, సోదరుడైనా, స్నేహితుడైనా రాజు చంపవచ్చు.

---

87. A.L. Bashan: The wonder that was India, P.79.
88. శాంతి.1.259.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2.4.0. రాజధర్మం :

ధర్మశాస్త్రాలు ప్రవృత్తిరూప ధర్మానికీ, నివృత్తిరూప ధర్మానికీ సమప్రాధాన్యాన్నిచ్చాయి. ప్రవృత్తిరూపధర్మాలు ఒక వ్యక్తికి సంబంధించినవి కావు. అవి విశ్వశ్రేయస్సుకు ఆధారాలు. ప్రవృత్తిరూపధర్మాల్లో రాజధర్మం ఉన్నతస్థానాన్ని ఆక్రమించింది. రాజు తన ధర్మాన్ని సక్రమంగా ఆచరించడంవల్ల జనులంతా సుఖ సంతోషాలతో జీవనం సాగిస్తారు. కేవలం ప్రవృత్తిరూప ధర్మాచరణంవల్ల రాజులు జీవన్ముక్తులు కాలేకపోయినా రాజధర్మాన్ని ఆచరించటంవల్ల ప్రజాక్షేమమనే ఆశయ సిద్ధిని పొందుతారు. ప్రవృత్తిరూప ధర్మానికి రాజు పెట్టనికోటవంటి వాడు. అందువల్ల సర్వధర్మాలు రాజధర్మ మందు ఇమిడి పోయాయని భారత ముద్ఘోషిస్తున్నది.

"ఏనుంగు హజ్జలో నెల్లసత్త్వంబుల
హజ్జలు నడఁగిన యట్లపోలె
రాజితక్షత్త్రధర్మమునకు లోనయి
సర్వధర్మంబులుఁ జను: మఖములు
వేదంబులును శుభవృత్తంబులును దండ
నీతి మాసినఁ జెడు, భూతలంబు
సంస్కారరహితమై చాల హీనతఁ బొందు;
నల్లైనఁ బ్రజకుఁ జే టావహిల్లు;
రాజు లరసిన నెమ్మది బ్రదుకుఁగాన
రాజు సర్వోత్తముఁడు; ధర్మరాజియందు
రాజధర్మంబ యెక్కుడు; రా జనంగ
ధర్మదేవత యన వేలు ధర్మతనయ!"[89]

ఏనుగు పాదంలో తక్కిన అన్ని జంతువుల పాదాలు ఇమిడి పోవునట్లుగా రాజధర్మ మందు సమస్త ధర్మాలు ఒదిగి ఉంటాయి. దండనీతికి నష్టంవస్తే వేదాలు నశిస్తాయి. భూతలమంతా సంస్కార రహితమైన హీనస్థితిని పొందుతుంది. ప్రజలకు చేటు కలుగుతుంది. రాజు ధర్మస్వరూపుడు. క్షత్ర ప్రధానమైన రాజధర్మం పరిత్యక్తమైతే

89. శాంతి.2.239

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సమస్త ధర్మాలు నశిస్తాయి. సమస్త ధర్మాలు రాజ రక్షితాలు. మాంధాతృడనే రాజుకు ఇంద్రుడు రాజధర్మం ఉత్తమ ధర్మమని[89] నిరూపిస్తూ చెప్పాడు. ఆ ధర్మాన్నే శాంతి పర్వంలో భీష్ముడు ధర్మరాజుకు వివరించాడు.[90] రాజధర్మానికి తక్కిన ధర్మాలు సాటికావు. కామక్రోధాది అరిషడ్వర్గాలను పారద్రోలి ఆశ్రమాల్ని కాపాడుతూ భూప్రజల్ని సమభావంతో పాలిస్తూ, సమస్త ధర్మాల్ని కాపాడటమే నృపాల ధర్మం. ధర్మరక్షణకు రాజుమూలం. రాజులేని ప్రజలు నీరింకిన చుడుగులోని జలచరాల్లాగా పలుపాట్లను భవిస్తారు.[91]

సర్వజనులకు రాజధర్మమే శరణ్యం. సూర్యోదయం అంధకారాన్ని రూపుమాపినట్లు ప్రపంచంలోని వ్యసనాల్ని దండనీతి నాశనం చేస్తుంది. కళ్లాలు అదుపు చేసినట్లు అంకుశంతో ఏనుగులను లొంగ దీసినట్లు రాజధర్మం ప్రపంచాన్ని అదుపులో పెడ్తుంది. అన్ని కులాల ధర్మాలు రాజధర్మంపైన ఆధారపడి దానిలో విలీనమౌతాయి.

రాజు ఎక్కడకు వెళ్లినా ఆ ప్రదేశం అంగరక్షకులచే శోధింపచేసి నిష్కంటకంగా ఉందని తెలిసిన పిమ్మటే అచటకు వెళ్ళాలి. శోధించకుండా తనకేమన్నట్లు అనేక విహార శైల ఉద్యాన సభా తీర్థా దేవశాగృహ మృగయాస్థానాలకు వెళ్ళరాదు. అనేకసార్లు శపథంచేసి అంజలి ఘటించి, అభివాదాలుచేసి, సామప్రియభాషలు మాట్లాడి, మిథ్యావినయాన్ని నటించి కాపురుషులు తమ కైవశం చేసుకోవటానికి నిరంతరం ప్రయత్నిస్తారు. అలాంటి కాపురుషులను ఒక కంట కనిపెట్టి దూరంగా ఉంచాలి. దుర్జనుడు తనకిష్టమగునంతవరకు ఇప్పుడు లాగా రాజును నీడలాగా అనుసరించి ఉండాలి. పాము అదను దొరకేవరకు పొంచిఉండి, గరళంతో కూడినకోరతో శత్రువును కరచి చంపుతున్నది గదా! అట్లాగే శత్రువు కూడా అవకాశం వచ్చేవరకూ ధర్మధ్వజిలాగా ఉండి అపకారం చేస్తాడు.[92] ఇష్టంలేని పని చేయనని ఖండితంగా చెప్పక ఆశలు పుట్టిస్తూ జాగు చెయ్యాలి. కాలం గడిచిన కొద్దీ విఘ్నాలు పెరుగుతాయి. కార్యభారాన్ని విఘ్నాలపై పెట్టి రాజు తాను తప్పించుకోవాలి.

"విని విననివాఁడ పోలెం
గని కాననివాఁడపోలెఁ గావలయు విభుం

90. శాంతి.251 to 253; 91. శాంతి 2.265; 92. ఆది 6.113, 114;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ద్రోహ్యారింపం దలంచిన పని
కనువగునంతకు నభేద్యుండై జనుల యెడన్"[93]

కొందరు దీన్ని కుటిల రాజనీతి అంటారు. ఇందులో ఉన్నట్లు చెప్పటమే దోషం. కాబట్టి కార్యవశంచేత శత్రువుతో మైత్రి చెయ్యాల్సి వస్తే వాన్ని గాఢంగా నమ్మరాదు.

2.4.1. మనువు - రాజధర్మం :

మనువు క్షాత్రధర్మం యొక్క గౌరవాన్ని గుర్తించే వర్ణాశ్రమ ధర్మాల తర్వాత, వాటిపాలకుడైన రాజుయొక్క ధర్మాల్ని వివరించాడు. రాజధర్మాల్లో చెప్పబడ్డ రాజ శబ్దానికి క్షత్రియునకన్వర్థం కాదు. ప్రజలను పాలించే పురుషుడా చరించాల్సిన నియమనిబంధనలే రాజధర్మాలు. రాజుయొక్క ఉత్పత్తి, ఆవశ్యకత, ధర్మాల్నిగూర్చి మనువు చర్చించాడు.[94] రాజులేక పోవటంచేత భయభ్రాంతులైన ప్రజలను చూచి వారిని రక్షించగల సమర్థుణ్ణి ప్రజాపతి రాజుగా సృష్టించాడు. కాబట్టి రాజులోకాన్ని రక్షించాలి.[95]

"అరాజకే హి లోకేఽస్మిన్ సర్వతో విద్రుతే భయాత్।
రక్షార్థమస్య సర్వస్య రాజానమసృజత్ప్రభుః"[96]

ఇంద్ర, చంద్ర, వరుణ, వాయు, అగ్ని, యమ, సూర్య, కుబేర మొదలగు వారి ఐక్యాంశలతో రాజు సృజింపబడ్డాడు. అందువల్లనే రాజు సర్వతేజోమయుడని వర్ణింపబడింది. తమ తమధర్మాలను తప్పక నడచే బ్రాహ్మణాది వర్ణాలను, బ్రహ్మచర్యాశ్రమాల్ని రక్షించడానికి బ్రహ్మ రాజును సృష్టించాడు.

"స్వే స్వే ధర్మనివిష్టానాం, సర్వేషా మనుపూర్వశః।
వర్ణానా మాశ్రమాణాం చ రాజా సృష్టోఽభిరక్షితా॥"[97]

93. శాంతి. 3.273; 94. మనుస్మృతి. 7.1; 95. మనుస్మృతి. 7.2;
96. మనుస్మతి. 7.3; 97. మనుస్మృతి7.35.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తర్వాతి శ్లోకాల్లో రాజు వినయవంతుడై, ధర్మబద్ధంగా ప్రజల్ని పాలించాలని చెప్పి అవినయుడై నశించిన వేనరాజు కథను వివరించాడు.

2.4.2. రాజు - రాజధర్మం :

ఆంధ్రమహాభారతంలో రాజుయొక్క సృష్టి, అతడాచరించాల్సిన ధర్మాల్ని విపులంగా చర్చింపబడ్డవి.

"రాజనామమునకు భాజనంబై మహా
దృుత చరిత్రుం డగుపురుషుఁ డొకడు
కలిమికి మూలంబు ఘనవిశేషము గల్గ
నోపుఁ గౌరవకులదీపజనన!
యది యెఱిగింపవే! యవయవంబులుఁ బ్రాణ
మానసంబులు జన్మమరణములు శ
రీరయాత్రలు నెల్లవారికి నెట్లట్ల
కాని విభేదంబు గాన; మిట్టి
రా జొకండు శూరతేజస్వి, బుద్ధిమ
జ్జనుల నెట్లు దనవశంబు సేయ
నిలుపఁ జెఱుప నెల్లయిలయును నేల దై
వనిభుఁ డగుచు మ్రొక్కుగొనఁగఁ జాలె"98

పూర్వం రాజని ఒకడుండేవాడు. వాడు పేరుకు తగ్గట్టు మహాద్భుతమైన చరిత్ర కల వాడు. అవయవాలు, ప్రాణము, మనస్సు, చావుపుట్టుకలు, శరీరయాత్రలు అందరికీ ఎట్లాగో అతనికి అట్లాగే కాని భేదం లేదు. ఇలాంటి రాజు మహాప్రతాపవంతుడు, బుద్ధిమంతులైన ప్రజల్ని ఏవిధంగా వశంచేసుకున్నాడు? ఏప్రకారం నిలుపుకున్నాడు? దండించి భూలోకాన్ని ఎట్లా పాలించాడు? అని భీష్ముడ్ని ధర్మరాజు అడిగాడు. దానికి భీష్ముడు ప్రజాహితాన్ని మాత్రమే కోరి ఆత్మనిగ్రహాన్ని కలిగి రాజ్యపరిపాలనం చేయటమే ఉత్తమ రాజ ధర్మం.

రాజు లేకపోతే జనులు దుశ్చేష్టితులై అన్యోన్య దారాపహరణ

98. శాంతి. 2.197;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మాచరిస్తారు.[99] స్త్రీలకు మానరక్షణముండదు. బలవంతులు అల్పుల్ని పీడిస్తారు. రాష్ట్రమరాచకమైపోతుంది. అరాచకం వల్ల ప్రజలు నశిస్తారు. రాజనేవాడు లేకుంటే జనులు దుశ్చేష్టితులై చిన్నచేపలను పెద్దచేపలు తిన్నట్లు దుర్బలులను బలవంతులు హింసిస్తారు. ఇంకా అనేక దుష్కార్యాలు ప్రబలటమే కాకుండా వ్యవసాయం, వర్తకం, గోరక్షణ మొదలైన ముఖ్యకార్యాలకే భంగం వాటిల్లుతుందని సూచింపబడింది.[100] కాబట్టి రాజు అవసరం ఎంతైనా ఉంది.

దక్షుడైన భూపతి దండనీతి విధానాన్ని తెలిసికోవాలి. దండనీతి సక్రమంగా ప్రయోగింపకపోతే సన్యాసులు తమ మార్గాన్ని తప్పుతారు. ప్రజలు అన్యోన్య ధన ధాన్య పశుభూమి దారాపహరణ మాచరిస్తారు. ఈపాపం రాజును పొందుతుంది. దండాన్ని ప్రయోగించడం హింసకాదు. దుర్మార్గులను చంపడంలో వెనుకంజ వేయరాదు. అధర్మాన్ని నాశనంచేసి ధర్మాన్నొసగే దండం ఉత్తమ మైందిగా రాజు భావించాలి. వ్యవహార శుద్ధ సర్వజన ప్రియకారిత్వం రాజుకు కీర్తిని కల్గిస్తుంది. అట్లాకాక క్షీణ సత్త్వులు అధర్మపరులై ప్రజాసంక్షేమాన్ని మరచి ధనవాంఛతో ధనికుల పక్షంచేరి అధర్మ రీతిగా దండాన్ని ప్రయోగించే రాజు నరకాన్ని పొందుతాడు.

"సఱకుట యర్థముఁ గొనుటయుఁ
జెఱ నునుచుట కట్టియడిచి చేడ్పాటొందం
బఱచుట మొదలుగఁగల పలు
దెఱఁగులఁ దగవుమెయి నడచు ధీరవిచారా!"[101]

దీన్నిబట్టి రాజులు అనుసరింప దగు దండనీతులు, న్యాయవిమర్శనలయందు వారు నడుచుకోవాల్సిన పద్ధతులు సమగ్రంగా వివరింపబడ్డాయి. న్యాయం విక్రయింపబడకూడదనీ, ధనాపేక్షచే ధర్మాన్ని అరికట్టకూడదని ఉంది. రాజు ప్రజలను ధర్మమార్గంలో నడిపించడానికి ఉత్తమ సాధనం దండం.

"మేదినీపతి యతిమృదు వైన మావంతుఁ
డేనుంగు నెక్కి యాడఁ
జూచుఁ; దేఁకువ సెడి నీచపుఁబ్రజ క్రూరుఁ
డగునేని లోకంబు బెగడు గుడుచు

99. శాంతి2.255; 100. శాంతి.2.55; 101. శాంతి·2.376;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గాన వసంతంబు భానునిచాడ్పున,
దగియెడు పాటితో ధరణిప్రజల
నుచితప్రవర్తనముల నొందించునది; యిది
రాజధర్మములకు రాజుసుమ్ము;
కౌరవేంద్ర! యదియునుంగాక దండము పరీ
క్షావిశుద్ధిపూర్వకముగ వలయుఁ
దనతలంపు వెంటఁ దమకించి ప్రజకు నొ
వ్వగఁ జరించుటయును దగదు పతికి"[102]

వ్యవహారవంతులు శుచులైన విద్వాంసులను తోడుగా గ్రహించి తీర్పునివ్వాలి. దుష్టజనులను దండించేటప్పుడు వారితప్పులను జాగరూకతతో పరిశీలించి దండించాలి. దైనిక రాజకీయ వ్యవహారాలయందు చూపాల్సిన శ్రద్ధను గూర్చి భారతంలో వివిధ సందర్భాల్లో వర్ణింపబడింది. సర్వకాలాలయందు, విద్వాంసులతోను లౌకికజ్ఞానులతోను, తదితరులతోను సంప్రదించి, వ్యవహార పరిష్కారం చేయటం రాజుకు విధ్యుక్తధర్మం. సభల్లో ఆలోచించి పౌరజానపదుల ఆమోదాన్ని పొందటం రాజుయొక్క విధి.

"జనపాలుఁడు మృదుకర్మం
బున నైనను గ్రూరకర్మమున నైనను నే
ర్పున నుద్ధరించునది ద
న్ను నపాయితఁ బొంది చేయునది ధర్మంబుల్"[103]

ఆత్మచ్ఛిద్రాలు అన్యులకు తెలియకుండేటట్లు, తాను అన్యచ్ఛిద్రాలను తెలుసుకుంటూ రాజు దేశకాల పరిస్థితుల నెరిగి మిత్రసంపన్నుడై చరించాలి. రాజు ఆత్మరక్షణయందు కనుకలి ఉండాలి. రాజు నాలుగు కాలాలపాటు తన పదవిని నిలుపుకోవాలంటే వీరిని నమ్మవచ్చు వీరిని నమ్మకూడదనే విభాగాన్ని మాని ఎవ్వరిని విశ్వసింపక, ఎవ్వరికి ఎంతచనువియ్యాలో అంతమాత్రమే ఇస్తూ ఎల్లప్పుడు ఆ

102. శాంతి. 2.178; 103. ఆది. 6:105.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రక్షాపరుడుగా రాజుండాలి.[104] దయతో ప్రజలను రక్షించడం వల్ల రాజుకు సుగతి కలుగుతుంది. తనబిడ్డలవలె ప్రజలను పాలించడమే రాజు యొక్క ప్రధాన కర్తవ్యం. ప్రజలు రాజుకు మిత్రులవటం, శత్రువులవటం వ్యవహారాన్నిబట్టే కలుగుతుంది. అందువల్ల ఏవ్యక్తిని ఎంతవరకు ఉపయోగించుకోవాలో, దగ్గరో, అంతవరకే గౌరవించాలి.

"విను, గర్భిణి ప్రజబ్రతుకున-
కనుగూపము లైనయట్టి యాహారంబుల్
గొనుగతిఁ బతి ధరణీ ప్రజ
మనికిఁ దగ నడచునది తమకిగా కేపుడన్"[105]

గర్భిణీస్త్రీ తన ఆరోగ్యాన్ని తన ఆశాంకుర మగు బిడ్డ యొక్క ఆరోగ్యానికి ఎంత జాగరూకత వహిస్తుందో రాజు ప్రజలపట్ల, తనపట్ల అంతశ్రద్ధ వహించినప్పుడే తన రాజత్వం అన్వర్థమౌతుంది.

పాపాత్ములను, కులద్రోహులను, వంశదూషకులను, నాశనం చేయకపోతే వారు చెదపురుగుల్లాగా సమాజం యొక్క నాశనానికి కారకులౌతారు.[106]

కులపాంసులను విడువకపోతే ఆ కులానికంతా నాశనం కల్గుతుంది. కంసుడ్ని కృష్ణుడు చంపిన తర్వాత యాదవులు సుఖపడ్డారు. ధృతరాష్ట్రుడు పుత్రవ్యామోహంతో దుర్యోధనుడ్ని విడువక పోవటంతో కౌరవకులంతో సమస్త రాజవంశాలకు కీడు వాటిల్లింది.

దండనీతి ప్రత్యేకంగా రాజులకు సంబంధించింది. తరతరాలుగా అందింపబడ్డ సంప్రదాయాన్ని రాజధర్మం నడిపిస్తున్నదని కృష్ణుడు చెప్పాడు.

"రాజపదవి చాలా గౌరవంతో కూడింది. రాజు ప్రజానురంజకుడు కావలసినవాడు కాబట్టి ఆస్థానానికెలాంటి భంగం వాటిల్లకూడదు. కాబట్టి ప్రజ, రాజు ఎడల భక్త్యనురాగాలు కలవారై ఉండాలని భారతమంతటా పదే పదే నొక్కి వక్కాణిస్తున్నది. రాజు విష్ణుంశ సంభూతుడనటానికి అదేకారణం. కార్యనిర్వహణ భారాన్ని వహించిన ప్రభువుకు దండనీతిని ఆచరణంలో పెట్టటం, ఆదాయాన్ని కూర్చటం,

104. ఆది. 61.10; 105. శాంతి. 2.178,179; 106. ఆది.: 5.111.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

న్యాయసూత్రాలను అనుసరింపచేయటం, పాలనం సక్రమంగా జరిపించడం మొదలైన వానియందు ఎట్లాంటి బాధ్యత ఉందో, అట్లాగే ప్రజలుకూడా ఆమర్యాదలను పాటించటం విధియై ఉంది. వెలుతురుకు ఛాయకున్నట్టి అవినాభావ సంబంధమే ప్రభువుకు ప్రజలకున్నదని భారతమందు నిర్వచింపబడింది.

రాజు మాటను మధురంగా మాట్లాడి, హృదయాన్ని కత్తివాదరవలె ఉంచుకోవాలి. బలహీనుడైన రాజు బలవంతులైన శత్రువును నెత్తిమీద పెట్టుకొని పూజిస్తూ యుక్తసమయం కనిపెట్టి మట్టికుండ రాతిమీద వేసి బద్దలు కొట్టిన విధంగా రూపుమాపాలి.[107]

రాజుకు అపకారంచేసిన శత్రువు అల్పుడైనప్పటికీ నమ్మియుండి దగ్గరకు చేరనీయరాదు. కాలికి చిన్నముల్లు గుచ్చుకుంటే మనం నడవలేం కదా! శత్రువు అల్పుడని ఉదాసీనభావాన్ని వహించడం ఎంతమాత్రం పనికిరాదు. శత్రువు బాలుడని తలచి తేలికగా భావించకూడదు. చిన్న నిప్పుకణమైనా భయంకర రాజ్యాన్ని కాలుస్తుంది గదా! శత్రుశేషం మిగిల్చిఉండటం అత్యంత ప్రమాదకరం.[108]

2.4.3. రాజ్యాంగవ్యవస్థ - మంత్రరక్షణం :

రాజ్యాంగ వ్యవస్థ విజయాన్ని పొందటానికి మంత్రరక్షణం అత్యంతావశ్యకం. మేటివిలుకాడు గురిచూచి బాణాన్ని వేస్తే ఒకవేళ తప్పిపోయినా తప్పవచ్చు. కాని సచివుని నీతి స్ఫురణం పరరాజును అతని భూమిని నాశనం చేస్తాయనటం నిస్సందేహం. సర్వకార్యాలు మంత్రిపరిరక్షణ శక్తి చేతనే సిద్ధి పొందుతాయి. ఆత్మరక్షణ మందు రాజెంత శ్రద్ధవహిస్తాడో మంత్రరక్షణ మందుకూడా అంత భక్తి ప్రపత్తులను ప్రకటించాలి. బృహస్పతియైనప్పటికీ మంత్రవిభేదన కార్యం నిర్వహించటానికి సమర్థుడు కాడు. రాచకార్యాలన్నీ నిర్వహణానికి పూర్వం రాజు ధీరమతి యుతులతోడ బాగా యోజించి చెయ్యాలి. ధర్మబుద్ధి యైన రాజు మృదుకర్మచేత కాని, క్రూరకర్మచేతగాని, నేర్పుతో రాజకార్యాన్ని ఆచరించాలి. రాజు తనలోని లోపాలను చక్కగా గుర్తించి పరులలోని లోపాలను తెలిసికొంటూ దేశకాల పాత్రానుగుణంగా మిత్రసంపన్నుడై మెలగాలి. రాజు నిత్యమూ అలసిపోక

107. ఆది. 6.115; 108. ఆది. 6.117.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆత్మకృత్యాల్ని తెలిసికొని ఇతరుల కృత్యాల్ని దూతలవల్ల తెలిసికోవాలి. ఇతరుల వృత్తాంతాన్ని తెలిసికోవడానికి అనేక పాషండ తతిని నియోగించాలి.

2.4.5. రాజధర్మాలు - తిర్యగ్జడాలకు సంబంధించిన ఉపాఖ్యానాలు :

రాజు మనస్సులో ఉంచుకోవాల్సిన ముఖ్యమైన నీతులను ఆంధ్రమహాభారతంలోని శాంతి పర్వంలో పశుపక్ష్యాదుల కథల మూలంగా వ్యక్తంచేయటం కనబడుతుంది. ఇందు ఒక్కొక్క పాత్ర ఒక స్వభావానికో, ఒక ధర్మానికో ప్రతీకగా భాసిస్తుంది.

1. రాజు దూరదృష్టి కలవాడై రాబోయే ఆపదలను ముందుగా గుర్తించి రక్షితత్పరుడు కావాలి. దీన్ని బోధించడానికే దీర్ఘదర్శి, ప్రాప్తకాలజ్ఞుడు, దీర్ఘసూత్రుడనే మత్స్యముల వృత్తాంతాన్ని, ఆంధ్రమహాభారతంలో చెప్పబడింది.[109]

2. హీన బలుడైన రాజుపై అనేకమంది శత్రువులు ఏకకాలంలో వచ్చిపడితే ఎట్లా ఆత్మత్రాణం కావించు కోవాలో సమాధానంగా ఫలితరోమశుల, మూషిక మార్జాల వృత్తాంతం ఉదాహరణము.[110]

3. కరువు మొదలగు బాధల వల్ల ఆహారసంపాదన దుర్ఘట మైనప్పుడేవిధంగా నడుచుకోవాలని అడిగితే విశ్వామిత్ర చండాల సంవాదాన్ని వివరించాడు.

4. ప్రభువు చెప్పుదు మాటలు చెవిన బెట్టక హితులను అహితులను తానే వివేచించి తెలుసుకోవాలి అనే రాజధర్మానికి ఉదాహరణమే వ్యాఘ్రగోమాయు వృత్తాంతం.[110]

5. అసహాయత్వం భూమీశునకు ప్రమాదకరమని చెప్పేది ఉష్ట్రము కథ.[111]

6. శత్రువు బలాధికుడైతే అల్పబలుడైన రాజు ఏవిధంగా ఆపదను తరింపగలడనే విషయాన్ని గూర్చి సముద్రసరిత్ వృత్తాంతంలో చెప్పబడింది.[112]

---

109. శాంతి.3.185-201; 110.శాంతి3.53-71; 111. శాంతి3.83-85 112.శాంతి3 86-90;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

7. నీచకులజుడు బాధ్యతగల స్థానాలయందు నియోగించడానికి తగడు. అయినప్పటికీ శీలవంతుడు ఏకులానికి చెందినా యోగ్యుడే. అల్పుల కధికారమిస్తే యజమానికే అపకారం చేస్తారని కుక్కుర కథవల్ల తెలుస్తున్నది.[113]

"శౌర్యము, సత్యంబున్, స్థ
త్కార్యజ్ఞానమును, భక్తి తాత్పర్యము, గాం
భీర్యముఁ గలిగినఁ గురుకుల
వర్య! కులం బేల సిరికి వాఁ డుక్తుఁ డగున్"[114]

8. ఆర్తజనుల బాష్పాల్ని పరిమార్చటం ప్రభుత్వ కర్తవ్యం. నిజకార్యార్థులైన కపటులు తపనేర్పుమాటంచే తెలువును తెలిసికొనే మార్గం.[115] గృధ్రజంబుకోపాఖ్యానం ద్వారా తెల్పబడింది.

9. శరణాగత రక్షణం వల్ల నరునకు గల ఫలితాన్ని గూర్చి లుబ్ధ కపోతోపాఖ్యానంలో చెప్పబడింది.[116]

10. ప్రబలునితోడ దుర్బలుండు మిక్కిలి మాత్సర్యాన్ని పొంది నపాత్తవిభుడౌతాడనటానికి పవన శాల్మలీ తరుసంవాదం ఉదాహరణ.[117]

ఇది గాక ఆంధ్రమహాభారతంలోని శాంతిపర్వం ద్వితీయాశ్వాదుల యందు ఏబదిమూడు తిర్యగ్జ్జదేతర సంవాదాల ద్వారారాజధర్మాలు వివరించ బడింది.

కలిమి ఉంటేనే బంధువులుంటారు. కాబట్టి రాజైనవాడు అవసరమైతే జ్ఞాతివధ మైన ఆచరించి రాజ్యాన్ని పొంది, యజ్ఞయాగాది కర్మలు చేయాలని ఒక సందర్భంలో అర్జునుడు ధర్మరాజుకు రాజధర్మ సూక్ష్మాన్ని వివరిస్తాడు.[118]

తనకు మేలుకోరు రాజు దేవతల్ని, భూదేవతల్ని మన్నించాలి. స్వధర్మాన్ని ఆచరించడం వల్ల స్వర్గం, శాశ్వత సుఖం లభిస్తుంది. దీన్ని అతిక్రమిస్తే సాంకర్యం ఏర్పడి లోకం నశిస్తుంది. అందుచేత ప్రజలు వారివారి ధర్మాల్ని అతిక్రమించకుండా ఉండేట్లు ప్రభువు చూడాలి. అట్లాంటి రాజు ఇహపర సౌఖ్యాన్ని అనుభవిస్తాడు.

---

113. శాంతి3.92-96; 114. శాంతి3.99; 115. శాంతి.3.366-381; 116. శాంతి.3.307-341; 117. శాంతి.3·384-388 118.శాంతి.1.51.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2.4.5. రాజధర్మ పరిజ్ఞానం :

క్షత్రియుడు స్వార్థంకోసం రాజ్యాన్ని సంపాదిస్తే అది హింసకావచ్చు. ధర్మ సంస్థాపనకోసం రాజ్యాన్ని సాధిస్తే ఆహింస హింసకాదు. ఒకవేళ అది హింస అయినప్పటికీ ధర్మాన్ని రాజ్యంలో రక్షిస్తే తద్దోషంతో తీరిపోతుంది. అధర్మపాలనంవల్ల లోకమంతా హింసింపబడుతుంది. ధర్మంకోసం కొంత ప్రజాహింస అయినప్పటికీ భూతలమంతా సుఖిస్తుంది. ఇట్టి విశ్వధర్మాన్ని సాధించడానికి ధర్మపరులు సాయుధ పోరాటం చేయవచ్చు. దానివల్ల లోకహితం అధికంగా ప్రవర్తిల్లటంచేత తత్సాధనలో అయిన హింస ఉత్తమ ప్రయోజన నిమిత్తమై ఉజ్జ్వలమై భాసిస్తుంది.

రాజధర్మం-విజ్ఞత :

రాజు విజ్ఞతకు రెండు వైపులా పదునుండాలి. అందు 1. ఉన్నదున్నట్లు చెప్పే సరళత్వం. 2. మర్మంగా ఉండి తన భావాన్ని అర్థం కాకుండా చేసే కుటిలత్వం.

చిక్కుల్లోంచి బయటపడటానికి రాజు ఏవక్రమార్గాన్నైనా, అధర్మమార్గాన్నైనా, ఆచరింపవచ్చని సూచింపబడింది. విదేశీ సంబంధాల విషయంలో రాజు విజయం సాధించాలంటే నీతినియమాల నన్నింటిని వదిలేసి వంచనా శిల్పాన్ని ఉపయోగించాలని సలహా ఇవ్వబడింది. తన మీదకు దండెత్తి వస్తున్న శత్రువులను వివేకంతో రాజు నిరోధించాలని చెప్పబడింది. స్వప్రయోజనాల దృష్ట్యా రాజుకు మిత్రులు, శత్రువులు ఏర్పడతారు. కాబట్టి విదేశీ సంబంధాల విషయంలో అవిశ్వాసమనేది చాలా ప్రధానాశయమని చెప్పబడింది.

రాజధర్మం అనేది కేవలం ఒక గ్రంథంనుండి స్వీకరించిన సూత్రాలపై ఆధారపడరాదు. రాజకీయ విజ్ఞతను అనేక గ్రంథాలనుండి రాజు సేకరించాలి. రాజధర్మం పవిత్రమైన వేదాలనుండి గ్రహింపబడలేదని హేతువాదం మీద యుగయుగాల విజ్ఞతమీద, వివేకవంతుల అనుభవం మీద ఆధారపడిందని భీష్ముని అభిప్రాయం. దండనీతి ప్రత్యేకంగా రాజులకు సంబంధించింది తరతరాలుగా అందింపబడ్డ సంప్రదాయాన్ని రాజధర్మం నడిపిస్తున్నదని కృష్ణుని అభిప్రాయం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భారతీయ రాజకీయ సిద్ధాంతాలకు ఆధారం అనుభవంతో కూడిన ఆచరణయే కాని సిద్ధాంతాలు కావు. ఈ సందర్భంలో రాజధర్మంయొక్క అనుభవపూర్వకమైన ప్రాతిపదికను సుస్థిరం చేసిన నాల్గు ముఖ్యాంశాలను వివరిస్తాను.

1. ప్రాచీన భారతదేశంలో క్షత్రియులు పరిపాలకులు. రాజధర్మం సామాన్యమైన నైతిక సిద్ధాంతాల మీద కాక భిన్నమైన నడక నడుస్తున్నది. తన రాజ్యాన్ని రక్షించుకోవడంకోసం రాజు అనుసరించే ఏ మార్గమైనా అది పవిత్రమైన ధర్మమని భారతం సమర్థిస్తున్నది.

2. అనేక రాజ వంశాలకు చెందిన రాజర్షుల సదాచార ప్రవర్తనయే రాజధర్మానికి ప్రాతిపదిక. ప్రాచీనకాలంలో ధర్మనిరతులైన రాజుల, చక్రవర్తుల ప్రవర్తన, వారిఆచరణ విధానాలు, దురదృష్ట వంతులైన రాజుల రాజ్యపతనానికి కారణభూతమైన దుర్వ్యసనాలు, దుష్టవిధానాలు మొదలైన వాట్నిగురించి గ్రంథాల్లో మనకు కనిపించే సమాచారం పై విషయాల్నిఅవగాహన చేసుకొవడానికి ఉపయోగపడవచ్చు. వారి అనుభవం రాజధర్మానికి ఆధారమయిందని గుర్తించాలి.

3. పరిస్థితుల ప్రభావం, సత్వరత అనేవి రాజులయొక్క విధానాల్ని నిర్ణయించే ప్రధానాంశాలు. రాజుకు పరిస్థితులయొక్క స్వభావాన్ని గ్రహించడానికి ఆరవ ఇంద్రియం కావాలని భారతం నొక్కి వక్కాణిస్తున్నది. దేశకాలాలు, అధికారం, శత్రువు కుపకరించేటువంటి రాజకీయ ప్రయోజనాలతో స్వప్రయోజనాల్ని పోల్చి బేరీజు వేయడమే పరిస్థితుల స్వభావమంటారు. రాజు విజయాన్ని సాధించడానికి సక్రమమైన విధానాన్ని స్వీకరించాలి.

4. రాజకీయ సిద్ధాంతాలలోని సంప్రదాయ నైతిక విచికిత్సను విస్మరించాలని భారతం చెప్పిన విషయమే రాజధర్మంయొక్క అశాస్త్రీయమైన ప్రాతిపదికకు మరొక ఆధారం.

ఇంతవరకు భారతంలోని రాజధర్మానికి సంబంధించిన నాల్గువిధాలైన లక్షణాల్ని గురించి విపులీకరింపబడింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆధునిక రాజనీతి శాస్త్రంలో మనకు కన్పిస్తున్న ముఖ్యమైన లక్షణాలు అభిప్రాయాలు, దండనీతి యందున్న ప్రాథమికమైన లక్షణాలతో సరిపోలినట్లు కన్పిస్తున్నవి.

గత శతాబ్దాల రాజకీయ ఆలోచనారీతులు ఒక విధంగా భారతంలో కన్పిస్తాయి. అది విశేషమైన లక్ష్యాలతో నూతనమైన మార్గాలను తొక్కలేదు.

నైతిక సిద్ధాంతాలపట్ల నిరసన, రాజకీయ సిద్ధాంతాలపై క్రుతిమించిన ఊహాగానం, రాజకీయ సిద్ధాంతాలకు, రాజ్యయంత్రాంగానికి పరస్పర అవినాభావ సంబంధాన్ని కూర్చగలిగిన దండనీతియొక్క ప్రస్ఫుటమైన లక్షణాలు ఆంధ్రమహాభారతంలో కన్పిస్తున్నవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3. రాజ్యపాలనా యంత్రాంగం

3.0.0.

రాజనీతి నిర్ణయాలను క్రమబద్ధంగా అమలు పరచటంలో రాజుకు దురుగ్గా తోడ్పడేటువంటి అంశాలనే రాజ్యపాలనా యంత్రాంగం అనవచ్చు. ఈ అధ్యాయంలో

1 రాజసభల నిర్మాణం-వాని విధులు.

2. మంత్రిపరిషత్తుయొక్క నిర్మాణం-నిర్ణీత విధులు.

3. గూఢచారుల పాత్ర.

4. రాజ్యంలో చతుర్విధోపాయాల విధానాలను అమలు పరచటం.

అనే విషయాల్ని గూర్చి చర్చింపబడుతుంది.

3.1.0 రాజసభలనిర్మాణం - వానివిధులు :

భారతదేశంలో రాజ్యనిర్వహణలో రాజసభలకు ప్రాధాన్యముంది. ఆంధ్ర మహాభారతంలో మూడువిధాలైన సభలు-సమితులు ఉన్నట్లు మనం గుర్తింపవచ్చు. అవి

1. పౌర సమస్యలకు సంబంధించిన సమావేశాలు జరిపే సమితులు.

2. రాజుచే ఏర్పాటు చేయబడ్డ రాజసభలు.

3. రాజుకు సంబంధించిన చిన్న సలహా సంఘం.

ఇందులో మొదటిదాన్ని సమితిఅనీ, రెండవదాన్ని రాజసభఅనీ, మూడవ దాన్ని రాజపరిషత్‌అనీ అనవచ్చు. ఈ సభల-సమితుల నిర్మాణాన్ని గురించి సంక్షిప్తంగా వివరిస్తాను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3.1.1. పౌరసమస్యలకు సంబంధించిన సమావేశాలుజరిపే సమితులు :

ప్రజలు సమావేశాలు ఏర్పాటు చేసుకొని వానిలో తమ సమస్యలను గూర్చి చర్చించుకొనేవారు. ఆంధ్రమహాభారతం అనేక సందర్భాల్లో ఈసమావేశాల గురించి ప్రస్తావించింది.

రాచరికం వారసత్వమే అయినప్పటికీ పౌరజానపదులకు రాజుపై అపరిమిత మైన అధికారాలున్నట్లు స్పష్టమైంది. పురంలో నివసించే వారు పౌరులు. గ్రామాల యందు నివసించేవారు జానపదులు. పౌరజానపదుల్లోని వృద్ధులు తమ కష్టాలను రాజుకు విన్నవించేవారు. పౌరజానపదులకు, రాజుకు అన్యోన్య సంబంధాలుండేవి. రాజులు పౌరులను సంప్రదించడం తమవిధిగా భావించేవారు. పౌరుల అధికారులను గుర్తించకపోతే తమకు మనుగడేలేదని రాజులయొక్క అభిప్రాయం. కామకార్యాలా చరిస్తే ప్రజలు ప్రశ్నించి తమను పదవీచ్యుతులను చేస్తారని రాజులకు తెలుసు. ఇట్లాంటి సంఘటనలు ఆంధ్రమహాభారతంలో అనేక సందర్భాల్లో కన్పిస్తున్నవి.

పౌర జానపదుల ప్రాముఖ్యాన్ని గుర్తించడంచేతనే దుర్యోధనుడు ధర్మాత్ముడైన ధర్మరాజును రాజ్యాభిషిక్తుడ్ని చేద్దామని, పౌరజానపద బ్రాహ్మణ ప్రధాన వరులు భావిస్తున్నారని తండ్రివద్ద వాపోయాడు. పాండవులపట్ల జను లనురక్తులయ్యారని దుర్యోధనుడు వ్యాకుల పడ్డాడు. ఆసందర్భంలో దుర్యోధనుడిట్లా అంటాడు.

"పౌరజానపద బ్రాహ్మణ ప్రధానవరులు ధర్మజున కనురక్తులయి నిన్నును భీష్ముని ఆదరింపక ప్రజ్ఞాచక్షుండు రాజ్యరక్షణంబు సేయసమర్థుండు గాడు.... యుధిష్ఠిరునకు రాజ్యాభిషేకంబు సేయుద్ధ మతండు తరుణుండయ్యును"[1]

రాజ్యంలోని ప్రజలు తనకు వశ్యులుకారని, ధర్మరాజునే రాజుగా అంగీకరిస్తారని గుర్తించే దుర్యోధనుడు ప్రజలను సంతృప్తిపరచడానికి నిత్యమూ దానాది కార్యాలు చేస్తానని తండ్రితో చెప్తాడు.

యువరాజైన ధర్మరాజుకు అధికారాన్నిచ్చి అభిషేకించిన సందర్భంలో[2] వృద్ధ ప్రభువైన ధృతరాష్ట్రుడు వానప్రస్థాశ్రమాన్ని స్వీకరిస్తూ అధికారం పరిత్యాగం

1. ఆది.6.122 2. ఆది.8.64,65.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చేసే సందర్భంలో[3] యుద్ధానంతరం ధర్మరాజు హస్తినా పట్టణం ప్రవేశించే సందర్భంలో[4] పౌరజానపదులు తమ హార్దికాంగీకారాన్ని తెలియజేశారు. ప్రజలు కొన్ని సందర్భాల్లో రాజులు చేసిన నిర్ణయాల్ని తిరస్కరిస్తారు. ఉదాహరణకు :

తమను పాలించే రాజులు చేసే అన్యాయపు పనులను ధైర్యంగా ఎదుర్కోవటం ఒక విశిష్టమైన అధికారంగా ఆనాటి ప్రజలకుండేది. అధర్మపరుడైన రాజు యొక్క రాజ్యంలో తాముండటమా? లేక పరదేశానికి పోదామా? అనే విషయాలను నిర్ణయించడంలో కూడా ప్రజలు సర్వతంత్ర స్వతంత్రులు. హస్తినాపురాన్ని విడిచి వారణావతానికి పోయే సమయంలో బ్రాహ్మణ క్షత్రియ ప్రముఖజనుల నేకులు శోకసంతప్త హృదయాలతో ఈవిధంగా భావించారు.

"ఇప్పాండుపుత్త్రుల నేలొకో ధృతరాష్ట్రుఁ
డేకత మనుపంగ నిచ్చగించె
నిది యధర్మం బని యెఱిఁగి గాంగేయాదు
లేల వారింపరో యెఱుఁగరాక్క-
పితృపితామహులచే భృత్యపూర్వమై క్రమా
గత మైనరాజ్యంబుఁ గరమునెమ్మిఁ
బాండుసుతజ్యేష్ఠు భరతకులశ్రేష్ఠు
ధర్మజుఁ బూన్పక ధర్మ వుడిపి
యేల వృద్ధరాజు లెడసేసిరో పార్థు
నరిగినెడక మనము నరిగి యతని
యున్న చోన ప్రీతి నుండుద మిం దుండ,
నేల యనుచుఁ బౌరు లెల్లఁ దరలి."[5]

అప్పుడు ధర్మరాజు వారందరిని ప్రియ పూర్వకంగా ఓదార్చి తిరిగి వస్తామని ప్రజలకు సమాధాన పరచాడు. ద్రౌపదీ వివాహానంతరం హస్తినాపురానికి తిరిగి వచ్చిన పాండవులను చూచి 'పురజనులెల్లను గరమనురక్తులై' దీవించారు.

వనవాసానికి వెళ్తున్న పాండవులను చూచిపౌరులు పరమ దుఃఖితులై

3. ఆశ్రమ.1.98-107 4. శాంతి.1.357 5. ఆది.6.143.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"చనునె యధర్మద్యూతం
బున నిట్టుల పాండురాజపుత్రులఁ బ్రభులన్
వనగతులఁ జేయ దుర్యో
ధన ధృతరాష్ట్రులకు విగతదయాహృదయులకున్"[6]

అని విలపించడాన్ని బట్టి రాజుయొక్క నిర్ణయాన్ని ఆమోదించడం లేదనే విషయం స్పష్టపడుతున్నది.

ప్రజలకు సంబంధించిన యీసమావేశాలు బ్రాహ్మణులయొక్క ఆధ్యర్యంలో కట్టుబడి ఉన్నట్లు తెలుస్తున్నది. ప్రజలకూ రాజులకూ అన్యోన్యం ప్రేమాభిమానాలుండేవి. ఆశ్రమ వాసపర్వంలో ధృతరాష్ట్రుడు గాంధారీ సమేతుడై వనవాసానికి పోతూ బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర సమూహంతో ఉన్న నగర జనుల నుద్దేశించి.

"కౌరవులు మీరు చాలాకాలం అన్యోన్య సంభృతాధిక స్నేహులలై ప్రవర్తించారు. వృద్ధుడనైన నాకు తపస్సు అర్హమైన కార్యం కాబట్టి తపోవనానికి వెళ్ళడానికి ఆజ్ఞ ఇమ్మంటూ వేడుకున్నాడు."[7]

ధృతరాష్ట్రునకు సమాధాన మివ్వడానికై ప్రజలు తమలో తాము చర్చించుకొని శంభుడనే విప్రుడ్ని ప్రతినిధిగా పంపి అతనిద్వారా తమ సమ్మతిని తెల్పారు.[8]

ధర్మరాజు రాజ్యంలో ఉత్పాతాలు పుట్టిన సందర్భంలోను[9] పౌరులు జానపదులు రాజసభల్లో పాల్గొన్నట్లు తెలుస్తున్నది. ఇంతేగాక కొన్ని ప్రత్యేక సందర్భాలలో పౌరులు ఈ సభల్లో ప్రాతినిధ్యం వహిస్తారు. బ్రాహ్మణులు క్షత్రియులు ఈ రాజకీయ సమావేశాల్లో తమ అభిప్రాయాలు వెల్లడించేవారు. రాజుకు ప్రజలకు మధ్య వీరు సమాచారవాహికలుగా ఉన్నారు.

ఈ సమితులకు స్పష్టమైన విధులుగాని నిర్ణీతమైన అధికారాలుగాని లేవు. రాజులు సక్రమంగా ఈ సమితుల సమావేశాలు జరిపేవారు కారు. ప్రజలకు నిర్ణయాధికారం లేదు. ప్రజలు వ్యతిరేకించినప్పటికి రాజులు తమ నిర్ణయాలు నిరాటంకంగా అమలుపరిచేవారు. పాండవులు వనవాసానికి వెళ్తున్నప్పుడు పౌరులు

6. అరణ్య.1.3; 7. ఆశ్రమ.1.85; 8. ఆశ్రమ.1.98; 9. మౌసల.1.5.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"కర్ణజయద్రథగాంధారు లాప్తులై
యుండంగ లోభి దుర్యోధనుండు
రాజు గా నీతని రాజ్యంబునం దెట్టు
లుండంగ నేర్తు? మీయుర్వి నింక
నేది ధర్మము? ప్రజ నెవ్వరు గాతురు?
పరమధార్మికులైన పాండుసుతుల
యరిగినచోటిక యరుగుద" మని వారి
పిఱుచన చని పాపభీతమతులు
"వీరులారా! మమ్ము విడిచి మీకరుగంగ
జనునె? మాకు నొండుశరణ మెద్ది?
సాధులకు నసాధుసహవాసమునఁ బాప
సంప్రయోగ మగుట సందియంబె?"[10]

"కావున నేము దుర్యోధను రాజ్యంబున నుండ నోపము; మా యనుగమనం బున కొడంబడవలయు."[11] అని విలపించిన దాన్నిబట్టి పైవిషయం వ్యక్తమౌ తున్నది.

భారతంలో రాజకీయ సమావేశాలు లాంఛనప్రాయంగా మాత్రమే ప్రజల నిర్ణయాలను ఆమోదించేవని, రాజుల నిర్ణయాల్ని ఈ పౌరసమితులు అరుదుగా ఆక్షేపించేవని తెలుస్తున్నది. ప్రజలయొక్క సమస్యలను రాజులకు నివేదిస్తారు. ప్రజలకు సంబంధించిన సమావేశాలు రాజుల నిర్ణయాలపై ఆమోద ముద్రను ప్రక టించేవి లేదా వ్యతిరేకతను సూచించేవిగాను ఉండేవి.

పౌర జానపదులకు రాజుపైన, రాచఠీకంపైన, విశేషాధికారాలున్నట్లు ధర్మ శాస్త్రాలు ఘంటాపథంగా చెప్తున్నవి.

3.1.2.

రాజుచే ఏర్పాటు చేయఁబడ్డ రాజసభలు [రాజసభ]

మంత్రులు, ముఖ్యమైన అంతరంగికులు, పురోహితులు, సామంతరాజులతో

10. అరణ్య.1.6; 11. అరణ్య.1.7:

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కూడి ఆభిజాత్యులతో కూడిన సభే రాజసభ. ఈ రాజసభ తరచుగా నిర్వహింప బడుతుంది. ఈ సభలకు రాజు అధ్యక్షత వహించి వానికి సంబంధించిన విధులను నిర్వర్తించేవాడు. ఉదాహరణకు: విరాటుడు రాజసభలో పాల్గొని రాజవిధులను నిర్వహించాడు.[12] సభ నిర్వహించే వ్యవహారాలన్నీ ప్రజల సమక్షంలో చర్చింపబడేవి. రాజధానీ నగరంలో ఒక సమావేశమందిరముండేది. మహాభారతంలో ధృతరాష్ట్ర, యుధిష్ఠిర, విరాట, ద్రుపద, దుష్యంతుల సభామండపాలున్నాయి. మయ సభను మించిన సభామండపాలు లేవని నారదుడు ధర్మరాజుకు సూచించాడు. యమ, వరుణ, ధనేశ్వర, కమలాసనుల దివ్యసభలను గూర్చి వివరిస్తాడు.[13] పరిపూర్ణమైన రాజోద్యోగులను సభాసదులంటారు.[14] రాజుసభాకార్యకలాపాలను నడిపిస్తాడు. క్రమబద్ధంగా శాంతియుతంగా, సభను నిర్వహించాల్సిన బాధ్యత రాజుకున్నది. మహాభారతంలోని రాజసభకు న్యాయ శాస్త్రపరమైన ప్రాముఖ్యముంది.

ఆంధ్రమహాభారతంలో ఆభిజాత్యుల సమూహమే రాజసభలోని సభ్యులుగా చెప్పబడింది. అందు భీష్ముడు, విదురుడు, ద్రోణుడు, కృపుడు, కర్ణుడు, శకుని దుర్యోధనునిసోదరులు, సామంతరాజులు మొదలైనవారు ప్రధానసభ్యులు.

రాజసభల నిర్వహణవిధానం, సామాన్యలక్షణాలు ఈక్రింది సూచించిన విషయాలవల్ల స్పష్టమౌతున్నది.

దుర్యోధనుడు తండ్రితో పాండవపాంచాల విభేదన ఉపాయాన్ని ఆలోచించి పాండవులకు వ్యతిరేకంగా విధానాలను నిర్ణయించి అమలుచేసే సందర్భంలో ధృతరాష్ట్రుడు కౌరవసభను సమావేశపరచాడు.

"భీష్మ ద్రోణ విదురశల్య కృపాశ్వత్థామ సోమదత్తాదులం బిలువంబంచి యంతయు నెఱిగించిన భీష్ముడు దుర్యోధనుంజూచి యిట్లనియె.[15] యుధిష్ఠిరుడు రాజసూయ యాగం చేసే విషయంలో తన సభలోని సభాసదులతో ఆలోచిస్తాడు.[16] విరాటుని సభలో పాండవులు కృష్ణాదులతో కలసి భావికార్య విధానాన్ని ఆలోచిస్తారు.[17] కౌరవసభలో సంజయుడు ధృతరాష్ట్రునితో పాండవుల అభిప్రాయాన్ని

12. విరాట. 5.356; 13. సభా. 1.62-81; 14. సభా. 2.227; 15. ఆది. 8.28; 16. సభా. 1.99; 17. ఉద్యో. 1.6.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వ్యక్తం చేస్తాడు.[18] అదే విధంగా పాండవ రాయబారియైన కృష్ణుడు కౌరవసభలో పాండవుల సందేశాన్ని ధృతరాష్ట్రునితో విన్నవిస్తాడు.[19] ఆసందర్భంలో కృష్ణుడు కౌరవసభా ప్రవేశం చేసినప్పుడు ధృతరాష్ట్రుడు కృష్ణుని గౌరవార్థం ప్రత్యేకంగా అర్ఘ్య పాద్య మధుపర్కాద్యుపచారాలు కావించాడు.[20] రాజ్యంలో శాంతికి యుద్ధానికి సంబంధించిన సమస్యలను ఆలోచించటానికి రాజసభ ఏర్పాటు చేసినట్లు పైసంఘర్భాలను బట్టి తెలుస్తున్నది. ఈసభాకార్యకలాపాల్లో క్షత్రియులకు ప్రాధాన్యమున్నది. రాజసభలోని సభ్యులంతా సమష్టిగా సమస్యను ప్రవేశపెత్తారు. దీన్నిబట్టి సభ్యులందరికి సంపూర్ణమైన వాక్స్వాతంత్ర్య మున్నట్లు తెలుస్తున్నది. కావున రాజసభ సజాతీయమైన రాజకీయ అస్తిత్వం కలదిగా చెప్పవచ్చు. అంతేగాక రాజకీయ పరంగా రాజు ఆచరించాల్సిన విధానాలపై సలహా ఇచ్చేటువంటి పర్యాలోచన సంఘంగా రాజసభ ఉంది.

రాజకీయ ప్రాముఖ్యంగల రాజసభ రాజును ఎంతవరకు ప్రభావితం చేయగలదో మనంవిలువ కట్టవచ్చు. రాజసభకు రాజకీయాధికారాలు ఇవ్వబడలేదు. విచిత్ర వీర్యుని మరణానంతరం భీష్ముడే రాజ్యపాలన చేశాడు.[21] యుధిష్ఠిరుడు ధృతరాష్ట్రుని దర్శనార్థం వెళ్ళేటప్పుడు "మఖునాడు యుయుత్సుసం గృపాచార్యుని ధౌమ్యుని రావించి మీరు పురరక్షణంబునకు నిలువుండని"[22] అత్యాదరంతో చెప్పాడు. ఇటువంటి అత్యవసర పరిస్థితుల్లో రాజసంబంధమైన సభల నేర్పాటు చేసినట్లు ప్రబలమైన నిదర్శనాలు లేకపోవడమే కాక రాజసభకు రాజుపై చెప్పుకో దగినంత అధికారం లేదని తెలుస్తున్నది. కాని రాజు సభాసదుల ఆలోచనా సరళిని గమనిస్తాడు.

మహాభారత యుద్ధప్రారంభ సమయంలో తన అభిప్రాయాలకు వ్యతిరేకంగా జరిగిన చర్చలకు దుర్యోధనుడు ప్రభావితుడు కాలేదు.[23] సకలక్షత్రియుల సమక్షంలో దుశ్శాసనునిచేత పరిభవింపబడి దుఃఖిస్తున్న ద్రౌపదిని గూర్చి "ధర్మబుద్ధి సేయుం డని విదురుండు పలికిన దుర్యోధను భయంబున సభ్యులెవ్వరూ బలుకరయిరి."[24] కాబట్టి రాజకీయమైన అధికారంగాని, రాజుని ప్రభావితుడ్నిచేసే శక్తికాని రాజసభకు లేదు. అది ఒక సలహా సంఘం మాత్రమే. విధాన నిర్ణయాల్ని చేయాల్సిన

18. ఉద్యోగ.2.115; 19. ఉద్యోగ.3-271; 20. ఉద్యోగ.3.178; 21. ఆది.4.218
22. ఆశ్రమ. 2.26; 23. ఉద్యోగ. 3.324,325; 24. సభా. 2.243.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సమయంలో వివేక వంతులైన వృద్ధులను సంప్రదించాలని భారతం శాసిస్తున్నది. వివేక వంతుల సలహాలు రాజుకు కవచం వంటివని శాంతిపర్వం చెప్తున్నది.

3.1.3. రాజుకు సంబంధించిన చిన్న సలహాసంఘం : [రాజపరిషత్]

రాజుకు సలహా ఇచ్చే పరిషత్తొకటి ఉన్నట్లు భారతం ద్వారా తెలుస్తున్నది. ఇందులో రాజపురోహితుడు (లేక) రాజగురువు, సామాన్యంగా ప్రధానమంత్రులైన ముగ్గురు లేక నల్గురు క్షత్రియవీరులుంటారు. దాన్నే సలహా సంప్రదింపుల రహస్య సమాలోచన సభ అంటారు.

రాజకీయ సమస్యలను, రాజు ముగ్గురులేక నల్గురు సలహాదారులతో సంప్రదించిన తర్వాత, ధర్మార్థ కామాంలో అభినివేశం ఉండి, బాగాపరిణతి చెందిన బ్రాహ్మణ గురువులను ఆశ్రయించి, సలహాదారుల అభిప్రాయాలను, స్వకీయమైన అభిప్రాయాలను వానికినివేదించాలి గురువుతో చర్చించిన తర్వాత తానొక నిర్ణయాన్ని తీసుకొని దాన్ని అమలు పరచడంలో దృఢసంకల్పుడై ఉండాలి.[25] పరిషత్తులోని నిర్ణయాలు ఎక్కువమంది అభిప్రాయాలపై ఆధారపడి ఉంటాయని మహాభారతం చెప్తున్నది. కొన్నిసందర్భాల్లో ఎక్కువమంది చెప్పిన అభిప్రాయాన్ని కూడా తిరస్కరించి పరాక్రమవంతుడు, రాజభక్తుడు, ఆత్మనిగ్రహం కలిగిన విజ్ఞుని అభిప్రాయాన్ని స్వీకరించేవారు. రాజు యొక్క ఉన్నతమైన ధ్యేయాన్ని సాధించే మార్గాన్ని సూచిస్తూ సలహాదారులు సత్యాన్నే మాట్లాడాలి.[26] అతిసన్నిహితత్వంచేత తమ ప్రభువుల లోని దోషాలను సలహాదార్లు గుర్తించక, ఆయనకు ప్రియమైన అభిప్రాయాన్నే చెప్తుంటారు. అంతేకాక రాజుయొక్క విధాననిర్ణయాలు వారి స్వప్రయోజనాన్ని సాధించుకోవడానికి వీలుగా ఉండేట్లు ప్రయత్నిస్తారు. కాబట్టి రాజు ఒకరికన్న ఎక్కువసలహాదారులను సంప్రదించాలి. రాజసూయయాగం చెయ్యమని నారదుడు ధర్మరాజుకు చెప్పివెళ్లిన తర్వాత, ధర్మతనయుడు ధౌమ్యప్రభృతులనేగాక శ్రీకృష్ణునితో కూడా సంప్రదిస్తాడు.

25. శాంతి. 2.366,367; 26. సభా. 2.243.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాండుమహీపతి,పనిఁజేసి, నారదముని వచ్చి వీరెల్ల వినుచునుండ
రాజసూయంబు తిరంబుగాఁ జేసి నీ పితృపితామహులకు హితము
సేయు
పని ఏంచె నన్ను నెయ్యముననో, నాకట్టిబలము సామర్థ్యంబుఁ
గలుగు టెఱిఁగి
పంచెనో, తత్క్రతుప్రారంభమున కొడంబడితి వీ రందఱుఁ గడిఁగి
దీని
సిద్ధ్యసత్యవచన నిపుణనిర్మలబుద్ధి, నిర్ణయించి పనుప నీనియోగ
కాంక్ష నున్నవాఁడఁ గమలాక్ష! యనిన ధర్మాత్మజునకు నిట్టు
లనియెఁ జక్రి".[27]

సమస్తమైన పనులు మంత్రమూలంగా జరుగుతవి కాబట్టి విద్వాంసులై ప్రబుద్ధులైన వారితో మంత్రాగం చెయ్యాలి కాని

"బాలకులయు, నధికశ్రీదర్పితులయు, లుబ్ధులయు,
లఘుజగంబులయుఁ దోడమంత్రంబు సేయవలదు"[28]

అందువల్ల రాజు వీరి సలహాలను స్వీకరించరాదు.

శ్రీకృష్ణుడు పాండవుల ఆంతరంగిక సలహాదారుడు. అల్లే శకుని, కర్ణుడు, విదురుడు, భీష్మ, ద్రోణులు, కౌరవుల ఆంతరంగిక సలహాదార్లు.

రాజపరిషత్తునందు జరిగే కార్య కలాపాలను అతిరహస్యంగా ఉండాలి.[29] రాజ సౌధంలో రహస్య పరిషత్స మాలోచన మందిర మున్నట్లు కన్పిస్తున్నది.[30] వ్యక్తిగతంగాగాని, సామూహికంగా గాని పరిషత్తు సభ్యుల సలహాలను అత్యవసర సమయాల్లో రాజు స్వీకరిస్తాడు. రాజు స్వప్రతిభ నుపయోగించి నిర్ణయాలను తీసుకోవాలని శాంతిపర్వంలో చెప్పబడింది.రాజకీయ సైనిక సమస్యల విషయంలో క్షత్రియ వంశజులను, మతసంబంధమైన సమస్యల్లో బ్రాహ్మణులను రాజు సంప్రదించే వారని ఆంధ్రమహాభారతంలో కన్పిస్తున్నది. రాజు నిర్ణయించే

27. సభా. 1.108: 28. అరణ్య. 3.349: 29. అరణ్య. 3.28:
30. ఉద్యోగ. 3.392.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విధానాలపై సలహాదారుల ప్రభావం ఉన్నప్పటికీ వారి సలహాలను రాజు శిరసా వహించాలనే నియమం లేదు.

3.2.0. మంత్రిపరిషత్తుయొక్క నిర్మాణం - విధానాలు :

ఆంధ్రమహాభారతంలో మంత్రులు గాక మంత్రిపరిషత్తు అనే మరొక ప్రత్యేక సభ ఉండేది. ఇది ఆధునికార్థంలో మనం వ్యవహరిస్తున్న మంత్రిమండలి వంటిదికాదు. ఇది మౌలికంగా రాజుకు సలహామండలి మాత్రమే. కాని దీనికి సామూహికమైన విధులు లేవు. విధానాలను అమలు పరచే సమయంలోను, వ్యూహాలను వాని పర్యవసానాలను సూచించేసమయంలోనూ ఈ మంత్రిపరిషత్తు రాజుకు సలహా లిస్తుంది. యుద్ధసమయంలో ఏరోజుకారోజు కౌరవ పాండవులు మరునాటి కార్యక్రమాల్ని నిర్ణయించుకొనే సందర్భాల్లో ప్రత్యేకంగా మంత్రుల సలహా సంప్రదింపులు జరిగేవి. రాజ్యానికి సంబంధించిన పరిపాలన న్యాయశాఖల సమస్యలను పరిష్కరించడంలో రాజు ఈమంత్రుల సలహాలను స్వీకరిస్తాడు.

3.2.1. మంత్రుల పరిమితి :

రాజు మంత్రులెంతమందిని నియమించాలనే విషయంలో అనేక అభిప్రాయ భేదాలు కన్పిస్తున్నవి. ఏడుగురైనా, ఎనమండుగురైనా మంత్రులుండవచ్చని మనుస్మృతి చెప్తున్నది.

"మౌలాన్ఛ్ఛాస్త్రవిదః శూరాంల్లబ్ధలక్ష్యాన్ కులోద్భవాన్।
సచివాన్సప్త చాష్టౌవా ప్రకుర్వీత పరీక్షితాన్॥"[31]

ఆంధ్రమహాభారతం మంత్రుల సంఖ్యను గూర్చి వివరించలేదు. వ్యాసభారతం శాంతిపర్వంలో[32] ముప్పదిఏడుమంది మంత్రులుండాలని చెప్పబడింది. అందునలుగురు ఉత్తములైన సర్వవేదవేదాంగ వేత్తలయిన బ్రాహ్మణులు, ఎనిమిదిమంది శూరులైన క్షత్రియులు, ఇరువది యొక్కమంది ధనవంతులైన వైశ్యులు, ముగ్గురు శూద్రులు, పురాణవేత్తయైన సూతుడొకడు ఉండాలి. సర్వగుణ సమన్వితులైన మంత్రులు ఐదుగురు లేదా ముగ్గురు తక్కువ కాకుండా ఉండాలని వ్యాసభారతం నొక్కి

31. మనుస్మృతి. 7.54: 32. శాంతి. 85.7.9.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వక్కాణించింది. మంత్రులు ముగ్గురు తక్కువ కాకుండా ఉండాలనే నియమానికి కౌటిల్యుని అర్థశాస్త్రం ఇచ్చిన ఈ క్రింది సమాధానం అర్థవంతమైంది.

రాజు మంత్రిని ఒక్కరినే ఏర్పాటు చేసుకోరాదు. మంత్రి ఒక్కడే ఉంటే వాడు నిరంకుశుడై ప్రవర్తిస్తాడు. మంచి పనులు చెయ్యాల్సి వచ్చినప్పుడు సరిగా ఆలోచించే శక్తిలేక రాజకార్యాలు అవకతవకగా చేస్తాడు. మంత్రులు ఇరువురుకూడా ఉండరాదు. వారిలో వారు మాట్లాడుకొని లంచాలు తీసుకోవడానికి ప్రయత్నిస్తారు. రాజు వారిని గమనించి పట్టుకుంటే వారిద్దరు ఏకమై రాజును నాశనం చేస్తారు. అందువల్ల రాజు ముగ్గురుకంటె మించిన సంఖ్య గల మంత్రులను నియోగించాలి. భారతీయ రాజ్య తంత్రవ్యవస్థయందు ఎనిమిదిమంది మంత్రులున్నట్లు రామాయణ కాలంనుండి తెలుస్తున్నది.

3.2.2. మంత్రుల విధులు :

మంత్రుల యొక్క నిర్ణీతమైన విధులను గురించికాని, అర్హతలను గురించి కాని, నిర్దిష్టంగా నిర్వహింపవలసిన శాఖల గురించి గాని ఆంధ్రమహాభారతంలో చెప్పలేదు. భారతంలో కన్పిస్తున్న పరస్పర సాక్ష్యాధారాలనుబట్టి మంత్రి పరిషత్తు యొక్క నిర్మాణం, దాని విధానాలు అనిశ్చితంగాను, అస్పష్టంగాను, ఉండి ఏవిషయం ఇదమిత్థంగా చెప్పటానికి ప్రయోజనకారిగా లేవు.

3.2.3. రాజబంధువులే మంత్రులు :

రాజబంధువులే ముఖ్యమైన మంత్రులుగా భారతంలో కన్పిస్తారు. ధర్మరాజు పట్టాభిషేకానంతరం భీముని యువరాజుగాను, కర్తవ్యాన్ని విచారించడానికీ, దాని నిర్ణయానికీ, సంధి, విగ్రహాది షాడ్గుణ్య చింతనకూ విదురుణ్ని, చెయ్యాల్సిన పనుల ముందు వెనుకలు తెలుసుకొని చేయడానికీ, ఆయవ్యయాలను తెల్పడానికి సంజయుణ్ని, సేనలకు సంబంధించిన విషయాల్ని కనుక్కోటానికీ, భృత్యులకు జీతాలు ఇవ్వడానికీ, కర్మకలాపాలు ఆచరించడానికి నకులుణ్ని, దర్పితులను మర్దించడానికీ, పరచక్రాన్ని ఆక్రమించడానికి అర్జునుణ్ని, బ్రాహ్మణ కార్యాలకు, శ్రౌతస్మార్తకృత్య సమనుష్ఠానానికి ధౌమ్యుణ్ని, సర్వావస్థల యందును ధర్మరాజును అనుసరిస్తూ, అతని సమీపంలో అంగరక్షకులుగా ఉండటానికి సహదేవుణ్ని నియమించి వారికి తగిన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అధికారాలనిచ్చాడు. అంతేగాక ప్రతిరోజు శ్రద్ధతో పురజనుల, భూజనుల కార్యాలను రాచవారి యోగక్షేమాలను రాజెట్లు విచారిస్తాడో అట్లు విచారించి తనకు తెలియ జెప్పవలసిందిగా ధర్మరాజు యుయుత్సుణ్ణి, విదుర, సంజయులను నియోగించాడు[33]. కౌరవుల కొలువులో ఇంతకు పూర్వమే మంత్రులుగా ఉన్న విదుర సంజయుల సేవలను యుధిష్ఠిరుడు స్వీకరించాడు. కర్ణుడు కౌరవుల అమాత్యుడుగా ఉన్నాడు. సామంత రాజులు మంత్రులుగా వ్యవహరించే ఆచారం భారతంలో మనం చూడవచ్చు.

మంత్రులకు నిర్ణయాధికారాలు లేకపోయినప్పటికీ రాజులు వారిని సంప్రదించే ఆచారం ఉంది.

“పరీక్షితుండు....శృంగి శాపానికి వెఱచి మంత్రివర్గంతో ఆలోచించాడు[34]. అట్లాగే యుధిష్ఠిరుడు, ధృతరాష్ట్రుడు, నహుషుడు[35], విదురుడు మంత్రులతో సమాలోచన చేసేవారు. కౌరవులు రణనిశ్చయులైన తర్వాత మంత్రిమండలి సలహాలను పెడచెవిని పెట్టారు. మంత్రులకు సంపూర్ణ వాక్స్వాతంత్ర్యం ఉండేది. ధృతరాష్ట్రుని దుస్సంకల్పాలను, దుర్విధానాలను, విదురుడు విమర్శించేవాడు. రాజు పరోక్షంలో మంత్రులు రాజనిర్వహణపై సర్వాధికారాన్ని కలిగి ఉండేవారనడానికి “సగరుండు పెద్దకాలంబు రాజ్యంబుసేసి నిజరాజ్యభారం బంశుమంతునందు సమర్పించి చనిన”[36]. “యువనాశ్వుడు పత్యము లేమిజేసి దుఃఖాకులుడై ప్రధాన వరులందు సమర్పిత రాజ్యభారుడై”[37] అనేవి దృష్టాంతాలు. తమ పరోక్షంలో రాజు సర్వాధికారాన్ని మంత్రుల కిచ్చినట్లు పై ఉదాహరణ ల్ల తెలుస్తున్నది.

నలుని పట్టపు రాణియైన దమయంతి ఇచ్చిన ఆజ్ఞను మంత్రులు ఆమోదించారు. జూదంలో రాజ్యాన్ని కోల్పోయి విచారగ్రస్తుడైన నలచక్రవర్తి యొక్క ఆజ్ఞను పొంది దమయంతి వారి పిల్లలను విదర్భకు తీసుకుని వెళ్లమని సారథిని ఆజ్ఞాపించింది.

“భర్తయనుజ్ఞ మున్ బడసి, వార్ష్ణేయుఁడన్
సారథి, బిలిచియా స్యందనమున

34. ఆది.2.180; 35. అనుశా.2.272; 36. అరణ్య.3.71; 37. అరణ్య.3.200

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వింద్రసేనుం డను నిక్కుమారకు. నింద్ర
సేన యన్కూతు జెప్పెరసు దోడు
కొని, విద భకలిగి, గుణుకొని మద్బంధు జనులయొద్ద బెట్టి
...నాప్త పురోహిత, మంత్రి బాంధవాభిమతము గాఁగ[38]

శాంతి పర్వంలో భీష్ముడు రాజ్యాన్ని సుస్థిరం చేసే విధానాలను ముచ్చటిస్తూ ఉత్తమ వంశజులైన మంత్రి పరిపాలనా వ్యవహారాలను పర్యవేక్షించాలనీ, ఉన్నతోద్యోగులతో సత్సంబంధాలను నెలకొల్పాలని చెప్పాడు. అధర్మాచరణాని కొడిగట్టిన రాజును నివారింపలేని మంత్రులు సొమ్ములు ధరించిన స్త్రీవంటివారు. కాబట్టి రాజులను దుర్మార్గపథం నుండి, అలవాట్లనుండి మరలించడం మంత్రుల యొక్క పవిత్ర ధర్మం. రాజులు వేటకు వెళ్లేటప్పుడు మంత్రులు రాజపరివారంలో ముఖ్యమైన భాగస్తులుగా నున్నట్లు దుష్యంతోపాఖ్యానంలో చెప్పబడింది.[39] ఈ ప్రకారం రాజ్యానికి మంత్రులు మూలస్తంభాలవంటివారని తెలుస్తున్నది.

3.2.4. అనర్హులైన మంత్రులను నియమించరాదు :

సామర్థ్యం లవార్ని, విశిష్టతలుగలవార్ని రాజు మంత్రులుగా నియమించుకోవాలి. యోగ్యమైన అర్హతలున్న మంత్రులను పొందటం అచరణసాధ్యం కాదు. కాబట్టి నిర్ణయింప బడ్డ అర్హతల్ని మనసునందుంచుకొని రాజులు మంత్రులను నియమించుకోవాలి. అసమర్థులు, అయోగ్యులైన మంత్రుల వల్ల రాజ్యానికి దుష్ఫలితాలు కలుగుతాయి. అసమర్థులైన మంత్రులు రాజ్యపరిపాలనా నిర్వహణ భారాన్ని సామర్థ్యంతో నిర్వహించలేకపోవడంతో రాజుయొక్క అధికారాన్ని బలహీన పరుస్తారు. అయోగ్యులు అవినీతి పరులైన ఉద్యోగుల వల్ల కోసల దేశం లోని క్షేమదర్శి రాజ్యంలో, ధనసంపాదన ముఖ్యులైన రాచకార్యాలు సరిగా లేవని, కాల వృక్షీయుని కాకి నీకు నష్టం కలిగిస్తున్న దొంగల్ని పట్టిస్తుందని చెప్పటంతో ఆరాత్రి రాజాధికారులు ఆకాకిని చంపేస్తారు. దుర్మతులైన ద్రోహులు దాన్ని చంపడంవల్ల లోపలికుట్రను తెలిసికొన్న క్షేమదర్శి

38. అరణ్య. 2.64; 39. ఆది. 4.4.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"ఆరాజు నట్ల చేసి మ
హారాజ్య స్థితికి నెల్ల నవ్విప్రు మహో
దార గుణు మంత్రిగాఁ గొని
సారధనప్రీతి సుఖయశంబులు వడసెన్"40

ఈప్రకారంగా కాలవృక్షీయుడు అధికారాన్ని సుప్రతిష్ఠితం చేసుకున్నాడు.

3.2.5. మంత్రి : గోపనశక్తి :

రాజ్యాంగ రథానికి రథివంటివాడు రాజు. సారధి వంటివాడు మంత్రి. రాజ్యాంగంలో మంత్రికున్న ప్రాధాన్యం అనితర సాధారణం. సమస్త కార్యాలు మంత్రులతో సామూహికంగాను, ఒక్కొక్కరితోను, సందర్భాన్ని బట్టి విచారించి నిర్ణయం తీసుకోవాలి. మంత్రానికి అత్యంత ప్రధానమైన లక్షణం గోప్యం. మంత్ర గోపనం వల్ల అఖిల కర్మలు ఫలావాప్తిని పొందుతాయి.

మంత్రాలోచనకు రహస్యప్రదేశంగాని, మేడువుమీద గాని, మాటులేని అరణ్య ప్రదేశంగాని అర్హమై ఉంది. మంత్రాలోచన చేసేటప్పుడు సమీపంలో బధిర, పంగ్వంధ జడులుండరాదు. రాజ్యాంగ సంబంధమైన రహస్యాలను అత్యంత గోప్యంగా ఉంచాలి.మంత్రాంగం ఫలించిన పిమ్మట దాన్ని అందరూ తెలుసుకోవాలి. మంత్రాంగాన్ని వెల్లడిచేయడం రాజ్యాంగానికి కీడు కల్గిస్తుంది. ఆశ్రమవాస పర్వంలో ధృతరాష్ట్రుఁడు

"....మంత్రంబు
గోపనం బొందినల గురువరేణ్య
యఖిలకర్మములు ఫలావాప్తి నొప్పు"ను అని ధర్మరాజుకు రాజనీతి

విశేషాల్ని గూర్చి చెప్పేసందర్భంలో మంత్రిగోపనశక్తి కలవాడై ఉండాలని వివరిస్తాడు.41 అంతేగాక మంత్రభేదనంవల్ల వచ్చే కీడుకు శాంతి చేయడం అసాధ్యం అని చెప్పబడింది.

40. శాంతి.3.367; 41. ఆశ్రమ.1.58;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"విను మంత్రభేదనమున వ
చ్చినకీడున కనఘ శాంతి సేయు టరిది గా
వున మంత్రులతో మంత్రా
వననియమం బొంది చెప్ప వలయుం జుమ్మీ"[42]

సభాపర్వంలో నారదుడు మంత్రాంగాన్ని రాజు శ్రద్ధగా రక్షించాలని ధర్మరాజుతో ఈప్రకారం చెప్పాడు.

"రాజునకు విజయమూలము,
రాజితమంత్రంబు సుస్థిరంబుగ దానిన్
రాజాన్వయ! రక్షించితెధ,
రాజనులకుఁ గర్ణగోచరము గాకుండన్"[43]

3.2.6. మంత్రులనియామకంలో తీసికోవాల్సిన జాగ్రత్తలు;

రాజు యోగ్యులైన మంత్రులను, వాళ్ళనేర్పు ముందే పరికించీ, ఆదరించీ నియోగించాలి.[44] పలుకుబడి కలవాడూ, సమర్థుడూ ఐన మంత్రిఅధికారంతో ఏమిచేయాలన్నా చేస్తాడు. రాజపుత్రుల్ని మంత్రి అధికధనవంతుల్ని చేసి వాళ్ళకి అనుకూలంగా ఉండి పక్షాలు లేవదీస్తుంటాడు కాబట్టి రాజు మంత్రులను ప్రత్యక్షంగా అదుపులో ఉంచుకొని తానే పర్యవేక్షించాలి.[45] రాజు ఒక్కొక్కశాఖపై అధికారిగా ఒక్కమంత్రినే నియోగించాలి కాని ఒకే శాఖను నిర్వహించడానికి ఇద్దరు లేక ముగ్గురు మంత్రులను నియమించరాదు. ఈనియమాన్ననుసరించి ధర్మరాజు ఒక్కొక్క శాఖకు ఒక్కరిని మాత్రమే మంత్రిగా నియమించాడు.[46] రాజు మంత్రులను అసలే నమ్మకపోవడం మృత్యువులాంటిది. పూర్తిగా నమ్మడం అపమృత్యువు. అందుచేత నమ్మాలి, నమ్మకుండా ఉండాలి. అన్నీ సూక్ష్మబుద్ధితో తానే చూసుకుంటూ ఉండాలి.[47]

"......మంత్రి, గామం
బునఁ గ్రోధంబునను లోభమున భయమనఁ గా

42. ఆశ్రమ1.59; 43. సభా1.28; 44. సభా.1.26; 45. సభా.1 32; 46. శాంతి.1. 378. 47. శాంతి.2.351;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ర్యనిరూపణంబు వదలక
వినీతుఁడై నడచు టధికవిభవముఁజేయున్"[48]

కాబట్టి మంత్రి కామ,క్రోధ, లోభ, భయాలవల్ల పూసిక వదలిపెట్టక నేర్పుతో నడుచుకునేవాడ్ని నియమస్తే రాజుకు అధిక వైభవం కలుగుతుంది. మంత్రులమధ్య ఐకమత్యం లేకపోతే రాజ్యానికి హాని కలుగుతుంది. రాజ్యక్షేమం దృష్ట్యా వారు సమైక్యంతో దురభిమానాన్ని కోపాన్ని అసూయను పరిహరించి రాజును సమర్థించే వారుగా ఉండాలి.

5.2.7.

సంగ్రహంగా భారతాన్ననుసరించి మంత్రులయొక్క పాత్రను పర్యవేక్షిస్తే మంత్రులు రాజుకు సలహాలిచ్చినట్లు వివిధశాఖలను పర్యవేక్షించినట్లు గమనించవచ్చు. వీరు ప్రధానంగా క్షత్రియ వంశానికి చెందిన వారుగా ఉన్నారు. ఈప్రకారం సప్తాంగాలలో ఒకడైన మంత్రి రాజ్యపాలనా నిర్వహణలో రాజుకు చురుగ్గా తోడ్పడతాడు. అందువల్లనే భారతదేశ రాజ్యాంగంలో రాజు తర్వాత మంత్రులకు అధిక ప్రాధాన్య మివ్వబడింది.

5.3.0. గూఢచారుల పాత్ర :

భారతీయ రాజ్యాంగంలో గూఢచారులొక ముఖ్యాంగం. రాజ్యానికి సంబంధించిన అంతరంగ, బహిరంగ పరిస్థితులు రాజుకు గూఢచారులవల్ల తెలుస్తాయి. అందువల్లనే రాజులను చారచక్షులని [రాజులు చారులద్వారా] సర్వాన్ని చూస్తారని ఆంధ్రమహాభారతం చెప్తున్నది.[49] రాజులు రాజ్యాన్ని పరిరక్షించే విషయంలో గూఢచారులు రాజుకు ఎంతగానో సహకరించాలి. కాబట్టి రాజ్యరక్షణ చారులపై ఆధారపడి ఉంది. రాజ్యాధికారానికి ఆధారాలను వరుసగా పేర్కొంటూ రాజ్యం యొక్క బలానికి చారులు మూలాధారమని వారిశక్తి సైనికశక్తికీ సాంఘికశక్తికీ సమాన మైందని భారతంలో చెప్పబడింది.

గూఢచారిచర్య రాజ్యంలో సక్రమ రాజ్యాధికార నిర్వహణకు సాధనంగా తోడ్పడుతుంది. వారి నివేదికల ననుసరించి రాజు ప్రజానాడి తెలుసుకొనేవాడు.

48. శాంతి.2.354. 49. శాంతి2.271.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంఘంలోని నేర ప్రవృత్తిని, వ్యసనాలను నిగ్రహించడానికి గూఢచారిచర్య కొంత వరకు బాధ్యత వహిస్తుంది.దేశంలో రాజద్రోహం ఎక్కడున్నా చారులు గుర్తించాలి. వారు శత్రుబలాన్ని వారి పన్నాగాల్ని గూర్చిన సమాచారాన్ని సేకరించి,శత్రుపక్షపు మంత్రులను అధికారులను లోభానికి గురిచేసి, శత్రువులను పట్టిపాలుచేసే పన్నాగాల్ని పన్నాలి.

2.3.1. గూఢచారుల నియామకం : వారికర్తవ్యం :

ప్రజలయొక్క అనురాగం లేకుండా రాజ్యాన్ని పాలించటం రాజుకు సాధ్యం కానిపని. అందువల్ల ప్రజల్లో రాజును ద్వేషించేవారెవరో తెలిసికోవటంకోసం గూఢచారులను నియమించాలి.దీని దృష్ట్యా రాజు తన రాజ్యంలోనూ,ఇతర రాజ్యాల లోనూ చారులను నియమించాలి. వారు ప్రజల నడవడిని, వారి ఆలోచనా సరళిని గ్రహించాలి. అంతేగాక రాజధానియందున్న రాజసలహాదార్లు, రాజమిత్రుల, రాజ పుత్రుల కార్యకలాపాలను కనిపెట్టాలి.

"అరులకడ నిజభూమియం దనుజతనుజ
బాంధవామాత్యమిత్రుల పాల వేష
ధరుల వేగులఁ బెట్టధరణిపునకు
వలయు నొండొరు నెఱుఁగనివారిఁ గాఁగ"50

రాజు వీరిచర్యలను వైయక్తికంగా పర్యవేక్షించాలి. వారిలో ఒకరికొకరికి పరిచయ ముండరాదు. అంగళ్ళయందు, జనసమ్మర్ద ప్రదేశాలయందు, న్యాయస్థానాలయందు నదీనదముల ఒడ్డులందు కొండలయందు అడవులయందు రాజు గూఢచారులను నియమించాలి.

"ఆరామాదిక నిజసం
చారస్థలములకు దేశసంధులకుఁ బురీ
ద్వారములకు నగరికిని ధ
రారమణుఁడొనర్పవలయు రక్షలు నియతిన్"51

తాను సంచరించే ఉద్యానవనము, దేశసరిహద్దులు, పురద్వారాలు, కోటను

50. శాంతి.2.279; 51. శాంతి.2.278:

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాజు కట్టుదిట్టంగా కావలాపెట్టాలి. శత్రువులవద్ద, సొంత రాజ్యంలోను, అన్నదమ్ముల వద్ద, వేషధారులైన గూఢచారులను నియమించాలని కామందకంలో కూడా చెప్ప బడింది.[52]

శత్రురాజుల స్నేహితుల మధ్య మిత్రభేదాన్ని కల్పించడానికి గూఢచారులను వియోగించాలి.

సన్యాసివేషంలోనో, బధిర, వంగ్వంధవేషాల్లోనో, మూర్ఖువేషంలోనో ఉండి రహస్యంగా గూఢచారులు తమ కార్యాలను సాధించాలి. సమయానుకూలంగా దూత కార్యాన్ని కూడా చేస్తుండాలి. వీరికి వినయం, వివేకం ఉండాలి. మంత్రులు, సలహా దార్లు, రాజబంధువులతో కూడిన యంత్రాంగం ఎట్లా పని చేస్తున్నదో గూఢచారులు రాజుకు నివేదించాలి. అంతే కాకుండా శత్రువుల, మిత్రుల, తటస్థుల వ్యూహాలను కార్యక్రమాలను కూడా నివేదించాలి. శత్రురాజుల నిర్ణయాలను, వారిబలాన్ని, రహ స్యాలను, లోపాలను, గూఢచారులు తెలిసికోవాలి. అరణ్యాలన్నింటి గురించి సన్ని హితమైన పరిచయం గలిగి సైన్యాలు సంచరించడానికి వీలైన మార్గాలను వీరుబాగా పరిశీలించాలి.

రాజ్యానికి సంబంధించిన అనేక సమస్యలపై సమాచారాన్ని సేకరించి నియ మిత సమయాల్లో గూఢచారులు తెలియజెప్తే వీరి నివేదికల ననుసరించి రాజుయొక్క కార్యక్రమ విధానాలు ఆధారపడి ఉంటాయి. ఉదాహరణకు: కీచకవధను గూర్చి చారులు రాజుకు నివేదించగా పాండవులు విరాటనగరంలో ఉంటారని ఊహించి ఉత్తర, దక్షిణగోగ్రహణాన్ని జరిపిస్తాడు. ఈ గూఢచారులు రెండు రకాలుగా ఉంటారు. 1. ఒకే ప్రదేశంలో నివసిస్తూ రహస్యకార్యాలు నిర్వహించేవారు. 2. దేశసంచారం చేస్తూ తమ కార్యాల్ని నిర్వహించేవారు.

3.3.2.

ఆంధ్రమహాభారతం-గూఢచారుల పాత్ర :

కౌరవపాండవులు తమ లక్ష్యాలను సాధించుకోవటంకోసం గూఢచారులను నియమించినట్లు ఆంధ్ర మహాభారతం ద్వారా తెలుస్తున్నది.

52. కామందకం-సర్గ12:

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాండవులను వారణావతానికి పంపి దుర్యోధనుడు పురోచనుని పిలిచి "నాకుం బరమ విశ్వాసివి నీవొక్కరుండవయిది అనన్యవిషయంబయిన కార్యంబు గావున నీవదీనిం జేయవలయు" అని లాక్షాగృహాన్ని నిర్మింపించి అందు పాండవులు ఏమరి ఉన్నపుడు, "తద్గృహద్వారంబునందు ఘోరానలంబు దరిగొలిపి పగఱ పంచత్వం బెఱిగిరమ్మ"ని ఆదేశించాడు.[53] దుర్యోధనుని దుర్మంత్రాన్ని తెలిసిన విదురుడు పాండవుల దగ్గరకు విశ్వాసియైన ఖనికుణ్ణి పంపించి వారిని ఆపదనుండి రక్షించేట్లు చేశాడు.[54] ఖనికుడు విదురునకు పాండవుల క్షేమవార్త విన్నవించి, ధృతరాష్ట్రునకు దుర్యోధన ప్రేరితమైన దారుణానికి బలియై పాండవుల మరణవార్తను తెల్పాడు.[55]

పాండవులు ద్రౌపదిని వివాహమాడి ద్రుపదుని పట్టణంలో అఖిలరాజ్య వైభవసమన్వితులై ఉన్నట్లు గూఢచారుల ద్వారా దుర్యోధనుడు తెలిసికొని నిర్వేదాన్ని పొందుతాడు.[56]

పాండవుల అజ్ఞాత వాససమయంలో వారి ఉనికిని విచారించి రమ్మని దుర్యోధనుడు వేగుల వారిని పంపితే వారు

"పరగు పొదరు పొదరు పల్లంబు పల్లంబు
మ్రాను మ్రాను దుర్గమంపుఁ జోటు
దుర్గమంపుఁజోటు దొన దొన గుహ గుహ
యాదిగాఁగ నెందు నరసి యరసి"[57]

పాండవుల జాడ కన్పించలేదని చెప్తారు.

వానరుల ఆకారాన్ని ధరించిన రావణాసురుని గూఢచారులైన శుక, సారణులు రాముని యుద్ధసన్నాహాలను పరిశీలించటానికి శిబిరంలో సంచరిస్తుంటే ఆవిషయాన్ని తెలిసికొని విభీషణుడు రామునకు తెలియజేస్తాడు.[58]

కీచకుని మరణాన్ని కౌరవులు చారుల ద్వారా తెలిసికున్నారు.[59]

ఉపప్లావ్య నగరంలో పాండవులు తమ మిత్రరాజులతో చేసిన నిర్ణయాలను కార్యకలాపాలను దుర్యోధనునకు చారులు విన్నవించారు.

---

53. ఆది.6.140; 54. ఆది.6.158; 55. ఆది. 6.168; 56. ఆది.8.9; 57. విరాట.3.83; 58. అరణ్య.7.56; 59. అరణ్య.7.56.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాండవదూతగా కృష్ణుడు హస్తినాపురానికి ప్రయాణమైనట్లు చారులద్వారా ధృతరాష్ట్రుడు తెలిసికొన్నాడు.

భీష్ముడు అంబవృత్తాంతాన్ని తెలిసికోవడానికి చారులను నియమించినట్లు తెలుస్తున్నది.

"అంబవృత్తాంత మరయంగ ననుదినంబుఁ
దగినవారలఁ బుచ్చుచుఁ దలఁకుచుండు"[60]

కురుక్షేత్ర యుద్ధస్కంధావారాలలో కౌరవపాండవుల చారులున్నారు. కౌరవ పక్షంలోనివారు యుద్ధానికి సంబంధించి చేసికొన్న నిర్ణయాలను చారుల ద్వారా ధర్మరాజు తెలుసుకుంటాడు.[61]

ద్రోణుడు దుర్యోధనునకు ధర్మరాజును పట్టిఇస్తానని వరమిచ్చినట్లు కౌంతేయాగ్రజుడు తన చారులద్వారా వింటాడు.[62]

అర్జునుడు సైంధవుని చంపుతానని ప్రతిజ్ఞను సైంధవుడు చారులద్వారా తెలిసికుంటాడు.[63]

యుద్ధరంగంలో దుర్యోధనుడ్ని వెదకటంకోసం పాండవులు చారులను నలు మూలలకు పంపారు.

"పాండునందనులు నీనందనువెదకననేక చారులం బొలికలని కెలంకులకుం బుచ్చిరి"[64]

ఈ ప్రకారం ఆంధ్ర మహాభారతంలో గూఢచారులు సమస్త ప్రదేశాల్లో సంచారంచేసి తమ కర్తవ్యాన్ని నెరవేర్చినట్లు స్పష్టమౌతున్నది.ఇక్కడ దిక్ప్రదర్శనంగా మాత్రమే ఉదాహరించాను .ఇంకనూ కొన్ని సందర్భాలు లేకపోలేదు.

3.4.0. చతుర్విధోపాయలాలు :

ఉపాయాలు, నీతి అనే రెండంశాలూ రాజుకు శత్రువులను నిర్జించే శక్తిని

60. ఉద్యోగ.4.361; 61. ఉద్యోగ 4.419; 62. ద్రోణ.1.115;63. ద్రోణ.2.304; 64. శల్య 2.39.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాజ్యాన్ని పరిరక్షించే సామర్థ్యాన్ని ఇస్తాయి. రాజుకు ఉపాయాలు ప్రధానమైన సహాయకారులు. సాహసవంతుడు కుశాగ్రబుద్ధియైన రాజు తవరక్షణకు, రాజ్యవిస్తృతిని పెంచడానికి ఉపాయాల్ని ఉపయోగిస్తాడు.

ఆంధ్రమహాభారతంలోని అనేక ప్రకరణాల్లో

1. సామము [మంచి మాటలచే ఒప్పించడం]

2. దానము [కానుకలను, బహుమతులను ఇచ్చి మెప్పించడం]

3. భేదము [పరరాజుల మధ్య కలహాన్ని కల్పించడం]

4. దండము [శిక్షించడం, ఆస్తిని గ్రహించడం మొదలైన విధానాలు]

అనే చతుర్విధోపాయాలను గూర్చి చెప్పబడింది.[65] మరొక సందర్భంలో సామ-దాన-భేద అనే మూడు ఉపాయాల్ని గూర్చి చెప్పబడింది. ఇంకా మాయోపాయమే కాక, ఉపేక్ష నైపుణ్యం ద్వారా[66] కార్యాల్ని సాధించవచ్చని భారతం ద్వారా తెలుస్తున్నది.

3.4.1. ఉపాయాల విభజన-వాని లక్ష్యాలు :

భారతంలో చెప్పబడ్డ పైఉపాయల్ని రెండు తరగతులుగా విభజించవచ్చు.

1. బహిరంగోపాయాలు [సామ, దండ]

2. రహస్యోపాయాలు [దాన, భేద, మాయ మొదలైనవి]

ఈ ఉపాయాలవల్ల రాజుకు విజయం, లక్ష్యసిద్ధి కలుగుతాయి. తన మిత్రుల యొక్క, శత్రువులయొక్క లోపాలను, బలాన్ని రాజు సక్రమంగా అంచనావేసి దాన్ని ఏ ఉపాయంతో ఎదుర్కోవాలో రాజు నిర్ణయించాలి. ఉదాహరణకు: విరాటునిపై దండయాత్రకు వెళ్ళేముందు, ముందుగా త్రిగర్తదేశాధీశుడైన సుశర్మను దక్షిణ గోగ్రహణం చెయ్యమని ఆదేశించి, దుర్యోధనాదులు ఉత్తరగోగ్రహణం చేసేట్లు నిర్ణయిస్తారు. రాజు తనయొక్క విధానాల మీద దేశకాలాల ప్రభావాన్ని పరిశీలించాలి. రాజ్యానికిసంబంధించిన యుద్ధం, శాంతి మొదలైన సమస్యల సమాహార ప్రయత్నమే

65. శాంతి 2.412; 66. శాంతి 2.417.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉపాయాల ప్రయోగం. ఈ ఉపాయాల్ని ఆచరణలో ప్రయోగించేప్పుడు రెండు మూడు ముఖ్యమైన సూత్రాల్ని మనం గమనించాలి.

"కార్యసిద్ధిపొంటె కాలంబు దేశంబు
నెఱిఁగి బుద్ధిమంతు లెల్ల ప్రొద్దు
సాహసంబు విడిచి సామాద్యుపాయప్ర
యుక్తి చేయుదురు యథోచితముగ"[67]

1. ఉపాయాల్ని వ్యక్తుల మీదగాని, సామూహికంగాగాని ప్రయోగించడమే రాజ్యాభివృద్ధికి ప్రధానలక్ష్యంగా కనిపిస్తోంది. తన రాజ్యాన్ని సుస్థిరం చేసికొని అభివృద్ధి చేసుకోవడమే ప్రతి ప్రభువు యొక్క ప్రధాన లక్ష్యం. ఉపాయాల ప్రయోగాన్ని నిర్దేశించే సూత్రాల్లో అతి ముఖ్యమైంది రాజకీయ సత్వరత మాత్రమే [అవకాశాలు] కాబట్టి ఈ ఉపాయాల్ని ప్రయోగించడంలో ఒకే పద్ధతిగాని, లేక నైతిక సమస్యల ప్రమేయంగాని కన్పించదు. వైరుధ్యం (లేక) అసంబద్ధత, మోసం, నయవంచన, సమయజ్ఞతలు, ఉపాయాల సిద్ధాంతాలను వాటి ఆచరణను నిర్ణయిస్తాయని ఆంధ్ర మహాభారతంవల్ల తెలుస్తున్నది.

2. తమ లక్ష్యాలను సాధించడానికి మిగిలిన ఉపాయాలన్నీ విఫలమైనతర్వాత దండోపాయాన్ని [యుద్ధాన్ని] చిట్టచివరి మార్గంగా ఉపయోగించాల్సిందని భారతం వివరిస్తున్నది. అంతేగాక విధిగా రాజులు తమ లక్ష్యాన్ని సాధించడానికి సామ,దాన, భేదోపాయాలను ఉపయోగించాలని ఆంధ్ర మహాభారతం నొక్కి వక్కాణిస్తున్నది.[68]

"కయ్యమునకు వలదు కాల్దువ్వ; నధిప! సా
మమున భేదమునను మార్తు మనుము
మెత్తజేసి చెఱుచు మెయివడిఁ దప్పించు
కొను తెఱం గెఱిఁగికొనుట మేలు"

17)

67. అరణ్య.3.348; 68. శాంతి 2.282; 280

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"............శీఘ్రమున సంధానం
బొనరింపవలయు; నతనికి
ధనం బొసఁగియైనఁ బతికిఁ దగు నిలఁ గావన్"

కాబట్టి దండోపాయానికి ముందే మిగిలిన ఉపాయాల్ని ప్రయోగించడానికి ప్రయత్నించాలి. ఈ విషయాన్నే ఆశ్రమ వాసపర్వంలో ధృతరాష్ట్రుడు ధర్మరాజుకు రాజనీతులు ఉపదేశిస్తూ

"న్యాయంబుతోడ వివిధో
పాయంబుల నర్థముల నుపార్జింపుము భూ
నాయక రాజ్యవిఘాతము
సేయుజనుల నెఱిఁగి చంపఁ జెలుపన వలయున్"69

3.4 2. సామము-లక్ష్యాలు :

సామోపాయమంటే ఇద్దరి మధ్యనున్న పరస్పర బంధుత్వాన్ని చాటి చెప్పటం. పరస్పర లాభాల్ని గురించి భవిష్యత్తులో కలుగనున్న సత్ఫలితాల్ని మనవి చెయ్యటం, ఎవరి మైత్రిని పొందటానికి ప్రయత్నం చేస్తున్నామో వారి గుణగణాలను వారిచర్యలను పొగడడం, శత్రువులయెడ సుహృద్భావాన్ని ప్రకటించడం,తన కంటే బలవంతుడైన శత్రురాజైతే వానికిలొంగి పోవడం, మొదలైన అనేక విధానాలున్నాయి. తగినంత సాధన సంపత్తిలేని బలహీనుడైన రాజుపై బలవంతుడైన రాజు దండెత్తితే అతడు మైత్రిని, సంధిని, చేసుకొని బలవంతుడైన రాజుతో వైరాన్నితప్పించుకోవాలనే సూత్రాన్ని కృపాచార్యుడు దుర్యోధనునకు హితోపదేశం చెయ్యటం ద్వారా తెలుస్తున్నది.

"తమకు బలంబెక్కినతఱి
సముచితమగు విగ్రహంబు శత్రువులకుత్సా
హము మీఱినపుడు గర్త
వ్యము సంధియనంగ విందు మార్యులచేతన్"70

69. ఆశ్రమ 1.63; 70. శల్య 1.56.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శత్రువు బలవంతుడు దుర్మార్గుడు అయిన సందర్భంలో అతనితో సంధి అవివేక మైందనీ, అటువంటి శత్రువుయొక్క పంటలను నాశనం చెయ్యటం, అనైక్యాన్ని కల్పించడం, దండాన్ని ప్రయోగించడం, మొదలైన రహస్యోపాయాలను ప్రయోగించాలని భారతంలో అక్కడక్కడ చెప్పబడింది.

1. సుభద్రాపహరణ చేసిన అర్జునుని మీదకు యాదవులు కయ్యానికి కాలు దువ్వుతుంటే కృష్ణుడు మైత్రీవిధానాన్ని ఆచరించమని యాదవులకు హితోపదేశం చేశాడు.[71]

2. పాండవ కౌరవుల మధ్యగల బంధుత్వాన్ని శ్రీకృష్ణుడు కౌరవసభలో వివరిస్తూ, శాంతి విధానాన్ని అవలంబించడంవల్ల ఇద్దరికీ మేలు కలుగుతుందని సూచిస్తూ సంధికి ఒప్పించడానికి సామమార్గాన్ని అవలంబించానని పాండవులకు కృష్ణుడు చెప్తాడు.[72]

3. శత్రువుల సద్గుణాల్ని శ్లాఘించడంవల్ల, సంధికి వారంగీకరిస్తే, వారి నంగీకరింప చెయ్యాలని భారతం సూచిస్తున్నది.

4. ధర్మరాజు అశ్వమేధ యాగాన్ని చేసే సందర్భంలో యాగాశ్వాన్ని బంధించ దలుచుకున్న వాళ్లు యుద్ధానికి సిద్ధమై బంధించవచ్చుని, దాన్ని వదిలేసినప్పుడు మార్గ మధ్యంలో ఉన్న రాజవంశీకులు, పాండవులతో పరస్పర బంధుత్వాన్ని తిరిగి విన్న వించుకుంటూ, భవిష్యత్తులో రాగల సత్ఫలితాల్ని వివరిస్తూ, వారి అధికారానికి లొంగినవారై శాంతిమార్గం ద్వారా మైత్రిని పొందినవైనం అశ్వమేధ పర్వంలో చెప్పబడింది.[73]

5. ధర్మరాజు అర్జునుడ్ని యజ్ఞాశ్వరక్షణానికి నియోగించి ఇతర రాజులతో వ్యవహరించాల్సివచ్చినపుడు శాంతియుతమార్గాన్నే అనుసరించమని అర్జునునకు స్పష్టంగా చెప్పటంచేత[74] తాను సాధించిన విజయాల్లో అర్జునుడు సామమార్గాన్నే అనుసరించాడు.

6. పాండవుల్ని వారణావతానికి కౌరవులు పంపినపుడు రాజ్యంలో ఎదురు

---

71. ఆది.8.206; 72. ఉద్యోగ.4.83; 73. అశ్వమేధ.4.ఆ.
74. అశ్వమేధ.3.224;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తిరిగిన అవిధేయులైన ప్రజలను సామోపాయం ద్వారా మంచి చేసుకున్నారు.[75]

7. తనంతటి రాజుతో యుద్ధం చేయటం సాహసమౌతుంది. అతనికి కల్గిన అధికమైన కోపాన్ని పోగొట్టాలంటే సామోపాయమే హితమైంది.

"సమరము సాహసం బధికసంపద లమ్మెయిఁ దెచ్చి కోలు ప
థ్యమె? రిపు లేల కల్గుదు రహంకృతి పెంపును నుత్కటంపుఁ గో
పము మగిడింపఁ జాలు నరపాలున; కట్లగుటన్ హితంబు సా
మము తనియంతవాడయిన మానవనాథునెడన్ మహీశ్వరా!"[76]

యుద్ధం సాహసంతో కూడినపని. శత్రువు దగ్గర ధనం తెచ్చుకోవడం అంత క్షేమం కాదు. గర్వమూ, కోపమూ లేని రాజుకు శత్రువులుండరు. కాబట్టి తనతో సమానుడైన రాజుదగ్గర సామోపాయమే మంచిది.

3,4,3, దానము-లక్ష్యాలు :

శత్రువునకుగాని, అతనికి సంబంధించిన వారికిగాని, కానుకలను,బహుమానాలను ఇవ్వడం, పరరాజులు కోరినదాన్ని ఇచ్చివేయడం, తనకు రావల్సిందాన్ని తగ్గించుకోవడం, పరరాజులకు కట్టాల్సిన కప్పాన్ని సమర్పించడం- ఇదంతా దాన మంటారు. రాజు తన శత్రురాజుకు తెలియకుండా అతని ముఖ్యమైన అధికారులకు విలువైన ఆభరణాల్ని వస్త్రాల్ని కానుకలుగా ఇవ్వాలని భారతం చెప్తున్నది.

1. రాయబారిగా వెళ్ళిన శ్రీకృష్ణునకు లంచమిచ్చి లోబరచుకోవాలని ధృతరాష్ట్రుడు ప్రయత్నిస్తాడు.[77]

'నీతలఁ పేనుగంటి నొక నేర్పున శౌరికిలంచమిచ్చి సం
ప్రీతునిఁజేసి కార్యగతి భేదము సేయఁగఁ జూచెదింత'[78]

2. శత్రువులతో సంధి చేసుకోవడానికిగాని, వారిని జయించడానికిగాని దానోపాయాన్ని ఉపయోగించవచ్చని శాంతిపర్వంలో ఈ ప్రకారం చెప్పబడింది. తన భటులు అనుకూలంగా లేనప్పుడు శత్రువు ఎంత తక్కువ వాడైనాసరే,అతడ్ని

76. శాంతి 2.414; 77. ఉద్యోగ 3.156 78. ఉద్యోగ 3.158.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ధానంతో శాంతిపరచుకోవాలి. తనకంటే శత్రువు అధికుడైతే ఇక చెప్పేదేమున్నది. ఎప్పుడూ ధనమిస్తూ సంతోషపెట్టటమే మంచిది.

"తనభటులు గలఁగినప్పుడు
ధన మిచ్చి విరోధి నల్పతరు నైనను శాం
తున్ జేయవలయుఁ దానము
నన యధికునిఁ దేర్చు టుఁపు నరపతి కెపుడున్"79

3. పాండవుల పక్షంలో చేరమని కర్ణుణ్ణి ఒప్పించడానికి కృష్ణుడు దానోపాయం ద్వారా ప్రయత్నించాడు.

"ఏను నిన్ను సామ్రాజ్యంబునకు నభిషిక్తుంజేయుదు నీవు దొలుత వెడలు నప్పటి మహోత్సవంబునకు యువరాజై యుధిష్ఠిరుండు నీరథంబుననుండి నీకు ధవళ చామరంబులు వైచూ పాంచాలరాజపుత్రియు, నంచితముగ నిన్నుఁబొందు నాలవపరుసన్"80

4. కర్ణుని సారధియైన శల్యుడు అర్జునుని పరాక్రమన్ని గూర్చి ప్రశంసిస్తూ కర్ణుని తూలనాడటాన్నిబట్టి ఈ ఉపాయాన్ని అనుసరించి ముందుగా పాండవులు తమ పక్షానికి తిప్పుకున్నారని కర్ణుడు భావిస్తాడు.

3.0,0. భేదము-లక్ష్యాలు :

శత్రువర్గంలోని వారికి [ముఖ్యమైన అధికారులకు, వారిమిత్రులకు]అధికంగా లంచాల్ని ఇవ్వడంద్వారా వారి ఆత్మవిశ్వాసాన్ని పోగొట్టి భయాల్ని కలిగించడం ద్వారా, పరస్పర అసూయాద్వేషాల్ని పెంచడంద్వారా మిత్రభేదాన్ని కల్పించడాన్నే భేదోపాయమంటారు. దీన్ని గూఢచారుల ద్వారా సాధించవచ్చు. యుద్ధ ప్రారంభ సమయంలో రాజు శత్రువర్గాల్లో వారికి పైరబీజాన్నినాటి, తాను తగిన కాలాన్ని సమకూర్చుకోవడానికి అవకాశాన్ని పొందవచ్చని భారతం తెలియజేస్తున్నది.

1. కౌంతేయులకు, మాద్రేయులకు మధ్య అనైక్యం కల్పించాలని, దుర్యోధనుడు విభేదనోపాయాన్ని ఆలోచిస్తాడు. అంతేగాకుండా ద్రుపదుని దగ్గర

79. శాంతి 2.415; 80. ఉద్యోగ 4.30,31.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాండవులుంటే వారిపక్షంలో యదు వృష్ణిభోజాంధక వర్గమంతా చేరితే వారిని జయించటం కష్టం కాబట్టి వారితో పాండవులు చేరనివ్వకుండా చెయ్యాలంటాడు.[81]

2. పాండునందనులు ఏకపత్ని యందనురక్తులు. ఒక్క సతికి పతులు పెక్కండ్రు ఉండటం అసహజం.అందువల్ల వారిలో వారికి ఈ విషయంలో భేదాన్ని కలిగేట్లు చెయ్యాలని కర్ణుడు అంటాడు.82

3. ధృతరాష్ట్రుని సభలో కర్ణుడు తన వాగ్ధాటితో రాబోయే యుద్ధంలో కలుగు భయంకర దుష్ఫలితాల్ని అభివర్ణించి దుర్యోధనుని కుటిల రాజనీతి విధానాలను బయటపెట్టటం ద్వారా పాండవుల ధర్మనిరతి వెల్లడింపబడటమే కాకుండా, ఆ సభలో నున్న కౌరవుల మిత్రరాజులకూ, వారి ముఖ్యాధికారులకు మధ్య మిత్ర భేదాన్ని కల్పించడం జరిగింది.

4. దాయభాగ విషయంలో పాండవులకు కృష్ణునకు మధ్య భేదాన్ని సృష్టించటానికి ధృతరాష్ట్రుడు ప్రయత్నిద్దామంటే దానికి విదురుడు

"....కార్యగతి భేదము సేయఁగఁ జూచె; దింత బే
లై తిగదే! సుమేరుసదృశార్థముఁ జూచియుఁ బార్థుఁ బాయునే
యాతడు? క్రీడిభక్తియును నచ్యుతుపెంపును నీవెఱుంగవే!"83

అని సమాధాన పరచాడు.

5. దండయాత్ర సమయంలో శత్రుపక్షానికి చెందిన కులీనుల మధ్య కలహం పెట్టాలని ఆశ్రమవాసపర్వంలో రాజుకు సలహా ఇవ్వబడింది. రాజు శత్రుదేశపు ప్రజలమధ్య కలహాన్ని పెంచి వారికిగల రాజభక్తిని భంగం చెయ్యాలి.కాబట్టి రాజు యొక్క విధానాల్లో భేదోపాయం ముఖ్యమైందని తెలుస్తున్నది.పైచెప్పిన ఉపాయాల వల్ల లొంగని శత్రువు దగ్గర భేదోపాయమే మందు.అతని రాజ్యంలో లోపాలున్న వాళ్ళని పంపి, ఇతరులతో అతనికి విరోధం కల్పించాలని శాంతి పర్వంలో చెప్పబడింది.

"ఆ యుపాయముల్ మూఁటికి ననువుగాని
యట్టి పగతునియెడ భేద మాచరింప

81. ఆది. 8.22; 82. ఆది. 8.25; 83. ఉద్యోగ. 3.159

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వలయు రంధ్రముల్ దగ పేచువలను గలిగి
తత్పరతఁ జేయఁజాలు సాధకులఁ బనిచి"[84]

3.4.5. దండము-లక్ష్యాలు :

శిక్ష విధించడం, తమ పరిపాలనాధికారంలో ఉన్న ఆస్తిని స్వాధీనపరచు కోవడం, అంతర్ రాజ్యాలతో యుద్ధం చేయడం మొదలైనవాట్ని దండోపాయ మంటారు.

బలవంతులైన, ఐశ్వర్యవంతులైన రాజులు మాత్రమే దండోపాయాన్ని ప్రయోగించాలని ఆంధ్ర మహాభారతం చెప్తున్నది. అంతేగాక మిత్రులచే అవమానింపబడ్డ బలహీనుడైన రాజులయెడల, ఎదురుపడి యుద్ధంచేసే వారియెడల దండోపాయాన్ని ప్రయోగించాలి.

హిడింబ, బకాసుర, జరాసంధ, శిశుపాల, కీచక, దుర్యోధనాదుల సంహారం దండోపాయ లక్షణాన్ననుసరించే జరిగింది. అంతేగాక రాజసూయయాగారంభంలో భీమార్జున నకుల సహదేవులు గావించిన పూర్వోత్తర పశ్చిమ దక్షిణ దిగ్విజయాల్లో రాజులను దండించిన విధానం పేర్కొదగింది.

మూలబలం తృప్తిగా లాలనగా ఉన్నప్పుడే దుర్బల రాజ్యంపై దండోపాయం ప్రయోగించాలి రాజు. అప్పుడే అది ఫలిస్తుంది.

"మూలబలము సంతుష్టం
బై లాలిత మగుచు నున్న యప్పు డసదుఁ జో
టాలోకించి నడవ భూ
పాలకునకు దండ మతిశుభం బొనరించున్"[85]

దండోపాయాన్ని ప్రయోగించేప్పుడు రాజు మిక్కిలి జాగరూకుడై ప్రమత్తుడై ఉండాలని ఆశ్రమ వాసపర్వంలో చెప్పబడింది.

శత్రువుల్లో విరోధం కల్పించడం ద్వారా, రాయబారాలతో సాధించిన

84. శాంతి. 2.416 85. శాంతి. 2.413

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విజయంతోను,యుద్ధంవల్లసాధించిన విజయాన్ని పోలిస్తే రెండవది అతిదుష్టమైందని ఆంధ్ర మహాభారతం పేర్కొంది.

రాజులు తమ లక్ష్యాన్ని సాధించడానికి ప్రయోగించాల్సిన సాధనాల్లో చిట్ట చివరగా చేపట్టాల్సింది దండోపాయమే.

3,4,6, మాయా-లక్ష్యాలు :

శత్రువును పరిమార్చటానికి వయవంచనను ప్రయోగించడం మాయోపాయ మంటారు. శత్రువు వయవంచనను ప్రయోగిస్తే రాజు కూడా మాయోపాయంచేతనే శత్రువును ఎదుర్కొని తమ క్షేమాన్ని కాపాడుకోవాలని భారతం చెప్తున్నది.

బలంలేని వాళ్లు బలవంతుల్ని గెలవాలంటే బహువిధాల మాయ, కపటం చెయ్యాలని శకుని సభాపర్వంలో చెప్తాడు.86

జలాధారాల్ని విషపూరితం చేయడం, శత్రువుల ఏనుగులను గుఱ్ఱాలను చంపడం, శత్రువులను హఠాత్తుగా మాటిమాటికీ ఎదుర్కొవడం, పంటలను నాశనం చేయడం. శత్రురాజ్యాల్లో నివసిస్తున్న ప్రజల గృహాల్ని దహనం చేయడం, మొదలైన విధానాలను గూఢచారుల ద్వారా వంచనచేత సాధించవచ్చు.

1. మాయ పాచికలనుపయోగించి కౌరవులు మోసంతో పాండవులను జూదంలో ఓడించారు.

"అభిమతాక్షముల్ దాల్చి మాయావిదుండు
సుబలరాజాత్మజుఁడు ధర్మసుతు జయించె"87

ఈ సందర్భంలో విదురుడు కూడా

"న్యాయంబు విడిని సాబలు
మాయాద్యూతమునఁ బాపమతి పై భరతా
మ్నాయ లగుపాండవేయుల
శ్రీయిమ్మెయిఁ గొనిన నిన్నుఁ జీ యనరె యొరుల్"88

2. కౌరవులు మాయోపాయాన్ని ప్రయోగించి పాండవులను

86. సభా. 2.147; 87. సభా. 2.176; 88. సభా. 2.185;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"భీమసేను నంటఁగట్టి గంగమడువునం ద్రోపించియు, విషంబుపెట్టియు, విష సర్పంబులం బట్టి గఱపించియు, జననీ సహితులైన యేవురను వారణావతంబున లక్క యిల్లుసొనిపి యందు దహనంబు ప్రయోగింప బంచియు"89 ఇట్లు అనేక విధాలమాయోపాయంచే పాండవుల్ని హతమార్చడానికి ప్రయత్నించారు.

3. సాల్వుడు ద్వారకా పట్టణంపై దండెత్తినప్పుడు యాదవులు

"తృణజల ధాన్యసమిత్సమృద్ధంబయి శతఘ్నీ ప్రముఖానేక యంత్రంబుల నలంఘ్య పరిఘా ప్రాకారాలతో కూడి....పరుల కసాధ్యంబయిన"90ద్వారకానగరం చుట్టూ కందకాలు తవ్వి భూభాగమంతా సమతల ప్రదేశంతో ఉండేట్లు చేశారని చెప్పబడింది.

శత్రువులయొక్క బలాన్ని రహస్యపద్ధతిలో నాశనం చెయ్యడమే మాయో పాయంయొక్క సారాంశం.

3.4.7. ఉపేక్షానైపుణ్యం-లక్ష్యాలు :

పైన చెప్పబడ్డ ఉపాయాలే కాకుండా ఉపేక్షానైపుణ్యం ద్వారా కార్యాల్ని సాధించినట్లు ఆంధ్ర మహాభారతం ద్వారా తెలుస్తున్నది.

"కలహంబుల్ దమలోనఁ జేసిన నుపేక్షానైపుణం బొప్ప శ
త్రులఁ జూడందగు భూతదానవులపోరుం జూచిన ట్లైమ్మెయి
న్మలు మ్ముంటం దగఁ బుచ్చుభంగి గలుగు న్భూనాథ! కీడైన మం
త్రులయేపున్ విభుఁ డిట్లు మాపునది నేర్పుం బెంపుఁ
బోల్పారఁగన్"91

శత్రువులు తమలో తాము యుద్ధం చేస్తూ ఉంటే, తాను ఎటూ చేరక ఉపేక్ష వహించాలి. పిశాచులు, రాక్షసులు, యుద్ధం చూస్తున్నట్లు చూస్తూ ఊరుకోవాలి.

18)

---

89. అరణ్య.1.140; 90. అరణ్య.1.153; 91. శాంతి 2.418;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ముల్లుతో ముల్లుతీసినట్లు అవుతుంది. పెద్దవాళ్ళయిన మంత్రుల పొగరుకూడా ఇలాగే నాశనం చెయ్యాలి.

శత్రువును చూచీ చూడనట్లు ప్రవర్తించడమో, సరియైన అదనుకోసం ఎదురు చూస్తూ అతడు తీసిన దెబ్బను సహించడమో చేస్తే అది ఉపేక్ష అవుతుంది.

1. మాయాద్యూతాన్ని ధృతరాష్ట్రుడు వారించకుండా ఉపేక్షించినట్లు ఆంధ్ర మహాభారతంలో కన్పిస్తున్నది.

"ఇంకనయిన నుపేక్షింపక యీ దుష్టద్యూతంబు వారింపు మనిన బుత్ర స్నేహంబున నెద్దియు చేయునదినేరక ధృతరాష్ట్రుండు మిన్నకుండె"92

2. వారణావతంనుండి తప్పించుకుని బయటబడ్డ పాండవులు పాంచాలదేశాధిపతియైన ద్రుపదునితో నెయ్యాన్ని పొందేవరకు మారువేషాల్లో ఉండి తమ రాజ్యభాగాన్ని ఇమ్మని అడక్కపోవడం వారి ఉపేక్షకు నిదర్శనం.

"అహితవృద్ధి యుపేక్షితం బగుడు నల్ప
మగుమహావ్యాధియునుబోలె నది యసాధ్య
మయి యుపేక్షకు నిర్మూలితాత్ముఁ జేయుఁ
గానఁ బాండవశ్రీ యుపేక్ష్యంబు గాదు"93

పగవాళ్ళ అభివృద్ధి ఉపేక్షచేస్తే వ్యాధి మహావ్యాధి అయినట్లు అసాధ్యమై తుదకు సర్వనాశనం జరుగుతుంది. అందుచేత పాండవుల ఔన్నత్యాన్ని సహించకూడదని దుర్యోధనుడంటాడు.

సంజయుడు రాజనీతిజ్ఞుడవటంచేత ఈ నాశనమంతా నీ ఉపేక్షవల్లే వచ్చిందని, నీకుమారుని దుర్మార్గత్వంవల్లే సంభవించిందని ఎవరేమి చేస్తారని ధృతరాష్ట్రునితో చెప్తాడు.

3.4.8. ఇంద్రజాలం :

మంత్ర ప్రయోగంచేత భ్రమను కల్పించి శత్రువులను భయపెట్టి ఆత్మ ధైర్యాన్ని, నైతికబలాన్ని వ్యర్థం చెయ్యటాన్ని ఇంద్రజాలం అంటారు.

92. సభా.2.184 93. సభా.2.145;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కృష్ణుడు ధర్మరాజుకు కౌరవసభలో జరిగిన విశేషాల్ని తెల్పుతూ సంధిచేసే విషయంలో

"కార్యంబు భగ్నంబగుట కొల్లక వెండియు శాంత వచనంబులు వలికితి, నతండ శక్త దుర్జనత సేయంజూచిన నమానుషంబులగు వానింగొన్ని వెడమాయలం బన్ని పెక్కుపోకలంబోయితి"94 నని కృష్ణుడు పాండవులతో చెప్పాడు.

3.4.9.

రాజులు తమ క్షేమంకోసం ఆచరించే విధానాలను ఉపాయాలంటారు. అత్యధిక సంఖ్యలో అనుచరులు ఎదుటివారికి నచ్చచెప్పకలిగే వాక్పాటవం, రాజుకున్న శక్తియుక్తులు ఈ ఉపాయాల్ని సాధించడానికి ఉపకరిస్తాయని, విజ్ఞులు విజయాన్ని సాధించడానికి ఈ ఉపాయాల్ని అనుసరిస్తారని ఆంధ్ర మహాభారతం చెప్తున్నది.

94. ఉద్యోగ.4.83.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4. పరిపాలనా వ్యవస్థ-ఆచరణ :

4.0.0. పరిపాలనా నిర్వహణ-నియమాలు :

ప్రాచీనకాలంలో భారతదేశ పరిపాలనా విధానమెట్లుండేది అనే విషయాన్ని తెలుసుకోవడానికి కౌటిల్యుని అర్థశాస్త్రమే ముఖ్యాధారం. ఇందు కేవలం ఆర్థిక విషయాలేకాక, దేశపరిపాలనా విధానమంతా సవిస్తరంగా చర్చింపబడింది.

స్పష్టమైన,సమర్థమైన పరిపాలనా వ్యవస్థ భారతరాజ్యంలో ఉంది.అధికారులు లేకుండా రాజుయొక్క లక్ష్యాలను సాధించడం రక్షించడం సాధ్యపడదు. సమర్థులైన అధికారుల నియామకంవల్లనే రాజుకు సార్వభౌమాధికారం లభిస్తుందని భారతం చెప్తున్నది. ఈ పరిపాలనా వ్యవస్థకు రాజు శిఖరాయమానుడు. రాజు పరిపాలనా కార్యకలాపాలను ప్రారంభించి తన అదుపులో పెట్టుకుంటాడు. రాజ్యంలో పరిపాలనను సమానంగా నిర్వహించడానికి రాజు ప్రతినిధిగా ఉంటాడు. రాజ్యంలోని అధికారులంతా రాజుపట్ల బాధ్యత కలవారై ఉండాలి. రాజు వ్యక్తిగతంగా వివిధశాఖల పరిపాలనారీతులను పర్యవేక్షించాలి.రాజు రాజ్యంలోని ముఖ్యకేంద్రాల్ని సందర్శించి తన నిర్ణయాల్ని ప్రజలకు తెలియజేయాలి. ఉదాహరణకు: కౌరవులతోను, త్రిగర్తుంతోను విజయాన్ని సాధించిన విషయాన్ని విరాటుడు నగరమంతా చాటమని జంఘాలురను ఆజ్ఞాపిస్తాడు.1

ఆంధ్ర మహాభారతంలో నగరాన్ని, కోటలను, తప్పు చేసినవార్ని శిక్షించే రక్షణాధికారుల గురించి చెప్పబడింది. అంతేగాక సైన్యంయొక్క ముఖ్యసేనాధిపతి ప్రధాన పురోహితుడు, వైద్యుడు, జ్యోతిష్కుడు మొదలైన అధికారులను కూడా పేర్కొంది.పరిపాలనా విధానమందు కార్యాలోచనకంటె కార్యనిర్వహణ ప్రధానం.

సామ్రాజ్య పరిపాలనలో స్వయంగా సమస్తకార్యాలను నిర్వహించటానికి ప్రభువులకు వీలుండదు. కాబట్టి మంత్రి, పురోహితుడు, యువరాజు, చమూపతి, ద్వారపాలకుడు, నగరాధ్యక్షుడు, సభాధ్యక్షుడు, దండపాలుడు మొదలైన అధికారులు నిర్వహణలో రాజ్యంయొక్క కార్యకలాపాలు నిర్వహింపబడ్డాయి.

1. విరాట. 3.237.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4.1.0 అధికారుల గుణగణాలు :

తగిన అర్హతలున్న సమర్థులైన అధికార్లులను, రాజు నియమించాలని రాజుకు హితవు చెప్పబడింది. అసమర్థులైన అధికారులు రాజుకు సలహాయిస్తే రాజు వారిసామంతులను తృప్తిపరచలేడు. లంచానికి లోబడనివారు, ప్రయోగ పూర్వకమైన శిక్షణ, ఋజువర్తన, ప్రభుభక్తి పరాయణత, కుశాగ్రబుద్ధి, ధైర్యం, సత్ప్రవర్తన, ఆభిజాత్యం, స్థిరత్వం, పాండిత్యం, కర్తవ్యానురక్తి, లౌకిక విషయాల యందు నైపుణ్యం, శత్రువుకు దుర్నిరీక్షుడుగా ఉండటం, ఆత్మనిగ్రహం, ఉదాత్తత, వివేకం, ప్రతిజ్ఞాపాలనం, దురాశకు లొంగకుండటం, వివిధదేశాల ప్రజల అలవాట్లు తెలిసి ఉండటం, మొదలైన గుణాలు కార్యనిర్వహణాధికారికి ఉండాల్సిన లక్షణాలని వివిధ సందర్భాల్లో భారతం చెప్తున్నది. వారికి ధర్మార్థాలను కాపాడాలనే ఆసక్తి ఉండాలి. యుక్తవయస్సు రానివారిని యీపనికి నియోగించరాదు. అసంతృప్తి పొందిన అధికారులను, అవమానింపబడి ఉద్యోగంనుండి తొలగించ బడినవార్ని, శత్రువులతో చేతులు కలిపినవార్ని, రాజు ఒకకంట కనిపెట్టాలని భారతంలోని శాంతిపర్వంలో ఉపాఖ్యానాల ద్వారమున చెప్పబడింది.

4.1.1. సేవాధర్మాలు :

సేవాధర్మాల గురించి విరాట పర్వంలో ధౌమ్యుడు పాండవులకు విపులంగా వివరించాడు.[2]

అనుమతి పొందినగాని రాజసన్నిధికి వెళ్ళరాదు. రాజోద్యోగి రాజాస్థానంలో ఉచిత వేషాన్ని ధరించి, నిర్ణీత ఆసనాన్ని స్వీకరించి సమయజ్ఞుడై మెలగితే జగతీ వల్లభుడు అతడ్ని సన్మానిస్తాడు. ఉద్యోగికి మదం మందుకైనా ఉండకూడదు. రాజోద్యోగినికదా! నాకేమి? అని లెక్కలేకుండా ప్రవర్తిస్తే పురుషార్థాలకే ముప్పు కలుగుతుంది. ఉద్యోగి రాజగృహంకంటే అందంగా ఇల్లుకట్టరాదు. రాజుకునచ్చే వేషాన్ని ధరించి విహరిస్తూ ప్రియంగా సంభాషించడానికి పూనుకోవాలి. రాజు ఎదుట దర్పంగా మాట్లాడరాదు. రాజుకు ప్రియమైన వాటిని సేవకుడు కాంక్షించ కూడదు. మాటమించివస్తే రాజులు పుత్రులైనా, మిత్రులైనా, ఆప్తులైనా లెక్క చేయరు. నేరం చేస్తే పుత్రులను కూడా రాజు అవశ్యం దండిస్తాడు. అందుచేత

2. విరాట. 1.121-140.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నేరం చేయడంలో ఉద్యోగులు భీతిని కలిగి ఉండాలి. స్వార్థం తప్పిస్తే రెండో ఆలోచనే ఉండదువారికి. అందుచేతనే సేవకుడికి దినదినగండంగా ఉంటుంది.

"చనువాని చేయుకార్యం
బున కడ్డము సొచ్చి నేరుపున మెలఁగుచుఁ దా
నను బయిఁ బూసికొనుటఁ దన
మును మెలఁగిన మెలఁకువకును ముప్పగుఁ బిదపన్"[3]

రాచకార్యానికి అడ్డు తగలకూడదు. మాటకు ఎదురాడ కూడదు. రాజు ఎవ్వరికైనా ఒక కార్యాన్ని నియోగిస్తే ఉద్యోగి పధ్యలో కల్పించుకొని అడ్డంవస్తే ఆకార్యంలో చెయ్యిపెట్టటం సింహంనోట్లో తల పెట్టటంలాంటిది. రాజు దగ్గర ఉన్న పదిమందికీ అనిష్టమైన కార్యం ఎంతటి వాడికైనా ముప్పు తెస్తుంది. రాజు కట్టెదుట నిలువబడ కూడదు. కేవలం వెనుక ఉండకూడదు. పార్శ్వభాగంలో ఉచిత స్థానంలో నిలవాలి.

"ధరణిపు చక్కఁ గట్టెదుర దక్కఁ పిఱుందును గాని యట్లుగా
నిరుగెలనం దగం గొలిచి యే మనునో యెటు సూచనొక్కొ యె
వ్వరిదెస నెప్పు డేతలఁపు వచ్చునొ యీతని కంచుఁ జూడ్కి సు
స్థిరముగఁ దన్ముఖంబునన చేర్చుచు నుండుట నీతి కొల్వునన్"[4]

రాజు దగ్గర ఉన్నంత సేపు, ఎప్పుడేమంటాడో, ఎటు చూస్తాడో, ఎవరి మీద ఎప్పుడేభావం కలుగుతుందో, అని కనిపెడుతూ ఉండాలి.

రాజసభలో ఉన్నవారికీ, ప్రక్కనున్న వారికీ ఇబ్బందికలక్కుండా ఆవులింత, తుమ్ము, హాసము, నిష్ఠీవనం, రహస్యంగా నిర్వర్తించాలి. రాజు దృష్టిపడేటట్లు రాజు హృదయానికి అనుగుణంగా ప్రవర్తించాలి. కోటలోని మాటలు బైట వెల్లడించరాదు. రాజశత్రువుల దూతలదగ్గరా, రాజు నిరాకరించిన వారి దగ్గరా, రాజ సేవకుడు సంచరించరాదు. రాజుకు ఎంత ప్రియమైనప్పటికీ అధిక సంఖ్యాకులకు అపకారం చేసే పనుల్లో ఉద్యోగి ప్రవేశించరాదు.

---

3. విరాట. 1.125; 4. విరాట. 1.129.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"అంతిమపురము చుట్టటికం
బెంతయుఁ గీ డంతకంటె నెగ్గు తదీయో
పాంత చరకుబ్జవామన
కాంతాదులతోడి పొందుకలిమి భటునకున్"[5]

అంతఃపురంలో పనిచేసే రాణులయొక్క ఆంతరంగిక పరిచారికల్తో చుట్ట రికాన్ని పెట్టుకోవడం కొరవితో తల గోక్కోవడమే. రాణివాసానికి రాకపోకలు సాగించే స్త్రీజనంతో సంపర్కం అంతకంటెకూడా అవాంతరాన్ని తెచ్చిపెడ్తుంది. ఉత్తమాసనాన్ని, ఉత్కృష్టవాహనాన్ని రాజు ఇవ్వకుండా ఉద్యోగి తమంతతాము ఉపయోగించకూడదు. రాజు దగ్గర ఉండే ఏనుగుతోకాని, దోమతోగాని విరోధం పెట్టుకోకూడదు. నలుగురితో పంచిగాపోవడం, అణకువగా మసలుకోవడం, సేవకుడన్న వానికి ప్రధాన కర్తవ్యం.

"మన్నన కుబ్బక యవమతి
ద న్నొందిన స్రుక్కఁబడక ధరణీశు కడన్
మున్నున్న యట్లమెలఁగిన
యన్నరునకు శుభము లొదవు నాపద లడఁగున్"[6]

రాజాదరానికి ఉప్పొంగడం గాని, అనాదరానికి దుఃఖించడం గాని తగదు. ఈరెంటికీ అతీతుడుగా ఉన్నప్పుడే సేవకుడికి క్షేమం కలుగుతుంది. రాజు ఒకడ్ని శిక్షించడానికిగాని, రక్షించడానికి గాని, ఊహిస్తున్నప్పుడు అది తెలిసిన సేవకుడు ముందుగా వెళ్ళడించడమంటే తనపీకల మీదకు తాను తెచ్చుకోవడమన్నమాట. కాబట్టి రాజ రహస్యం ఒకింత తెలిసినా బట్టబయలు చేయరాదు.

ఉద్యోగం సంపాదించడం ఎంత కష్టమో దాన్ని నిలబెట్టుకోవడమూ అంతే కష్టము.

"ఎండకు వాన కోర్చి తనయిల్లు ప్రవాసపుఁజోటు నాక యా
కొండు నలంగుదున్ నిదురకుం దఱిదప్పెదు డప్పి పుట్టె నొ

5. విరాట. 1.131; 6. విరాట. 1.133.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క్కండన యెట్లొకో యనక కార్యము ముట్టినచోట నేలి నా
తం డొకచాయ చూపినను దత్పరతం బని సేయు టొప్పగున్"7

రాజు సేవలో ఉద్యోగి ఎండనకూడదు. వాననకూడదు. ఆకలి అనకూడదు. దప్పిఅనకూడదు. రాజకార్యనిర్వహణాసక్తుడై మెలగినప్పుడే సర్వశుభాలు పొందుతాడు. ఉద్యోగి రాజద్రవ్యాన్ని పాము ఎమ్ములుగా భావించి ఉపయోగించాలి. లేకపోతే ఉద్యోగికి మానం బ్రతుకు ఉండదు. ధనసంబంధమైన శౌచం ఉద్యోగికి అవసరం.

"కలిమికి భోగములకదా
ఫల మని తను మెఱసి బయలుపడఁ బెల్లుగ వి
చ్చలవిడి భోగింపక వే
డ్కలు సలుపఁగవలయు భటుఁ డడంకువతోడన్"8

సంపదలు అనుభవించడానికే గదా అని, బాహాటంగాను, విచ్చలవిడిగాను భోగాలను అనుభవించక, అణకువతో భటుడుండాలి. ఈప్రకారం ధౌమ్యుడు రాజసేవ చేయడంలో పైవిధానాన్ని అనుసరించాలని చెప్పాడు.

పాండవులు ఒకప్పుడు మహారాజులాగా ఉండి ఆజ్ఞలను ఇతరులకిచ్చారు. అట్లాంటి మహారాజపుత్రులు విరాటుని కొలువులో సేవచేయటం దోమకుత్తుకలో ఏనుగు ప్రవేశించడం లాంటిది.

రాజ్యకార్యాలందు ధనలోభం కలవార్ని, దొంగలను, రాజభక్తి లేనివార్ని, శత్రువులను జయించడానికి ధైర్యంలేని పిరికిపందలను నియోగింపరాదు. రాజ్యంలో చోరభయం లేకుండా రాజు రాజ్యాన్ని పాలించాలి. అధిక ధనలోభానికి వశులై రాజ సేవకులు దొంగలకు ఆశ్రయం కల్పింపరాదు. రక్షకభటులకు, దొంగలకు వాటా లుంటాయి. రక్షకభటులు దొంగలు కలిస్తే అగ్నికి వాయువు తోడైనట్లు లోకోపద్రవం కలుగుతుంది. రాజభటులు నేరంచేస్తే, వారు ధనవంతులైతే వారిదగ్గర ధనం గుంజి వారిస్థానంలో అమాయకుల్ని శిక్షించడం కూడా లేకపోలేదు.

7. విరాట. 1.135; 8. విరాట. 1.140.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉద్యోగి తన రాజుయొక్క స్వరాష్ట్రంలోగాని, విదేశంలోగాని ఉండి తన సేవాధర్మాన్ని నిర్వహించవచ్చు. అతడు రాజరహస్యాలను రాజ్యాంగ విధానాలను బయటపెట్టరాదు. రాజుయొక్క సమక్షంలో ఆయన ఇచ్చే ప్రతి ఆదేశాన్ని పాటించాలి. వారు గర్వాన్ని, చికాకును, నిర్లక్ష్యాన్ని విసర్జించాలి. వారు రాజుతో మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఆలోచించి అర్థవంతమైన ప్రియవచనాలతో సంభాషించాలి. వారు దుర్భాషలాడటం కాని, నిర్లక్ష్యంగా ఉండటంగాని, అహంకారంగా నడవటం గాని, అమర్యాదకరమైన భంగిమలో కూర్చోవటంగాని, అవయవాల్ని కదిలించటం లాంటి పనులు చేయరాదు. రాజసేవలో ఏ మాత్రం ఏమరుపాటు లేకుండా అవసరమైతే తమ జీవితాన్ని త్యాగం చెయ్యటానికి కూడా సిద్ధపడాలి. భృత్యులు నిర్వహించాల్సిన సేవాధర్మాల గురించి ఆంధ్ర మహాభారతం పైవిధంగా పేర్కొన్నది.

4.1.2. భృత్యుల నియామకం-రాజుల కర్తవ్యం :

రాజ్యకార్య నిర్వహణలో అత్యద్భుత ప్రతిభ,త్యాగాన్ని ప్రదర్శించిన రాజోద్యోగులను సముచితంగా సన్మానించి, మహారాజు సభలో గౌరవించాలి. ఈవిధమైన సత్కారంలో రాజు తన ఈవిని ప్రకటించాలి.

"పనులయెడ మేలు గాంచిన
మనుగడ యగ్గలము చేసి మన్నింపుము రా
జన యజ్ఞ భృత్యకోటిం
గొనియాడుము నేత పేరు క్రుచ్చి కొలువునన్"9

అర్థార్జనాది నృపకార్యాలయందు నిపుణులైన వారిని లెస్సగా పరీక్షించి నియమించాలి. రాజు తన భృత్యుల్ని ఉత్తమ, మధ్యమ, అధములుగా వర్గీకరించి యథోచితమైన కార్యాల్లో నియోగించాలి. ఉత్తమ, మధ్యమాది వివక్ష కార్యనిర్వహణ నైపుణ్యంపైన ఆధారపడి ఉంటుంది. రాజుభృత్యులకు తగుజీతాల్ని పూర్తిగా ఏర్పాటుచేసి యథోచిత కాలంలో ఇవ్వడం అత్యంతావశ్యకం.

9. ఆశ్రమ. 1.64.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"ఉత్తమమధ్యమాధమనియోగ్యత బుద్ధి నెఱింగి వారి న
య్యుత్తమమధ్యమాధమనియోగములన్ నియమించితే నరేం
ద్రోత్తమ! భృత్యకోటికి సమానముగా దగుజీవితంబు లా
యత్తము సేసి యిత్తె దయ నయ్యయి కాలము దప్పకుండగన్"[10]

రాజోద్యోగులు తగినంత జీతమున్నప్పుడే భయభక్తులు కలిగి రాజసేవ చేస్తారు. ఒక ముద్ద లోటువచ్చినా సేవకులు రాజును చెడ్డగా చూస్తారు.

"తమ తమకనియెడుతఱి జీ
తము గానక నవయుభటుల దౌర్గత్యవిషా
దము లేలినవాని కవ
శ్యము నెగ్గొనరించు నతఁడు శక్రుం డైనన్"[11]

అవసరానికి జీతాలు దొరకక భృత్యులు బాధపడుతూ ఉంటే యజమానికి కీడు తప్పదు. ఇంద్రుడైనా సరే సిబ్బంది ఉసూరు మంటే సర్వనాశనం కలుగుతుంది.

ఋతుపర్ణుని అశ్వశాలకు అశ్వశిక్షకుడుగా ఉన్న బాహుకునకు [నలుడు] నూఋవరహాల జీతం ఇవ్వబడిందని అరణ్యపర్వంలో చెప్పబడింది.[12]

వంశపారంపర్యంగా భృత్యులుగా ఉన్న వాళ్ళని సత్కరించడం మంచిది. ఎందుకంటే వాళ్ళు రాజుకోసం యుద్ధంలో ప్రాణంవదిలి పెడతారు. అప్పుడు రాజు వాళ్ళమీద ఆధారపడ్డ వాళ్ళకుటుంబానికి కూడూ,గుడ్డాలోపం లేకుండా పోషించాలి.[13] అందుచేత రాజు భృత్యులయెడ ప్రేమ కలిగి ఉండాలి. నిర్ణీతసమయంలో అందేట్లు చేయకపోతే ప్రజల దగ్గర వారులంచాలు పుచ్చుకుంటారు. అందుచేత తన్నాశ్రయించుకున్న భృత్యులందరికీ సేవలో నిమగ్నమయినట్లు ఉత్తరోత్తరాభివృద్ధిగా జీతాలు సముచితంగా పెంచాలి.

కులవ్రతులైన సద్భృత్యులకు సత్కారాలు రాజు ప్రేమతో చెయ్యాలి. అట్లా చేస్తే ఆభృత్యులు రాజు చేసిన మహాగౌరవానికి కృతజ్ఞతా బద్ధులై యుద్ధ సమయంలో

10. సభా. 1.37; 11. సభా. 1.38; 12. అరణ్య. 2.159; 13. సభా. 1.39,40.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రాణాల్ని తృణప్రాయంగా త్యాగంచెయ్యటానికి వెనుకాడరు. భటుల, సైనికుల భోజనాదుల గూర్చి రాజు శ్రద్ధవహించాలి. ధనలుబ్ధులను ప్రముచ్చులను, పగవారికి మేలుచేయ దల్చిన వారిని, దుర్జనుల్ని రాచకార్యాల మీద పంపరాదు.

"ధనలుబ్ధుల ప్రముచ్చులఁ గూ
ర్పనివారలఁ బగఱవలనివారల ధృతి చా
లనివారల దుర్జనులం
బనుపవుగా రాజకార్యభారము దాల్పన్"14

ప్రజలకు చోరభయం లేకుండా చూడటం రాజుయొక్క ప్రధానకర్తవ్యం.

"గురుల వృద్ధశిల్పివరవణిగ్బాంధవ
జనుల నాశ్రితులను సాధుజనులఁ
గరుణఁ బేదఱికము వొరయకుండగఁ బ్రోతె
సకలజనులు నిన్ను సంస్తుతింప"15

గురువులు, వృద్ధశిల్పివరులు, వణిజులు, బంధువులు, ఆశ్రితులు,సాధుజనులు పేదరికం పొందకుండా రక్షించాల్సిన బాధ్యత రాజుపై ఉంది.

సమర్థులై రాజభక్తికలిగి, ప్రసిద్ధిచెందిన అధికారులను తప్పుచేయందే తొలగించరాదు. రాజు తనభృత్యుల యెడ సన్నిహితంగా మెలగరాదు. రాజు ఆవిధంగా ఉండటం వల్ల కొన్ని దుష్పరిణామాలను ఎదుర్కొనవలసి వస్తుందని శాంతి పర్వంలోని క్షేమదర్శి వృత్తాంతం ద్వారమున చెప్పబడింది. రాజద్రోహం బ్రాహ్మణుని హింసించడంతో సామానమైన నేరమని అనుశాసనిక పర్వంలో చెప్పబడింది.

పైన చెప్పిన విషయాల్ని విశ్లేషిస్తే సమర్థమైన, క్రమశిక్షణా భరితమైన రాజసేవే భారతరాజ్య పరిపాలనా వ్యవస్థకు పునాదిరాయివంటిదని తెలుస్తున్నది.

14. సభా. 1.41; 15. సభా. 1.47.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4.1.3. గణజనులను పాలించువిధానం :

"పరిజనంబులయందు గణంబులై యున్న వారిం బరిపాలించు సమ్యక్ప్రకారంబు సెప్పు"[16] మని ధర్మరాజు అడిగిన దానికి భీష్ముడు గణజనుల గూర్చి యీవిధంగా నిర్వచించాడు.

అర్థాన్ని ఆర్జించేవాళ్లు, కార్యానై పుణ్యంకలవాళ్ళు, ఆయుధాలతో జీవించే వాళ్ల-సంఘంగా ఉంటారు.

"విను, మర్థార్జకులును గా
ర్యనిపుణ మానసులు, నాయుధజీవులుఁ ద
క్కును గలపనులజనులుఁ గల
రనఘా! యొక్కండ్ల వార లైనజనంబుల్"[17]

ఈవిధంగా గణజనులను నిర్వచించి, రాజువారిని అదుపులో ఉంచుకోవాల్సిన విధానాన్ని గూర్చి చెప్పాడు.

రాజు వాళ్ళతో కలసి తిరిగి వాడుపుతో వాళ్ళసంగతి కనిపెడుతూ, వాళ్ళకు కావలసిన ఫేళ్ల చేస్తుండాలి.

సంఘంగా ఉన్నవాళ్ళకులం ఒక్కటే అయినా, వాళ్ళకు ఒకనీతి నియమ ముండదు. వాళ్ళు బుద్ధీ, శౌర్యం, గొప్పతనము లెక్కచెయ్యరు. ఎలాంటివారితో నైనా కయ్యానికి కాలు దువ్వుతారు. అందుచేత లోపల విరోధాన్ని కనిపెట్టి శత్రువులు వీళ్ళలో కొందరిని చేరదీస్తారు. అది రాజ్యానికి ముప్పు. కనుకరాజు వాళ్ళందరినీ మంచిమాటలతోను, దానంతోను, గౌరవాదరాలతోను, వాళ్ళని చెదిరిపోనివ్వకుండా పిడికిట్లో ఉంచుకోవాలి. విడిపోకుండా పనులు చేయించుకోవాలి. ఈసంఘాలు పాడైతే రాజ్యంయొక్క శ్రేయస్సు దెబ్బతింటుంది.

"ఏకకార్యములను గణజను
లొక్కటియై మెలగుచున్న నుర్వీశునకున్
మిక్కిలిసిరి యగుఁ గావునఁ
దక్కక యరయంగవలయుఁ దగ గణవిధముల్"[18]

16. శాంతి. 3.37; 17. శాంతి. 3.38; 18. శాంతి. 3.41.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గణజనులయందు ఒక్కటిగా మెలుగుతూ రాజుకు వశవర్తులైతే రాజ్యానికి రాజుకు వశవర్తులైతే రాజ్యానికి రాజుకూ క్షేమం కలుగుతుంది.

4.1.4. రాజపురోహితుడు ;

రాజ్యంలో రాజపురోహితునకు చెప్పుకోదగ్గ పలుకుబడి ఉండేది. రాజుకు మంత్రాంగంలో సహాయపడే వాళ్ళలో మంత్రితరువాత పురోహితుడు ముఖ్యుడు. పురానికి హితంచేసేవాడు పురోహితుడు.రాజు తన రాజ్యాన్ని విస్తృతపరచి సుస్థిరం చేయడానికి రాజపురోహితుని ఆవశ్యకతను గూర్చి వేదాలు వివరించాయి. ఐతరేయ బ్రాహ్మణంలో 'రాష్ట్రగోప' అని పురోహితుడ్ని గూర్చి చెప్పబడింది. రాజ్యం యొక్క పెంపు,పోషణ రాజపురోహితునిపై ఆధారపడింది. రాజు తనరాజ్యాన్ని చక్కగా కాపాడుకోవడానికి, తనకు లేనిదాన్ని సంక్రమింప జేసుకోవడానికి సర్వ సమర్థుడైన పురోహితుడు కావాలి.

పరిపాలనను సక్రమంగా నిర్వహించడంలో రాజులకు ఆనాటి మహర్షులు ఎంతగానో తోడ్పడుచుండేవారు. ప్రియాప్రియభావాలనేటువంటి మనోవికారాలకు లోనుగాక, ప్రజాక్షేమమే దృష్టియందుంచుకొనేవారు. రాజ్యం క్లిష్టపరిస్థితుల్లో ఉన్నప్పుడు ఋషులను రాజులు సంప్రదించేవారు. రాగద్వేష విరహితులైన ఋషులు,శమదమాదులను సాధించి రాజభోగాలకు దూరంగా ఉండేవారు. రాజుపై వీరి అధికారం అపారం. ప్రత్యక్షంగాను, పరోక్షంగాను వీరు రాజకీయాల్లో పాల్గొనేవారు. వ్యాస. వశిష్ఠాది మహర్షులు అలాంటివారే. పురోహితుని ఆవశ్యకతను ధర్మశాస్త్రాలన్నీ గుర్తించాయి. విష్ణు ధర్మసూత్రాలు పురోహితుడు రాజ్య క్షేమాన్ని ఆకాంక్షించాలని పేర్కొన్నప్పటికీ

"వేదేతిహాస ధర్మశాస్త్రార్థ కుశలమ్ కులీన
మవ్యగ్రం తపస్వినమ్ పురోహితం చ వరయేత్"

వేదేతి హాస, ధర్మశాస్త్రాల్లో కుశలుడైన తపస్వి పురోహితుడుగా ఉండదగినవాడు. యాజ్ఞవల్క్యుడుకూడా ఇట్లాగే అభిప్రాయ పడ్డాడు.

మనువు పురోహితుడ్ని, ఋత్విజుడ్ని, వేరువేరుగా నిర్వచించాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"పురోహితం చ కుర్వీత వృణుయాదేవ చర్త్విజః
తేఽస్య గృహ్యాణి కర్మాణి కుర్యుర్వైతాని కానిచ"[19]

యజ్ఞవల్క్యుడు మంత్రులతో సంప్రదించిన తరువాత రాజ పురోహితునితో కూడా ఆలోచించాలంటాడు. రాజసూయయాగం చేయమని ధర్మరాజుకు నారదుడు చెప్పిన తర్వాత ధర్మరాజు 'అనుజానుమతుండై,' 'ధౌమ్యపురోహిత ప్రభృతుల' సంప్రదించిన పిమ్మట కృష్ణుని ఆదేశంమేరకు యాగం నిర్వహించాడు.

రాజ్యంలో పురోహితునియొక్క కొలువు వంశపారంపర్యంగా ఉండేదాలేదా అనే విషయాన్ని గూర్చి నిశ్చయంగా చెప్పలేం. దేవదానవులకు బృహస్పతి, శుక్రుడు, వంశపారంపర్యంగా వస్తున్న పురోహితులు. మరుత్తుడనే రాజుకు క్రమాగతంగా వస్తున్న పురోహితుడు బృహస్పతి.[20] అయితే వంశానుగతాచారానికి వ్యతిరేకంగా రాజు పురోహితుడ్ని నియమించుకోవచ్చని భారతం చెప్తున్నది.

పాండవులు ధౌమ్యుని పురోహితునిగా నియమించుకున్నారు.

"వీతసమస్తదోషుఁ డయి వేడ్కఁ దపం బొనరించుచున్న వి
ఖ్యాతుఁ బురోహితప్రవరుఁ గా, వరియించిరి భక్తితో జగ
త్పూతచరిత్రు సాధుజనపూజితు ధార్మికు ధౌమ్యు దేవల
భ్రాతృవరున్ మహాత్ము హితభాషణు భూసురవంశభూషణున్"[21]

క్షేమదర్శికి, పరీక్షిత్తునకు, సంపర్ణునకు క్రమంగా కాలకవృక్షీయ సోమశ్రవ, వశిష్ఠులు పురోహితులు.

4.1-5. పురోహితుని లక్షణాలు :

రాజ్యంలో రాజపురోహితునకున్న ప్రాధాన్యాన్నిబట్టి అతడు స్వయంకృషితో ఆర్జించుకున్న సామర్థ్యం దృష్ట్యా రాజపురోహితునిగా ఎంపిక చెయ్యటం తప్పనిసరి అవుతుంది. వేదవేదాంగోపనిషత్తులను చదువుకున్నవాడు, ఆత్మనిగ్రహం, సద్గుణ సంపత్తి, సత్యసంధత, ఆభిజాత్యం, వినయం, కుశాగ్రబుద్ధి, సత్కీర్తి, ఉదారత్వం, రాజభక్తి పరాయణత, వాగ్ధాటి, రాజ్యతంత్రంతో పరిచయం పురోహితునకుండాల్సిన అర్హతలు.

---

19. మనుస్మృతి.7.78; 20. అశ్వమేధ.1.65; 21. ఆది.7.158.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మత సంబంధమైన క్రతువులను నిర్వహించడంలో పురోహితుడు ప్రముఖ పాత్ర వహిస్తాడు. ఉత్తముడైన పురోహితునివల్ల రాజుకిహపరాలు రెండూ సాధింపబడ్తాయి. క్షాత్రము, బ్రాహ్మ్యము పరస్పర సహకారంవల్ల ధరిత్రి సుఖపడు తుంది. నృప, పురోహిత విరోధం ప్రజలకు క్షేమమే కాదు. పురోహితుని గౌరవిస్తూ వినయంతో వరించే రాజుయొక్క రాజ్యం వర్ధిల్లుతుంది.

పాండవులు "తేజోవచోరూప బుద్ధివిభవంబుల బృహస్పతి సదృశుండై వేద వేదాంగ విదుడైన ధౌమ్యుం బురోహితుంగా బడసి" అశేషమహారాజ్యాన్ని పొందినంత సంతోషించారు. సాధుజన పూజితుడైన ధౌమ్యునివల్ల పాండవులు సర్వ సౌఖ్యాలు పొందారు. దుర్యోధనునకు సుధర్ముడనే పురోహితుడున్నట్లు తెలుస్తున్నది. ఆ కాలపు పురోహితులు కేవలం కర్మకాండయందు మాత్రమే సహాయులు కారు. తమ రాజులకు సంగ్రామాల్లో మంత్రబలంచేత, బుద్ధిసంపదచేత, భుజబలంచేత కూడా తోడ్పడేవారు. పాండవకౌరవులచే నిర్వహింపబడ్డ రాజకీయచర్చలలోను, సైనిక వ్యూహరచనలలోను పురోహితుల ప్రమేయం లేదు. రాజకీయ సమస్యలను పరిష్కరించేప్పుడు పాండవ కౌరవుల పురోహితులైన ధౌమ్య సుధర్మలను సంప్ర దించలేదు.

4.1.6. పురోహితుడు పూజింపదగ్గవాడు :

ముఖ్యంగా పురోహితుడ్ని గౌరవించాలి. కులధర్మాన్ని పాటిస్తూ విద్వాంసుడు, శాంతుడు అయిన పురోహితుడికి రాజు సర్వసంపదలు సమకూర్చాలి. గర్వంలేకుండా అతన్ని శుశ్రూష చెయ్యాలి.[22]

రాజు యజ్ఞాలు చేస్తాడు. గరుడగంధర్వ విద్యాధరాది దేవతలు యావన్మందినీ తృప్తి పరుస్తాడు. పరమశుభాలు పొందుతాడు. దీనికంతటికీ పురోహితుని బుద్ధే మూలం.[23] సమర్థుడైన పురోహితుడి మంత్రరక్షలేని రాజుని రాక్షసులు, పిశాచులు, సిద్ధులు, యక్షులు, మొదలైన వాళ్లు బాధపెడతారు.[24]

"వివిధోత్పాతంబులకున్
నవశులలోఁ దోఁచు కీడునకుఁ దోడ్తో శాం

22. శాంతి.2.302; 23. శాంతి.3.306; 24. శాంతి.3.307.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తి విధానంబున నిరసన
మవును బురోహితునిచేత ననవద్యముగన్"[25]

రకరకాల ఉపద్రవాలు, రాజగృహాల్లో కలిగే కీళ్ళు, వీటన్నిటికీ వెంట వెంటనే పురోహితునిచేత శాంతి విధానం చేయిస్తేనే ఎప్పుడూ శుభంకలుగుతుంది. మంత్రాలెరిగిన పురోహితునివలననే శాంతికము, పౌష్టికము, శత్రునాశనంసాధ్యం. అందుచేత పురోహితుని పూజించాలి.

"పరిశుద్ధి లేని కుత్సిత
పురోహితులు నీచదశలఁ బొందుదురు; మహీ
వర! యల్పమె శుద్ధుండై
పురోహితత్వంబు నేత భూపతినగరన్?"[26]

పరిశుద్ధిలేని కుత్సిత పురోహితులు మాత్రం నీచదశల పాలవుతారు. రాచ నగళ్ళలో పౌరోహిత్యం చేయడం సామాన్యం కాదు.ఆరోగ్యవంతుడైన ఉత్తముణ్ణే రాజు పురోహితునిగా నియమించాలి. అతడు తాను చేసే పనులన్నీ ఏకాగ్రతతో చెయ్యాలి.[27]

"ధీరుడు ధర్మాధర్మవి
శారదుఁ బహుశ్రుతుండు సమచిత్తుఁడు వా
దీరుఁడు ...తపదనస
... ...దనఁజనునె నీ పురోహితుఁ డధిపా!"[28]

ధర్మాధర్మ విశారదుడై, బహుశ్రుతుడై, సమచిత్తుడై పురోహితుడుండాలి. పురోహితుడు రాజు సేవకులు ...రేవాళ్ళలో అత్యంత ప్రధానుడు.

సభాపర్వంలో ఋత్విజుని లక్షణాలిట్లా వర్ణింపబడ్డాయి.

"...: నీయజ్ఞములం
...: నియుక్తుఁ డయినయాజ్ఞికుఁడు ప్రయో

25. శాంతి.2.309; 26. శాంతి.2.310; 27. శాంతి.3.311; 28. సభా 1.29.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గ నిపుణుఁ డై యేమఱ కుం
డునె నిజకృత్యముల నెప్పుడును సమబుద్ధిన్"[29]

సర్వదా నీయజ్ఞాలు నడిపిస్తున్న యాజ్ఞికుడు సమర్థుడేనా? అతడు నిత్య కృత్యాలు ఏమరుపాటు లేకుండా నిర్వహిస్తున్నాడా? అని ధర్మరాజును నారదుడు ప్రశ్నిస్తాడు.

4.1.7. భారతం-ధౌమ్యపురోహితపాత్ర :

1. కురుక్షేత్ర సంగ్రామంలో మరణించిన వీరులందరికీ దహన సంస్కారాలతో కూడిన అంత్యక్రియలను జరిపించమని యుధిష్ఠిరుడు ధౌమ్యుని ఆజ్ఞాపించాడు.[30]

2. జనమేజయుడు సర్పయాగాన్ని చేయటానికి తన పురోహితుని సహకారాన్ని అర్థించాడు.[31]

3. జరాసంధుడు భీమునితో మల్లయుద్ధం చేయటానికి నిశ్చయించుకొని సహదేవుని [తనకుమారుడు] రాజ్యాభిషిక్తుణ్ని చేసిన తర్వాత పురోహితుడు జరాసంధుని ఆశీర్వదించాడు.[32]

4. ద్రౌపదితో పాండవులకు వివాహమైన సందర్భంలో
"వితత ప్రదక్షిణావ
ర్తిత దీప్తశిఖానలమున ధృతి వేల్చెఁ బురో
హితుఁడగు ధౌమ్యుడు బుధస
మ్మతుఁడు వివాహప్రయుక్త మంత్రాహుతులన్"[33]

మెలికలు మెలికలుగా శిఖతీర్చి మండుతోంది. ధౌమ్యపురోహితుడు వివాహ మంత్రాలతో హోమగుండంలో ఆహుతులను వ్రేల్చాడు.

29. సభా.1.30; 30. స్త్రీ.2.173; 31. ఆది.2.202; 32. సభా.1.200; 33. ఆది.7.285.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

5. అజ్ఞాత వాససమయంలో ధర్మజుని దుఃఖంజూచి ధౌమ్యుడు ఓదార్పు మాటలు చెప్తాడు.[34]

6. యుధిష్ఠిరునకు పట్టాభిషేకం జరిపిన సందర్భంలో ముఖ్యమైన క్రతువుల నన్నింటిని ధౌమ్యుడే నిర్వహించాడు.[35]

7. పాండవులు అరణ్యంలో సంచరించే సమయంలో రాక్షసులు తమ మాయలను ప్రయోగిస్తున్నపుడు

"రక్షోఘ్న మంత్రముల నా
రాక్షసమాయా పరిస్ఫురణఁ జెఱిచెఁ గ్రియా
దక్షుఁడు ధౌమ్యుఁడు పాండవు
లీక్షించుచు నుండఁగా నహీనప్రతిభన్"[36]

రక్షోఘ్న మంత్రాల్ని [రాక్షసుల్ని నాశనం చేసేమంత్రాలు] చదివాడు ధౌమ్య పురోహితుడు. రాక్షసుల మాయాబలం నాశనం చేశాడు.

8. అరణ్యవాసానికి వెళ్ళేప్పుడు తనతో ఉన్న బ్రాహ్మణులను పోషించడానికి సూర్యుని ఉపాసించమని ధౌమ్యుడు యుధిష్ఠిరున కుపదేశించాడు.[37]

ఈప్రకారం భారతంలో ధౌమ్యపురోహితుడు పాండవులకు అనేకసందర్భాల్లో సహకరిస్తాడు.

4.1.8. పురోహితుడు - రాజకీయప్రాముఖ్యం :

రాజ్యంలో రాజపురోహితునకు చెప్పుకోదగ్గ రాజకీయ ప్రాముఖ్యత ఉంది. అతనికున్నరాజకీయ ప్రాముఖ్యానికి రెండు కారణాలున్నాయి.

1 రాజకుటుంబానికి పురోహితుడు సన్నిహితంగా ఉండటమే గాక రాజుకు ఆచార్యుడుగాకూడా ఉంటాడు. తత్ఫలితంగా రాజుకు సంబంధించిన అన్ని వ్యవహారాల్లో మార్గదర్శిగా ఉపదేష్టగా పురోహితుడుంటాడు.

2. పురోహితునకు కేవలం మతవ్యవహారాల్లోనే అధికారం మాత్రమే కాకుండా రాజ్యంలోని బ్రాహ్మణులకు మకుటంలేని మహారాజుగా ఉన్నాడు.

35. సభా.1.293; 36. అరణ్య.1.108; 37. అరణ్య.1.41.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1. రాజ్యపరిపాలనా విషయంలో పరీక్షిత్తునకు అతని పురోహితుడు ఎంత గానో సహకరించాడు.

2. ద్రౌపదీ స్వయంవరానంతరం పాండవులను గుర్తించడానికి పాంచాల రాజైన ద్రుపదుడు తన పురోహితుడ్ని పంపాడు. అంతేగాక కౌరవ పాండవుల మధ్య శాంతిని నెలకొల్పడానికి కౌరవులకు రాజకీయ సందేశాన్ని అందించడానికి ద్రుపద పురోహితుడు దూతగా వెళ్ళాడు.

3. పాండవులు బంధుసహితంగా ధృతరాష్ట్రుని చూడటానికి వెళ్ళినప్పుడు ధౌమ్యుడు, యుయుత్సువు పురరక్షణ గావించారు.[38]

4. సంవర్ణుడనే రాజు తన పురోహితుడైన వశిష్ఠుని సహాయంతో తన రాజ్యాన్ని తిరిగి పొందాడు.[39]

5. ఇక్ష్వాకు ప్రభువు వశిష్ఠుని సహాయాన్ని పొంది విశ్వాన్నంతా జయిం చాడు.

6. కాశీరాజైన దివోదాసుడు తన శత్రువుచేత ఓడింప బడినపుడు తన పురోహితుని సహాయాన్ని అర్థించాడు.

7. ఇంద్రాణియైన శచీదేవిని నహుషుడు కామించగా ఆమె ఇంద్రపురో హితుడైన బృహస్పతి సహాయాన్ని అర్థించింది.[40]

8. కంటికి కన్పించని అస్త్రశస్త్రులనుండి బ్రాహ్మణుడు రాజ్యాన్ని కాపా డాడు.

9. దీన్నిబట్టి పురోహితునకు శిష్టరక్షణ, దుష్టశిక్షణచేసే సామర్థ్యమే గాక న్యాయ నిర్ణయాధికార బాధ్యత కూడా ఉందని భారతం చెప్తున్నది.

భారత రాజ్యంలో మతానికి బ్రాహ్మణులకు అమేయమైన ప్రభావం ఉంది. అందువల్ల రాజు లౌకిక పారలౌకిక విషయాల్లో పురోహితుడ్ని సంప్రదించేవాడు. ఆంధ్రమహాభారతంలో రాజు కొన్ని సందర్భాల్లో సంపూర్ణంగా పురోహితునిపై ఆధారపడ్డట్టు సూచించే పద్యాలున్నాయి. దీన్నిబట్టి రాజ్యంలో రాజు పూర్తిగా

38. ఆశ్రమ.2.26; 39. ఆది.7.90; 40. ఉద్యోగ.1.55.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పురోహితుని అధీనంలో ఉన్నాడని రాజకీయ శక్తి, గౌరవాలు పురోహితునకు అధికంగా ఉన్నాయని ఆచార్యహాప్కిన్స్ చేసిన నిర్ణయం అసమంజసం కాదు.[41]

4.1.9. తపస్విబ్రాహ్మణులు :

రాజ యంత్రాంగంలో తపస్వి బ్రాహ్మణుల ప్రభావం అధికంగా ఉంది. పరిపాలనా విధానాన్ని నిర్ణయించువర్గం తపస్వులు. రాష్ట్రంలో ఏతీవ్ర సంకటం కలిగినా రాజు తపస్వులతో మంతనం చేసి నిర్ణయం తీసికోవడం సంప్రదాయం. నారదుడు వచ్చి ధర్మరాజునకు రాజనీతిని బోధించి, రాజసూయయాగం చెయ్యమని ప్రబోధించాడు. కృష్ణరాయబార సందర్భంలో దుర్యోధనునకు జామదగ్న్య మహాముని, కణ్వుడు, నారదాదిమునులు చెప్పిన హితవును వినక నిరాకరించాడు.

రాజైన వ్యక్తి తనరాష్ట్రం సర్వాన్ని తపస్వులకు యజ్ఞ సమయంలో దక్షిణగా అర్పించాలి. ధర్మరాజు వ్యాసునకు యజ్ఞ దక్షిణగా తన రాజ్యాన్నంతా ఇచ్చాడు.[42] నమ్రుడై వారికి తన పరిపాలనలో కష్టనష్టాలు ఎఱిగించాలని ఆంధ్ర మహాభారతం సూచించింది.

4.1.10. దైవజ్ఞులు - వైద్యులు - వృద్ధులు - వారిపట్లరాజు ప్రవర్తన :

క్షితినాథ! శాస్త్రదృష్టి
ప్రతిభను దివ్యాంతరీక్షభౌమోత్పాత
ప్రతికారు లగుచు సన్మా
నితులయి వర్తింతురయ్య నీదైవజ్ఞుల్"[43]

దేశానికి అనర్థం సూచించే అపశకునాలు దివ్యము, అంతరీక్షము, భౌమము అని మూడురకాలు. అంటే గ్రహగతుల్లో అరిష్టయోగాలు కలగడం, గ్రహణాలు ఏర్పడటాన్ని దివ్య అంటారు. తోకచుక్కలు కల్గడం, ఉల్కలు పడటం, ఇంద్ర ధనస్సులు కనబడటం, సూర్యచంద్రుల చుట్టూ గూడుకట్టటాన్ని అంతరీక్షం

41. J.A.O.S.Vol. XIII, p.142; 42. అశ్వమేధ.4.184-205; 43. సభా.1.33.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అంటారు. భూకంపాలు ఏర్పడటం, విపరీతాలు పుట్టటాన్ని భౌమం అంటారు. ఇలాంటివన్నీ జ్యోతిష్కులు శాస్త్రదృష్టితో చూచి వాటికి శాంతులు మొదలైన ఉపశమన పద్ధతుల నాచరించాలి. ఆవిధంగా నీపరిపాలనలో జరుగుతున్నదా అని నారదుడు యుధిష్ఠిరుడ్ని ప్రశ్నిస్తాడు. అట్లాగే

"అనిశము సేవింతురె ని
న్ననఘా! యష్టాంగ మైనయాయుర్వేదం
బున దక్షులైనవైద్యులు
ఘనముగ ననురక్తులై జగద్ధితబుద్ధిన్"44

మీ వైద్యులు అప్రమత్తులై మీ ఆరోగ్యం కనిపెడుతున్నారా? ధాతు, వ్రణ, నేత్ర, లేహ్య, తైల, శస్త్ర, గ్రహ మంత్రాలనే అష్టాంగ ఆయుర్వేదంలో దక్షులేనావాళ్లు? అని ప్రశ్నిస్తాడు. దీన్నిబట్టి ధర్మరాజు పరిపాలనా కాలంలో దైవజ్ఞులు, వైద్యులు ఉండేవారని తెలుస్తున్నది.

"సారమతిఁజేసి మానస
శారీర రుజావలులకు సతతంబుఁ బ్రతీ
కారములు సేయుచుండెదె
యారఁగ వృద్ధోపసేవ నౌషధసేవన్"45

మనోవ్యాధికి మందులేదంటారు. అది పొరపాటు. శరీర వ్యాధికి మందు లెలాగో, మనోవ్యాధికి వృద్ధుల ఉపసేవన అలాంటిది. శరీర వ్యాధికి ఔషధ సేవనం, మనోవ్యాధికి వృద్ధులను సేవించడం ఈ రెండూ చేస్తున్నావనే నమ్ముతానంటాడు నారదుడు.

కాబట్టి రాజు దైవజ్ఞులను, వైద్యులను, వృద్ధులను, సముచితంగా సన్మానించాలి. అట్లాగే వైద్యులు నిరంతరం దక్షులై రాజభక్తులై అష్టాంగాలతో కూడిన ఆయుర్వేదాన్ని అభ్యసించి జగద్ధిత బుద్ధితో సేవ చేయాలి.

బ్రాహ్మణ-క్షత్రియులకు మధ్య ఉన్న సంబంధాన్ని గూర్చి భారతంలోరెండు ముఖ్య సంప్రదాయాల్ని గుర్తించవచ్చు.

44. సభా.1.34; 45. సభా.1.36.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1. బ్రాహ్మణ-క్షత్రియ శక్తుల సంయోగ సిద్ధాంతాన్ని రాజ్యం యొక్క పురోభివృద్ధికి పునాది రాయిగా ఆంధ్రమహాభారతం నొక్కి వక్కాణించింది.

"బ్రహ్మక్షత్రము లొందిన య
జిహ్మములై కృత్యములు విశిష్టత నడపన్
బ్రహ్మాదులు హర్షింతురు,
బ్రాహ్మణముఖవర్ణసమితి ప్రమదముఁ బొందున్"[46]

బ్రహ్మక్షత్రియులు కలిసి కపటం లేకుండా చేసిన మంచి పనులకు బ్రహ్మ మొదలైన దేవతలు హర్షిస్తారు.

క్షత్రియునికి పుట్టుకకు పట్టు బ్రాహ్మణుడు. బ్రాహ్మణునికి యోని రాజు. కనుక ఉభయులు ఒకళ్లనిబట్టి ఒకళ్లు వృద్ధిపొందుతారు. కాదంటే ఇద్దరూ మాసిపోతారు.[47]

రాతి నుండి ఇనుము ఉద్భవించినట్లు బ్రాహ్మణుల నుండి క్షత్రియులుద్భవించారు.

రాజకీయాధికారానికి బ్రాహ్మణ క్షత్రియుల సంయోగమే ప్రాతిపదిక. బ్రాహ్మణుడు, రాజు కలసి ఉంటేనే జనం సేవిస్తుంది. వారిద్దరి సంబంధం అనిలం-అనలం సంయోగం లాంటిది. ఉభయుల్లో భేదం వస్తే ఉభయుల్నీ మన్నించదు.[48] కాబట్టి రాజూ పురోహితుడు ఒకటిగా ఉండాలి. పురోహితుడు లేని రాజు మావటీడు లేని ఏనుగుతో పోల్చబడ్డాడు. ముఖ్యంగా పుట్టుకతో వచ్చిన ఆధిక్యంవల్ల పురోహితుని దగ్గర రాజు వినయంగా ఉండాలి. అప్పుడే ఉభయులకు, ప్రజలకు కూడా సుఖజీవనం సాగుతుంది.[49]

కాబట్టి బ్రాహ్మణుల సహకారం సంపత్తి లేందే క్షత్రియుడు రాజ్యపాలన చేయలేడు. బ్రాహ్మణ శక్తి క్షాత్రానికి మూలం. క్షాత్రశక్తి బ్రాహ్మణులకు ఆధారం. బ్రాహ్మణ క్షత్రియ శక్తులమధ్య సంయోగం కుదరకపోతే రాజ్యం నాశనమౌతుంది. బ్రాహ్మణులు, క్షత్రియులు ప్రపంచాన్ని పాలించడానికి అర్హులని అనుశాసనికపర్వ తృతీయాశ్వాసంలో చెప్పబడింది.

46. శాంతి.2.312; 47. శాంతి.2.314; 48. శాంతి.2.315; 49. శాంతి.2.316.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాండు, పురూరవుడు, యయాతి, నహుషుడు, దుర్యోధనుడు, నృగుడు మొదలైన రాజులు బ్రాహ్మణులచే శపింపబడ్డారు.

బ్రాహ్మణుల యొక్క సహకారాన్ని పొందలేక శ్వేతకి యాగాన్ని పరిసమాప్తి చేయలేక పోయాడు.[50]

రోమపాదుడు పురోహితుడ్ని అవమానించడం చేత బ్రాహ్మణులు పరిత్యజించారు.

"బలియుఁ డంగాధిపతి రోమపాదుఁ డనఁగ
ధరణిఁ బరఁగిన వీరుండు దన పురోహి
తాపరాధకృతమున బ్రాహ్మణులచేత
విడువబడినఁ దన్మహి కనావృష్టియయ్యె"[51]

కాబట్టి భారత రాజ్యంలో బ్రాహ్మణ క్షత్రియుల సంయోగం శక్తి అనే సిద్ధాంతం రాజకీయశక్తికి ప్రాతిపదికగా వికాసాన్ని పొందింది. ఆచరణలో బ్రాహ్మణ క్షత్రియుల యొక్క సార్థకమైన సంయోగ సిద్ధాంతం ప్రాచీన భారతీయ రాజనీతి యొక్క ప్రధాన లక్షణమని తెలుస్తున్నది.

4.1.12. యాగ పర్యవేక్షణా విధానం :

రాజసూయయాగం ప్రారంభించిన ధర్మరాజు తమ్ముడైన సహదేవునికి యజ్ఞానికి సంబంధించిన ఏర్పాట్లన్నీ చేయమని ఆజ్ఞాపించాడు. అన్నగారి ఆజ్ఞను పురస్కరించుకొని

"శాస్త్రోపదిష్టప్రశస్త ప్రమాణలక్షణముల యజ్ఞోపకరణతతుల
యజ్ఞాయతనమున నతిరమణీయంబు లయి యుండ నొనరించి
యందు సర్వ
సంభారములు నించి సకలదిక్కుల హరిప్రస్థంబుచుట్టు నపార భూరి
బహువిధాగారముల్ ప్రమదవనంబుల వాపుల దీర్ఘికావలుల వెలసి

50. ఆది.8.243; 51. అరణ్య.3.90; 52. సభ. 1.283.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యాజ్యతైల తండులాది నానావస్తు పూరితంబు లయి విభూతి దనర
జననుతుండు నేసె సహదేవుఁ డపరభూ తలముఁ బోలి యొప్పె
దత్పురంబు"[52]

పట్టణమంతా భూలోక స్వర్గంలా సహదేవుడు తయారు చేయించాడు. ఆహ్వానించవలసిన రాజులు యావన్మందికి ఎవరి తాహతుకు తగినట్లు వారికి ఆహ్వానాలు పంపాడు.

హస్తినాపురం నుండి భీష్మ ధృతరాష్ట్రాదులను ఆహ్వానించడం కోసం ధర్మరాజు నకులుడ్ని పంపాడు. వెండి, బంగారు, రత్నాలు దానాలివ్వటానికి, దక్షిణ లివ్వటానికి కృపాచార్యుణ్ణి నియమించాడు.

ఇది కర్తవ్యం, ఇది అకర్తవ్యం-అని నిర్ణయించి చెప్పటానికి భీష్మద్రోణాచార్యులను ఏర్పాటు చేశాడు.

సకల వస్తువులను వినియోగించే పనిని విదురునికి అప్పగించాడు. అట్లాగే దేశదేశాల రాజులు తెచ్చియిచ్చే కట్నాలు, కానుకలు పుచ్చుకొనే భారం దుర్యోధనుని మీద పెట్టారు. భక్ష్యభోజ్యాది వినియోగమందు దుశ్శాసనుణ్ణి నియోగించాడు.[53] ఈ ప్రకారం ఎవరికి చెప్పాల్సిన పనులు వారికి చెప్పి ధర్మరాజు దీక్షతో యజ్ఞంలో కూర్చున్నాడు.

దుర్యోధనుడు నిర్వర్తించే వైష్ణవ యాగానికి రమ్మని దూతలద్వారా ఆహ్వానాల్ని పంపాడు.వచ్చిన వాళ్ళందరికీ తగిన సత్కారాలు జరపడానికి, పాత్రోచితంగా దానాలు ఇవ్వడానికి దుర్యోధనుడు విదురుణ్ణి నియమించాడు.[54]

యుధిష్ఠిరుడు అశ్వమేధ యాగం చేసినప్పుడు అర్జునుణ్ణి యజ్ఞాశ్వరక్షణకు నియోగించాడు.[55] శిల్పుల్ని నియోగించి యజ్ఞశాలను కట్టించడానికి, తగిన వారికోసం విడిది గృహాలు నిర్మించడానికి ధర్మరాజు భీముణ్ణి నియోగించాడు. మునీశ్వరులను రాజులను ఆహ్వానించడానికి తగిన బ్రాహ్మణులను పంపాడు. వచ్చిన రాజులందరినీ పూజింపమని ధర్మరాజు భీముడ్ని ఆదేశిస్తే నకుల సహదేవుల సహాయంతో

52. సభా.1.283; 53. సభా.1.288; 54. అరణ్య.6.87; 55. అశ్వమేధ.3.224.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాజులందరికీ భీముడు బహుమానాలిచ్చి గొప్పగా పూజించాడు.[56] ఈప్రకారం అశ్వమేధయాగాన్ని నిర్వర్తించారు.

(౨) అశ్వశాలా పర్యవేక్షణ :

ఋతుపర్ణుని అశ్వశాలకు నలుడు [బాహుకుడు] అశ్వశిక్షకుడుగా ఉన్నాడు.[57]

విరాటరాజు నకులుణ్ణి [దామగ్రంథి] తన అశ్వశాలకు

"..............సశ్వములం బరికించి యున్కి యిం
పేని తురంగశాలలకు నెల్లను ముఖ్యుఁడ వై తదీయ నా
నానియతిఁ బ్రకారకరణంబులఁ ద్రిమ్మరుచున్నవారి ము
న్నే నెటు లట్ల నీ వరసి యిచ్చ మెయిం బని గొమ్ము నెమ్మి
తోన్"[58]

అని చెప్పి అశ్వశాల లన్నింటికి అధికారిని చేసి, మాఅశ్వపరివారమంతా నా అధీనంలో ఉన్నట్లే నీఅధికారంలో ఉంటారని చెప్పాడు.

సహదేవుణ్ణి [తంత్రీపాలుడు] విరాటరాజు ఆలమంద లన్నింటిపైనా అధికారిగా నియమిస్తూ, ఆలకాపర్లందరూ నీకింద పని చేస్తారని చెప్పి, నాలాగే నిన్ను కూడా గౌరవిస్తారని చెప్పాడు.[59]

పరిపాలనా నిర్వహణకు సంబంధించిన సూత్రాల్ని సింహావలోకనం చేసి ఈఅంశాన్ని ముగిస్తాను.

1. పరిపాలనా వ్యవహారాలను, అధికారాలను రాజేస్వయంగా పర్యవేక్షించాలి.

2. రాజు చేపట్టిన ఏపనైనా అసంపూర్తిగా వదిలిపెట్టరాదు. కాబట్టి అతడు చేపట్టిన పనులన్నింటిని పూర్తి చెయ్యాలి. రాజు ఆలస్యాన్ని పరిహరించాలి.

3. తనలక్ష్యాన్ని సాధించుకోవడానికి సమర్థులైన వ్యక్తులను రాజు నియమించాలి. మతవిషయాల్లో భక్తివిశ్వాసాలు గలవారిని, అంతఃపురాన్ని రక్షించ

56. అశ్వమేధ.4.143; 57. అరణ్య.2.159; 58. విరాట.1.271; 59. విరాట.1.288.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

డానికి నపుంసకులను, క్రూరకార్యాలు నిర్వ ర్తించడానికి క్రూరప్రవృత్తికలవారిని రాజు నియమించాలి. ఉత్తమ, మధ్యమ, అధమ తరగతులకు చెందిన వ్యక్తులను వారికి తగిన పనులయందు నియమించాలి.

4. అధికారుల మధ్య పరస్పరద్వేషాసూయలు పుట్టకుండా రాజు చూడాలి. అనేకమంది వ్యక్తులు ఆచరించే పనిలో ఏకాభిప్రాయం ఉండదు కాబట్టి రాజు ప్రత్యేకమైన విధులను అధికారులకు అప్పగించాలి. కాని రాజు ఆఅధికారులను నమ్మరాదు.

4.2.0. విత్తపాలనావ్యవస్థ :

రాజ్యంయొక్క సప్తాంగాల్లో కోశాగారం ఒకటి. అది రాజ్యంయొక్క శక్తికి మూలస్తంభం. రాజ్యం తన వ్రేళ్ళను కోశంద్వారా విస్తరింపచేస్తుందని ఆంధ్రమహా భారతం చెప్తున్నది. రాజ్యంయొక్క అభివృద్ధికి కోశాగారం మూలం కాబట్టి రాజు కోశాగారాన్ని జాగ్రత్తగా రక్షించడమే గాక ఇతోధికంగా దాన్ని అభివృద్ధి చేయాలి. కోశాగారం వల్ల రాజు విజ్ఞులైన పరిషత్తు సభ్యులను శక్తిమంతమైన సైన్యాన్ని, పుణ్యాన్ని సంపాదించగలుగుతాడు.

"అమాత్యే దండఆయత్తౌ దండేవై నయికీక్రియా।
నృపతౌ కోశరాష్ట్రే చ దూతే సంధి విపర్యయా"[60]

దండము సేనాధిపతి అధీనం. కోశం, రాష్ట్రంలేకపురం రాజాధీనాలు. రాజ్యానికి కోశమాధారమని గౌతముడు చెప్పాడు. రాజుయొక్క ఆదాయ వ్యయాల్ని కోశం స్వయంగా పరిశీలించాలని యాజ్ఞవల్క్యుడుఅభిప్రాయపడ్డాడు.

కోశాగారాన్ని రాజు స్వయంగా పర్యవేక్షించాలి. కోశాగారంలో ఎంత మిగులు ఆదాయం ఉందో ఎంతలోటు ఉందో రాజు తెలుసుకోవాలి. ఆదాయ వ్యయాల్ని పర్యవేక్షించే అధికారులను క్రమం తప్పకుండా రాజు కలుసుకుంటూ ఉండాలి. ధర్మవర్తనుడైన సమర్థుడైన మంత్రినిర్వహణలో కోశాగారం ఉండాలి. అతనికి నిజాయితీ తెలివితేటలు గల అధికారుల సహాయముండాలి.

60. మనుస్మృతి.7.65.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4.21. రాబడి-పన్నులు :

సిద్ధాంతరీత్యా రాజు భూభర్త. కాని ఆచరణలో భూమి యాజమాన్యం ప్రజలయొక్క వారసత్వపు హక్కులపై ఆధారపడి ఉంది. రాజు భూమికి అద్దె వసూలు చేయడు కాని, దానిరక్షణకోసం పన్ను విధిస్తాడు.

"పంచాశాద్భాగ ఆదేయో రాజ్ఞా పశుహిరణ్యయోః।
ధాన్యానామష్టమోభాగః షష్ఠో ద్వాదశ ఏవ వా"61

పశుహిరణ్యాలయందు పదవపాలు, ధాన్యంలో ఆరవ భాగంగాని, ఎనిమిదవ భాగంగాని, రాజు పన్నుగా గ్రహించాలి. భూమియొక్క ఉత్తమాధమ భేదాన్ని కర్షకుల శ్రమను రాజు గుర్తించాలని మనుధర్మశాస్త్రం చెప్తున్నది. విష్ణుధర్మసూత్రం ఆరవభాగాన్ని, గౌతమ ధర్మసూత్రాలు పదవభాగాన్ని పన్నుగా స్వీకరించాలని సూచించాయి.

సాధారణ పరిస్థితుల్లో రాజు ఆరవపాలు పన్నుగా గ్రహించాలి. అసాధారణ పరిస్థితుల్లో రాజుపన్నును హెచ్చింపవచ్చు. లేదా రద్దుచేయవచ్చు. కరువుకాటకాలయందు, రాజు పన్నురద్దు చేసి ప్రజలకు రక్షణ కల్పించాలి. శాంతిపర్వంలో ఆరవపాలు పన్నుగా గ్రహించాలని చెప్పబడింది.

జనకుడుఁ బోలెనర్మిలిఁ బ్రజం బరికించుచు షష్ఠభాగముంగొనునది.62

శ్రోత్రియుడైన బ్రాహ్మణుని నుండి రాజు పన్నుగా గ్రహింపకూడదని, ధర్మశాస్త్రాలన్నీ చెప్తున్నవి. శ్రోత్రియుడవటం చేత విప్రధర్మాన్ని విడిచి ఇతర వర్ణధర్మాల్ని పాటించే విప్రుడు పన్ను చెల్లించాలి. నేడు ఒకదురభిప్రాయం ప్రజల్లో రూఢంగా ఉంది. బ్రాహ్మణులనుండి పన్నువసూలు చేయరాదని పక్షపాతంతో ధర్మశాస్త్రకర్తలు వ్రాశారని. ఇది భ్రమమాత్రమే. షట్కర్మనిరతులై, తపశ్శరీరులై అరణ్యాల్లో నివసించే బ్రాహ్మణులనుండి మాత్రమే పన్నువసూలు చేయరాదని భారతం నొక్కిచెప్పింది.

ప్రజలను మోసగించి ధనార్జనం చేసే వ్యక్తులపై ద్విగుణీకృతంగా పన్నులు విధించి కోశాభివృద్ధి చేసుకోవాలని ఆంధ్రమహాభారతం స్పష్టంగా చెప్పింది.

61. మనుస్మృతి. 7.130; 62. శాంతి. 2.283.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పన్నులను విధించడంలో ప్రజలనాలోచించి వారి అనుమతి ననుసరించి వసూలు చేయాలి. పన్నులరాబడి కోసం అధర్మం పొంత పోగూడదు.

"ధనమునకై ధర్మముదెస
ననాదరము సేసెనేనియానృపతికి న
ద్ధనమును జెడు, దుర్యశముం
బనుగొనుఁ దుది దుర్గతియును బాటిలు ననఘా!"63

రాజులు పన్నులు స్వేచ్ఛగా విధిస్తే దుర్గతి కలుగుతుంది. దుర్గతి అంటే పదభ్రష్టత్వం కూడా ఇమిడి ఉందని తెలిసికోవాలి.

"న్యాయంబుతోడ వివిధో
పాయంబుల నర్ధములనుపార్జింపుము భూ
నాయక.........

న్యాయాన్ననుసరించి ప్రజల ఆమోదాన్ని పొంది పన్నులు వసూలుచేయాలి.

"ప్రజల చేత పశువుల యందును, పసిండి యందును ఏబదియగు అంశంబును. ధాన్యంబున దశమభాగంబును, భాండారంబుగా పుచ్చుకొని.64

కాబట్టి పన్ను వసూలు చేసేప్పుడు ఇష్టంవచ్చినట్లు గాక ఆదాయాన్ననుసరించి పన్ను వసూలు చేసే పద్ధతి చెప్పబడింది.

భండారాన్ని వృద్ధిచేసే పద్ధతుల్ని భీష్ముడు ధర్మరాజుకు తెలియజేశాడు.

పన్నులు వేసేటప్పుడు ప్రజలకావిషయం ముందుగా ఎఱింగించి, వారి యనుమతి పొంది, వసూలు చేయాలి. ప్రతి వస్తువుపైనా పన్ను విధింపరాదు. పన్నులు రాబట్టగల స్థలాలు కొన్ని మాత్రమే ఉన్నవి.

"విను కర్షకులును వణిజులు
ననఘా! గోరక్షకులు ధరాధీశునకున్
ధన మొదఁగూడెడు చోటుల
ననేకవిధములకు నెల్ల నాద్యస్థలముల్"65

63. శాంతి2.409. 64. శాంతి2.258; 65. శాంతి.2.391;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంపదకు ఆధార భూతములైన కర్షకుల్ని, వణిజుల్ని, గోరక్షకుల్ని రాజు రక్షిస్తూ తన కోశాన్ని అభివృద్ధి పరచుకోవాలి. ప్రజల్ని పీడించక వారికి ఏమాత్రం బాధ కలగకుండా జలగ రక్తం పీల్చినట్లుగ రాజు ప్రజలనుండి పన్నులను గ్రహించాలి. దీన్ని బట్టి వ్యాపారం, గోరక్షణ, వ్యవసాయం చేసేవారలనుండి పన్నులను రాబట్టాలని ఊహింపవగిఉంది. ఆ కాలంలో భారతదేశంలోని ప్రధాన వృత్తులు జీవితాధారాలు ఈ మూడే కాబట్టి వాటినుండి పన్నులు రాబట్టాలని నిర్వచింపబడింది.

"యథాల్పాల్ప మదన్త్యాద్యం వా ర్యోకోవత్సషట్పదాః।
తథాల్పాల్పో గ్రహీతవ్యో రాష్ట్రా ద్రాజ్ఞాబ్దికః కరః"66

జలగ రక్తాన్ని, ఆవుదూడ పాలను, తుమ్మెద మకరందాన్ని ఎట్లా స్వల్ప స్వల్పంగా స్వీకరిస్తుందో అదేవిధంగా రాజు ధన విచ్ఛేదం కాకుండా ప్రజలనుండి పన్నును స్వీకరించాలని మనుస్మృతి.

దండించ దగినవారిని సమయంలో దండించి వారి సంపదలను మహీపాలుడు గ్రహించాలి. ప్రజలపట్ల రాజు దయాపరుడై ప్రవర్తింపాలి.

ప్రజలు గోవుపంటివారు. తోటవాడు కుసుమ ఫలాన్ని కోసేట్లు రాజు పన్నులను గ్రహించాలి. అట్లాగాక వనాలను నఱికి బొగ్గుచేసినట్లు చేస్తే భూమి పాడౌతుంది. శాంతి పర్వంలో

"కోరి తోఁటవాడు కుసుమఫలంబులు
గోయునట్లు రాజు గొనఁగవలయు;
నవ్వనములు నఱికి యంగారములు సేయు
భంగి యైన భూమి పాడుగాదె?"67

వ్యాపారాలు వృద్ధి అవుతున్న కొద్దీ పన్నులు కూడా వృద్ధిచేయవచ్చు. ఎప్పుడూ ఒకే పద్ధతిలో పన్నులు వసూలు చేయడం రాజనీతి కాదని ఈ విధంగా నిశ్చయించారు.

"అరయుటఁ బ్రజవర్ధింపఁగ
నరి యేటేటం బ్రవృద్ధ మౌనట్టులుగా

66. మనుస్మృతి.7.129; 67. శాంతి2.300.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నరపతికిఁ గొనఁగవచ్చు
న్వెరవులఁ బెంపంగఁ జాల నెఱయు ధనంబుల్"68

దీన్నిబట్టి అవసరసమయాల యందు వెరవులుకూడా వృద్ధి నొందించటానికి అవకాశం ఉందని ఊహించవచ్చు.

ఈ విధంగా వసూలు చేసిన పన్నుల్ని వినియోగించడానికి కూడా మార్గాలు నిర్ణయింపబడ్డాయి. ప్రజలవల్ల రాబట్టిన ధనాన్ని రాజు తన భోగాలననుభవించ డానికి కాక, వ్యవసాయాభివృద్ధికీ, సేనలను పోషించడానికీ, విద్యావంతులను పోషించడానికి రాజకార్య నిర్వహణకు మొదలైనవాటినే ఉపయోగించాలని భీష్ముడు ధర్మరాజుకు

"ధనములకు ధాన్యములకు నుత్పత్తి తలము
లయినవాని కించుకయును హానిగాక
యుండఁ దనకును బండార మొదవఁ దగు ను
పార్జనము సేయవలయు భూపాలకుండు."69

కేదారాలు పండితే రాజుకు ధనం వస్తుంది. కాటకాలు మొదలైన బాధలు తొలగి పోతాయి. కాబట్టి వాటిని సరిగా చూస్తుండాలని హెచ్చరింపబడింది.

ధర్మమార్గాన పన్నులను ప్రజలనుండి గ్రహిస్తూ యథావిధిగా ప్రజల్ని పాలించే రాజు ధర్మాధర్మాల రెంటినీ అనాయాసంగా సాధిస్తాడు. రాజు అర్థశాస్త్ర రహస్యార్థ విదుడై ఉండాలి. శాస్త్రవిహితం కాని పన్నులను ప్రజలనుండి వసూలు చేయరాదు. అట్లాచేస్తే క్రమంగా రాజు నాశనం చెందుతాడు. పాలు అధికంగా కావాలని ఆవు పొదుగును కోసేవాడు బుద్ధిహీనుడుగదా! కోశబలమే రాష్ట్రానికి మూలాధారమని భావించి పన్నుల కోసమే ప్రజల్ని పీడించేరాజు ద్రోహం చేసిన వానితో సమానం. రాజు ప్రజల యెడ్డ ఉపాయంగా మెలగాలి. అట్లా ప్రవర్తిస్తే ఉర్వి కామధేనువులాగా రాజు కోరిన కోరికలు అందిస్తుంది. పరిశీలిస్తే రాష్ట్రంగోవు వంటిది. అవిరామంగా పిదికితే గోవు ఎందుకూ పనికిరాదు. పన్నులు ఎక్కువగా వేసి వసూలు చేయడం మొదలుపెడ్తే ప్రజలుకూడా అంతే. అమితంగా ప్రజల్ని

68. శాంతి2.394; 69. శాంతి2.392;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పీడిస్తే వారు క్రియావిముఖులై పోతారు. అమితంగా ప్రజల్ని పీడించక కన్నబిడ్డల వలె రక్షించాలి.

పువ్వులను పీడించక భ్రమరం మధువును గ్రోలుతుంది. పాలు పితికితే వాడు పొదుగును మాటిమాటికీ కొట్టి బాధింపక ఉపాయంగా పాలు పిండుకుంటాడు. ఆడుపులి తననోట పిల్లల్ని కరచుకొని ఒకచోట నుండి మరొక చోటుకు తీసుకొని పోతుంది. ఆ విధంగా తీసుకొని పోవడంలో తన దంతాల చేత పిల్లలకు ఒకింత బాధా కలగనీయదు. రాజు మృదువుగా సంభాషిస్తూ ప్రజల నుండి పన్నులను వసూలు చెయ్యాలి. అకాలంలో పన్నులు వసూలు చేయరాదు. ప్రజలనుండి పన్నులను అధికంగా తీసికోవాల్సి వస్తే అట్లెందుకు చేయవల్సి వచ్చిందో ప్రజలకు నచ్చ చెప్పటం అత్యవసరం. శాంతిపర్వంలో ప్రజలనుండి పన్నులను వసూలు చేయడంలో రాజు మిక్కిలి జాగరూకత వహించాలని చెప్పబడింది.

"అరి మిగుల(గొనుట గ్రేపుల(
బొరిమాలం బిదికినట్లు భూవర కడుపున్
వెరవున్న బెనిచినయట్టగు
నరపతి ప్రజచేత నప్పనము దగ(గొనినన్"[70]

రాజు పన్నుల భారాన్ని అధికం చేయదలచుకుంటే ఎద్దులపై బరువును మెల్ల మెల్లగా వేసినట్లు ప్రజలకు పన్ను అధికం చేస్తున్నారనే భావం కలగకుండా ఉండేట్లు ఒక్కసారి పెంచకుండా క్రమంగా దశలవారిలో కొంచెంగా పన్నులను పెంచాలి. రాజు ప్రజలయెడ దయాపరుడై ఉండాలి. అధికంగా పన్నులు వేయడం ప్రమాదానికి దారి తీస్తుంది. కాబట్టి ఆ పని రాజు మానెయ్యాలి. పన్నులను విధించే విషయంలోను, వసూలుచేసే విషయంలోను పైన స్పష్టంగా ప్రతిపాదించిన సూత్రాలను అనుసరించాలి.

యుధిష్ఠిరుడు ద్యూతంలో బ్రాహ్మణుల ఆస్తిని మినహాయించి రాజ్యంలో సర్వస్వాన్ని కుదువ పెట్టాడు.[71]

బ్రాహ్మణ ధనాన్ని మినహాయిస్తే రాజుకు రాజ్యంలో ఉన్న అన్నింటిపై

70. శాంతి2.389; 71. సభా2.195

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యాజమాన్యం ఉందని వైదిక సంప్రదాయబద్ధమైన భారతం సమర్థిస్తున్నది. పన్నులు ధన రూపంలోను, వస్తురూపంలోను వసూలు చేయబడేది.

ఆంధ్రమహాభారతంలో ఈ క్రింది సూచించిన నాణాలు ఉపయోగించినట్లు తెలుస్తున్నది.

1. నిష్కము [సభా 2.177] 2. సువర్ణము [సభా 2.177]

3. గద్యాణము [అరణ్య 2.159] 4. వరహా [అరణ్య 2.159] ఈనాణాలు ప్రాచీన భారత దేశంలో సుప్రసిద్ధాలని ఊహించవచ్చు.

4.2.2. రాజ్యంలో రాబడి వచ్చేవనరులు :

రాజ్యంలో రాబడికి ఆధారమైన మిగిలిన వనరులను గూర్చి పరిశీలిద్దాం.

1. కప్పాలు :

కోశాగారాన్ని అభివృద్ధి చెయ్యడానికి ఇతర రాజులనుండి కప్పాన్ని గ్రహిస్తానని అర్జునుడంటాడు. రాజ్యంలోని సామంతరాజులు కట్టే కప్పంవల్ల రాబడి వస్తుందని దీనివల్ల స్పష్టమౌతుంది. యుయుత్సుడు పరాజితులైన రాజులనుండి కప్పాన్ని వసూలు చేశాడు. చాలమంది సామంతరాజులు పాండవ కౌరవులకు నియమంగా కప్పాలు చెల్లిస్తూ విలువైన సేవలు చేసేవారు.

2. బహుమతులు-కానుకలు :

స్వేచ్ఛగా ప్రజలిచ్చే బహుమతులు, ఇతర రాజులిచ్చే కానుకలు, రాజు యొక్క ఆదాయానికి ఆధారం. పాండుమహారాజుకు పరాజితులైన రాజులు "నానావిధోపాయనములు" ఇచ్చారు.

"లలితహయద్విపంబుల విలాసినులన్ మణిరౌప్యకాంచనా
వలుల నజాదిగోమహిషవర్గములన్ బహుభూషణంబులన్
బలువిడిఁ గప్పముల్ ధరణిపాలురచేఁ గొని నూఱువేల్గజం
బులఁ బెటికించి తెచ్చెఁ గురుముఖ్యుఁ డకుప్య ధనమ్ము
లిమ్ముగన్"72

72. ఆది. 5.39.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇంకా సహదేవుడు దక్షిణ దిగ్విజయానికి వెళ్ళి జంభకునివద్ద "ఉత్తమ గజహయరత్న తతులుగొని" నట్లు సభాపర్వంలో చెప్పబడింది.[73]

ధర్మరాజు మయసభాప్రవేశం చేసిన సందర్భంలో రాజులు

"మదమాతంగ తురంగ కాంచనల సన్మాణిక్య గాణిక్య సం[74]
పద లోలిం గొని వచ్చి యిచ్చి ముద మొప్పం గాంచి సేవించిరి"

3. కొల్లగొట్టినధనం :

శత్రువులయొక్క ధనాన్ని రాజు కొల్లగొట్టవచ్చని చెప్పబడింది. ప్రాచీన భారతదేశంలో ఓడిపోయిన రాజుయొక్క ఆస్తిని జప్తుచేయటం తరచూ జరుగుతుండేది.

విరాట రాజుయొక్క గోధనాన్ని, ఆభరణాల్ని కొల్లగొట్టడానికి విరాటుని రాజ్యంపైకి కౌరవులు, సుశర్మ రాజకీయ కారణాల దృష్ట్యా దండయాత్రచేశారు. ఓడిపోయిన రాజులనుండి భీముడు అపారధనరాశులను సేకరించాడు.

4. గుప్తధనం :

ప్రాచీనభారతంలో ముఖ్యమైన రాజవంశాలు తమ సంపదను రహస్య స్థలాల్లో దాచిపెట్టే ఆచారముంది. ఈవిధంగా దాచిపెట్టబడ్డధనం రాజుకు ఒక ప్రత్యేక నిధిగా ఉపయోగించేది.

మరుత్తుడు గొప్పయజ్ఞం చేశాడు. బంగారపురాశులు బ్రాహ్మణులకు దానం చేశాడు. ఆబంగారం ఇంతాఅంతా అనిచెప్ప తరంకాదు. ఎంతోబంగారం తమ ఇళ్ళల్లో పట్టినంత ఉంచుకున్నారు బ్రాహ్మణులు. తక్కినదంతా నిధిగా ఒక ఇమ్మైన చోట దాచిపెడుతూ వచ్చారు.

"మానవేంద్ర యమ్మహానిధానము దెచ్చి
వలసినట్లు నీవు వ్యయము సేయు
మనిన ధర్మతనయుఁ డతఁ డెట్లుపార్జించె"[75]

73. సభా.1.247; 74. సభా.1.19; 75. అశ్వమేధ.1.15.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అశ్వమేధ యాగానికి అధనాన్నిపొంది ధర్మరాజుయాగాన్ని చేశాడు.

దుర్యోధనుని మరణానంతరం పాండవులు దుర్యోధనుని భాండాగారాన్ని వశంచేసుకున్నారు.[76]

పైన చెప్పిన ఆధారాల ప్రాతిపదికపై రాజ్యంలో శాంతి సుస్థిరత నెలకొన్న సమయంలో కోశాగారాన్ని పెంపుచేయడం, తగిన ధనాన్ని భర్తీచేయటం జరుగుతుంది.

4.2.3. విత్తపరిపాలనకు సంబంధించిన సూత్రాలు :

I. రాజ్యంయొక్క సంవత్సరాదాయాన్ని మించిన వ్యయం ఉండకూడదని కోశాగార నిర్వహణలో మొదటి సూత్రం. ఈఅంశానికి సంబంధించి చక్కని ఉపదేశరూపకమైన కథ అరణ్యపర్వంలో ఉంది.[7]

అగస్త్యమహర్షి లోపాముద్రను సంతృప్తిపరచడానికి ధనం కావాల్సి వచ్చింది. శ్రుతపర్వుడ్ని, బ్రధ్నశ్వుడిని, త్రసదస్యుడ్ని మీరు పోషిస్తూ ఉన్నవాళ్ళకి ఇబ్బంది కలగకుండా మీఆదాయంలో ఏమైనా ధనం మిగిలిఉంటే దాన్నివ్వమని అగస్త్యుడు కోరాడు. వారంతా వారి ఆదాయవ్యయాలు సమంగాఉన్నవని చెప్పి మహర్షి కోరికను తీర్చలేక పోయారు. ఈకథకు చారిత్రకాధారం లేకపోయినా ఇది రెండు ముఖ్యమైన విషయాల్ని సూచిస్తున్నది.

1 కోశాగార నిర్వహణ క్రమ పద్ధతిలో ఉందని, ఆదాయవ్యయాలు సమానంగా ఉన్నాయని తెలుస్తున్నది.

2. నిల్వనిధిని సమకూర్చలేని కోశాగార నిర్వహణకు సంబంధించిన లోపాన్ని ఈఉపాఖ్యానం బహిర్గతం చేస్తున్నది.

II. రాజు తన ఆదాయంలో కొంతభాగాన్ని నిల్వచెయ్యాలి. కోశాగారం యొక్క ఆదాయవ్యయాల్ని సమానంగా చూచుకుంటూ నిల్వనిధిని సిద్ధంచేసుకోవాలనేది విత్తపరిపాలనలో రెండవసూత్రం.

---

76. శల్య.2.349; 77. అరణ్య.2.336.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అధర్మవర్తనులైన వారినుండి ధనాన్ని వసూలుచేసి ధర్మవర్తనులకు పంచి పెట్టాలి. ఇది కోశాగారం యొక్క వ్యయానికి సంబంధించిన చక్కని దృక్పథాన్ని ఏర్పరుస్తున్నది.

రాజు ప్రజల లౌకిక పారలౌకిక జీవనాన్ని మెరుగు పర్చాలి. అంతేగాక బ్రాహ్మణులకు, ఋషులకు వారి ఆశ్రమాలకు తోడ్పడాలి.

రాజ్యంలో ధనవంతులు ప్రముఖపాత్ర నిర్వహిస్తారు కాబట్టి రాజు వారికి తృప్తిని కలిగించి ప్రజావసరాల్ని ఏర్పాటు చేయటం వారిసహకారాన్ని పొందాలని చెప్పబడింది. రాజుయొక్క ధనం ఉత్తమధ్యేయాన్ని సాధించడానికి ఉపయోగ పడాలని నారదుడు సూచించాడు.

4.3.0 న్యాయపాలనా వ్యవస్థ :

రాజ్యం న్యాయపరిపాలనపై ఆధారపడి ఉంది. కాబట్టి ఓటమి చెందిన రాజు కూడా న్యాయపరిపాలనా సాధనాల్ని రక్షించాలని భారతం చెప్తున్నది. న్యాయపరిపాలన రాజుయొక్క ముఖ్యకర్తవ్యం. న్యాయపరిపాలనలో రాజు నిష్పాక్షికుడైన యమునివలె ఉండాలి. వివాదపడి న్యాయంకోసం వచ్చినవారికి స్వార్థపూరితుడై సరియైన న్యాయం చేకూర్చకపోయిన నృగుడు యమునిచే తొండగా శపింపబడ్డాడు.[78]

4.3.1. రాజు-న్యాయపాలన :

రాజు న్యాయపరిపాలనకు శిఖరాయమానుడు. రాజుకు దోషులను క్షమించే విశేషాధికారం ఉంది.

రాజ్యంలో పునర్విచారణ చేసే ధర్మాసనమైన రాజ్యసభకు రాజు అధ్యక్షుడుగా ఉంటాడు. రాజు స్వయంగా విజ్ఞులతో సంప్రదించి తన సభలో న్యాయాన్యాయ విచారణ చేస్తాడు.

ఉదాహరణకు : మాండవ్య మహర్షి రాజుచేత శిక్షింపబడ్డాడు.[79] సుద్యుమ్న రాజు మహర్షి లిఖితుడ్ని శిక్షించాడు.[80]

78. అనుశాస.2.435; 79. ఆది.4.264-268; 80. శాంతి. 1.163.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ రెండు సందర్భాల్లోను జాగ్రత్తగా విచారణ జరిపి ఋషులను శిక్షించారు.

ధృతరాష్ట్రుని సభలో, ద్యూతసందర్భంలో యుధిష్ఠిరుడు తానోడినన్నోడెనా? నన్నొడ్డి తానోడెనా? అని ద్రౌపది ప్రశ్నించి, తన్నీవిధంగా సభలోకి లాక్కొచ్చి అవమానించటం న్యాయసమ్మతమేనా యని అక్కడి సభ్యులను ప్రశ్నించింది.

ఆపదల్లో ఉన్నవారు ధర్మబద్ధమైన హక్కుల వివరణకోసం సభ్యులకు విన్నవించుకోవచ్చని విదురుడు చెప్పాడు. అలాంటప్పుడు సభ్యులు సత్యాన్నే పలకాలని కూడా చెప్పాడు. ద్రౌపది అడిగిన ప్రశ్నకు విదుర, భీష్మ, ద్రోణ, వికర్ణ, దుర్యోధన, కర్ణాది ప్రముఖ సభాసభ్యులు తమ అభిప్రాయాల్ని చెప్పారు. వారి అభిప్రాయాల్ని విన్న ధృతరాష్ట్రుడు ద్రౌపదిని పాండవుల్ని దాస్యంనుండి విముక్తలను చేశాడు.

విరాటపర్వంలో కీచకుడు ద్రౌపదిని వెంటాడినప్పుడు ద్రౌపది తన భంగపాటును విరాటునితో చెప్పుకున్నది.[81] కీచకుడ్ని శిక్షించటానికి సామర్థ్యం లేని విరాటుడ్ని ద్రౌపది దూషించింది. అప్పుడు విరాటుడు

"........కీచకుం గినియఁగాఁ దగు సత్త్వము లేమిఁ జేసి సాం
త్వనములు వల్కి రోషభరితస్థితిఁ గంపితమూర్తి యైన యా
తనిమదికుందు వాపిన నతండును పోయె"[82]

దీన్నిబట్టి రాజు అన్నివిషయాల్ని చాలా జాగ్రత్తగా పరిశీలించి, విజ్ఞులను సంప్రదించి తనసభలో న్యాయనిర్ణయం చేస్తాడని స్పష్టమౌతున్నది.

4.3.2. న్యాయాధికారుల అర్హతలు :

వినయం, ఆత్మనిగ్రహం, ధైర్యం, చిత్తశుద్ధి, సత్యసంధత, వివేకం, లోకజ్ఞత, పాండిత్యం, సద్వృత్తం, మొదలైనవి న్యాయాధికారులకు అర్హతలుగా నిర్ణయింప బడ్డాయి.

81. విరాట.2.140; 82. విరాట.2.144.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4.3.3. చట్టం-ఆవిర్భావం :

ఆంధ్రమహాభారతాన్ననుసరించి చట్టానికి మూడు విధాలైన ఆధారా లున్నాయి.

1 చట్టం ధర్మానికి ఆధారం.[83] వ్యవహారం ధర్మంపై ఆధారపడిఉంది. వేద ధర్మాన్నాచరించటం, నీతిఅనే రెండభిప్రాయాల్ని నొక్కి వక్కాణిస్తున్నది.

2. న్యాయస్థానానికి వెళ్ళిన ఇద్దరు వివాదగ్రస్తుల వివాదంపై ఇవ్వబడ్డ తీర్పులనుండి న్యాయశాస్త్రం ప్రారంభమై క్రమక్రమంగా అభివృద్ధి చెందింది.

పౌరమతాతీత వివాదుల నుంచి వ్యవహారచట్టం ఉత్పన్న మౌతుందని డా॥ జయస్వాల్ చెప్పిన అభిప్రాయం సముచితంగా ఉంది.[84]

వ్యవహార చట్టం రాజుయొక్క అధికారంనుండి ఉద్భవించి, ఆయన అధీనంలో ఉంటుంది. అది ప్రయోగంలో సాక్ష్యాలచేత నిర్ణయింపబడుతుంది. దానికి దండనాధికారం ఉంది. రాజ్యపరిపాలన పరమేశ్వరుని చేత రాజుకు నియమింపబడ్డ పవిత్రమైన కర్తవ్యం కాబట్టి మతాతీతమైన చట్టాలు వేదధర్మంపై ఆధారపడ్డ ధర్మసూత్రాలంతటి పవిత్రాలని భారతం చెప్తోంది. శిక్షాస్మృతి రాజుకు బలాన్నిస్తుంది.

3. కుటుంబ సంప్రదాయాలనుండి, శ్రేష్ఠులైన పెద్దల ఆచారాల ననుసరించి చట్టం పుట్టింది. సాంఘిక ఆచారవ్యవహారాల్లో ఆచారము, సదాచారమనేవి ఇమిడి ఉన్నాయి. తనపరిపాలనలో ఉన్న విభిన్నజనుల యొక్క వివిధమైనసంప్రదాయాలను ఆచారాలను రాజు సహనంతో అంగీకరించాలి. కుటుంబాలకు సంబంధించిన ఆచారాలను కేకయరాజు పరిహరించలేదని చెప్పవచ్చు.[85]

న్యాయసూత్రాలు ముల్లోకాల్ని భరించి మానవునికి సుఖాన్ని ప్రసాదిస్తవని శాంతిపర్వంలో చెప్పబడింది. శిక్షాసూత్రాలు మానవునిచేత తనకర్తవ్యాన్ని నిర్వహింప చేయటానికి అతని ఆస్తిని రక్షించడానికి ఏర్పడ్డాయి. న్యాయంగా తన రాజ్యంలోని చాతుర్వర్ణ్యాలవారు శాంతియుతంగా జీవించడానికి రాజు శిక్షాస్మృతిని అమలు పరుస్తాడు.

83. శాంతి.3.111; 84. Manu & Yajna Valkya A Comparison and Contrast-A treatise on basic Hindu Law, p.13;85. శాంతి.2.339-361.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4.3.4. న్యాయపరిపాలనాసూత్రాలు :

భారతీయ రాజ్యంలో న్యాయపరిపాలన ఈక్రింది సూత్రాల ననుసరించి పాలింపబడేవి.

1 వివాదానికి సంబంధించిన విషయంలో యథార్థాన్ని జాగ్రత్తగా పరిశీలించాలి. సాక్ష్యాన్నాధారంగా చేసుకొని రాజు వివాదాల్లో తీర్పునివ్వాలి. ఒకపక్షంవారు బలహీనమైనవారై తమవాదానికి బలమిచ్చే సాక్ష్యాలు లేనప్పుడు రాజు వారి తగాదాలను పరిష్కరించేటప్పుడు ఎంతో ఉదారత ప్రదర్శించి జాగ్రత్తగా నిర్ణయించాలి. సరియైనవిచారణ చేయందే శిక్షించరాదు. న్యాయం రుజువైన తర్వాతనే శిక్ష విధించాలి.

2. న్యాయాధికారులు శిక్షస్మృతి సూత్రాల ననుసరించి నేరస్తులను శిక్షించడమూ వదిలివేయడమూ చేయాలి. నేరం చేసిన దానికి తగినట్లుగా విధించే శిక్ష ఉండాలి. ఇష్టంవచ్చినట్లు శిక్షలు విధించటం నిరసింపబడింది. శంఖలిఖిత పద్ధతిపై న్యాయచట్టం ఆధారపడిఉంది.[86] ప్రాచీన భారతంలో శంఖలిఖితులు న్యాయ చట్ట నిర్మాతలు.

చట్టంపైన, న్యాయంపైన వర్ణాశ్రమవ్యవస్థ యొక్క ప్రభావం కన్పడుతుంది.

శిక్షపరిధినుంచి బ్రాహ్మణులను పరిహరించే విషయంలో ఆంధ్రమహాభారతంలో పరస్పర విరుద్ధంగా చెప్పిన సందర్భాలున్నాయి. ఒక సందర్భంలో శిక్ష పరిధినుండి బ్రాహ్మణులు పూర్తిగా పరిహరింప బడ్డారని చెప్పబడింది. "బ్రాహ్మణో నహంతవ్యః" అని రూఢి. మరొక సందర్భంలో

"శాంతుడు గా కని నాయుధ
వంతుడై కవియు విప్రు వసుధేశుడు వే
దాంతి నయిన హింసించుట
యెంతయు ధర్మంబు శ్రుతులు నిట్లని చెప్పున్"[87]

86. శాంతి.1.165; 87. శాంతి.2.175.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"గురుతల్పగు భ్రూణహనున్
నరేంద్రవిద్వేషి బ్రాహ్మణఘ్నునిఁ బెలుచన్
ధరణి వెడల నడువవలయు
శరీరనిగ్రహము సేయఁజన దెయ్యెడలన్"88

శాంతుడు కాక, యుద్ధంలో ఆయుధం పట్టుకుని ఎదుర్కొన్న బ్రాహ్మణుడ్ని వాడు వేదాంతం చదివిన వాడైనా సరే, చంపడమే ధర్మం. వేదాలుకూడా ఈప్రకారంగానే చెప్పాయి. గురుపత్నీగతుడు భ్రూణహత్యచేసినవాడు, రాజుతో విరోధం తెచ్చుకున్నవాడు, బ్రాహ్మణుడ్ని చంపినవాడూ, బ్రాహ్మణుడైనా సరే దేశ బహిష్కారం చెయ్యాలిగాని శారీరక దండన వేయరాదు.

విరాటరాజు కంకుభట్టైన ధర్మరాజుకు తన కొలువులో ఆశ్రయమిచ్చి

"నాయనుచరులం దెవ్వఁడు
మీయెడ భయభక్తిలేక మిగిలి మెలఁగెనే
నా యధముని దండితుఁగాఁ
జేయుదు నతఁ డెంతయుం బ్రసిద్ధుం డయినన్"89

అని చెప్తాడు. రాజు తన గురువునైనా సరే శిక్షించాలి. న్యాయపరిపాలన కేవలం రాజుయొక్క అధీనంలో ఉంటుందని ఈసందర్భంలో గ్రహించాలి.

బ్రాహ్మణులకు ఇవ్వబడ్డ శిక్షల్లోకల్లా అతి కఠినమైంది దేశబహిష్కారమే.

4.3.5. శిక్షలు-పరిణామం :

ప్రాచీనకాలంలో మనుష్యులంతా సత్యాన్నే మాట్లాడుతూ, ధర్మపరులై ఉన్నప్పుడు నేరాన్ని అంగీకరించకపోవడం, ఒక శిక్షలాంటిది. తిరస్కారం, దూషణ, అపరాధశుంకాలు, ఆస్తిని స్వాధీనంచేసుకోవడం, శారీరక దండనలు, మరణదండన మొదలైన శిక్షలన్నీ సంఘంలో పాపం, మోసం, పెరిగిన తర్వాత పరిణామం చెందాయి.

88. శాంతి.2.176; 89. విరాట.1.201.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తప్పుకు తగినట్లు శిక్ష ఉండాలి. కళ్ళతో దండించడం, నోటితో దండించడము, జరిమానా వెయ్యడము, దెబ్బలు కొట్టడము, మరణదండన విధించడము, ఈ ప్రకారం తప్పుల హెచ్చుతక్కువలను బట్టి శిక్షలు వెయ్యాలి. చంపదగినంత తప్పుచేస్తే చంపితీరాలి. రాజుకు ఆప్తుడనీ, బంధువని, అన్నదమ్ములని, కొడుకని దుష్టుని మీద మన్నన ఉండటం పాపం.[90]

దొంగతనం చేసిన కారణంగా మాండవ్య ఋషిని "పురంబు వెలుపల శూలప్రోతుంజేయించిన"[91] విధంగా కొరతవేశారు. లిఖితుని చేతులు నరికి వేశారు.[92] మాండవ్యమహర్షి నిజంగా దొంగతనం చెయ్యలేదు. కాని పరిస్థితుల సాక్ష్యాధారాం వల్ల దొంగతనం చేసినట్లు నిర్ణయించి శిక్షించారు. దొంగలు దొంగిలించిన సొత్తును మాండవ్యుని సమీపంలో ఉంచి వెళ్లారు. రాజభటులు ఆ దొంగ సొత్తు మాండవ్యుని దగ్గరఉండటం గమనించి, ఋషిని ప్రశ్నిస్తే దానికి బదులు పల్కక మౌనంగా ఉన్నాడు. రాజభటులు అనుమానించి మాండవ్యమహర్షిని న్యాయసభకు తీసుకొని వెళ్లగా రాజు అతణ్ణి శిక్షించాడు.

పై ఉదాహరణలను బట్టి ప్రాచీనభారతంలో శిక్షలు కఠినంగా ఉండేవని సహేతుకంగా చెప్పవచ్చు.

4.3.6. మరణదండన :

ద్యుమత్సేన మహారాజుకు అతని కుమారుడైన సత్యవంతునకు మధ్య మరణ దండనకు సంబంధించిన సంభాషణ జరిగినట్లు శాంతి పర్వం ద్వారా తెలుస్తున్నది.[93]

మరణదండనకు భిన్నమైంది అహింసాభావం.మరణదండనను వ్యతిరేకించే సత్యవంతుని యొక్క అభిప్రాయం రెండు సిద్ధాంతాల నుండి విప్పన్నమైంది.

1. ఒకనేరస్తుడ్ని మరణదండన విధించడవల్ల రాజు పరోక్షంగా అమాయకులైన అతని తల్లిదండ్రులు, భార్యాబిడ్డలు మొదలైనవారిని శిక్షిస్తున్నాడు.

2. నేరస్తుడు తానుమారి సంఘంలో ధార్మికమైన జీవనం నడిపే వారిననుసరిస్తూ నైతికంగా జీవించే అవకాశాన్ని రాజు అతనికివ్వాలి. నేరస్తులకు మరణ శిక్ష

90. శాంతి.5; 91. ఆది 4.264; 92. శాంతి.1.165; 93. శాంతి.5.294-299.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విధించరాదని సత్యవంతుని యొక్క అభిప్రాయం. ద్యుమత్సేన మహారాజు మరణ దండన వల్ల కలిగే ప్రయోజనాన్ని వివరించాడు.

ఈ కలియుగంలోని మోసగాండ్రకు మరణశిక్ష విధించి అణిచివేయాలని రాజు చెప్తున్నాడు. కాని కొంతమంది నేరస్తులు యీ మరణశిక్షకుకూడా భయపడరు. ఈ ప్రకారం శిక్షలను విధించడంవల్ల కలిగే ప్రయోజనాల్ని భారతం వివరిస్తున్నది.

4.3.7. శిక్షలు-విభజన :

1. ప్రతిక్రియ :

దెబ్బతిన్న వ్యక్తి అనువైన సమయం చూచి, ప్రతీకార వాంఛాపరుడై ఎదురుదెబ్బ తియ్యాలి. అన్ని ప్రాచీన సమాజాల్లో పగ తీర్చుకోవడమనే ఉద్దేశ్యమే శిక్షకు ప్రేరణశక్తి.

మానవుడ్ని ఎవరు బాధిస్తారో వారిని తిరిగి బాధించాలి. ఎవడైతే దెబ్బ తీస్తాడో వాడ్ని ఎదురు దెబ్బ తియ్యాలి. ఎవడైనా హానిచేస్తే ప్రతీకారంగా హానికి హాని చెయ్యాలని అరణ్యపర్వంలో ద్రౌపదీ-ధర్మరాజులు క్షమ-ప్రతీకారాలకు మధ్య జరిగిన సంవాదం ద్వారా తెలుస్తున్నది. కాని ఇటువంటి విధానాన్ని అందరూ ఆచరిస్తే ప్రపంచమే నాశనమౌతుంది. శిక్షారూపంలో పగదీర్చుకోవడాన్ని గురించి చెప్పినప్పటికి ఆ మార్గాన్ని ఖండించినట్లు పైన జరిగిన సంవాదాన్నిబట్టి సంక్షిప్తంగా చెప్పవచ్చు.

2. పాపానికి తగ్గప్రాయశ్చిత్తం :

రాజు ధర్మాన్ననుసరించి ప్రజల్ని శిక్షించడం ద్వారా వారికి పాపవిమోచనం కల్గిస్తాడని భారతంలో అనేక సందర్భాల్లో చెప్పబడింది. ఈ విషయానికి సంబంధించిన ఉపాఖ్యానం శాంతి పర్వంలో ఉంది.[94]

94. శాంతి.1.159-169.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శంఖుడు, లిఖితుడు అనే ఇద్దరు సోదరు లుండేవారు. ఇద్దరూ ధర్మపరులు. వాళ్ళ ఆశ్రమంలో రకరకాల పండ్లచెట్లూ, పూలచెట్లూ అధికంగా ఉండేవి. ఒకనాడు అన్న శంఖుడు ఆశ్రమంలో లేనప్పుడు లిఖితుడువెళ్ళి ఒకచెట్టునుండి ఆరపగ్గిన పండ్లు కోసికొని తిన్నాడు. అది తెలిసిన శంఖుడు నన్నడగకుండా కొయ్యటం దొంగతనం కాబట్టి నీకు పాపం జుట్టుకుంటుంది. దీనికి ప్రాయశ్చిత్తంగా రాజుచేత శిక్షపొంది పాపం పోగొట్టుకోమని చెప్తాడు. లిఖితుడు సోదరుని సలహా ననుసరించి సుద్యుమ్నుడనే రాజు దగ్గరకు వెళ్ళి దొంగ తనమనే పాపానికి ప్రాయశ్చిత్తంగా తన్ను శిక్షించమని అర్థిస్తాడు. దానికి సుద్యుమ్నుడు అతన్ని క్షమించామన్నాడు. కాని లిఖితుడు శిక్షణ ఇవ్వాలని పట్టుపట్టటంతో అతనిచేతులు నరక బడ్డాయి. దోషంయొక్క పాపపరిహారార్థం శిక్షను వేడుకోవడం దాన్ని పొందడమనేది యీ ఉపాఖ్యానం ద్వారా స్పష్టంగా తెలస్తున్నది.

3. నిర్బంధించేశక్తి (లేక) భయపెట్టటం:

ప్రజలు దుర్మార్గమైన పనులు చేయకుండా ధర్మబద్ధమైన నడవడిని అలవరచు కొనేటట్లు రాజుప్రయత్నించాలి. సర్వప్రజలను ధర్మాభిరతులుగ చేయటానికి ధర్మమందాసక్తి, అధర్మమందు భయంకలిగించడమే రాజుయొక్క ప్రధానధర్మం.

4. సాంఘిక వ్యవస్థను పోషించి, ప్రజాజీవనంలో సుఖాన్ని పెంపొందింప చేయటం :

శిక్ష అనేది సాంఘిక వ్యవస్థకు మూలమై సంఘంలో శాంతిని నెలకొల్పుతుంది. అయితే దోపిడిగాండ్రు చట్టాన్ని వ్యతిరేకించి అనుభవంలో వాటిని అంగీకరిస్తారు. వారికి సంఘంలో ఎట్టి సంబంధమూ ఉండదు. కాబట్టి అట్టి దోపిడీగాండ్రను నాశనం చెయ్యాలి. లేకపోతే వారు ప్రపంచాన్ని నాశనం చేస్తారని రాజుకు హితవు చెప్పబడింది.

5. సంస్కరణసిద్ధాంతం :

ప్రజల్ని సంస్కరించి, సన్మార్గవర్తనులుగా చేయటానికి శిక్షఅనేది రాజు చేతిలో ఉన్న ఒకమంచి సాధనం. చట్టాన్ని ఉల్లంఘించే అనార్యుల్ని, దుష్టుల్ని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చట్టానికి విధేయుల్నిగా మార్చటం రాజుయొక్క కర్తవ్యం. ధర్మశాస్త్రానికి సంబంధించిన ఈ సంస్కరణసిద్ధాంతాన్ని సత్యవంతుడనే మహారాజు శాంతిపర్వంలో ప్రత్యేకమైన సందర్భంలో నొక్కి వక్కాణించాడు. దోషిని సన్మార్గంలో పెట్టటం కోసమే నేరానికి ఉచితమైన దండాన్ని విధించాలి. నేరానికి మించిన దండాన్ని విధించడంచేత యమధర్మరాజు మాండవ్య మహర్షి శాపంచేత విదురుడుగా పుట్టాల్సి వచ్చింది.[95]

95. ఆది. 6.102.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

5. యుద్ధ తంత్రం

5.0.0. (ఏ) యుద్ధతత్త్వం :

"పోరాటం" అనేది అనాదినుంచి మనుష్యుల తత్వంలోనే జీర్ణించిపోయిన స్వభావం. ఇందుకు సులభంగా గోచరించే కారణాలు రెండు. 1. ఆత్మరక్షణ 2. స్వయంవ్యాప్తి. మొత్తానికి తన్ను తానుకాపాడుకుంటూ వృద్ధిలోకి రావడానికి మానవుడు పోరాడే స్వభావాన్ని వ్యక్తం చేయడమే సూక్ష్మంగా రణరంగానికి రూప కల్పన ఇచ్చింది. ఈవిధానంతో అంటే మనిషితో మనిషి, తరువాత తెగలతో తెగలు, జాతులతో జాతులనుండి క్రమేపి రాజ్యాలతో రాజ్యాలు యీనాటివరకు యుద్ధాలు సాగిస్తునే వచ్చాయి.

భారతీయ రాజకీయ సిద్ధాంతం ప్రముఖంగా సైనిక శక్తిలో నమ్మకం మీద కొన్నిసందర్భాల్లో కుటిల రాజనీతి ప్రయోగం [Machiavellian] మీద ఆధార పడి ఉండేదని ఆచార్య ఆర్.జి.గెటెల్ అభిప్రాయం.[1] భారతరాజనీతిలో యుద్ధం చాలా ప్రముఖపాత్ర వహించింది. ఋగ్వేదకాలంలో దివోదాసుడనే రాజు కాలం నుండి క్రీ.శ15వశతాబ్దంవరకు ఉత్తరదేశం యావత్తూ యుద్ధాలతో మునిగి తేలింది. ప్రాచీన భారతరాజనీతిలో యుద్ధంచాలా ప్రముఖపాత్ర వహించింది. పాలించిన మహారాజులు, చక్రవర్తులు అంతా గొప్ప కీర్తికోసమో రాజ్యంకాంక్షతోనో, అఖండ మైన సిరిసంపదల కోసమో సమరాలు జరిపారు. చిన్న చిన్న మండలాన్ని జయించి కలుపుకోవటాన్ని దిగ్విజయ మనేవారు. మన దురదృష్టవశాత్తు ఎంతెంత పెద్ద పెద్ద ఘోరమైన యుద్ధాలు జరిగినప్పటికీ, మహాయోధు లెందరో ఉన్నప్పటికీ, ఆయుద్ధ తంత్రాన్ని తెలియజెప్పే చరిత్ర ఎవరూ వ్రాసి ఉండకపోవటం చేత-, పూర్వం మన దేశంలో సైన్యం, వారి ఆయుధాలు, తంత్రాలు, యుద్ధవిధానాలు. ఎట్లాంటివో తెలిసికొవడానికి ఖచ్చితమైన ఆధారాలులేవు. ఈఅధ్యాయంలో ఆంధ్రమహాభారతంలో చెప్పబడ్డ యుద్ధతంత్రాన్ని గూర్చి వివరిస్తాను.

ఈక్రింది మూడు కారణాలవల్ల ప్రాచీన భారతావనిలో తరచూ యుద్ధాలు జరుగు తుండేవని భావింపవచ్చు.

---

1. History of political thought : p. 27.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1. ప్రాచీన భారతదేశంలో అనేక రాజ్యాలమధ్య చెలరేగిన కలహాన్ని తేల్చుకోవడానికి యుద్ధమే ముఖ్యమార్గమయింది.

2. మండల సిద్ధాంతాన్ననుసరించి[2] ఏర్పడ్డ అంతర్ రాజ్యసంబంధాలు, రాజ్యంయొక్క విదేశీవిధానాలను నడిపించే నామమాత్రపు చక్రవర్తి వారిని తరచుగా యుద్ధ చేయుమని నిర్బంధించేవి.

3. క్షత్రియులు ఎప్పుడూ ధర్మయుద్ధాన్ని ఉదాత్త కర్తవ్యంగా భావించేవారు. అందువల్ల సైనికవ్యవస్థా నిర్వహణ, ఆయుధాలు, యుద్ధవిధానం, యుద్ధ ధర్మాల దృష్ట్యా ప్రాచీనభారతీయులు యుద్ధాన్ని సమగ్రమైన ప్రయోగకళగా, ప్రయోగశాస్త్రంగా అభివృద్ధి చేశారు.

5.1.0. భారతం-యుద్ధతంత్ర విజ్ఞానం :

ప్రాచీన భారతీయులు పంట పొలాన్ని బంటుపొలాన్ని సమానాదరంగా చూచేవారు. రణాన్ని యజ్ఞంగా రూపకల్పన చేయటం భారతీయ వాఙ్మయ పంథ తరచుగా కన్పిస్తుంది.

భారతీయుల యుద్ధ తంత్రవిజ్ఞానానికి మహాభారతయుద్ధం పరాకాష్ఠయని చెప్పవచ్చు. ఇంతదీర్ఘ వ్యవధి ఇంతసైన్యబాహుళ్యం ఏకత్రసమావిష్టులైన ఇందరు అతిరథ మహారథులు, ఇంత వ్యూహ విజ్ఞానం మరే ఇతర ప్రాచీన సంగ్రామమందూ మనకు కన్పించదు.

వేదయుగమందే యుద్ధతంత్ర బీజాలు మనకు కనబడతాయి. రుద్రుడు యుద్ధాధి దేవతగా వేదంలో కన్పిస్తాడు.

"నమస్తే రుద్ర! మన్యవ ఉతో త ఇషవే నమః నమస్తే అస్తుధన్వనే"

(ఓ రుద్రా! నీ కోపానికి నమస్కారం. నీ శరీరానికి నమస్కారం, నీ ధనస్సుకు నమస్కారం). దీన్నిబట్టి వేదకాలానికే ధనుర్వేద విజ్ఞానం నెలకొన్నదని తెలుస్తున్నది.

2. ఈ సిద్ధాంతాన్ని ఆరవ అధ్యాయమైన "అంతర్జాతీయ సంబంధాల"లో వివరించబడింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఋగ్వేదంలో దాశరాజ యుద్ధంలో రణసంబంధమైన ఎత్తుగడలు, దానికి ప్రతి విధానాలు, మనకు కన్పిస్తాయి. రామాయణంలో మహాయుద్ధ వర్ణన ఉంది. కాని అందు పాల్గొన్న వారిలో రామలక్ష్మణులు, రావణేంద్రజిత్తులు తప్ప, తక్కిన వారంతా ముక్కిడి మూకలనే చెప్పవచ్చు.

క్షత్రియ జాతి ప్రాధాన్యం-యుద్ధసాధనాలు - యుద్ధాంగాలు - యుద్ధయుక్తి-వ్యూహనిర్మాణ పాండిత్యం- అభివృద్ధి చెందటం మొదలైనవి మహాభారత యుద్ధానికి సంబంధించిన ముఖ్యలక్షణాలు. అయితే యుద్ధం ద్వారా విజయం సంపాదించడాన్ని ఎప్పుడూ ప్రోత్సహించలేదు సరిగదా మహాభారతం యుద్ధంవల్ల సాధింపబడ్డ విజయం క్షుద్రమైందని చెబుతోంది.

యుద్ధం ద్వారా రాజ్యాన్ని సంపాదించడంకన్నా భిక్షాటన చేసుకోవడం మేలని సంజయుడంటాడు. కాబట్టి విజయం నిశ్చయమని చెప్పలేనపుడు యుద్ధాన్ని తలపెట్టక పోవడమే మేలు. తన లక్ష్యాలను సాధించుకోవడం కోసం రాజు ఇతర రాజులతో శాంతి మార్గాలద్వారా సంధికి ప్రయత్నించాలి. తాను చేసిన ప్రయత్నాలన్నీ సఫలం కానపుడు అనివార్యమైతే తప్ప యుద్ధం చేయరాదని ఆంధ్రమహాభారతం అనేక స్థలాల్లో హితోపదేశం చేసింది.

క్షత్రియుడు యుద్ధకర్మకై సృష్టింపబడ్డాడు. యుద్ధమే క్షత్రియుల మనుగడకు ఆధారం. శ్రమించడం పురుష లక్షణం. శత్రువులకు తల వంచడం కంటె క్షత్రియునకు మరణం మేలు. సరియైన దేశకాలాల్లో చేపట్టిన యుద్ధం విజయానికి దారి తీస్తుంది. బలవంతుడైన రాజు తాను సాధించిన విజయాలు తన శక్తిని నిరూపించిన తరువాత బలహీనుడైన పొరుగు రాజుపై యుద్ధం సాగించాలని భారతం చెప్తున్నది.

రాజ్యాలమధ్య కలహాల మూలంగా యుద్ధం చెలరేగడానికి గల కారణాలను భారతం ఈ విధంగా పేర్కొంది.

1. ఇతర రాజుల సంపదను, భూభాగాన్ని హరించాలనే కోరిక కలిగి ఉండటం వల్ల-

2. తన పరాక్రమ గర్వంవల్ల ఎదుటివారి సౌభాగ్యంపట్ల ఏర్పడ్డ అసూయ చేత, రాజులమధ్య ఉత్పన్నమైన అభిప్రాయ భేదాలు, ఈర్ష్యాలోభాలవల్ల-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3. రాజ్యాలమధ్య ఉత్పన్నమైన కలహాన్ని ఆయుధాల శక్తిద్వారా తేల్చుకోవాలనే కోరికవల్ల -

4. చక్రవర్తి బిరుదాన్ని సంపాదిద్దామనే అత్యాశవల్ల -

5. దైవం దుష్టులను నాశనం చేయడానికి సంకల్పించి నందువల్ల - రాజ్యాల మధ్య యుద్ధం ఏర్పడుతూ వచ్చింది.

5.1.1. యుద్ధం వల్ల దుష్ఫలితాలు :

యుద్ధం యొక్క దుష్ఫలితాల్ని గూర్చి ఆంధ్రమహాభారతం తెలియజెప్పింది. అంతేగాక యుద్ధం వాంఛనీయమైన విధానం కాదనికూడా చెప్పింది. ఇంకా యుద్ధం వల్ల రాజులకు కలిగే విపరీతమైన కష్టనష్టాలను గూర్చి భారతం స్పష్టంగా వివరించింది.

1. యుద్ధంవల్ల కుటుంబజీవితం విచ్ఛిన్నమౌతుందని, క్రతుకర్మలు అశ్రద్ధ చేయబడతాయని, వర్ణసంకరంవల్ల రాబోయే తరాలు పతన స్థితిని పొందుతాయని, మొదటగా అర్జునుడు పేర్కొన్నాడు. ఒక మహాయుద్ధంవల్ల సంఘానికి ఎటువంటి సాంఘిక ఆర్థికపరమైన నష్టాలు సంభవిస్తాయో భగవద్గీత చక్కగా వివరించింది.

2. యుద్ధంవల్ల అపారమైన జన, జంతు, ధననష్టం కలుగుతుంది. అటు విజయం సాధించినా, ఇటు అపజయం పొందినా, ఇరుపక్షాలవారు నష్టపోతారు. యుద్ధంవల్ల సంఘంలో పాపం పెరుగుతుంది.

3. యుద్ధంవల్ల విజయాన్ని సాధిస్తే శత్రుత్వం, ద్వేషం అధికమౌతాయి. పరాజితులైనవారు దుఃఖమయమైనజీవితాన్ని గడుపుతారు. రాజులమధ్య వైరాన్ని యుద్ధంశాంతింపచేయ లేకపోగా వారివైరం ఆజ్యంపోసిన అగ్నిలాగా అభివృద్ధి చెందేట్లు చేస్తుంది. ఈవిధంగా యుద్ధం రెండురాజ్యాలవారికి శత్రుత్వాన్ని కలిగించి తత్ఫలితంగా దారుణ వినాశనానికి తోడ్పడుతుంది.

4. యుద్ధంలో విజయం ఎవర్ని వరిస్తుందో ఎవరూ చెప్పలేరు. అది కేవలం విధివిలాసంపై ఆధారపడి ఉంటుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ అభిప్రాయాలన్నీ యుద్ధంవల్ల కలిగే తీవ్రనష్టాల్ని గూర్చి నొక్కి చెప్తున్నాయి. కాబట్టి తరచుగా యుద్ధం చేయరాదని భారతం హెచ్చరిస్తోంది. అయినా రాజకీయాల్లో 'శక్తి' [Force] ఎంత ప్రముఖపాత్ర వహిస్తుందో, రాజ్యాల మధ్య యుద్ధం ఎంతవరకు అనివార్యమో కూడా భారతమే చెప్పింది. రాజకీయలక్ష్యాల్ని సాధించుకోవడానికి యుద్ధాన్ని ఒకసాధనంగా కీర్తించి తత్ఫలితాలు వాంఛనీయమని కూడా చెప్తోంది. ఆంధ్రమహాభారతంలో కొట్టవచ్చినట్టు కన్పించేది యుద్ధతంత్రమే. అంతేగాక భారతం యుద్ధ అనివార్యతను, దాని వాంఛనీయత్వాన్ని ఈ క్రిందికారణాలతో సమర్థిస్తున్నది.

6.1.2. క్షత్రియులు-యుద్ధం :

1 క్షత్రియులు ప్రాచీన భారతదేశంలో పరిపాలకులుగా ఉండేవారు. వారి ముఖ్యమైన విధులేమంటే-

(i) సాంఘిక వ్యవస్థను పరిరక్షించడం.

(ii) రాజ్యాన్ని రక్షించడం.

క్షత్రియులు నిర్వహించాల్సిన రాజ్యవిధులదృష్ట్యా వారు యుద్ధవిద్యలో ఆరితేరి, అవసరమైతే యుద్ధరంగంలో ప్రాణాలను అర్పించడానికైనా సిద్ధంగా ఉండేవారు.

పరిమితమై, బుద్బుదప్రాయమైన, జీవితంలో సుఖమయమైన జీవనాన్ని గడపటానికి బదులు ఉత్తమలక్ష్యంకోసం, జీవితాన్ని త్యాగం చెయ్యటం, క్షత్రియ వీరుని జన్మహక్కని ప్రాచీనులు భావించడాన్ని ఆచార్య కె.యస్.మూర్తి గుర్తించారు.[3] కాబట్టి ధర్మయుద్ధాన్ని నిర్వహించడం క్షత్రియవీరుని పరమోదాత్త ధర్మమని భారతం చెప్తున్నది.

యుద్ధరంగంలో మరణించడం క్షత్రియులకు స్వర్గప్రవేశం లాంటిది. యుద్ధరంగంలోంచి పారిపోయిన వీరుడు నరకానికి పోతాడు. వీరులు క్షాత్రధర్మాన్ని విడనాడితే అరాజకానికి దారితీసి సంఘంలో పాపం పెరుగుతుంది.

3. Studies in Problems of peace:P.66

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2. సాంఘికవ్యవస్థను కాపాడటానికి, సామాజిక శ్రేయస్సును పెంచడానికి, హింసను, మానవమారణ కాండనుభారతం సమర్థించింది. అంతేగాక బ్రాహ్మణులను ఆశ్రమాలను రక్షించడానికి ఆయుధాల్ని చేపట్టాలి. విశేషమైన సౌఖ్యాలు ప్రజల్లో చాలామందికి కలగడమే ముఖ్యమని భావించి క్షత్రియులు చేసే యుద్ధానికి దుష్టశిక్షణ, శిష్టరక్షణ అనే నిర్దిష్ట ప్రయోజనముందని ఆదిపర్వం చెప్తున్నది. యుద్ధంలో అనేకులను బాధించి రాజు విజయాన్ని సాధించిన తర్వాత అందరి అభివృద్ధిని సాధిస్తాడు.

3. యుద్ధం సంపదను శక్తిని సమకూర్చుకునే సాధనం. ఇతరులకు కష్టనష్టాలు కలక్కుండా, బాధించకుండా, సంపదను సమకూర్చుకోవటం సాధ్యంకాదని అర్జునుడు చెప్పాడు. క్షత్రియుడు ప్రపంచాన్ని జయించి కావల్సిన సంపదను ఏర్పాటు చేసుకోవాలి. రాజ్యము వీర భోజ్యం.

4. హింస, సంఘర్షణలు జీవితంలో ప్రధానాంశాలని అంగీకరింప బడింది. ఏప్రాణీ ఇతరులకు అపకారం చేయకుండా ప్రపంచంలో జీవించలేదు. ముంగిస ఎలుకను తింటుంది. ముంగిసను పిల్లి తింటుంది. పిల్లిని కుక్క తింటుంది. కుక్కను చిరుతపులి తింటుంది. ఈప్రపంచంలో స్థావర జంగమాలు జీవరాశులకు ఆహారమౌతాయి. యుద్ధం అనేది కలహం యొక్క వైపరీత్యం. అంతేకాదు జీవిత పోరాటంలో ఇదియొక అంశం.

భారతయుద్ధంలో పోరాడవలసిన అర్జునుడు యుద్ధరంగంలోకి వచ్చిన తర్వాత యుద్ధంచేయడానికి హఠాత్తుగా నిరాకరిస్తే కృష్ణుడు అతన్ని యుద్ధోన్ముఖుని చేయడానికి గీతోపదేశం చేశాడు. యుద్ధానికి సంబంధించి వచ్చిన ప్రతి సందేహానికి అర్జునునకు శ్రీకృష్ణుడు సమాధానం చెప్పాడు. ధర్మయుద్ధం మానవుని కర్తవ్యాల్లో చాలా ఉదాత్తమైందని తన ఉపదేశాన్ని ముగిస్తూ అర్జునుడ్ని యీవిధంగా ప్రేరేపిస్తాడు.

సమరంబు రాజులకు ను
త్తమకర్మం బది యపావృతస్వర్గద్వా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రము సుమ్ము లెమ్ము దగఁ గ
య్యము సేయుము దీని కేల యనుమానింపన్"[4]

దానికి అర్జునుడు

"తాతల మామలన్ సుతులఁ దండ్రులఁ దమ్ముల నన్నలన్ గురు
వ్రాతము శిష్టకోటి సఖివర్గముఁ దుచ్ఛజనానురూపదు
ర్నీతి వధించి యేఁ బడయునెత్తుటఁ దోఁగిన రాజ్యభోగముల్
ప్రీతి యొనర్చునే యశము పెల్లొడఁగూర్చునె పెం పొనర్చునే"[5]

కాబట్టి తాను వారితో యుద్ధం చేయనని అర్జునుడు కృష్ణునితో చెప్పగాఅప్పుడు ఆత్మ నిత్యమని, చంపువాడు కాని, చంపబడే వాడుగాని లేదని చెప్తూ, ఈరాజులు ఇంతకు పూర్వంఉండి ఇప్పుడు యుద్ధంలో మరణించి నంతనే లేకపోవడం జరగదనీ వృద్ధాప్య కారణంగా పొందే భౌతిక మరణం పరమేశ్వరునిచేత కల్పించ బడిందని, మరణమంటే "జీర్ణంబులైన వస్త్రంబులు విడిచి నూతనంబులైన వాసం గైకొనిన చాడ్పుననుంగాని దేహాంతరగమనంబాత్మహానిం జేయదనియు పుట్టువు చావనసు నివి లేమిం జేసి శరీరంబు వోలె శస్త్ర చ్ఛేదనంబు మొదలైన వికృతి కారణంబులకు నాత్మండులోను గాడనియు"[6] మరణమంటే ఒక శరీరాన్ని వదిలి మరొక శరీరాన్ని ధరించటంవంటిదని కాబట్టి నీవుదైవ సంకల్పానికి సాధనమాత్రమేకాని, యుద్ధంలో వారిని చంపిన పాపం నీకంటదని శ్రీకృష్ణుడు సమాధానం చెప్పాడు.

యుద్ధంవల్ల సాంఘిక ఆర్థిక వ్యవస్థలు ఛిన్నాభిన్నమౌతవని అర్జునుడడగ్గా యుద్ధంవల్ల కలిగే విపత్తు కంటే వీరుడుక్షాత్ర ధర్మాన్ని నిర్వర్తించక పోవటం వల్ల కలిగే విపత్తే ఘోరమైంది, అధికమైంది. కాబట్టి స్వధర్మానుష్టానంకంటె గొప్పదైన శ్రేయస్సులేదు. అందువల్ల నీవు యుద్ధం చేయకపోతే పాపాన్ని దుష్కీర్తిని మూటగట్టుకొన్నవాడౌతావని, యుద్ధంకంటె ఉదాత్తధర్మం లేదని కృష్ణుడు అర్జునునకు సమాధాన మిస్తాడు.

యుద్ధంలో తనకు విజయంలభించదేమోనని అర్జునుడు, సందేహాన్ని వెలిబుచ్చితే దానికి శ్రీకృష్ణుడు యుద్ధంలో విజయాన్ని పొందితే భూలోకంలో స్వర్గ

4. భీష్మ. 1.201; 5. భీష్మ. 1.183; 6. భీష్మ. 1.96.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లోక సుఖాలనుభవించవచ్చు. లేదా వీరమరణాన్ని పొందితే స్వర్గాన్నే పొందవచ్చు. కాబట్టి నీకు యుద్ధమే వాంఛనీయ మైందని చెప్తాడు.

5.1.3. భారతీయ యుద్ధతంత్రం : [Theory of War]

భారతీయ యుద్ధతంత్రం ప్రాథమికంగా, రాజ్యంలోను, అంతర్ రాజ్యసంబంధాల విషయంలోను, సైనిక బలాలను సరిగ్గా అంచనా వేయడం మీదనే దాని ప్రాముఖ్యం ఆధారపడి ఉంది. బలహీనులైన రాజులు యుద్ధాన్ని విడనాడాలి. బలవంతులైన రాజులు తమ లక్ష్యాన్ని సాధించడంకోసం, సంధిమార్గాలన్నీ విఫలమైనపుడు మాత్రమే యుద్ధానికి దిగాలి. ఇరుపక్షాల వారికి యుద్ధంవల్ల కలిగే దుష్ఫలితాల్ని గూర్చి సరిగ్గా రాజుకు హెచ్చరిక చెయ్యాలి. శత్రురాజుల సైనిక బలాల అంచనా రాజులను యుద్ధంనుండి మరల్చి తరచుగా వారిని అదుపులో పెడ్తుంది. క్షత్రియ ధర్మం దైవసంకల్పంచే నిర్ణయింప బడిందనీ, సాంఘిక జీవనవ్యవస్థ బలంగా ఉండాలంటే బ్రాహ్మణధర్మంలాగా క్షాత్రధర్మం కూడా అనివార్యమని భారతం చెప్తున్నది. దుష్టులను శిక్షించి సంఘాన్ని రక్షించి అశ్వమేధ యాగాల్ని చేయడానికి, ధర్మయుద్ధాలు మాత్రమే సరియైనవని భారతీయ రాజకీయ తత్త్వజ్ఞులు రాజులను సంప్రదించారు.

భారతీయ యుద్ధతంత్రంయొక్క సారాంశమేమంటే : యుద్ధమనేది అనివార్యమైన రాజకీయ సాధనమనీ, దాన్ని అనవసరంగా రెచ్చకొట్టడంగాని, దాని పట్ల భయంతో తప్పించుకోవడానికి ప్రయత్నించడం గానీ రాజులు చేయరాదు.

5.2.0 (బి) యుద్ధసాధనాలు :

5.2.1. సైనికవ్యవస్థ : క్రమశిక్షణ :

రాజ్యానికి సంబంధించిన సప్తాంగాలలో సైన్యం ఒకటి. ఇది శ్రేష్ఠమైనదిగా చెప్పబడింది. కౌటిల్యుని అర్థశాస్త్రంలో కోశంకన్నా సైన్యమే రాజ్యానికి ముఖ్యమైందని చెప్పబడింది.

కామందకంలో సైన్యానికి ప్రాధాన్యాన్నిస్తూ "బలవంతమైన సైన్యంగల రాజు శత్రువులను మిత్రులుగా చేసుకొని నిరాటంకంగా భూమి నేలుతాడు" అని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వ్రాయబడింది. శుక్రనీతిలో రాజ్యానికి సైన్యం 'మేధ' వంటిదని చెప్పబడింది. సైన్యంలేకుండా రాజ్యంలేదు. సంపదలు లేవు. పరాక్రమంలేదు. కోశం సైన్యానికి మూలం. సైన్యానికి కోశం మూలం. సైన్యం కలిగియుండటంవల్ల రాజ్యం నిలబడుతుంది. సంపదలు కలుగుతాయి. శత్రువులు నాశనమొందింప బడతారు.

ప్రాచీన భారతదేశంలో సైన్యాన్ని 'షడంగదళం'గా విభజించినట్లు పురాణాలు, కౌటిల్యుని అర్థశాస్త్రం, కామందకీయం, మానసోల్లాసం వల్ల తెలుస్తున్నది. ఆంధ్రమహాభారతం కూడా సైన్యం షడంగ దళంగానే పేర్కొన్నది.

"మూలబలంబును మొత్తాలవారును
మిత్త్రబలంబును శత్రుబలముఁ
గాననంబు బలముఁ గైజీతగాండ్రును
నైనయట్టిబలము లాఱు నరసి
యుచితకాలదేశయుక్తంబులుగఁ బన్ని
కొనఁగ వలయు వానికొలఁదు లెఱిఁగి"[7]

మొత్తాలవారు, కైజీతగాండ్రు అనే సైన్యవిభాగాలు అర్థశాస్త్రంలో చెప్పబడ్డ భృతబలం, శ్రేణీబలాలుగా కన్పిస్తున్నది.

ఈషడంగ దళాన్ని గూర్చి కౌటిల్యుని అర్థశాస్త్రంలో ఈవిధంగా నిర్వచింపబడింది.

1. మౌలబలం : [Heridity troops]

ఈబలం తనఉనికి మాత్రం రాజుమీద ఎక్కువగా ఆధారపడి, అతని నుండి సర్వదా మెప్పును కోరుతుంది. వంశపారంపర్యంగా నమ్మకంగా రాజును సేవించేది కాబట్టి ఈ సేనావిభాగం చాలా ముఖ్యమైందని అర్థశాస్త్రంలో చెప్పబడింది.

2. భృతబలం : [Macenaries]

ఇవి ఎల్లప్పుడు రాజుకు విధేయంగా ఉంటాయి. ఇవిరాజుకు సమీపంలో ఎల్లప్పుడూ ఉంటాయి. భృతబలమంటే అప్పటికప్పుడు జీతాన్నిచ్చి కూర్చుకొనేది.

7. ఆశ్రమ. 1.73.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రేణీబలంకంటే ప్రముఖతరమైంది. యుద్ధమనేసరికి అన్నిటికంటే ముందుగా యీ బలమే కదుల్తుంది.

3. శ్రేణీబలం :[Glids]

ఇవి తనదేశానికి చెందింది. రాజుగారి దేశానికి చెందిన శ్రేణీబలాలకు దేశాభిమానం ఎక్కువ. యుద్ధంవల్ల వచ్చేకష్టనష్టాల్ను లాభాలను శ్రేణీబలం సమానంగానే అనుభవిస్తుంది. యుద్ధవిషయంలో గల ఉద్దేశ్య ఆదర్శాలలో భిన్నత్వం ఉండదు.

4. సుహృద్ బలం :

మిత్రసామంత రాజులవల్ల పొందిన సైన్యం.

5. ద్విషద్ బలం :

ఒకప్పుడు శత్రువుగా ఉండి జయింపబడటం వల్లగాని, సంధి మూలంగాని రాజుకు వశపడ్డ సామంతుడు సహాయార్థం పంపే బలాన్ని అమిత్రబలం అంటారు.

6. అటవీబలం :

పుళిందులు, శబరులు మొదలైన ఆటవిక జనంతో కూర్చబడ్డ సైన్యం.

భారతంలో భృత-శ్రేణి బలాలు రెండూ అత్యంత సమానమైన ప్రాముఖ్యాన్ని కలిగిఉన్నట్లు వ్రాయబడింది. మూలబలం భృతబలం కన్నా గొప్పది 'మూలబలాన్ని' పొంది రాజ్యనిర్వహణ సక్రమంగా చేస్తున్నావా అని నారదుడు ధర్మరాజును ప్రశ్నిస్తాడు.[8]

'కాలువిమ్ము మాపుకడ యోధులకెల్లను'[9] అనడంచేత రాజు ప్రతిదినం సాయంకాల సమయమందు యోధులను పర్యవేక్షించాలని తెలుస్తున్నది.

5.2.2. చతురంగబలాలు :

చతురంగబల సమన్వితమంటే రథ-గజ-తురగ-పదాతులతో కూడిన సైన్యం.

---

8. సభా. 1.48; 9. ఆశ్రమ. 1.61.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వేద కాలంలో గజవిభాగం ఉన్న సూచనలు లేవు. అశ్వికసైన్యం కొంతవర కున్నట్లు దాశరాజు యుద్ధ ప్రసంగంలో చెప్పబడింది. చదరంగం అనే ఆటను బట్టి చతురంగ విభజన జరిగిందని కొందరు భావిస్తారు. సైన్యవిభాగాన్నిబట్టే చదరంగ చతురంగ బలాలేర్పడ్డాయని కొందరంటారు.

1. రథాలు :

భారత యుద్ధంలో వీనికి ప్రథమ స్థానముంది. నాయకులు, ఉత్తమ వంశ సంజాతులైన వీరులందరూ, రథాల నధిరోహించి యుద్ధం చేసేవారు కాబట్టి యుద్ధఫలితం సంపూర్ణంగా రథాలపై ఆధారపడి ఉండేది.

రథి-సారథి వీరికి అన్యోన్య ప్రాధాన్యాన్ని గూర్చిన సన్నివేశాలు ఆంధ్ర మహాభారతంలో అనేకం ఉన్నాయి. శ్రీకృష్ణుడు-శల్యుడు ఆనాటి మహా సారథుల్లో చెప్పదగ్గవారు. కృష్ణుడు అర్జునునకు, శల్యుడు కర్ణునకు సారథులుగా ఉన్నారు. కర్ణుడు శల్యుని తనకు సారథిగా చేయమని దుర్యోధనుడ్ని కోరాడు. రథాన్ని, రథికుల్ని సంరక్షించేందుకు 'చక్రరక్షకులనే' యోధులు నియోగింపబడ్డారు. యుధామన్యుడు, ఉత్తమౌజుండును కిరీటి చక్రరక్షకులుగా కన్పిస్తారు. వీరిద్దరూ మహారథులు.

2. గజసైన్యం :

కాళింగులు గజసైన్యానికి ప్రసిద్ధి. కళింగదేశారణ్యాలయందు ఏనుగులు వర్ధిల్లుతుండేవి.

"ఏనుగులు ముందు భాగమున నడచుట, క్రొత్తమార్గములను రేవులను నిర్మించుట, నీళ్ళలోకి దిగుట, చెదరిన సైనికుల నొకచోట చేర్చుట, సంఘటితమగు సేనలను భగ్నముచేయుట, ప్రాకారాలను, గోపురాలను ద్వారాలను పగులగొట్టుట, కోశమును దెచ్చుట ఇవి ఏనుగులు చెయ్యాల్సిన పనులు"

ఏనుగులు ఈనాటి టాంకు దళంవంటివి. అవి స్థిరమైనవి. భయంకరములు, దుర్భేద్యములు. ఇవిరాజులకు శోభాహేతువులు. ఏనుగులు శత్రుభయంకరాలైనప్పటికీ ఒక్కొక్కప్పుడు తనసైన్యానికే ప్రమాద కారణాలవుతుంటాయి. భీష్ముని నాల్గవనాటి యుద్ధంలో: భీముడు విజృంభించి దుర్యోధనునిపై విక్రమిస్తే అతడు మగధ రాజును ప్రేరేపించి గజసైన్యాన్ని వాయునందనునిపైకి ఉసికొల్పాడు. భీముడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మొదలైనవారు శరాలతో ఏనుగు దళాన్ని చీకాకు పరచారు. అవి కలతచెంది తమ వాహినులను దిగ్ర్తొక్కాయి.

"పెనుగాలిఁ దూలు మొగిళులొ
యన నిభములు విఱిగిఁ నిజబలావళి నదియం
దనమీఁదఁ బాఱ దుర్యో
ధన్కుఁ డదలిచి సర్వసైన్యతతిఁబురికొల్పెన్"[10]

భారతయుద్ధంలో ఇద్దరు గజాధిపుల వృత్తాంతం కనబడుతుంది.

1. భగదత్తుడు :

ఇతని ఏనుగు పేరు సుప్రతీకం. కౌరవపక్షంలోనివాడు. పాండవ సైన్యం మీదకు తన ఏనుగును పంపించి అనేక పర్యాయాలు బీభత్సాన్ని కలిగించాడు.

"మందరము మహాంభోనిధి
యందుఁ దిరుగునట్లు పాండవానీకములో
నం దిరిగి సుప్రతీక మ
మందగతిం జంపెఁ బెక్కు మాతంగములన్"[11]

చివరకు సుప్రతీకంతో సహా భగదత్తుడు అర్జునునిచేత చంపబడ్డాడు.[12]

2. మాగధుడు :

దండధారుడు. వీడు తనఏనుగుతో పాండవ సైన్యాన్ని కలతపెట్టుంటే శ్రీకృష్ణప్రేరితుడై పార్థుడు వీణ్ని చంపాడు.[13] యుద్ధపుఏనుగుల్లో నాల్గుదంతాలు కలవి ప్రశస్తతరాలు. అర్జునుడు "చతుర్దంతరుచిస్ఫీతమగు గజము"[14]తో పోల్చబడ్డాడు.

3. అశ్వాలు :

భారత యుద్ధంలో అశ్వికసైన్యానికి సముచిత ప్రాధాన్యముంది. వేగగమనానికి ఇవి అత్యంతావశ్యకాలు. ప్రధానంగా ఇవి వీరుల రథాల్ని లాగటానికి

10. భీష్మ. 2.216; 11. భీష్మ. 3.150; 12. ద్రోణ. 1.359; 13. కర్ణ.2.315; 14. శల్య. 1.46.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉపయోగించేవారు. శ్రీకృష్ణుడు అశ్వహృదయాన్ని చక్కగా తెలిసినవాడు.

సైంధవ వధ సమీపిస్తుంటే అతడు గుఱ్ఱాలకు సేదతీర్చిన విధం ప్రశంసనీయం.[15] నకుల సహదేవులు అశ్విక బలానికధిపతులు. నకులుడు అశ్వశిక్షయందు నేర్పరి. అంతేగాక మద్రేశ్వరుని మేనల్లుళ్ళు, మద్ర, కాంభోజ, గాంధారాది దేశాలు హయాలకూ, హయశిక్షకును నిలయాలు. ఈప్రకారం నకుల సహదేవులు అశ్విక సైన్య నిర్వహణలో నేర్పరులై ఉంటారు. కౌరవపక్షంలో గాంధార రాజైన శకుని అశ్విక సైన్యానికి అధిపతిగా ఉన్నాడు. శత్రుసైన్యాన్ని వెనుకనుండి తాకటానికి అశ్వికబలం ఎక్కువగా ఉపయోగిస్తుంది. భారతదేశంలోని రాజులు, ఆటవికులు వివిధదేశాలకు సంబంధించినవారు రాజసూయయాగ సందర్భంలో పాండవులకు అశ్వాలను కానుకలుగా ఇచ్చారు.[16]

1. "అర్హమగు ప్రదేశమును నివేశనమును, అరణ్యములను శోధించుట. 2. విషమము కాని ప్రదేశమును, నీటిని, రేవును గాలిని వేడిని గుర్తించుట. 3. శత్రువును తరుముట, మొదలు దెబ్బకొట్టుట, శత్రుసైన్యం ప్రవేశించి చీల్చి కొని పోవుట. కోశమును గాని, రాజకుమారునిగాని తప్పించి తీసికొని పోవుట. వెనుక భాగమందును, కొనలందును శత్రువులపై బడుట." ఇవి అశ్వదళం చెయ్యాల్సిన పనులని కౌటిల్యుడు వివరించాడు.

4. పదాతిసైన్యం :

పదాతిదళం ఎక్కువగా ఉన్న సేనకు అపారమైన శక్తి ఉంటుంది. "సర్వదేశకాలాల యందు ఆయుధాలు ధరించుట, సైనిక వ్యాయామం" ఇవి పదాతులు చెయ్యాల్సినకార్యాలని కౌటిల్యుడు. శిబిరాలను, మార్గాలను, సేతువులను, కూపాలను, తీర్థాలను శోధించి, శుభ్రపరచటం, యంత్రాలను, ఆయుధాలను, ఉపకరణాలను, గ్రాసమును మోయడం, యుద్ధరంగం నుండి ఆయుధాలను, గాయపడ్డవారిని తీసికొని పోవడం వీటియొక్క పనులు."

పదాతుల అధిపతి (పత్త్యాధ్యక్షుని) మెలకువలను గూర్చి అర్థశాస్త్రంలో మరొకచోట యీ విధంగా చెప్పబడింది. షడంగబలంలోని గుణదోషాలు, జలములందు ఎత్తైన ప్రదేశాల యందు చేయవలసిన యుద్ధకర్మలు, ప్రకాశయుద్ధం,

15. ద్రోణ. 3.159-165; 16. సభా. 1.17,19.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

టయుద్ధం, గోతుల్లోకాని ఆకాశమందుండి గాని చేసేయుద్ధం, పగటియందుకాని రాత్రియందుగాని చేసే యుద్ధం. వీటన్నింటిని తెలిసి కొని ఉండాలి.

ఒక్కొక్క వీరుఒక విధమైన సైన్యానికి నాయకత్వం వహించినట్లున్నది. భీముని సైన్యం పదాతి భూయిష్ఠం.

"ప్రమదం బొననకాంతి, గ్రొత్తవఱుపం బాదాతి భూయిష్ఠ సై ....న్యముతో భీముడు"[17]

ద్రోణాచార్యుడు సేనాధిపతిగా ఉన్న నాల్గవనాటి యుద్ధంలో రాత్రిసమరం సాగింది. చీకటి దట్టంగా ఆవరించి ఉన్నప్పటికీ ఉభయపక్షాలవారు వెనుదీయక ఆవేశంతో యుద్ధం చేసేవారు.

"అక్కురుభూపాలుఁడు దమ కాలుబలంబుల నెల్ల నాయుధంబులు వెట్టి దివియలు పట్ట నియోగించిన....అప్పదాతివర్గంబులు దివియలు దెచ్చిన నద్ధరణీవరుండు రధంబున కైదును గరికి మూడును దురంగంబున కొండును నియతంబుగాఁ బట్టించి"[18] ప్రాచీన భారతీయ సంఘంలో యుద్ధ సమయంలో రాజుకున్న శక్తి అత్యున్నతము, అనన్యసామాన్య మైంది.

5.2.3. సైన్యవివరణ :

ప్రాచీన భారతదేశంలోని రాజ్యాల్లో అపారమైన సేనలుండేవి. పరిపాలనా సౌలభ్యానికి, క్రమశిక్షణా సౌకర్యానికి, సైన్యాన్ని కొన్ని విభాగాలుగా చేసేవారు. భిన్నమైన సైన్యవిభాగాల పేర్లను, సంఖ్యాబలాన్ని గురించి ఆదిపర్వంలో సూచింపబడింది.[19]

సేనల పేర్లు	రథాలు	గజాలు	అశ్వాలు	కాల్బలం
1. పత్తి	1	1	3	5
2. సేనాముఖం [3పత్తులు]	3	3	9	15
3. గుల్మము (3 సేనాముఖాలు)	9	9	27	45

17. భీష్మ.1.105; 18. ద్రోణ.5.144; 19. ఆది.1.80;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4. గణం (3గుల్మాలు)	27	27	81	135
5. వాహిని (3గణాలు)	81	81	243	405
6. పృతన (3వాహినులు)	243	243	729	1215
7. చమువు (3పృతనలు)	729	729	2187	3645
8. అనీకిని (3చమువులు)	2187	2187	6561	10935
9. అక్షౌహిణి (10అనీకినులు)	21870	21870	65610	109350

ఇట్టి 18అక్షౌహిణీలతో కౌరవపాండవులు కురుక్షేత్రంలో యుద్ధం చేసిన స్థలాన్ని శమంతక పంచకమన్నారు.

5.2.4. యోధుల లక్షణాలు :

ధైర్యవంతులు, ఉత్సాహవంతులు, స్థైర్యంగల యోధులుండాలని శాంతి పర్వంలో చెప్పబడింది. సంతృప్తులైన, సమర్థులైన సైన్యంగల రాజు ప్రపంచాన్ని జయించగలడు.

తనను, సారథిని, గుఱ్ఱాల్ని, కాపాడుకుంటూ పదకొండువేల విలుకాండ్రతో యుద్ధం చేసేవాడ్ని మహారథు డంటారు.

అనేకమందితో యుద్ధంచేసేవాడ్ని, అతిరథుడంటారు. సమఉజ్జీగా, ఒక్కడితో యుద్ధంచేసేవాడ్ని సమరథుడంటారు.

తనంతవాడితో ఒక్కడితోనూ యుద్ధంచేసేవాడ్ని అర్ధరథుడంటారు.

కౌరవసేనా సమూహంలో ఈక్రింద సూచించినవారు అతిరథ, మహారథ, సమరథ, అర్ధరథాదుల కోవలోకి చెందినవారని భీష్ముడు నిర్ణయిస్తాడు.[20]

1 అతిరథులు :

దుర్యోధనుడు, కృతవర్మ, శల్యుడు, భూరిశ్రవుడు [వెనుదిరగని యోధుడు], నీలుడు, కృపుడు [చతురంగబలాలతో యుద్ధంచేసేవాడు] ద్రోణాచార్యుడు, బాహ్లికుడు, సోమదత్తుడు.

20. ఉద్యోగ.4.221

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2. మహారధులు :

సైంధవుడు, [ఎంతకైనా తెగిస్తాడు] త్రిగర్తరాజులు సుశర్మ, సత్యకర్మ సత్యరధుడు, అశ్వత్థామ మొదలైన ఐదుగురు.

3. సమరధులు :

కాంభోజరాజు సుదక్షిణుడు, [రథయుద్ధంలో మొనగాడు.] లక్ష్మణుడు, దుస్ససేనుని కుమారుడు, అయోధ్యారాజు బృహద్బలుడు, శకుని, రాక్షసరాజు హలాయుధుడు, ప్రాగ్జ్యోతిషరాజు భగదత్తుడు, శకుని సోదరులు వృషకుడూ, అచలుడు.

4. అర్ధరధులు :

కవచకుండలాలు పోగొట్టుకున్నవాడు, జాలి గుండెకలిగి దానంపేర ఆస్తిని వ్యయం చేసుకున్నవాడు. పరశురాముని శాపంపొందినవాడు, ప్రగల్భాలు పలికే వాడు, రణరంగం నుండి వెనుదిరిగేవాడు మొదలైన లక్షణాలుగల కర్ణుడు అర్ధ రధుల కోవలోకి చేర్తాడు.

పాండవుల సేనాసమూహంలో ఈక్రింద పేర్కొనబడ్డవారు అతిరధ మహా రధుల కోవలోకి చేరినవారుగా భీష్ముడు పేర్కొన్నాడు.[21]

1. అతిరధులు :

ధర్మరాజు, భీముడు, ధృష్టద్యుమ్నుడు, సేనాబిందుడు [భీముడంతటివాడు] పాండ్యరాజు మలయధ్వజుడు, కుంతిభోజుడు [కుంతి పెంపుడుతండ్రి] రోచ మానుడు, ఘటోత్కచుడు [అతిరధుల్లో అతిరథులు] మాయాబలంలో మహిరావణు డంతటివాడు.

2. మహారధులు :

ద్రౌపది కొడుకులు ఉపపాండవులైన ప్రతివిందుడు, శ్రుతసోముడు, శ్రుత కీర్తి,శతానీకుడు, శ్రుత సేనుడు, అభిమన్యుడు (తలమానికంలాంటివాడు) ఉత్తరుడు, ద్రుపద విరాట రాజులు, శిఖండి, భోజుడు, అజుడు, ధృష్టకేతు (శిశుపాలుని

---

21. ఉద్యోగ.4.255;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కుమారుడు) పాంచాల రాజకుమారులైన ఉత్తమౌజుడు, యుధామన్యుడు, క్షత్రదేవుడు, జయంతుడు, సత్యజిత్తు, కేకయ దేశాధిపతులు జయత్సేనాదులు వాని ఐదుగురు అన్నదమ్ములు, (వీరు కుంతీదేవి చెల్లెలి కుమార్లు) (రథయుద్ధంలో మొనగాళ్లు.) కాశీరాజు, నీలుడు, విరాటరాజు జ్ఞాతులైన సూర్యదత్తు, మదిరాక్షుడు, శంఖుడు, చిత్రాయుధుడు, చేకితానుడు, చంద్రదత్తు, వ్యాఘ్రదత్తు మొదలైనవారు.

3. సమరథులు : నకుల సహదేవులు.

అర్జునుని శక్తి చెప్పటం సాధ్యంకాదు. అతడు ఇంతటివాడని చెప్పడం తలకు మించిన పని. వీళ్లేకాక ఇంకా ఎంతోమంది మహామహులున్నారు.

సైన్యమంతా చక్కని క్రమశిక్షణతో, ప్రభుభక్తి కలదిగా ఉంది. వీరంతా కవచాల్ని ఆయుధాల్ని ధరించారు. వివిధమైన ఆయుధాల్ని ప్రయోగించడంలో వారు కడు సమర్థులు. గుర్రాల్ని, ఏనుగుల్ని నడిపించడంలో వారు సిద్ధహస్తులు. గాంధార-సింధుయోధులు బల్లాల్ని ప్రయోగించడంలో కుశలురు. యవన, కాంభోజులు. ముష్టి యుద్ధంలో నిపుణులని శాంతి పర్వంలో చెప్పబడింది. ప్రాచీన భారతదేశంలో రాజులు యోధులను సైనికోద్యోగులను గౌరవించేవారు. యోధులకు క్రమం తప్పకుండా నెలసరి జీతభత్యాలు ఇచ్చేవారు. యుద్ధరంగంలో చనిపోయిన యోధుల కుటుంబ సంక్షేమాన్ని రాజ్యమే చూడాలని నారదుడు చెప్తాడు.[22]

5.2.5. సేనాధిపతుల వివరాలు :

సైన్యాధ్యక్షుడు నానావిధ రణప్రక్రియలయందు నైపుణ్యం కలవాడై, అవార్య వీరుడై, రాజుకు హితుడు, నమ్మదగ్గవాడై ఉండాలి.

ద్రోణ, కర్ణ, అశ్వత్థామ, బాహ్లిక, శల్య, కృప, జయద్రథ, భూరిశ్రవ, శకుని, సుదక్షిణ, కృతవర్మలను - పదకొండుమందినీ దుర్యోధనుడు అక్షౌహిణికి నాయకులుగా చేశాడు. వారికి మహావైభవంగా అభిషేకోత్సవం జరిపించాడు. వీరందరినీ ఒక్క త్రాటిమీద నడిపించేందుకు భీష్ముడ్ని సర్వసేనాధిపతిగా నియమించాడు. ఎంతటి వీరుడైనా సైన్యాధ్యక్షుని యాజ్ఞలను శిరసావహించినట్లు కన్పడుతున్నది.

22. సభా. 1.40;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉదాహరణకు

సైంధవ వధ సందర్భంలో అర్జునుడేమయ్యాడోనని, ధర్మరాజు చింతా క్రాంతుడై భీముడ్ని అర్జునునకు సహాయంగా వెళ్లమంటే ధర్మరాజు రక్షణను వీడి తానటు పోవడం ప్రమాదమని వాయునందనుడు భావించి ధృష్టద్యుమ్నునితో ఇట్లా అంటాడు.

"కుంభసంభవుబలిమియు నతని ప్రతిజ్ఞ తెఱంగును నెఱుంగును వేమఱు కుండుము నాకుం బోక కర్జంబు గాదు గా కున్న నేలినవానియానతి నడపవలయు"[23]

స్వామిభక్తి, స్నేహావేశాన్ని కలిగిన శూరుడై, ఎట్టి క్లిష్ట పరిస్థితుల్లోను, సమత తప్పని, సత్కులజుని, సైన్యవిభుని, ప్రభువు వరించాలి.

స్వదేశీయత, ఆభిజాత్యం, ప్రభుభక్తి, వివేకం, విజ్ఞత, సత్ప్రవర్తన, సైనిక వ్యూహరచనాశక్తి, అన్ని ఆయుధాల్ని ప్రయోగించగల సామర్థ్యం, మొదలైనవి సైనికాధికారులకుండాల్సిన ముఖ్యార్హతలుగా భారతం చెప్పింది.

సైన్యాధిపతి యొక్క సంఘటిత శాసనాధికారశక్తి, క్రమశిక్షణే యుద్ధ విజయానికి అత్యవసరం. సేనాధిపతి తన సైన్యాన్ని ప్రజ్ఞతో నడిపిస్తే ఉత్తమ కార్యాలు ఏ విధంగా సాధింపబడ్తాయో చెప్పబడింది. యుద్ధరంగంలో అనైక్యం సైన్యానికి ఎంత చెఱుపు కలిగిస్తుందో తెలుస్తున్నది. సేనానాయకులమధ్య అనైక్యం నెలకొనడానికి రెండు ముఖ్యకారణాలున్నాయి.

1. భిన్నాభిప్రాయాలతోపాటు వీరునకు అహంకారముండటం వల్లనే, భీష్ముడు కౌరవుల సేనాధిపతిగా ఉన్నంతకాలమూ కర్ణుడు యుద్ధరంగంలోకి ప్రవేశించలేదు.

2. యుద్ధరంగపు విధానాలను, వ్యూహాల గురించి వివరించిన నిర్ణయాల అంచనాలపై సేనానాయకులకు అభిప్రాయ భేదం కలగడం. సేనలయొక్క పరాక్రమాన్ని గురించి నాయకుల మధ్య పరస్పర అసూయ కలగడం.

సేనానాయకుడు లేని సేనను "మగఁడు లేని మగువమాడ్కి"[24]

23. ద్రోణ.4.138; 24. భీష్మ.1.62.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"........కర్ణ ధారవి
హీనం బగుకలము జలధి నెడలినభంగిన్"[25]తో పోల్చబడింది.

భుజవీర్య విక్రమ స్ఫూర్తిశాలియైన ధృష్టద్యుమ్నుని, పటుపరాక్రమ నిధి పాంచాలపతిని, అమానుష తేజుండైన మత్స్యవిభుని, శత్రుభీకర మూర్తియైన సాత్యకిని, జరాసంధాగ్రతనయుడు, శౌర్యఘనుడైన సహదేవుని, యాదవ శిరోమణి చేకితానుని, మహితవిభవ ఖనియగు శిశుపాల తనయుడు దోర్దర్పదుర్యుండైన ధృష్టకేతుని, సమరలంపటుడు శిఖండియు, - వీరంతా ధర్మరాజు యెడల మిక్కిలి అనురక్తి కలిగి ఉండటమే కాకుండా, యుద్ధ నైపుణ్యం కలవారవడంతో అక్షౌహిణి సేనకు సేనాధిపతులనుగా ధర్మరాజు నియోగించాడు.

"అనుటయు దామోదరుఁ డి
ట్లను "ధృష్టద్యుమ్నుఁ డర్హుఁ డగు,నభిషేకం
బొనరింపుము- పేరోలగ
మున నక్షౌహిణుల కెల్ల ముఖ్యుడు గాఁగన్"[26]

అని దామోదరుని సలహాపై ధర్మరాజు ధృష్టద్యుమ్నుని సర్వసేనానాయకునిగా నియమించాడు.[27] ఆ విధంగా నియమించిన తర్వాత ధర్మరాజు

"ఎప్పుడు నెయ్యెడం బొదివి యిందఱకుం దగ నీవు కంటికిన్
ఱెప్పయుఁ బోలె మా టయి నెఱిం బను నారసి, యొజ్జచాడ్పునం
జెప్పుచు వీరిబుద్ధి గొని చేయుము కార్యము; నీకు రక్షగా
నిప్పరమేశ్వరుండు గలఁడిచ్చు శుభం" బని చూపెఁ గృష్ణునిన్![28]

అని అర్జునుడ్ని ఆదేశిస్తాడు.

"సురగంధర్వఖచరకిం
పురుషాది సమస్తదివ్యభూతంబుల బం

25. ద్రోణ. 1.60; 26. ఉద్యోగ. 4.103; 27. ఉద్యోగ. 4.105;
28. ఉద్యోగ. 4.114;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ధురభూరివ్యూహంబుల
విరచనముల నెఱుఁగు; నతఁడువీరోత్తముఁడున్"28 (a)

అని కృష్ణుడు ధృష్టద్యుమ్నుని శక్తియుక్తులను వివరిస్తాడు.

కౌరవపక్షంలో దుర్యోధనుడు, సైన్యాధిపతులు, మంత్రులు, సమావేశమై ఒక సైన్యాధిపతి మరణించిన తరువాత మరొకరిని నిర్ణయించేవారు. భీష్మ, ద్రోణ కర్ణ, శల్య, అశ్వత్థామలను, కౌరవ సేనలకు సర్వసేనాధిపతులనుగా నిర్ణయించి అభిషిక్తులను చేశారు. దేవసేనాధిపతియైన కుమారస్వామిని సర్వసేనాధిపతిగా నభిషేకించినపుడు.

"సకలరత్నమయంబైన దివ్యపీఠంబు హిమవంతుండు పెట్ట నందాభూత పతిపుత్రునునిచి, బృహస్పతిహోమకార్యంబు నిర్వర్తింప, నీశానవిష్ణువిధి కౌశికులు లోనుగా నమరముఖ్యు లభిషేకద్రవ్యంబులు సారస్వతజలపూర్ణమణి కనక కలశంబులు ధరియించి గంధర్వాప్సరోగణంబులు సంగీతమంగళంబాచరింప, మహా ముని ప్రకరపుణ్యాహ ఘోషంబులు సెలంగ నుమాశ్రీ సరస్వతీ శచీప్రముఖులైన పుణ్యాంగనలు దీవనలతో సేసలొలుక నభిషేకించి సమ్మోదంబున సేనాధిపత్యంబు నకుం బట్టంబు గట్టిరి.[29] అనివర్ణింపబడింది.

సర్వసేనాధిపతిగా నియమించిన భీష్ముడు తన అభిప్రాయాన్ని తెలియజేస్తూ తనకు కౌరవపాండవులు సమానులని కిరీటికి శరముల విషయం ఎక్కువ తెలిసి ఉండటం చేత అతడ్ని ఎదుర్కోడానికి ఓర్వజాలనని, మిగిలిన వారందరిని చంప గలను గాని "నా యెడల అత్యుదగ్రతను చూపుతున్న పాండుక్షితీశనందనులను రూపఱసేయం జేయాడద"ని చెప్తాడు.[30]

ఆంధ్రమహాభారతంలో కన్పిస్తున్న ఆధారాలను బట్టి 1. రాజులను రక్షించడం, 2. ప్రతిరోజు యుద్ధ ప్రారంభంలో సేనతో వ్యూహాన్ని ఏర్పరచడం, 3. యుద్ధాన్ని ప్రకటించడం, యుద్ధం నుండి సేనలను ఉపసంహరించడం 4. సరఫరాలు చేరుమార్గాల్ని నిరాటంకంగా కాపాడుకోవడం, 5. శత్రువుల్ని చుట్టుముట్ట డానికి యుద్ధం జరిగే ప్రదేశాల్ని మార్చడానికి ఆజ్ఞలనివ్వడం మొదలైనవి సర్వ సేనాధిపతి నిర్వహించాల్సిన విధులుగా తెలుస్తున్నవి.

28. (a) ఉద్యోగ.4.104. 29. శల్య.2.183: 30. ఉద్యోగ.4.148-150.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

5.2.6. ఆయుధాలు-కవచాలు :

మహాభారతాన్ననుసరించి ధనుర్వేదానికి (Science of arms) నాలుగు శాఖలు (చతుష్పాదమ్) పదిఉపశాఖలున్నవి. అగ్నివేశుడు, అగస్త్యుడు, జామదగ్న్యుడైన పరశురాముడు, శరద్వంతుడు, ద్రోణుడు, కృపుడు, ధనుర్విద్యా గురువుల్లో ప్రసిద్ధులు. ప్రాచీన భారతీయులకు ఆయుధాల యొక్క ప్రాముఖ్యం తెలుసు. యుద్ధ తంత్రం, ఆయుధాల నిర్మాణం అనే అంశాలకు యుద్ధంలో అసితరమైన ప్రాముఖ్యం ఉంది. వారు అనేక రకాలైన అయుధాల్ని ఉపయోగిస్తూ పరిపూర్ణత చేకూర్చారు. ఆయుధాలమీద, కవచాలమీద, భారతీయులకు మంచి ప్రయోజనకరమైన ప్రయోగ దృష్టి ఉంది. ప్రాచీన భారతీయులు యుద్ధంలో ఉపయోగించటం కోసం ఏర్పాటు చేసుకున్న ఆయుధాల్ని గూర్చి ఇచ్చట స్థూలంగా వివరింప బడుతుంది. ఆంధ్రమహా భారతంలో పేర్కొనబడి ఉపయోగింపబడ్డ ఆయుధాల్లో చాలావాటి గురించి మన మిప్పుడర్థం చేసుకోలేం. కాబట్టి ఇక్కడ ఆ ఆయుధాల్ని గురించి చెప్పడం కేవలం అధ్యయన దృష్టితో మాత్రమే.

1. ధనుర్బాణాలు :

ఆకాలమందలి ఆయుధాల్లో ధనుర్బాణాలగ్రేసరాలు. ఆయుధాలు నాలుగు విధాలని చెప్పబడింది.

ముక్త-అముక్త- ముక్తాముక్త-యంత్రముక్త అనేవి. ధనుర్బాణాలు ముక్త ఆయుధశ్రేణికి చెందాయి. కోదండం, కార్ముకం మున్నగునవి ధనుర్భేదాలు కావచ్చు.[31]

భారతంలో రథమెక్కి యుద్ధంచేసే వీరులకు ధనుస్సే ముఖ్యమైన ఆయుధం. ధనుస్సు, కార్ముకం ఒకరకమైన చెక్కతోగాని, కొమ్ముతోగాని తయారు చేసేవారు.[32] శార్ఙ్గ్యము, గాండీవము, విజయ అజగావము క్రమంగా శ్రీకృష్ణుని, అర్జునుని, కర్ణుని పృథువైణ్యుల ధనుస్సులకు పేర్లు.

చాపము సాధారణంగా నాలుగు లేక ఐదుమూరల పొడవుంటుంది. దీన్ని ఉక్కుతోగాని, కొమ్ముతోగాని, దారువుతోగాని చేసేవారు. ముర్వగడ్డితో

31. V.R. Ramachandra Dikshitar, war in Ancient India, p. 93;
32 J A O S. Vol. XIII. p. 270.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అల్లె త్రాటిని తయారుచేసేవారు. తూణీరాల్ని [అంబులపొది] బాణాలతో నింపుకొని వీరులు తీసుకొని వెళ్లేవారు. అల్లె త్రాటియందు రెండు త్రాళ్ళుంటాయి. ధానుష్కుడు ఎడమచేతికి చర్మపు, తొడుగును ధరిస్తాడు. అతడు కుడిచేత్తో నారిని, ఎడమచేత్తో ధనుస్సు, నడుము పట్టుకుంటాడు. అమ్మువేగాన్ని ఒరపిడిని తట్టుకోవడానికై హస్త కవచం అవసరం.

"ద్రోణాచార్యుపిఱుంద నొప్పి దృఢహస్తుల్ బద్ధగోధాంగుళి
త్రాణుల్ మార్గణపూర్ణ తూణులు మహాధ్వనుల్ కుమారుల్ తనూ
త్రాణోపేతులు ....[33]

చెట్టపట్టలతోను, నరాలతోను, జనుముతోను నారిచేసేవారు. చాపాన్ని త్రుంచటం, నారినిఖండించడం, బాణాలను ప్రతిబాణాలతో ఎదుర్కొవడం-మున్నగు పద్ధతులు భారతయుద్ధంలో తరచూ కనబడతాయి. ధనస్సు విరిగినవీరుడు మరొక విల్లు వెంటనే చేపట్టేఏర్పాట్లు ఉండేవి.

2. బల్లెము-ఈటె :

భారతంలో బల్లాలు, ఈటెలు చాలా ప్రముఖపాత్ర వహించాయి. శక్తి-పట్టిస-రస్తి-కుంతము-కణపము-కుద్దాలము- కుణపము. అనేపేర్లతో బల్లాలను వ్యవహరించారు.

"అసిగదాశక్తి శరాసన ముసల చ
క్ర ప్రాస శర తోమర త్రిశూల
ప్రముఖ సాధనంబుల్ బాపజనులు"[34] అని శాంతిపర్వము.

1. శక్తి :

ఇది రథికులైన వీరులుపయోగించే బల్లెముకాని ఈటెగాని కావచ్చు. ఇది జనుముతో చేయబడింది. దీనికి బంగారుపూతవేసి, గజ్జలతో అలంకరించేవారు. మిగిలిన ఆయుధాలకువలె దీనికికూడా నూనెపూసేవారు. ఇంద్రుడిచ్చిన ఘోరమైన యీశక్తిని కర్ణుడు ఘటోత్కచునిపై ప్రయోగించి సంహరించాడు.

33. ఆది.6.10; 34. శాంతి.3.109;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2. పట్టిసము :

వీరుడుపయోగించే బల్లెంకావచ్చని జి.టి.డేట్ అభిప్రాయం.

3. రస్తి :

సామాన్యయోధుడుపయోగించేఈటె, రస్తివంటివే కుంతము, కణపము, కుణపముకూడా. వీటినికూడా శత్రువులపై యోధులు విసిరివేస్తారు.[35]

4. హలము :[నాగలి]

బలరామునియొక్క ప్రత్యేకాయుధం.

5. త్రిశూలము :

త్రిశూలము, పినాకము, శూలశక్తి-అనేవి మూడువాడియైన కొమ్ములుగల బల్లాలకు వివిధములైనపేర్లు. ఇది శివుని ఆయుధము.

6. గద :

భారతంలో గద, ముసలము, పరిఘ అనేపేర్లతో వ్యవహరించేవారు. ఇది ఖడ్గంకంటె గొప్పది. భీముడు, దుర్యోధనుడు, శల్యుడు గదాయుద్ధంలో అసామాన్య ప్రతిభావంతులు.

7. పరశువు :

యుద్ధంలో ఉపయోగించే గండ్రగొడ్డలికి పరశువు, కుఠారం అనేపేర్లున్నాయి- పరశువు పరశురామునియొక్క ప్రత్యేకమైన ఆయుధం.

8. ఖడ్గము :

నకులునకును 'అసి' అనేది ప్రత్యేకమైన ప్రియమైన ఆయుధం. పొడుగాటి ఖడ్గాలైన మహాసి, దీర్ఘాశులకు, పొట్టిఖడ్గమైన నిత్రింశకు తేడా భారతంలో చెప్పబడింది. కోశమంటే ఖడ్గాన్ని ఉంచేవర. ఇదిమేఖలచేత కట్టబడి వీరునినడుం నుండి వ్రేలాడుతుంది.[36]

కృష్ణుని ఖడ్గానికి నందకమని పేరు.

9. పాసెము :

దీన్ని రజ్జువు అంటారు. దీన్ని శత్రువుయొక్క కంఠానికి ఊపిరాడకుండా బిగిస్తారు.

---

35. The Art of war in ancient India : p. I5;
36. G.T. Date : op. cit ; p.20.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

10. చక్రము :

ఇదివర్తులాకారంగా ఉంటుంది. ఇది శ్రీకృష్ణుని ప్రత్యేకమైన ఆయుధం.

ఒక్కొక్క వీరుడు ఒకేప్రయోగంలో అసంఖ్యాకములైన అమ్ములను ప్రయోగిస్తుండేవాడు.

11. బిండిపాలము (లేక) బిందివాలము :

ఇది శత్రువులపై విసరబడే బరువైన దండం.

12 తోమరము :

ఇది కొయ్యపిడితోకూడి వంపుకలిగిన బాణం.[37] దీనికి విషం పూస్తారు. అందువల్ల దీన్ని విషతోమరమని అంటారు.

13. ఘోరశరము :

ఇది అర్జున ప్రయుక్తమై కర్ణుని శిరస్సును త్రెంచివేసింది.

"కులిశప్రస్ఫురణాపహాసన.... గ్రూరంపుటొప్పారు నం
జలికంబైన మహాస్త్రముం దొడివి కర్ణంబుబ్బునం జేయుచున్"[38]

14. భూషుండి :

చేతితో విసిరవేసే ఒక ఇనుప ఆయుధం.

15. వత్సదంతం :

ఇది దూడపండ్లవంటి అంచులుగల పదునైన ఆయుధం.

16. కర్మీరము :

ఇదిచిల్లకోలవంటి అకారంకల బాణం.

17. అంజలిక :

ఇనుముతో చేయబడ్డ యీఆయుధం దోసిలి అకృతిలో ఉంటుంది.

18. నారాచము :

కర్రకు కట్టబడిన చిన్నపిడిక త్తివంటి బాణం.

19. కుంతము :

ఇది అరంచులు కలిగిన బల్లెం.

37. J.A.O.S. Vol. XIII : p. 291; 38. కర్ణ.3.358;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

20. నఖరము :

కన్పించకుండా దాచ బడిన చాకు.

ఇవికాక "పటుభల్లంబున, నతినిశిత క్షురప్రముఖంబున, శితి ప్రదరంబున, శాతక్షురికా ముఖంబున, దీప్తార్ధ చంద్రాంబకంబున, ఖర నారాచంబున, క్రూర బాణంబున నక్కుమార సప్తకంబు"[39] అనే ఏడురకాల శరాలు పేర్కొనబడ్డవి.

చిల్లకోల, ముసలము, అంకుశ, క్రకచ, దంష, ముద్గర, నిషంగ, క్షుర, క్షర, క్షురప్రాస అనే యీఆయుధాలు భారతంలో పేర్కొనబడ్డవి. కాని వాని స్వరూపస్వభావాలు తెలియవు.

వెడదవాతియమ్ము :

ఇవి వేర్వేరు తీరుల బాణాలై ఉంటాయి. పర్యాయపదాలు కాకపోవచ్చు.
ద్రుపదునిపట్టి తేవడానికి వెళ్ళిన కురుకుమారులపైకి అచటి జనులు
"కలయ నసిముసలదండం
బులు గొని కాంపిల్యనగరమున జనులెల్లన్"[40]
ఎదుర్కొన్నారు.

అర్జునునకు అక్షయ తూణీరముండటాన్ని కర్ణుడే అంగీకరించాడు. ఎడతెగని శరపరంపర గలది అక్షయతూణీరం. "అతనికి అక్షయ తూణీరంబులు నగ్నిదేవు డిచ్చిన యభేద్యరథంబును, అవధ్యరథ్యంబులు గలవు."[41]

3) శతఘ్ని-యంత్రాలు :

భారతంలో అనేక సందర్భాల్లో ఆయుధాల్ని గూర్చి చెప్పబడింది. 1. శతఘ్ని 2. యంత్రం. ఈ ఆయుధాల స్వభావం గ్రంథంలో స్పష్టంగా వివరింపబడలేదు.

"శతఘ్నీ ప్రముఖానేక యంత్రంబుల నలఘ్య పరిఘా ప్రాకారంబులను."[42]

ఇంద్రప్రస్థము శతఘ్నులచేత, యంత్రాలచేత రక్షింపబడుచుండేవి. రాజు దుర్గ రక్షణమందు వీటిని వినియోగించాలని శాంతిపర్వంలో చెప్పబడింది.

39. భీష్మ.3.73; 40. ఆది.6.72; 41. కర్ణ.1.235; 42. అరణ్య.1.153;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సాల్వుడు దండెత్తినప్పుడు ద్వారకానగరరక్షణకొరకు శతఘ్నులుపయోగింపబడ్డవి.[43]

మహాభారత సంగ్రామంలో శతఘ్నిని వాడినట్లు భీష్మ, ద్రోణ పర్వాల్లో చెప్పబడ్డవి.

"బద్ధశిలాయంత్రబహుళ మై, యుత్తాలి
తాట్టాలకాభీల మై కేతుపతాకాప్రకీర్ణమై, తోమర
ముద్గ రాలాతక యుదగ్ర ముసల శూల
శర శతఘ్నీముఖ సాధనోపేతమై.........నుదితబలుడు."[44]

రాముడు దండయాత్ర చేసిన సందర్భంలో రావణుడు లంకానగర రక్షణకు యంత్రాల్ని నిలిపాడు. రాముని కపిసైన్యాలు యంత్రాలను విధ్వంసం చేశాయి. లంకానగర ప్రాకారాలమీద యంత్రాల్ని ప్రయోగించే జంత్రసాధనాలుండేవి.[45]

పైన పేర్కొన్న సందర్భాల్నిబట్టి శతఘ్ని యంత్రాల లక్షణాల్ని నిర్ణయించడం చాలా కష్టం. ఈ ఆయుధాల స్వభావాన్ని గురించి పండితుల మధ్య భేదాభిప్రాయాలున్నాయి. ప్రాచీన భారతీయులకు తుపాకీమందు తెలుసని డా॥గుస్టేవ్ ఓపర్ట్ చెప్పారు, శతఘ్ని-యంత్రము నేడు మన మెరిగిన ఫిరంగి-తుపాకులతో సమానమని ఆయన అభిప్రాయం.[45a]) తుపాకి మందుగాని ప్రేలుడు ఆయుధాలుగాని ప్రాచీన భారతీయులకు తెలియవని ఆచార్య ఇ. హెచ్. హాప్కిన్స్ అభిప్రాయపడ్డారు.[46]

ఈ సందర్భంలో మనం నాలుగు ముఖ్యమైన అంశాలు గమనించాలి.

1. తుపాకీ మందును సూచిస్తూ చెప్పబడ్డమాట భారతంలో మనకు కన్పించదు.

2. శతఘ్నిగాని యంత్రాన్నిగాని ప్రయోగించినపుడు పొగ వచ్చినట్టు పై సందర్భాలలో చెప్పబడలేదు.

---

43. పైదే; 44. అరణ్య.7.57; 45. అరణ్య.7.66;
45a). On the weapousArmy organistaion: Fire Arms p.58 to 82;
46. J.A.O.S. Vol. XIII p. 209-303.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3. పైన పేర్కొన్న సందర్భంలో శతఘ్ని యంత్రాలు కోటల రక్షణకు, విధ్వంసానికి ఉపయోగపడ్డాయి. శతఘ్ని ఇనుముతో నిర్మింపబడి ఉండవచ్చు.

4. బాణాలు, బాణాసనాలైన యుద్ధ సాధనాల్ని బండ్లమీద రణరంగానికి తీసికొని వెళ్లేవారు. నారాచాలు మొదలైన ఘోర సాధనాలను బండ్లమీద తెస్తానని కర్ణుడు దుర్యోధనునితో చెప్తాడు.[47]

"నారచము లాదిగఁ గల
ఘోరప్రదరములు బండ్లఁ గొని వచ్చెద, బల్
తేరులు దృఢవాజులు నా
తేరివెనుకఁ బెక్కుమర్చి తెచ్చెద నధిపా"[47]

భీముడుకూడా తన సారధియైన విశోకుని అడిగిన ప్రశ్నకు సమాధానంగా "మన శరంబులకొలది యెట్లున్న దరయు" మనపుడ, నతండు .... నేఁడు దెచ్చిన వానిలోన నా పెడ్లు వ్రేఁగుపడి పూసివచ్చు బండియొక్కటి యించుకయు వెలితి గాక యున్నయది" అని చెప్పాడు.[48]

4. కవచాలు :

రధికులు, వీరులు కవచాల్ని ధరించేవారు. అవి చర్మంతోను లోహం తోను తయారు చేయబడేవి. చర్మపు ముక్కలు, లోహం కలిపి కుట్టి శరీరాంగాలకు రక్షణ కల్పించే కవచాన్ని తయారు చేసేవారు. భారతంలో ఈ క్రింది అంగరక్షణ సాధనాల్ని పేర్కొన్నది.

1. శిరస్సుకు రక్షణ కలిగించేది (శిరస్త్రాణం).

2. వక్షస్థలానికి కట్టుకుండే కవచం.[49] (తనుత్రాణం)

3. ఉడుం చర్మంతో తయారు చేయబడి వ్రేళ్ళకు రక్షణ కల్పించేటటువంటి కవచం.[50]

4, మెడకు ధరించే కవచం మొదలైనవి.

---

47. కర్ణ.1.236; 48. కర్ణ.3 141; 49. విరాట.1.172.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

5.2.7. అస్త్రాలు - ప్రయోగం :

ఆంధ్రమహాభారతం అనేకములైన దివ్యాస్త్రాల్ని పేర్కొన్నది. వీని ప్రయోగోప సంహారాలు ఐదు విధానాలని చెప్పబడింది.

"దివ్యాస్త్రంబులు వడసి, తత్ప్రయోగంబులును, నుపసంహారంబును, నివర్తనంబులను ప్రాయశ్చిత్తంబులను, ప్రతిఘాతంబులును నేర్చిన"[51]

1. ప్రయోగం : దివ్యాస్త్రాలను శత్రువులపై ప్రయోగించడం.
2. ఉపసంహారం : ప్రయోగించిన అస్త్రాన్ని అవసరం లేనపుడు వెనక్కి తీసుకోవడం.
3. నివర్తనం : అవసరమైతే ఆ అస్త్రాన్ని మరల ప్రయోగించడం.
4. ప్రాయశ్చిత్తం : అస్త్రాలచే చంపబడ్డ నిరపరాధుల్ని బ్రతికించడం.[52]
5. ప్రతిఘాతం : శత్రువుల ఆయుధాలవల్ల నిష్ఫలమైన దేవతాస్త్రాలను పునరుద్ధరింప చేయటం.

1. నారాయణాస్త్రం :

భారత సంగ్రామంలో 15వ రోజు ముగుస్తుండగా అశ్వత్థామ మంత్ర దేవతనావాహన చేసి దీన్ని ప్రయోగించాడు. తత్ఫలితంగా :

"ధరణీచక్రము దిర్దిరం దిరిగె మార్తాండుండు గుంతీభవ
త్కిరణుం డయ్యె దిశావితానము వడంకెన్ మిన్నదిర్చెన్ మహీ
ధరసంతానము లోలి గ్రక్కదలె నుద్భ్రాంతంబు లై యంబుధు
ల్వొరలెం గట్టులమీఁద బిట్టపిడుగుల్ ప్రోవ్రోసెన్ మహోదగ్రతన్"[53]

ఈ విధంగా ప్రయోగింపబడ్డ నారాయణాస్త్రాన్ని సృష్టించిన బీభత్సాన్ని అర్జునుడు వారుణాస్త్రం ప్రయోగించి ఉపశమింప చేశాడు. అప్పుడు కృష్ణుని సలహామేరకు పాండవులు, వారి సేనలు రథాలుదిగి ఆయుధాల్ని కిందపెట్టారు.[54] అప్పుడు నారాయణాస్త్రం యొక్క ఔద్ధత్యం చల్లారింది. దీన్ని రెండుసార్లు ప్రయోగించడానికి వీల్లేదు.

---

51. అరణ్య.4.52; 52. నీలకంఠుడు ఈ అర్థాన్నిచ్చాడు; 53. ద్రోణ.5.378; 54. ద్రోణ.5.381;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2. బ్రహ్మశిరోనామకాస్త్రం :

దీన్ని ద్రోణుడు అర్జునునకుపదేశించాడు.[55]

"దీని నగస్తి నాఁ బరఁగుదివ్యమునీంద్రుఁడు దొల్లి ప్రీతితో
భూనుత యగ్ని వేశుఁ డనుభూరిమునీంద్రున కిచ్చె వారలున్
మానుగ నాకు నిచ్చిరి క్రమంబున నేనును నీకు నిచ్చితిన్
దీనికి నీవ యర్హుఁడవు తేజమునం గడుఁబెద్ద గావునన్"[56]

"దీని మానవులయందు ప్రయోగింపకుండునది యల్పతేజులయందుఁ బ్రయుక్తంబయి యిది జగంబులఁ గాల్చు నిన్ను బాధించునట్టిమానవులు కలిగిరేని ప్రయోగించునది. వారి నక్రమంబున సాధించునని దానిమహిమ"[56]ను గూర్చి చెప్పాడు. అశ్వత్థామ దీన్ని పాండవుల నాశనాన్ని సంకల్పించి ప్రయోగించాడు.

"జలధుల్ ఘూర్ణిల్లె నుల్కాశతములు వడియెం జండఘానుండుమాసెం
గులశైలంబుల్ వడంకెం గురిసె నురవడిన్ ఘోరపాషాణధారా
వలి నాశంబు ధాత్రీవలయముఁ దిరిగెన్ వజ్రనిర్ఘోష మెందుం
జెలగెం జొచ్చెన్ జనం బచ్చెరువును భయముం జెంది
నిశ్చేష్టమయ్యెన్"[57]

అర్జునుడు అదే అస్త్రాన్ని ప్రయోగించి దాన్ని శాంతింప చేశాడు. అశ్వత్థామ అట్లా చెయ్యలేక పోయాడు. ఆ అస్త్రం లక్ష్యంలేందే ప్రయోగిస్తే ప్రయోక్తనే సంహరిస్తుందనే నియమముంది.

3 పాశుపతము :

శివుడు మంత్రం. ధ్యానం, జపం, హోమం అన్నిటితోనూ అర్జునునకు పాశుపతాన్ని ప్రసాదించాడు. సంధానం, ప్రయోగం, ఉపసంహారం, అన్నీ క్షుణ్ణంగా చెప్పాడు. దీనికి అసాధ్యమైంది ప్రపంచంలోనే లేదని తక్కువవాళ్ళ మీద ప్రయోగిస్తేమాత్రంలో కొమ్పతగలబెట్టుందని చెప్పాడు.[58]

55. ఆది.6.98; 56. ఆది.6.99.100; 57. సౌప్తిక.2.65; 58. అరణ్య.1 329;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4. బ్రహ్మాస్త్రము :

దీన్ని లక్ష్మణుడు ప్రయోగిస్తే కుంభకర్ణుడు చనిపోయాడు. భీష్ముడు, పరశు రాముడు ఒకరిపై ఒకరు ప్రయోగించుకోగా

"తెగగొని బ్రహ్మాస్త్రము యేఁ
దగ నేసిన, నొకటి కొకటి దార్కొని రెండున్
గగనం బంతయుఁ దేజ
స్థగితముగాఁ జేసె సురలు దైత్యులు దలకన్"[59]

ప్రద్యుమ్నుడు, అర్జునుడు దీన్ని వారి శత్రువులపై ప్రయోగించారు. అశ్వత్థామ తమపై ఆగ్నేయాస్త్రం ప్రయోగిస్తే దీన్ని అర్జునుడు ప్రయోగించి శాంతింపచేశాడు.

5. మోహనాస్త్రం :

భీష్మునకు వసువులు స్వప్నంలో సాక్షాత్కరించి మోహనాస్త్రాన్ని ఇచ్చారు. దీన్ని పరశురామునిపై ప్రయోగించగా

మోహనాస్త్రంబు నంచితాహనంబు
సేయుటయును జరాచర శ్రేణి మ్రోసె"[60]

6. ఆగ్నేయాస్త్రం :

ఇది అగ్నిదేవుని ఆయుధం. దీన్నిచాలామంది వీరులు ప్రయోగించారు. తండ్రిమరణానంతరం కోపించిన అశ్వత్థామ పాండవులపై దీన్ని ప్రయోగించాడు.

7. వారుణాస్త్రం :

ఇది వరుణదేవుని ఆయుధం. దీనికి సలిలాస్త్రమనిపేరు.

8. అర్జునుడు ఇంద్రాదిదేవతలవల్ల "ఐంద్రాగ్నేయ యామ్య రాక్షస వారుణ వాయవ్య కౌబేర గాంధర్వ పైశాచ బ్రాహ్మంబులనం బరగు దివ్యాస్త్రంబుల"[61]ను పొందాడు.

---

59. ఉద్యోగ4.346; 60. ఉద్యోగ4.347; 61. అరణ్య4.52;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

9. వజ్రాయుధం :

ఇది ఇంద్రుని ప్రత్యేకాయుధం. ఇది దధీచి వెన్నెముకనుండి నిర్మింపబడింది.

10. అమోఘశక్తి (లేక) వాసవశక్తి :

ఇది ప్రత్యేకమైన బాణం. దీన్ని ఇంద్రుడు కర్ణునకిచ్చాడు. ఇది ఘటోత్కచుని చంపింది.

11. ప్రమోహనాస్త్రం :

ఇది ధృష్టద్యుమ్నునిచే ప్రయోగింపబడింది. తత్ఫలితంగా ధార్తరాష్ట్రులు మూర్ఛపొందారు.

12. ప్రజ్ఞాస్త్రం :

ద్రోణుడు ప్రమోహనాస్త్రాన్ని ఉపసంహరించడానికి దీన్ని ప్రయోగించాడు.

13. స్మేరస్త్రం :

భీష్ముడు పరశురామునిపై ప్రయోగించగా నతడు మూర్ఛపొందాడు.[62]

14. నాగాస్త్రం :

దీన్ని అర్జునుడుపయోగించాడు.

15. సుపర్ణాస్త్రం :

ఇదీ విష్ణువుయొక్క వాహనమైన గరుత్మంతుని ఆయుధం. సుశర్మ నాగాస్త్రాన్ని ఉపసంహరించడానికి దీన్ని ఉపయోగించాడు.

16. వైష్ణవాస్త్రం :

ఇది విష్ణువుయొక్క ఆయుధం. భగదత్తునిచే ఉపయోగింపబడ్డది.

17. మరుదస్త్రం :

భీష్ముడు పరశురామునిపై ప్రయోగించాడు.

62. ఉద్యోగ.4.333;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

18. కర్ణుని సర్పాస్త్రం :

"అశ్వసేనాభిధానుం డగు నాగకుమారుండు, సర్పముఖశరాకారంబుగైకొని తనయొద్ద నుండఁ దాను పసిడియొఱం బెట్టి యనుదినంబును గంధపుష్పంబుల నక్షత్రంబుల నర్చించుచు నయ్యర్జునుమీఁదం బ్రయోగించువాఁడై యున్న, యట్టి యమ్మహనీయాస్త్రంబు"63

ఈప్రకారం భారతంలో పైనచెప్పబడ్డ అస్త్రాలేకాక రుద్రాస్త్రం, సౌమ్యాస్త్రం సవిత్రాస్త్రం, సౌరాస్త్రం, గంధర్వాస్త్రం మొదలైనవి కూడా చెప్పబడ్డవి.

6.2.8 జెండాల ప్రాముఖ్యం :

ఆంధ్రమహాభారతంలో యుద్ధవీరు లుపయోగించే జెండాలను గురించి వర్ణిస్తూ ధ్వజము-పతాకము-కేతనము అనేపదాల నుపయోగించారు. జెండాలకు యుద్ధరంగంలోని వీరులపై సంపూర్ణప్రభావముండేది. వీరునిజెండా యోధులను ఉత్తేజపరుస్తుంది. జెండా ఉన్నవీరుడు సైన్యాన్ని తప్పకుండా కాపాడుతాడని వివరించబడింది. వీరులయొక్క వ్యక్తిగతబలశౌర్యాలకు జెండాలకున్న అవినాభావ సంబంధాన్ని, ఆంధ్రమహాభారతం వివరించింది. జెండాకొయ్య రథానికి వెనుక మధ్యభాగంలో ఉండేదని, పతాకాలు ఇరుప్రక్కలా ఉండేవని చెప్పబడింది. జెండా కొయ్యపైన రాజచిహ్నంఉంటూ దానిక్రింది భాగంలో ఉన్నజెండా గాలికి రెపరెప లాడేది.

భారతంలోని జెండాలు వైయక్తికమైనవేగాని జాతీయములుకావు. ప్రతివీరునకు ఒకచిహ్నం ఉన్న ప్రత్యేకమైన జెండాఉండేది. జెండాకు పతాకానికి మధ్య తేడా ఉన్నట్లు మహాభారతం సూచిస్తున్నది.

భేరీమృదంగశంఖమ
హరవములు సెలఁగఁ జేయుఁ డని పనిచి, మహో
దారపతాకాద్యుత్సవ
గౌరవములు నడపె-నెల్లకడలం బురిలోన్"64

63. కర్ణ 3.316; 64. ఉద్యోగ4.156;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దీన్నిబట్టి ఆంగ్లంలో 'Banner' అనేపదానికి సజాతీయంగా ఇక్కడ పతాకాన్ని వాడినట్లు తెలుస్తున్నది.

"కాంచనమయవేదికాకనత్కేతనో
జ్జ్వలవిభ్రమమువాఁడు కలశజుండు,
సింహలాంగూలభూషితనభోభాగకే
తుప్రేంఖణమువాఁడు ద్రోణసుతుఁడు
కనకగోవృషసాంద్రకాంతిపరిస్ఫుట
ధ్వజసముల్లాసంబువాఁడు కృపుడు
లలితకంబుప్రభాకలితపతాకావి
హారంబువాఁడు రాధాత్మజుండు.
మణిమయోరగరుచిజాలమహిత మైన
పడగవాఁడు కురుక్షితిపతి మహోగ్ర
శిఖరఘనతాళతరు వగుసిడమువాఁడు
సురనదీసూనుఁ డేర్పడఁ జూచికొనుము"65

"కాంచనమయవేదికాకనత్కేతనో
జ్జ్వలవిభ్రమం బొప్పఁ గలశజుండు
గనకగోవృషసాంద్రకాంతికాంతధ్వజ
విభవవిలాసంబు వెలయఁ గృపుఁడు
మణిసింహలాంగూలమహితకేతుప్రభా
స్ఫురణంబు మెఱయంగ గురుసుతుండు
రత్నశిలారశ్మి రాజితకదళికా
మహిమ శోభిల్లంగ మద్రవిభుడు"
అని భీష్మపర్వంలో చెప్పబడింది.66

ద్రోణాచార్యుని జెండాపై బంగారువేదిక, అశ్వత్థామజెండాపై సింహంతోక,

65. విరాట5-4. 66. భీష్మ1.87;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కృపాచార్యునిజెండాపై బంగారువృషభం, కర్ణునిజెండాపైశంఖం, భీష్మునిజెండాపై మహోగ్రమైన తాళధ్వజం, దుర్యోధనునిజెండాపై రత్నాలుచెక్కిన సర్పం ఉన్నాయని కౌరవ యోధులను ఒక్కొక్కరిని అర్జునుడు ఉత్తరునకు పైవిధంగా వివరించాడు.

అదేవిధంగా పాండవుల అశ్వాలను గురించి వారిధ్వజాలను గురించి ఈక్రింది విధంగా వివరించబడింది.

"హంసగౌరవము లగుహయములు నమృతాంశు
కేతువు మెఱయ నజాతరిపుఁడు
రురునిభాశ్వంబులు హరికేతనంబును
బస్ఫురితములుగఁ బవనసుతుఁడు
శుకవర్ణ హరులు ప్రస్తుతశరభధ్వజం
బును నొప్ప సహదేవపూర్వజుండు
నంబుదచ్ఛాయరథ్యములు శుండాలప
తాకయు శోభిల్లఁ దదనుజుండు"67

అర్జునునకు శ్వేతాశ్వాలు, కపికేతనం, దేవదత్తశంఖం ఉన్నట్లు చెప్పబడింది.

"తళతళ మనియెడు దంతప్రభలతోడ
ఘనకేతువున హస్తికక్ష్య మెఱయ,
హంసవర్ణము లైన హయముల పటుగతి
నర్కప్రభంబగు నరద మొప్ప"68

హస్తికక్ష్యగల కేతువు, హంసవర్ణముతో కూడిన హయములు, సూర్యప్రభలతో నొప్పురథంకలవాడు కర్ణుడని చెప్పబడింది.

ఇట్లే కృష్ణునిజెండాపై గరుత్మంతుడు, జయద్రథునిజెండాపై వరాహము, భూరిశ్రవునిజెండాపై యూపస్తంభము ఉన్నాయి. ఈజెండాలు నాటివీరులయొక్క

---

67. ద్రోణ1.307; 68. కర్ణ1.60;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బలపరాక్రమాదులను తెలియజేస్తాయని తెలుస్తున్నది.

శత్రువులజెండాలను ముందుగా పడగొట్టటమే వీరునిధ్యేయం. వీరులు ప్రత్యర్థులను ఓడించడానికి ముందు వాళ్ళజెండాలను పడగొట్టేవారు.

1. అర్జునుడు : భీష్ముని, కర్ణుని, కృతవర్మని, దుర్యోధనుని జెండాలను కూల్చాడు.

2. ద్రోణుడు : అర్జునుని, ధృష్టద్యుమ్నుని, యుధిష్ఠిరుని జెండాలను పడగొట్టాడు.

3. యుధిష్ఠిరుడు ద్రోణుని 4. దుశ్శాసనుడు నకులుని 5. సహదేవుడు శకునిని 6. అశ్వత్థామ ఘటోత్కచుని 7. భీముడు అశ్వత్థామను 8. భూరిశ్రవసుడు మణిమంతుని 9. కర్ణుడు నకులుని, శ్రుతసోముని 10. ధృష్టద్యుమ్నుడు అశ్వత్థామ జెండాలను తెగగొట్టారు.

జెండాలకున్న ప్రాధాన్యం రాజకీయ ప్రాధాన్యాన్ని పైనపేర్కొన్న ఉదాహరణలు నిరూపిస్తున్నవి. జెండాకూలిపోగానే ఆవీరుని అనుచరులైన సైన్యసమూహం కలవరపడి చెల్లాచెదరై పోయేది.

5.2.9. సమరసంగీతం-జయధ్వానాలు :

ప్రాచీన భారతీయులు సమర సంగీతానికున్న ప్రాముఖ్యాన్ని గుర్తించారు. మహాభారతసంగ్రామంలో వాద్యఘోషం మధ్య సైన్యాలు ముందుకు సాగి యుద్ధం చేసేవి.

శంఖము, భేరీ, మృదంగం[69] కాహళ ఢంకానగారాలు, తాళము, తంబూరా, దుందుభి, కుంభ, పణవ, అణక, క్రకచ మొదలైన వాయిద్యాలు భారతం పేర్కొన్నది. ఈవాయిద్యాల స్వరూపస్వభావాలగూర్చి స్పష్టంగా మహాభారతం చెప్పలేదు. రథికవీరులకు శంఖము అత్యంత ప్రీతిపాత్రమై ఆదరణపొందింది.

కృష్ణార్జునులు పాంచజన్య దేవదత్తాల్ని, భీముడు పౌండ్రమును, యుధిష్ఠిరుడు

69. ఉద్యోగ4.156;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనంత విజయాన్ని, నకుల సహదేవులు సుఘోషమణిపుష్పకమనే శంఖాల్ని కలిగి ఉన్నారు.[70]

యుద్ధరంగంలో పైవాయిద్యాలను ఉపయోగించేవారు. యుద్ధరంగంలోని యోధులకు బలోత్సాహాలు కలగడానికి, పారిపోయే యోధులు ఆనందంతో ఏకమవడానికి, పారిపోయేసైనికులను హేళనచేసేందుకు, చనిపోయిన వీరునిపట్ల విచారాన్ని వ్యక్తం చేయడానికి, యుద్ధంచేస్తున్న వీరులకు వీరావేశం కలిగించడానికి, యుద్ధం ముగిసిన తర్వాత ప్రతిరోజూ స్కంధావారాల్లో వీరులకు ఉల్లాసం కల్గించడానికి వీటిని ఉపయోగించారు.

యుద్ధప్రారంభంలో కౌరవపాండవులు తమమిత్రులను గుర్తించడానికి కొన్ని సంకేతపదాలను, రహస్యసంజ్ఞలను ఏర్పాటు చేసుకున్నారు. యుద్ధరంగంలో యోధులకు సైనిక సంకేతపదాలు మార్గనిర్దేశకాలయ్యేవి. రణగణ ధ్వనులమధ్య వీరులు, ఇతరులు తమను గుర్తించడానికి తమపేర్లను చెప్పుకునేవారు. కృష్ణ భీమార్జునులు యుద్ధరంగంలో చేసిన జయధ్వానాలద్వారా యుధిష్ఠిరునకు తాము సాధించిన విజయాన్ని సూచించేవారు. ముందుగానే చేసుకున్న సంకేతప్రకారం యుద్ధరంగంలో భీముడు తంబూరాప్రమోగించడంతోపాటు, ఇతర వాయిద్యాలను ప్రమోగిస్తూ పెద్దగా అరిచే అరుపులవల్ల తనకు లభించిన విజయాన్ని యుధిష్ఠిరునకు తెలియజేసేవాడు. పైసంకేతాలు, సంజ్ఞలతోపాటు 'నిలునిలు' "వెనక్కుతిరుగు" 'నేనిక్కడే ఉన్నాను' 'నీకోసం ఎదురుచూస్తున్నాను' 'శత్రువుమీదకు దూకు' 'ఆపదలో ఉన్నాను సహాయమందించు' అనే ప్రముఖమైన వాక్యాల్నికూడా యుద్ధరంగంలో యోధులుచ్చరించేవారు.

5.2.10. సేనలపురోగమనం-శిబిరాలు :

యుద్ధం ప్రారంభించడానికిముందు సైన్యాన్ని ముందుకు నడిపించడం వాటిని శిబిరాల్లోవిడిది చేయించడం మొదలైన అంశాల గురించి ఆంధ్రమహాభారతం అనేకవిషయాలు చెప్పింది.

యుద్ధంకోసం సైన్యాన్ని రహస్యంగా సమీకరించాలి.

---

70. భీష్మ1.176;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"వానయు సీతును వర్జించి మండువే
సవి గాకమున్న సస్యములపంట
లొదవెడుతఱి నెత్తునది శత్రుపయిఁ; బూరి
గట్టియల్ నీళ్ళులుఁ గలుగు తెరువు
గాఁ జూచి నడచుట కర్జంబు: సిడములుఁ
గంకటంబులును బల్కలును విండ్లు
మొదలగు నాయుధంబులు రథగజహయం
బులసవరణలు నపూర్వభంగి
నొప్పి యరిభీకరంబులై యుండవలయు;
శంకకాహళపటహనిస్స్వాణముఖను
లైనతూర్యముల్ మంచివి యైన లెస్స;
యధిప! విడిదల సమతల మగుట మేలు"71

సామాన్యంగా యుద్ధాల్ని నిర్వహించడానికి మార్గశిరమాసంనుండి చైత్ర మాసం వరకున్నకాలం చాల అనుకూలమైందని తెలుస్తున్నది.

వేగులవాళ్ళని పంపి శత్రువుల రహస్యాలు కనుక్కుంటూ ఉండాలి. శత్రువులు యుద్ధానికి వస్తుంటే వాళ్ళదండు విడిసిన మజిలీలో కఠినమైన చోటు, నీళ్ళు లేక వాళ్ళు దాహంతో అలసి ఉన్నచోటు గమనించి ఆక్రమించాలి.72 శత్రువులు నిద్రపోతున్నప్పుడు, నీళ్ళుతాగుతున్నప్పుడు భోజనం చేసేటప్పుడు, అలసివెనక్కి తగ్గినప్పుడు, చెదిరిఉన్నప్పుడు చుట్టుముట్టాలి.73

చెట్లు, రాళ్లు, మెరకావల్లం లేని నేల కాల్బలంనేల. నీరు బురద లేని విశాలమైననేల గుర్రాలనేల: చక్రాలకమ్ములు కుంగిపోకుండా రొంపీ గింపీ లేనినేల రథాలనేల. అక్కడక్కడ మాకులూ, మడుగులూ ఉన్ననేల ఏనుగులనేల. కాబట్టిరాజుకు ఏసేన అధికంగా ఉంటే ఆనేల తనకు అనుకూలమైన యుద్ధభూమి అని ఎంచుకోవాలి. ఎండకూ, చలిగాలికీ వెనకచేసి సేననడిపించుకు వెళితే జయం కలుగుతుంది.74

---

71. శాంతి3.3; 72. శాంతి.3.4; 73. శాంతి3.5; 74. శాంతి3.6;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"ఏనుఁ గేనుంగుఁ బేర్చిన సైనక మెసఁగు
నంగముల సొంపుఁ, బులికిని సింగమునకు
బుట్టినట్టియుగ్రతయును, గట్టి మెఱయ
వలనుఁ గల యోధవీరులు వలయు ననికి"75

"పలకలవార లగ్రమునఁబన్నఁగ, విండులవారి ఘోటకం
బులఁ గరులన్ రథంబులను భూవర! వెన్వెనుకం గ్రమంబునన్
నిలిపినఁ గూడి నిల్చినయనీకమునం గడుమంచియోధులం
గలయఁగ నెందు నయ్యయిప్రకారము వారల నిల్ప బల్పగున్"76

డాళ్ళు పట్టుకున్న సేన ముందుండాలి. దానివెనుక విళ్ళమ్ముల సేన, గుర్రాల సేన, ఏనుగులదండూ, రథాలరాణువా వరుసగా నిలవాలి. అంతటా ఆరితేరిన యోధుల్ని నిలబెట్టాలి. అవిధంగా ఐతేనే సైన్యం బలంగా ఉంటుంది.

శత్రువు కష్టాలపాలై బలహీనుడైనప్పుడు, తాను తనశత్రువులకంటే బలవంతుడైనప్పుడు అనుకూలమైన కాలమైనా రాజు తన సేనలనుయుద్ధోన్ముఖులను చెయ్యాలి.

పాండవుల రాయబారియైన కృష్ణుడు కౌరవుల యొద్దకు శరత్కాలంలో వెళ్ళాడు. సంధివిఫలమైన తర్వాత కృష్ణుడు కౌరవులతో నేటినుండి ఏడోరోజైన పౌర్ణమినాడు కౌరవపాండవుల మధ్య కురుక్షేత్ర సంగ్రామం ప్రారంభమౌతుందని చెప్పాడు.

గ్రహతారలు అనుకూలంగా ఉన్నప్పుడే రాజు తన సేనల్ని ముందుకు నడిపించాలి.

"మృగములుఁ బక్షులు ననులో
మగతిం జరించు, వెనుక మందానిలుఁ డిం

75. శాంతి.3.10; 76. శాంతి.3.7;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పుగ వచ్చి మెల్లగ్గు గదుమే
లగుమాటలు వాదము గెలుచునట్టిబలమునన్"77

సైన్యాన్ని సేనాధిపతులు నడిపిస్తూ ముందుకు సాగిపోతున్నపుడు సేన యొక్క మధ్యభాగంలో రాజుండాలి. సైన్యం అరణ్యం గుండా సాగిపోరాదు. ధైర్యవంతుడు, బలవంతుడు, రాజభక్తిగల యోధుడు, సైన్యాన్ని ముందుకు నడిపిస్తుంటే దాని పురోభాగంలో రాజుండాలి. నీడగాఉండి పచ్చికతో నిండిన సలిల ప్రదేశాల్లో సైనికశిబిరాన్ని ఏర్పాటు చెయ్యాలని భారతం చెప్తున్నది. ఆచ్ఛాదన లేని ప్రదేశాల్లో కాక అరణ్యానికి దగ్గరలో సైనికశిబిరాలుండాలి.

మనోహరంగాను, భయంకరంగాను ఉన్న సన్నాహంతో శుభశకునాలకు సంతోషిస్తూ ధర్మరాజు బయలుదేరాడు. పరిచారకులు, బండ్లు, గుడారాలు మొదలైన సమస్తసాధన సామాగ్రి వెంటవేసుకొని బయల్దేరిన ఈదండంతా ఏకమై కదలిపోతుంటే ఏదో సముద్రం లేచిపోయి పలస పోతున్నట్టు కనబడింది. ఈవిధంగా తరలిపోతూ మార్గంలో ఋష్యాశ్రమాలకు దేవాలయాలకు, అలజడి కలగనివ్వకుండా వారిస్తూ ప్రయాణించి కురుక్షేత్రం ప్రవేశించారు పాండవులు. ఒక అందమైన చోట రాజమందిరం ఏర్పాటు చేశారు. సేనానాయకులకు, యోధులకు, తక్కిన యావన్మందికి ఎవరికి తగ్గట్లు వారికి గుడారాలు వేసి చక్కని నివాసాలు నిర్మించారు. ఏనుగులశాలలు, గుర్రాలశాలలు, రథాలశాలలు బారులు బారులుగా వరుస వరుసలుగా తీర్చికట్టారు. నిన్నటిదాకా నిర్మానుష్యంగా ఉన్న ఆమహామైదానములో సమృద్ధమైన సంబారాలతో ఏర్పడ్డ పాండవ శిబిరం మహాపట్నంగా తయారయింది.78

అదేవిధంగా కౌరవసేన కూడా ప్రయాణానికి బయలుదేరి సంబారాలతో, ఆయుధాలతో సిద్ధమైంది. భీష్మణ్ణి సేనాధిపతిగా అంగీకరించిన సమయంలో అతని శిరస్సుపై రత్నకలశాల్లోని తీర్థజలాలు కురుస్తుంటే పట్టణమంతా పాషాణాలు, నెత్తురు ధారలు, ఎముకలు వర్షించాయి.79

శిబిరాలకు దగ్గర్లో ఉన్న జలాధారాల్ని యోధులు జాగ్రత్తగా కాపాడుకొనేవారు. సైన్యాలు విడిదిచేసిన ప్రదేశాన్ని హిరణ్వావతి సరస్సులోని

77. శాంతి.3.13; 78. ఉద్యోగ.4.130-132; 79. ఉద్యోగ.4.160;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జలాలతో కందకాల్ని నింపి శిబిరాలకు రక్షణ కల్పించుకున్నారు.

దుర్యోధనుడు తన శిబిరాన్ని రక్షించడానికి రక్షకభటులను నియమించాడు కర్ణుడు సంహరింపబడ్డాడని విన్న ధర్మరాజు దివిటీలు వేయించుకొని వెళ్ళి కర్ణుని మృతశరీరాన్ని చూచాడు.[80]

ఐతిహాసికకాలంనాటి యుద్ధ సైనికశిబిరాలు వర్తకులు, వేశ్యలు, వైద్యులతో కూడి మహానగరంలాగా ఉండేది. యుద్ధం పరిసమాప్తి అయినతర్వాత కౌరవ పాండవ యోధులు సంగీత గానాల్లో మునిగితేలుతూ ఆనందించేవారు. యోధులు సాంఘిక పౌరజీవనాన్ని గడుపుతూ వారి మిత్రులమధ్య బంధువులమధ్య ఉన్నామనే భావాన్ని పొందేవారు.

ఐతిహాసిక కాలంనాటి యుద్ధ సైనిక శిబిరాలను, తరువాతికాలంనాటి యుద్ధ శిబిరాలతో తులనాత్మకంగా పరిశీలించిన కౌటిల్యుని అర్థశాస్త్రం, ఐతిహాసికకాలంనాటి యుద్ధశిబిరాల్లో కఠినమైన సైనిక క్రమశిక్షణ లేనట్లు చెప్తున్నది.[81] అంతేగాక ఐతిహాసిక కాలంనాటి శిబిరాల్లోని యోధులు ఇంద్రియ సుఖాల్ని సాంఘిక జీవనాన్ని అనుభవించే వారని తెలుస్తున్నది.

5.3.0. [సి]

[సి]వ్యూహరచనావిధానం-సమరకళ :

ప్రాచీన యుద్ధపద్ధతులను గురించి మనం తెలుసుకోవాలంటే మహాభారతం చూడాలి. భారతయుద్ధం కన్న ప్రాచీనమైన వీరగాథ మనకు ప్రపంచవాఙ్మయంలో ఎక్కడా లభించదు.

రథ గజ తురగ పదాతి సన్నాహం, ధానుష్కుల ప్రాబల్యం వ్యూహరచనా విధానం ఇవి భారతీయ సమరకళయొక్క ప్రత్యేకత. యుద్ధరంగంలో పన్నే సైనిక వ్యూహాలను, యుద్ధతంత్రాన్ని వ్యూహశాస్త్ర మంటారు.

80. కర్ణ.3 395;
81. For details on this point, Vide; G.T. Date; op. cit; p. 68;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

5.3.1. వ్యూహనిర్వచనం :

వ్యూహజ్ఞానం భారతకాలంలో ప్రదర్శింపబడ్డంత నిశితంగా తత్పూర్వ కాలంలోను, అనంతరకాలంలోను ప్రదర్శింపబడలేదు.

వ్యూహమంటే విశిష్టమైన సైన్యరచనా పద్ధతి. "వ్యూహస్తు బలవిన్యాసః" అని అమరం. "వ్యూహ్యతే, రచ్యతే ఇతివ్యూహః"-రచింపబడునది. బల విన్యాసమంటే సేనయొడ్డుటని మరొక వ్యుత్పత్తి దీనికి చెప్పబడింది. "విశేషేణ ఊహ్యతే ఇతివ్యూహః" 'ఊహావితర్కే' విశేషంగా ఆలోచింపబడేది. సేనాధ్య క్షుడు తనసైన్యాన్ని మోహరించడానికి ముందు నిశితంగా ఆలోచిస్తాడు. అందుచేతనే దీన్ని విశేషమైన ఊహాఫలితంగా చెప్పారు. ఆలోచించి విజయం తనకు కలిగేటట్లు సేనను పన్నుతారు. దీన్నే ఆంగ్లంలో "Milatary Tacties" అని 'Strategy' అని 'యుద్ధయుక్తి' అని అంటారు.

5.3.2. యుద్ధయుక్తి :

ఈ వ్యూహరచనా విధానం ఎప్పుడు ఎవరిలో ప్రచారంలోకి వచ్చిందనేచర్చ అప్రస్తుతం కాదు. అతిప్రాచీన యుద్ధాలు, ద్వంద్వయుద్ధాలు, దొమ్మియుద్ధాలుగా, ఉండేవని తోస్తుంది. ఇంద్రవృత్రుల యుద్ధం ద్వంద్వయుద్ధం. దొమ్మి యుద్ధాలు పెనుమూకల నడుమనడిచే యుద్ధాలు. ఇందు క్రమశిక్షణగాని, అస్త్ర శస్త్ర నైపుణ్యం గాని మిక్కుటంగా కనబడవు. కేవల బాహుబలమే విజయ హేతువు. దేవాసుర సంగ్రామం ఇట్లా ఉండేది.

"........ద్వంద్వ సంకీర్ణ యుద్ధముల దెల్లఁగు
రథమహీవాజివారణములపై నుండి దృఢచిత్ర
సౌష్ఠవ స్థితుల నేయ
బహువిధవ్యూహ భేదనోపాయములను,
సంప్రయోగ రహస్యాతిశయము గాఁగఁ
గఱపె నర్జునుఁ దొంటి భార్గవుఁడు"82

---

82. ఆది.5.230;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అల్పసంఖ్యాకులైన దేవతలలోనే ప్రప్రథమంగా వ్యూహనిర్మాణావశ్యకత కలిగింది. తమ స్వల్పసంఖ్యను గరిష్ఠశక్తితో ప్రయోగించడమెట్లాగని వారు తీవ్రంగా ఊహించారు. ఈఊహాఫలితమే వ్యూహం అంటారు. సుశిక్షితములై యుద్ధరంగమందు అన్యోన్యసహాయ పద్ధతిని తీర్చిరచించిన సైన్యములు అల్ప సంఖ్యాకము లయినప్పటికీ శిక్షయు వ్యూహరచనయు లేని బహుళ సైన్యములను అవలీలగా జయిస్తాయి.

యుద్ధయుక్తినుండే సంరక్షిత విక్రమ విధాన మనబడే వ్యూహం పరిణమించింది. ఈవ్యూహాలు శత్రువులయొక్క విరోధకశక్తిని కుంచించడాని కుపయోగిస్తాయి.

అల్పసంఖ్యాకమైన సైన్యం కలవారు ఆబలాన్ని గరిష్ఠ ప్రయోజనవంతంగా ప్రయోగించడంలో వ్యూహభావన ఏర్పడింది.

"సంహర్తాన్ యోధయే దల్పాన్
కామం విస్తరయే ద్బహూన్"

అల్పసైన్యాన్ని సుసంశ్లిష్టంగా కూర్చాలి. బహుళసైన్యం ఉంటే దాన్ని విస్తరింప చెయ్యాలి. సైన్యాన్ని పొదుపుగాను శక్తిమంతంగాను ప్రయోగించటానికే వ్యూహాలు ఏర్పడ్డాయి. ఈవ్యూహాలకు తరచుగా పశుపక్ష్యాదుల యొక్క, విశిష్టవస్తువులయొక్క పేర్లు ఉంచటం కన్పిస్తుంది.

మహాభారతంలో అనేక మహావ్యూహాలు పేర్కొనబడ్డవి. క్రౌంచవ్యూహం, గరుడవ్యూహం, మకరవ్యూహం, కూర్మవ్యూహం. శకటము, సూచీముఖం, శ్యేన, శృంగాటక, అచల, వజ్ర, మండలార్ధ, సర్వతోభద్రమనబడే వ్యూహాలు అనేకం ఉన్నాయి. ఈవ్యూహాల నామకరణాన్నిబట్టి అవి పశుపక్ష్యాదుల ఆకారాల్ని స్వభావాలను, ఒండొంటితో అవి పోట్లాడుకొనేటప్పుడు అవలంబించే సన్నద్ధాకారాలను శ్రద్ధతో పరిశీలించి తదనుగుణంగా సేనాసన్నివేశం చేయటంచేత ఏర్పడ్డవని తోచకమానదు.

అచలవ్యూహం పర్వతంలాగా, స్థిరంగా భావించబడింది. మకరంయొక్క తుండం భయంకరమైంది. కూర్మంయొక్క వీపు దుర్భేద్యం. శ్యేనంయొక్క నేత్రాలు మిక్కిలి చురుకైనవి. క్రౌంచం యొక్క ముక్కు వజ్రసన్నిభమైంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఏవ్యూహాన్ని ఎప్పుడు ఎక్కడ పన్నాలో శుక్రనీతి సారమిట్లా చెప్తున్నది.

"నద్యద్రివన దుర్గేషు యత్రయత్ర భయంభవేత్
సేనాపతి స్తత్రతత్ర గచ్ఛేద్వ్యూహకృతైర్బలైః
యాయా ద్వ్యూహేన మహతా మకరేణ పురోభయే
శ్యేనేనో భయపక్షేణ, సూచ్యావాధీరవక్త్రియా
పశ్చాద్భయేతు శకటం పార్శ్వయో ర్వజ్ర సంజ్ఞకం
సర్వతః సర్వతోభద్రం చ క్రంవ్యాళ మధాపి వా"[83]

నదులయందుగాని, అడవులయందుగాని, దుర్గాలయందుగాని, ఇతర స్థలాల యందుగాని భయంతటస్థిస్తే సేనాపతి తన సైన్యాన్ని వ్యూహరచనచేసి నడిపించాలి. ముందుభాగంలో ప్రమాదం కలిగితే మకర వ్యూహంతో ఎదుర్కోవాలి. ఉభయ పక్షాలయందు విషమస్థితి ఏర్పడితే శ్యేనవ్యూహాన్ని పన్నాలి. లేదావిప్పారిన ముఖంగల సూచీ వ్యూహాన్ని అమర్చాలి. వెనుక భాగంలో ప్రమాదమైతే శకటంగా మోహరించాలి. పార్శ్వంనందైతే వజ్రవ్యూహాన్ని, నాలుగు ముఖాల్నుండి ఆపద ఎదురైతే సర్వతో భద్రంగాని, వ్యాళంగాని, చక్రంగావి పన్నాలి.

5.3.3. వ్యూహవిభజన :

సైన్యాంగ విభాగాలు సంఘటితమవటానికీ, విడిపోవటానికీ, యానం చేయటానికీ, వెనుతిరగడానికీ, మార్కొనడానికీ, నాయకుడు తూర్యఘోషాలతో, ధ్వజంతో, పతాకంతో సంజ్ఞలను ఏర్పరచాలని కౌటిల్యుడు.

వ్యూహాల్లో కొన్ని శత్రువులపై దెబ్బకొట్టటానికి, కొన్ని దెబ్బకాచుకోవటానికి అనువైన వాటిని ఊహించుకోవాలి.

శ్యేన మకరాలు-విక్రమవ్యూహాలుగా కన్పిస్తవి.[Offensive Tacties] కూర్మ సర్వతో భద్రాదులు-సంరక్షకవ్యూహాలుగా కన్పిస్తవి [Defensive Tacties] కౌరవపక్షంలో పది అక్షౌహిణుల మిత్రబలం, ఒకఅక్షౌహిణి కౌరవబలం ఉంది.[84]

83. శుక్రనీతిసారం; 84. భీష్మ.1.95;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భారతయుద్ధంలో ఉభయపక్షాలవారు మహారణ తంత్రాన్ని చక్కగా తెలిసిన వారే. వారందరూ వ్యూహ నిర్మాణ కుశలురే. అందులో కురువృద్ధుడు గాంగేయుడు ఆచార్యసత్తముడు ద్రోణుడు వ్యూహజ్ఞానమందు రెండు సముద్రాల వంటివారు. భీష్ముడు శుద్ధవీరుడు. అతనికి వంచనగాని ఛలయుద్ధంగాని గిట్టదు. ద్రోణుడు మూర్తీభవించిన యుద్ధవిద్యయని చెపితే అతిశయోక్తికాదు. పాండవుల సేనానాయకుడైన ధృష్టద్యుమ్నుడు కూడ మహావ్యూహాలను తెలిసినవాడని పొగడబడ్డాడు.[85]

దండము, భోగము, మండలము, అసంహతము అనేవి వ్యూహభేదాలు. బలాన్ని అడ్డంగాతీర్చటం దండం. చతురంగ బలాన్ని ఒకటి వెనుక ఒకటినిలుపుట భోగం అంటారు. మండలాకారంగా సర్ప శరీరంవలె తీర్చటాన్ని మండలం అంటారు. బలాన్ని వేరువేరుగా తీర్చటం అసంహత మంటారు.

"తిర్యగ్వృత్తిస్తు దండస్యాత్ భోగోన్వావృత్తిరేవ చ
మండల స్సర్వతోవృత్తిః పృథగ్వృత్తి రసంహతః"[86]

సైనిక వ్యూహ నిర్వహణ, యుద్ధతంత్రాలు, సేనను ముందుకు నడిపించడం క్షత్రియులు నేర్వవలసిన ప్రత్యేక విద్య. మహాభారతంలో ఈ విషయానికి సంబంధించి విశేషంగా చెప్పబడింది.

కౌరవ పాండవుల వ్యూహాల్లో కనిపించే సేనాముఖము, సేనయొక్క ముందు, వెనుక, పార్శ్వభాగాల్లోను, సైన్యం యొక్క మధ్య భాగంలోను, ఉన్న వారిపేర్లు చక్కగా వివరించ బడ్డాయి. నూతన వ్యూహాల్నిపన్నిన వారి గురించి, యుద్ధరంగంలో ప్రత్యక్షంగా కన్పించే పరిస్థితిని గురించి భారతీయ తత్త్వజ్ఞులు చేసిన వ్యూహప్రయత్నాలవల్ల తెలియబడతవి. రాజు సర్వ సైన్యాధ్యక్షుడు, మిగిలిన అధికారులు ప్రతిరోజు కలిసికొని మరునాడు పన్నవలసిన వ్యూహాన్ని నిర్ణయించే వారు. కురుక్షేత్ర సంగ్రామంలో కౌరవ పాండవులు పన్నిన వ్యూహాల గురించి వివరిస్తాను.

5.3.4. ఉత్తర గోగ్రహణం-దుర్భేద్యమైన వ్యూహం :

కౌరవులకు అర్జునునకు మధ్య జరిగిన యుద్ధంలో కౌరవ సేనలు క్రమ పద్ధతిలో దుర్భేద్యమైన వ్యూహాన్ని పన్నారు. భీష్ముడు సైన్యాన్ని నాలుగు భాగా

85. ఉద్యోగ.4.101: 86. కామందకం:

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లుగా విభాగించాడు. ఒక భాగంతో రాజును ముందు పంపేశాడు. మరొక భాగం పశువుల వెనుక నడిపించాడు. మిగిలిన సైన్యంతో వ్యూహం నిర్మించాడు. నడుమ ద్రోణుడు, వలపట కృపుడు, దాపట అశ్వత్థామ, ముందు కర్ణుడు ఉండేటట్లు ఏర్పరిచాడు. మధ్యమధ్య వికర్ణుడు, దుశ్శాసనుడు, శకుని, సైంధవుడు, సోమదత్తుడు, బాహ్లికుడు, భూరిశ్రవుడు మొదలైనవాళ్ళను నిలిపాడు. ఈ విధంగా దిట్టమైన కట్టడిచేసి సైన్యంలో మహోత్సాహాన్ని రేకెత్తించాడు. వెనుక భాగంలో పెద్ద తాడిచెట్టు జెండాతో నిలబడి తాను సైన్యం నడపటం మొదలు పెట్టాడు.[87]

ఒకప్రక్క ఇంత సైన్యం ఇంకోప్రక్క ఒకే ఒక్క వీరుడు. ఈ విధంగా యుద్ధానికి సిద్ధపడుతూ ఉంటే ఈ చిత్రం చూడటానికి దేవతా గణమంతా విచ్చేశారని చెప్పబడింది.

5.3.5. కురుక్షేత్ర సంగ్రామం-వ్యూహాలు :

కురుపాండవ సేనలు కురుక్షేత్రరంగం చేరిన తర్వాత భీష్ముడు మొదటి రోజున తన సైన్యాన్ని మానుషవ్యూహం కింద తీర్చాడు. అందు భీష్ముడు "పడమర మొగంబయి తానును ద్రోణుండును తాలధ్వజంబును వేదికాకేతనంబును గ్రాలుచుండ ముందఱ నిలిచి వలపట కృపాశ్వత్థామలను దాపటం గృతవర్మమద్రేశ్వరులను, వెనుక బాహ్లిక సోమదత్త భూరిశ్రవసులును నడుమం గురుకుమారసహితంబుగా నమ్మహీనాథుండును అతని అగ్రభాగంబున అర్జునుఁజంపుదము చత్తు మింతియ కాని మీండు లేదని శపథంబులు పలికి సంశప్తకు లనం బ్రఖ్యాతు లయిన సుశర్మ మొదలుగాఁ గల పదివేవురురధికముఖ్యులును, గలయ నెడనెడం దక్కిన యోధవీరులును నిలుచునట్లుగా నియమించి తగ నయ్యైసైన్యంబుల కేనుంగులు, ఏనుంగుల కరదంబులు, అరదంబులకుం దురంగంబులు, తురంగంబులకు విండ్లవారు, విండ్లవారికి నద్దాయుధులు నడ్డం బగు తెఱంగున నిలువ నియోగించి మానుష వ్యూహంబు సమకట్టిన నెన్నం డును ఇట్టిదృఢవ్యూహంబున్ కనియును, వినియు నెరుంగ మని యెల్లవారు నచ్చెరువునం బొరయుచు బ్రియంబందు చుండిరి"[88]

మానుషవ్యూహం భోగమనే వ్యూహభేదాల్లో చేర్పదగిందిగా కన్పడుతున్నది. భోగమంటే ఒక సైన్యాంగం. భీష్ముని మానుష వ్యూహమందు

87. విరాట.4.237: 88. భీష్మ.1.103;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చతురంగముల అన్యోన్యసహాయపద్ధతి చక్కగా గుర్తింపబడినదని వ్యక్త మౌతున్నది.

భీష్ముని మానుషవ్యూహానికి ప్రతిగ ధృష్టద్యుమ్నుడు అచలవ్యూహాన్ని పన్నాడు. "అందు తానగ్రభాగంబున నభిమన్యు ప్రభృతికుమార నకుల సహదేవ సహితంబుగా భీమసేన పరిపాలితుడై నిలిచె. తమతమబంధువులకును బలంబుల కును బలువుతోడి చెలువు గలుగఁ జేకితాన సాత్యకి సమేతంబుగా పాంచాలమత్స్య పతులు దక్షిణోత్తర భాగంబుల నిలిచిరి. నడుమ నడగొండగమియ బోని గజ రాజితో రాజు రథారూఢుండై ధవళచ్ఛత్రి చామరంబులు మెఱయ ముందట బురందర నందన రక్షితుండై శిఖండి గాంగేయునకు కట్టెదురుగా నిలిచి గండుమిగిలి"89

నిపుణుడైన సేనానాయకుడు తనసైన్యానికి సులభంగా అర్థమయ్యే ఒక యుద్ధలక్ష్యాన్ని నిర్ణీతంచేసి దాన్ని సాధించడానికి ప్రయత్నిస్తాడు. మొదటి పదిదినాల్లో కౌరవులు ఏర్పరచుకున్న పరమలక్ష్యం భీష్ముడ్ని కాపాడటమే. దుర్యోధనుడు యుద్ధారంభానికి ముందే తన యోధులతో ఇట్లా హెచ్చరించాడు.

"కన్నాకు మనకు భీష్మం
డిన్నరవరుఁ గావవలయు నెమ్మెయి నైనం
దన్నుం గాచిన నీతడు జ
గన్నుతముగ రణమునం బగఱ నడగించున్"90

భీష్ముడు శిఖండితో యుద్ధంచేయడు కాబట్టి శిఖండినుండి భీష్ముని కాపాడటం అత్యవసరమైంది. అక్కడ శిఖండిని చొప్పించడానికి పాండవులు విశ్వ ప్రయత్నం చేశారు. అట్లాగే ద్రోణాచార్యుడు సేనానాయకుడైన తర్వాత యుధిష్ఠిరుని ప్రాణాలతో బందీగా పట్టుకోవడమనే మహాలక్ష్యాన్ని తనసైన్యానికి ప్రతిపా దించాడు.

89. భీష్మ1.130; 90. భీష్మ1.76;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గాంగేయుని ప్రథమదివస పరాక్రమాన్ని చూచిన యుధిష్ఠిరుడు చాలా ఆశ్చర్య పోయాడు. ఆరాత్రి కృష్ణుని దగ్గరకు వెళ్ళి తన సైన్యంయొక్క దైన్యాన్ని చెప్పు కొని యుద్ధాన్ని చాలించి అడవులకు వెళ్తానని చెప్పాడు. అప్పుడు కృష్ణుడాతనికి ధైర్యం కలిగించాడు.

రెండవనాడు పాండవులు క్రౌంచవ్యూహాన్ని పన్ని యుద్ధానికి నడిచారు. క్రౌంచపక్షియొక్క బలం దాని వజ్రకఠోరమైన ముక్కునందుంది. దీన్ని బృహ స్పతి సృష్టించినట్లు యుధిష్ఠిరుడు పేర్కొన్నాడు. గాండీవ కపిధ్వజాలతో మెరుస్తూ అర్జునుడు అవ్యూహముఖంలో ఉన్నాడు. కుంతిభోజుడు, శైబ్యుడు, చక్షుస్థానాల యందున్నారు. ఆ వ్యూహశిఖయందు ద్రుపదుడున్నాడు. భీముడు, ధృష్టద్యుమ్నుడు దక్షిణ వామపక్షాలయందున్నారు. యుధిష్ఠిరుడు వెనుకభాగాన ఉన్నాడు.

క్రౌంచవ్యూహానికి ప్రతిగ కౌరవుల సైన్యం మూడు మోహరములుగా తీర్చ బడింది. దుశ్శాసన వికర్ణ విందానువిందులు, శూరసేన యవన త్రిగర్తకురుదేశ ముల వారొక వైపున, ద్రోణాచార్యుడు కుంతల దశార్ణ విదర్భులును, గాంధార సింధు సౌవీరపతులు మరొక వైపున ఉండగా భీష్ముడు మహాసైన్యంతో నడుమ నుండి మూడు మోహరములను కావించాడు. కృతవర్మ. శల్యుడు, కొందరు తమ్ములు, తాను, దుర్యోధనుని వెనుక వైపు నిలబడ్డారు. ఈవ్యూహానికి పేరులేదు . కౌరవులు మూడు మొహరాలయ్యారనటంతో ఇది అసంహతభేదమైన వ్యూహ మని చెప్పవచ్చు.

ఆనాటి సాయంకాలానికి కురుసైన్యం అర్జునుని విజృంభణాన్ని సహించలేక పారిపోయారు. భీష్ముడు తనసైన్యాల్ని ఉపసంహరించుకున్నాడు.

మూడవరోజు సంగ్రామంలో భీష్ముడు గరుడ వ్యూహాన్ని తీర్చి తాను దానికి ముక్కై నిలిచాడు. దానికి ద్రోణ కృతవర్మలు కన్నులయ్యారు. కృపాశ్వత్థామలు శిరస్సున నిలబడ్డారు. త్రిగర్తులతో కూడి భూరిశ్రవ శల్య భగదత్తులు, సౌవీర జయ ద్రథులు కంఠస్థానంలో నిలిచారు. దుర్యోధనుడు అతని సోదరులు వెనుక భాగంలో నిలబడ్డారు.

గరుడవ్యూహాన్ని చూచి పాండవులు అర్థేందువ్యూహాన్ని పన్నారు. పాండ్యమగధబలపరివృతుడైన భీముడు దానికి దక్షిణ శృంగభాగంలో నిలబడ్డాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శిఖండితోకూడా ధృష్టద్యుమ్నుని ముందు పెట్టుకొని యుధిష్ఠిరుడు ఖండాల మాలికా ఖీలంబుగా మధ్య భాగాన్ని అలంకరించాడు. ఆవైపే సాత్యకి మొదలుకొని ద్రౌప దేయులు, అభిమన్యుడు, ఘటోత్కచుడు, కేకయ పతులు నిలిచారు.

గరుడుడు అర్ధచంద్రుని తన భయంకరమైన ముక్కుతో పొడిచాడు. అర్ధ చంద్రుని మధ్యభాగం ఈతాకునకు సిలిచినట్లయితే అతని కొమ్ములు రెండూ గరుత్మంతుని చుట్టుకొని వచ్చేవి. అప్పుడు వెనుకనున్న దుర్యోధనుడు చిక్కపడే వాడు. కాని భీష్ముడు ఆనాడు చూపిన పరాక్రమానికి పాండవులు నిలువలేక పోయారు. అప్పుడు శ్రీకృష్ణుడు పాండవసైన్యానికి ఉత్సాహం కలిగించడం కోసం స్వయంగా తానే చక్రాన్ని పూని భీష్మునిపైకి విజృంభించాడు.

నాల్గవరోజు సంగ్రామంలో ఇరుపక్షాలవారు ప్రత్యేకమైన వ్యూహాల్ని పన్న కుండానే యుద్ధం చేశారు. ఇరుపక్షాల సేనాముఖంలో గజబలముందని చెప్పబడింది. ఆనాటి యుద్ధంలో ఘటోత్కచుని మాయాయుద్ధంచేత అర్జునుని పరాక్రమంచేత కౌరవసేన మిక్కిలి చీకాకు పడింది.

ఐదవనాటి యుద్ధంలో కౌరవులు మకరవ్యూహాన్ని పన్నారు. మకరవ్యూహం ఆకారంలో సరిగ్గా గారుడవ్యూహానికి తలక్రిందుగా ఉంటుందని ఆచార్యుఇ. డబ్లు హాప్కిన్స్ అభిప్రాయం.[91] మకర వ్యూహంలో రెండు త్రికోణ శీర్షాలుకేంద్రంవద్ద కలుస్తాయి. ఆత్రికోణాల పీఠాల్లో ఒకటి వ్యూహశిఖరమందు ఒకటి వ్యూహ పృష్ఠ భాగమందుంటాయి.

పాండవులైదవనాడు శ్యేనావ్యూహాన్ని పన్నారు. వ్యూహ ముఖంలో భీముడు దాని నేత్రస్థానంలో శిఖండి, ధృష్టద్యుమ్నులు, శిరస్థానంలో సాత్యకియు, కంఠభాగంలో అర్జునుడు పృచ్ఛభాగంలో నకుల సహదేవ సహితుడై యుధిష్ఠిరుడు నిలబడ్డారు.

మకరవక్త్రం మహాభయంకరమైంది. భీముడు ఆమొసలి నోట్లోకి చొచ్చి కురుసైన్యాన్ని మర్దించాడు. భీముని మీద దాడి జరిగినప్పుడు అర్జునుడు కంఠ భాగంలో ఉండటంవల్ల అతన్ని రక్షించడానికి వీలైంది.

---

91. J.A.OS, vol.IIIp.208;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కౌరవపక్షమందొక గొప్ప లోపముంది. భీష్ముడు యుద్ధం చేసే పదిరోజులూ కర్ణుడు ఆ సమీపానికి కూడా రాలేదు. అతడు భీష్మునిపై అలిగాడు. కౌరవ సైన్యానికి గొప్ప యుద్ధనీతి విశారదులే సైన్యాధ్యక్షులయినప్పటికీ దుర్యోధనునికి వారికీ మధ్య సయోధ్య లేదు. సేనాపతులు రాజు క్షేమాన్ని ఆకాంక్షించేవారు కాదు. భీష్మ ద్రోణులతిలోక వీరులయినప్పటికీ వారు సహజంగానే పాండవులంటే ఈషన్మాత్ర వాన్ని కలిగి ఉన్నారు. అందువల్ల దుర్యోధనుడు వారిని విశ్వసింపలేదు. పలు సందర్భాల్లో భీష్మ ద్రోణులను దుర్యోధనుడు అనేక పర్యాయాలు నిందించాడు. ఐదవరోజు యుద్ధంలో దుర్యోధనుడు ఆచార్యుని దగ్గరకు వెళ్లి

"పట్టి పాలార్చెదరు మీరు పాండు సుతుల
నీవు భీష్ముండు నలిగిన దేవతలకు
నైన మార్కొనవచ్చునే సేన నరుడు
నొంపగా నిట్టు లొప్పరికింపఁ దగునె"92

దీన్నివిన్న ద్రోణుడు బాధపడి దుర్యోధనునితో ఇట్లా అంటాడు.

"ఎన్నఁడును మున్ను వారలయేపు నోపఁ
గాన మెట్లు సముద్రంబులోన బుట్టి
లైవఁ గొన్నంత గొనుఁ గాక వారి గెల్వ
మాకు శక్యంబె చవి గానిమాట లేల"93

సముద్రంలో బుట్టివేస్తే వేయవచ్చుగాని సముద్రాన్ని ఈదగలవాడెవ్వడు? పాండవులతో యుద్ధానికి పూనుకోవచ్చుగాని వారిని గెలవటం మావల్లకాదంటాడు ద్రోణుడు.

ద్రోణ పర్వంలో మరొక సందర్భంలో కూడా దుర్యోధనుడు ద్రోణుని ఈ విధంగా నిందిస్తాడు.

"నిను నవలీల దాఁటి ప్రజ నేలకుఁ గోలకు దెచ్చుచున్నయ
ర్జునుఁ దలయెత్తి యైన నటు సూడవు పాండవపక్షపాతి నీ

92. భీష్మ 2.280; 93. భీష్మ 2.282;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మన మటు గాన నెప్పుడును మాదెస(గప్పు యెలుంగ బాము వై
యునికి యెఱుంగ వచ్చె నటు బాఱట గా వర మిచ్చినాడవో"

"నిన్ను నమ్మి యొండువలనికి(
జనక జయద్రథు(డు నిలిచి సైన్యములో నా
తని(జంపెడు తేనియపూ
సినక త్తివిగాక మానిసివె యూహింపన్"94

ఐదవనాటి యుద్ధంలో ఉభయపక్షాలవారూ సమానంగా పెనగినట్లు తోస్తు న్నది. కావున ఉభయులూ 'తమక తమక తనిసి' స్కంధావారాలకు వెళ్లారు.

ఆఱవనాడు ధృష్టద్యుమ్నుడు మకరవ్యూహాన్ని పన్నాడు. దాని శిరస్థానంలో అర్జున ద్రుపదులును, నకుల సహదేవులు నేత్రస్థానంలోను, భీముడు తుండంలోను, సౌభద్ర ద్రౌపదేయఘటోత్కచులు గండ స్థలంలోను, యుధిష్ఠిరుడు కంఠస్థానం లోను, ధృష్టద్యుమ్నసహితంగా విరాటుడు వెనుక భాగంలోను ఉన్నారు.

దానికి ప్రతిగా భీష్ముడు క్రౌంచవ్యూహాన్ని అమర్చాడు. అందు ద్రోణుడు చంచువున నిలబడ్డాడు. నేత్రస్థానంలో కృప, గురుపుత్రులు, మస్తకస్థానంలో కృత వర్మయు, కాంభోజ బాహ్లికులును, గళస్థానంలో శూరసేన పరివృతుడై సుయోధనుడు నిలబడ్డాడు.

మకరవ్యూహానికి తుండస్థానమైన భీముడు క్రౌంచం ముక్కైన భీష్మద్రోణుల చేత చుట్టబడి ఒంటరివాడైపోగా ధృష్టద్యుమ్నాదులు అతని సహాయానికి పరు గెత్తారు. ఆ సమయంలో దుర్యోధనుడు భీముని చేత మిక్కలి బాధింపబడ్డాడు.

ఈ ఐదారు రోజుల్లో ప్రయోగించిన పక్షి ఆకారంలో ఉన్న వ్యూహాలు మకర వ్యూహానికి దీటైనవని యుద్ధతంత్ర దృష్ట్యా ప్రత్యేకంగా చెప్పతగ్గవి.

ఇన్నిదినాలు కౌరవులు భీష్ముని నాయకత్వంలో విక్రమ వ్యూహాన్ని (Offensive Tacties) పన్నారు. శత్రువులపై తామై నడపటం విక్రమ వ్యూహ మంటారు. ప్రతిపక్షులకు విక్రమించు బాధ్యత విడిచిపెట్టి తాము కాపుదలమీద ఉండ టాన్ని సంరక్షక పద్ధతి (Defensive tacties) అంటారు.

94. ద్రోణ3.107,108;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆరవనాటి రాత్రి దుర్యోధనుడు భీష్ముని స్కంధావారానికి వెళ్లి తమసైన్యం నష్టపోయినందుకు అతన్ని దూషించాడు.

"మనము పూఁచి పట్టి మొన లేర్చికొని పోవఁ
బాండురాజసుతులబలము గవిసి
గాసి చేయునదియుఁ గాక నీముందటఁ
బవనతనయుచేత భంగపడితి"
"నిను గొని గెలిచెదఁ గుంతీ
తనయుల నని యున్న తలఁపుఁ దప్పించెదు నీ
వనిమిషుల నైనఁ జేకొన
వని మొన వారింతబలియు రగు టేమి యొకో"95

అనాటినుంచి భీష్ముడు విక్రమవ్యూహాలను విడిచిపెట్టి సంరక్షక వ్యూహాలను పన్నాడు.

ఏడవనాడు భీష్ముడు మండలవ్యూహాన్ని విరచించాడు. ఏనుగులతోను, గుఱ్ఱాలతోను, రథాలతోను, కాల్బలంతోను ఒక సంపూర్ణమైన మండలాకారాన్ని ఏర్పరచారు. ఒక ఏనుగు వెంట ఏడుగురు రథికులు, ప్రతి రథంవెంట ఏడుగురు అశ్వికులు నడిచి వాటిని రక్షించారు. ప్రతి అశ్వికుణ్ణి పదిమంది ధానుష్కులు, ఒక ధానుష్కుణ్ణి ఏడుగురు పదాతి సైనికులు రక్షించారు. చిత్రసేనుడు భీముడ్ని రక్షించాడు. కౌరవులవ్యూహానికి ప్రతిగా ధృష్టద్యుమ్నుడు పాండవ సేనను వజ్ర వ్యూహంగా తీర్చాడు. ఇదివజ్రాయుధంవలె పొడువుగాను బరువుగాను ఉంటుంది. ఐదు సైనిక దళాలు అసంహతాలుగా అమర్చడాన్ని వజ్రవ్యూహమని గోధా వ్యూహమని అంటారని కౌటిల్యుడు.

మండల వ్యూహానికి తగిన విధంగానే పాండవులు సరియైన వ్యూహాన్నే నిర్మించారు. ఈ వలయాకృతిలో ఉన్న శత్రువ్యూహం మొదటి నుంచీ చివరిదాకా సమానమైన బలాన్నే కలిగిఉంది. అది రథాల చేత ధానుష్కులచేత పరివేష్టింపబడేది. కాని దాని పార్శ్వభాగాల్లో గజబలం ఉండేదికాదు. పాండవులు పొడుగాటి,

95. భీష్మ 3.5:6:

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దృఢమైన సైనికవిన్యాసం కలిగి శత్రుసేనను ఛేదించగల వ్యూహాన్ని పన్నారు. ఇందులో వెడల్పు చాలినంత ఉండటంవల్ల శత్రువులు చుట్టుముట్టే ప్రమాదంలేదు.

ఏడవరోజు యుద్ధరంగంలో ఇరుపక్షాలవారు ఒకరికొకరు ప్రయోగించు కున్న రణతంత్ర ప్రయోగాలు అత్యంత సన్నిహిత సంబంధంతో ఉండటాన్నిబట్టి మొదటిరోజు సంగ్రామంనాడు ఏర్పడ్డ పరిస్థితులే ఏర్పడ్డట్లు తెలుస్తున్నది.

వజ్రవ్యూహానికి సూచీ ముఖవ్యూహానికి కీలక విషయాల్లో భేదంలేదు. ఈరెంటికీ ఉన్న భేదమల్లా సైనిక శ్రేణుల మధ్య పొడుగాటి వరుసల్లో గల వ్యత్యాసం మాత్రమే. వాటి పేర్లను బట్టి సూచీముఖవ్యూహం వజ్రవ్యూహంకంటె తక్కువ వెడల్పు కలిగి సన్నగా ఉంటుంది.

ఎనిమిదవనాడు సంగ్రామంలో కురుపితామహుడు కూర్మవ్యూహాన్ని పన్నాడు. తాబేలు బలమంతా దాని బొరుసులో ఉంటుంది. ఆబొరుసే దాని దుర్భేద్యమైన కవచం. అదికొరక బడదు. పొడవబడదు. ఈతాబేటి బొరుసు మీద పొడుచుట కొరకే కాబోలు ధృష్టద్యుమ్నుడు శృంగాటక వ్యూహాన్ని పన్నాడు.

భీమ సాత్యకులిరువురు శృంగంయొక్క రెండు కొమ్ములందుండగా అర్జునుడు దానిమధ్యభాగంలో ఉన్నాడు. యుధిష్ఠిరుడు, నకులసహదేవులు దాని వెనుక భాగంలో ఉన్నారు. అభిమన్యవిరాట ఘటోత్కచ, ద్రౌపదేయులు దాని పృష్ఠ భాగంలో నిలిచారు.

ఈనాడు తిరిగి ఘటోత్కచుని మాయా యుద్ధంచే కురుసేన మిక్కిలి కలత చెందింది. సైనికులందరూ పరుగెత్తజొచ్చారు. గాంగేయుడు అతికష్టంమీద తన మొనలను నిలువరించాడు. నాటిరాత్రి దుర్యోధనుడు శకునిని, కర్ణుని రావించి వారితో రహస్యంగా మంత్రాంగం చేశాడు. భీష్ముడు పాండవ పక్షపాతియని, అతన్ని సేనాపతిత్వం నుంచి తొలగించాలని నిశ్చయించుకున్నారు. సర్వంతానే చూచు కుంటానని కర్ణుడు సలహా ఇస్తాడు.[96] కర్ణుని మాటలప్రకారం రారాజు శాంతనవుని స్కంధావారానికి పోయి అతడ్ని యుద్ధం చాలించమని కోర్తాడు. దానికి గాంగేయుడు మిక్కిలి విషాదాన్ని పొంది

96. భీష్మ3.166:

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"నడికిరేయి వచ్చి నను నొవ్వఁ బలికినఁ
గలుగునయ్య జయము గడఁగి నీవు
నడుపు మనికి నెల్లి నాచేతిఁ బలుపు సూ
చెదవుగాక వేయి సెప్ప నేల"[97] అని అంటాడు.

తొమ్మిదవనాటి యుద్ధంలో భీష్ముడు సర్వతోభద్ర వ్యూహాన్ని పన్నాడు. కృపాచార్య, కృతవర్మ, శల్య, శకుని సుదక్షిణ సైంధవులును కురుకుమారులు తానుముందు నిలబడ్డారు. ద్రోణ, భూరిశ్రవ, భగదత్తులు కుడి పార్శ్వ భాగంలోను సోమదత్త, ద్రోణపుత్ర, విందానువిందులు, ఎడమ పార్శ్వభాగంలోను, త్రిగర్త పరివృతుండై దుర్యోధనుడు నడుమను నిలబడ్డాడు.

ఆరోజు దానికి ప్రతిగా పాండవులు ఏవ్యూహాన్ని ప్రత్యేకంగా నిర్మించలేదు కాని ధృష్టద్యుమ్నుడు ఒకగట్టి మోహరాన్ని ఏర్పరచాడు. అందు సాత్యకి విరాటులు వలపటను, అభిమన్య పాంచాలకేకయులు దాపటను, నకుల సహదేవ పురస్సరుడైన యుధిష్ఠిరుడును అగ్రభాగమందు శిఖండినుంచి, అతని పార్శ్వభాగమందు భీమసేన ఘటోత్కచు లొక వైపున, పార్థుడు తాను ఒకదిక్కున నిలిచి తక్కిన యోధులను కలయజేర్చి గట్టి మొనగా చేర్చాడు.

ఆనాటియుద్ధంలో భీష్ముడు తనప్రచండ పరాక్రమంచేత పాండవబలాన్ని కాల్చివేస్తున్నాడు. అతని రణము యుధిష్ఠిరునకు సహింపరానిదవటంచేత అతడెలుగెత్తి పేరుపేరున పిలుస్తూ సహాయానికై చేతులూపేవాడు. భీమాదులు అతని సహాయానికై పరుగెత్తారు. అర్జునుడు కూడా గాంగేయుని విక్రమ విజృంభణానికి తాళలేక పోయాడు. పాండవసైన్యంయొక్క దురవస్థను చూచి అప్పుడు శ్రీకృష్ణుడు తిరిగి చక్రాన్ని బట్టి దేవవ్రతుని మీదకు లంఘించాడు. ఆనాడు పాండవసేన మిక్కిలి దురవస్థకు వచ్చింది.

"అట్టియెడ ధర్మతనయుం డతిఘోరం బగుసంధ్యా సమయంబున బంక నిర్మగ్నంబైన గోవునుం బోలె నున్న నిజసేనంజూచి యొక్కింత సేపు చింతాక్రాంతుం డై యప్పటికిం దిగుచుటయు కర్జంబుగాఁ దలంచి"[98]

97. భీష్మ3.182; 98. భీష్మ3.272;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కురువీరులంతా భీష్మని స్తోత్రం చేస్తూ ప్రశంసిస్తూ సంతోషంతో తమ విడిదలలకుపోయారు. ఆనాటిరాత్రే ధర్మజుడు రహస్యంగా గాంగేయుని నివాసానికి పోయి అతన్ని ప్రార్థించి అతన్ని జయించే ఉపాయాన్ని తెలిసికొని వచ్చాడు.

పదవరోజు సంగ్రామంలో ఇరుపక్షాలవారు ప్రత్యేకంగా ఏవ్యూహాన్ని పన్నలేదు.

సూర్యోదయసమయానికే పాండవులు సేనాసమేతులై మోహరించారు. శిఖండిని ముందుంచుకొని అతని సమీపంలో భీమార్జునుల్ని నిలిపారు. వాని వెనుక అభిమన్యు ద్రౌపదేయులును, వాని ప్రక్క చేకితాన శైనేయులు నిలబడ్డారు. వాని వెనుక ధృష్టద్యుమ్నుడు పాంచాల కుమారులను ముందుంచుకోగా నకులసహదేవులను యుధిష్ఠిరుడు ఉభయపార్శ్వభాగాలందుంచుకొన్నాడు. వాని ప్రక్కన విరాట ద్రుపద ముఖ్యులగు రాజులతో గట్టి మోహరాన్ని ఏర్పాటు చేసుకున్నారు.

భీష్ముడు ముందునిలబడగా, కురుకుమారులంతా అతన్ని చుట్టుకొని ఉన్నారు. ద్రోణుడు దక్షిణ వామభాగంలోను, కృప,కృతవర్మ, భగదత్తులతో కూడి కురురాజు మధ్యభాగంలో ఉన్నాడు. బృహద్బల, కాంభోజ ముఖ్యులంతా రారాజు చుట్టుకొని ఉండగా, త్రిగర్తులు అపరభాగంలో నిలిచి గట్టి మోననుకౌరవులేర్పరచారు.

ఆనాడు భీష్మభానుడస్తమింపబోవుచున్నాడని తెల్పటంకోసమో అన్నట్లు కౌరవ సేనయందు ఉత్పాతాలనేకం కనబడ్డాయి. ద్రోణాచార్యుడు భీష్ముని విషయంలో భయాన్ని పొందాడు. కురుపితామహుడావిధంగా భయంకరమైన యుద్ధంచేసి విసుగు చెందాడు. అతని శరీరంపై విసుగు పుట్టింది. పుట్టినప్పటినుండి ఉత్తమ క్షత్రియులను చంపుతూ నడపిన విక్రమం ఆనాటితో అతనికి వెగటనిపించింది. అతడు యుద్ధరంగంనుండి విరమించడానికి నిశ్చయించుకొని ధర్మరాజుకు తన అభిప్రాయాన్ని రహస్యంగా చెప్తాడు. ఆనాడు కురుక్షేత్రంలో చండ కిరణుడైన సూర్యుడస్తమించే సమయానికి అర్జునుడు గాంగేయుని తన తీవ్రబాణాలచే పడగొట్టాడు. భీష్ముడు శరతల్పగతుడయ్యాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భీష్ముని అనంతరం ద్రోణుడు కౌరవుల సర్వసైన్యాధ్యక్షుడయ్యాడు. అతడు నూతనమైన వ్యూహాల్ని పన్ని, విభిన్నమైన వ్యూహాల్ని మేళవించడంలో నైపుణ్యాన్ని చూపాడు.

ద్రోణుడు బ్రాహ్మణుడైనప్పటికీ రాజస్వభావుడు. సేనాధిపతిగా అభిషేకింపబడ్డ ద్రోణుడు దుర్యోధనుడ్ని వరం కోరుకోమన్నాడు. ధర్మరాజును ప్రాణాలతో తన కప్పగించమని దుర్యోధనుడు కోరాడు. యుధిష్ఠిరునిచే తిరిగి జూదమాడించి పాండవులను అరణ్యానికి పంపాలని వాని ఉద్దేశ్యం. ఆచార్యుడు వాని దుర్మార్గానికి అసహ్యించుకొని కొన్ని నిబంధనలకు దాన్ని అంగీకరించాడు.

పదకొండవనాటి యుద్ధంలో కౌరవులు శకటవ్యూహాన్ని పన్నారు. 'పశ్చాద్భయేతుశకటం' అని శుక్రనీతి. భారతంలో శకటవ్యూహానికి సంబంధించిన వివరణ చెప్పలేదు. శకటవ్యూహం దీర్ఘచతురస్రపుటాకారంలో ఉండవచ్చని మకరవ్యూహాన్ని పోలిఉండవచ్చని జి.టి.దేటే అభిప్రాయం.[99]

దీనికి ప్రతిగా పాండవులు క్రౌంచవ్యూహాన్ని ఏర్పాటుచేశారు. భీష్మపతనానంతరం కౌరవుల యుద్ధశక్తికొంత సడలింది. సంశప్తకులు అర్జునుడ్ని సంగ్రామానికి పిలవడంచేత అతడు వార్ని ఎదుర్కొటానికి పోయాడు. సంశప్తక ప్రయోగం ద్రోణుని యుద్ధయుక్తిగా భావించాలి.

పండ్రెండవరోజు సంగ్రామంలో గరుడవ్యూహాన్ని పన్నారు. ఇందు ద్రోణుడు సేనాముఖంలోను, దుర్యోధనుడు సోదర సహితంగా శీర్షభాగంలోను, కృతవర్మ కృపాచార్యులు, నేత్రస్థానంలోను, ఉండగా క్షిపణీదళాలు కంఠస్థానంలో ఉన్నాయి. భూరిశ్రవ, శల్య, సోమదత్త బాహ్లికులు కుడిపార్శ్వంలోనూ, అవంతీ సుదక్షిణ రాజకుమారులు, అశ్వత్థామ ఎడమపార్శ్వంలోను కర్ణుడు పృచ్ఛభాగంలోను, జయద్రథాదులు వక్షస్థలంలోను భగదత్తుడు హృదయస్థానంలోను ఉన్నారు.

ఇది ఇట్లా ఉండగా పాండవులు మండలార్ధవ్యూహాన్ని సంధించారు. ఆచార్యుని దెబ్బకు తట్టుకోలేక యుధిష్ఠిరుడు రణరంగం నుండి తొలగిపోయాడు.

కౌరవ సైన్యంలో ఒక భాగమైన సంశప్తకులు గుండ్రని, వర్తులాకారంగా చంద్రవ్యూహాన్ని పన్నారు.

99. G.T. Date; op.cit; p.74;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పదమూడవరోజు యుద్ధంలో కౌరవులు పద్మవ్యూహమని పిలవబడే చక్రవ్యూహాన్ని పన్నారు. ఈ వ్యూహంలో ప్రవేశించడం మిక్కిలి భయంకరము, దుర్గమము. అంతే కాక అభేద్యమైందికూడా. ఆ వ్యూహంలో కర్ణుడు దుర్యోధనుడ్ని రక్షిస్తుండగా దుశ్శాసన కృపాచార్యులు ఆ వ్యూహ కేంద్రంలో నిలిచారు. ద్రోణుడు సేనాముఖ భాగంలో ఉండగా, జయద్రథ, శకుని, అశ్వత్థామలు, ఆయనను అనుసరించారు. అర్జునుడొక్కడే ఈ వ్యూహాన్ని భేదించగల వీరుడు. అపుడు అర్జునుడు సంశప్తకులతో భయంకర యుద్ధంచేస్తూ దూరంగా ఉన్నాడు. ధర్మరాజాదులు ఆ వ్యూహాన్ని భేదించడం తెలియకపోవడంచేత, అభిమన్యుడ్ని ప్రోత్సహించారు. అతనికి వ్యూహంలో ప్రవేశించడంమాత్రం తెలుసు. అతడు కౌరవ సేనా సమూహం లోకి ముందుగా ప్రవేశించాడు. భీమాదులతన్ని అనుసరించడానికి ప్రయత్నించగా జయద్రధుడు వారిని అడ్డగించాడు. అకారణంగా పాండవులు అభిమన్యుడ్ని రక్షించలేక పోవడంతో అతడు ఏకాకియై చాలసేపు యుద్ధంచేసి కౌరవుల వంచనచేత పద్మవ్యూహంలో నిహతుడయ్యాడు.

పద్మవ్యూహంలోని సేనలో ఏ వీరుడు ఏ స్థానంలో ఉంచబడ్డాడో మహాభారతం స్పష్టంగా వివరించలేదు.

ఆ రోజు పాండవులు దీన్ని ఎదిరించగల ప్రతివ్యూహాన్ని నిర్మించలేదు.

పదునాలుగవరోజు సంగ్రామంలో కౌరవులు శకటవ్యూహాన్ని సైంధవుడ్ని రక్షించడానికై ఆచార్యుడు సేనాముఖం వరకు సూచీవ్యూహాన్ని మిళితంచేసి మరొక వ్యూహాన్ని పన్నారు.

ఆ వ్యూహం యొక్క ముందు భాగం శకటవ్యూహంగాను, పృష్ఠభాగం పద్మవ్యూహంగాను ఉంది. పద్మవ్యూహంలోని అంతర్భాగాల్లో సూచీముఖంవంటి సైన్యాల కూర్పుఉంది. అర్జునుడు చంపుతానని ప్రతిజ్ఞ చేసిన జయద్రధుడ్ని అందులో ఉంచి కర్ణాశ్వత్థామ శల్యవృషసేన, కృపాచార్య సోమదత్తులు దాన్ని పరివేష్టించి రక్షించారు. శకటవ్యూహంయొక్క ముఖస్థానంలో ద్రోణుడు ఉన్నాడు. ముందుభాగంనుండి శత్రువులను ఎదుర్కొటానికి, జయద్రధుడు దాగిన వ్యూహం యొక్క లోపలి భాగాన్ని దుర్భేద్యంచేసి, అర్జునుడినుండి జయద్రధుని కాపాడటం కోసం క్లిష్టమైన వ్యూహాన్ని నిర్మించాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సూచీమూలస్థానంలో మూడు యోజనాల దూరంలో కర్ణాదులచే పరివృతుడై సింధురాజు నిలబడ్డాడు. ఈవిధంగా దుర్భేద్యమైన వ్యూహాన్ని నిర్మించి సేనా ముఖంలో ద్రోణుడు దండధరునిలాగా మెరసాడు. ఇంతచేసినా కౌరవులు సైంధవుని కాపాడలేక పోయారు. అర్జునుని అలౌకిక పరాక్రమం, శ్రీకృష్ణునిసారథ్యం, భీమ సాత్యకుల దుస్సాధ్య విక్రమం, ఇవన్నీ కలిసి ఆనాడు పాండవులకు జయాన్ని చేకూర్చింది.

యుద్ధసమయంలో కౌరవులు అర్జునుని చుట్టూ రథాల్తో దట్టంగా చుట్టు ముట్టారు. జయద్రథుని మరణానంతరం రాత్రివరకు యుద్ధం సాగి౦ది భీమార్జు నులు క్రమంగా కౌరవసైన్యాల కుడి, ఎడమ పార్శ్వభాగాల్లో వారిని ఎదుర్కొ న్నారు. ఆరాత్రి సాగిన యుద్ధంలో ద్రోణుడు కౌరవ సేనా ముఖభాగంలోను, శల్యుడు పృష్ఠభాగంలోను, అశ్వత్థామ శకునులు క్రమంగా కుడి పార్శ్వ భాగాల్లోను ఉన్నారు.

పదిహేనవరోజు యుద్ధంలో ఇరుపక్షాలవారు ప్రత్యేకంగా ఏవ్యూహాన్ని పన్నలేదు. ద్రోణార్జునులు ద్వంద్వయుద్ధం చేశారు. ఆసమయంలో ధర్మరాజు ద్రోణునితో అశ్వత్థామ చచ్చెనని ఏనుగు నెపంగా చెప్పాడు. అదివిన్న ద్రోణుడు అస్త్రసన్యాసం చేయగా ధృష్టద్యుమ్నుడు మృతుడైన ద్రోణుని కంఠాన్ని నరికాడు.

ద్రోణుని మరణానంతరం కర్ణుని మహావైభవంగా దుర్యోధనుడు సేనాధి పతిగా అభిషేకిస్తాడు.

పదహారవరోజు సంగ్రామంలో కౌరవులు మకరవ్యూహాన్ని పన్నారు.

తుండమున కర్ణుడు నిలిచి, కన్నులయందు శకుని, ఉలూకుని నిల్పాడు. అశ్వత్థామ శీర్షస్థానంలో, కంఠస్థానంలో దుర్యోధనసోదరులు, దుర్యోధనుడు ఉదర స్థానంలోను ఉన్నారు.

ముందుపాదంలో నారాయణ గోపాలబలంతో, కృతవర్మయు, దక్షిణ పాదాన త్రిగర్త దాక్షిణాత్యబలంతో కృపాచార్యుడు, వెనుకభాగాన నానాదేశ సేనతో శల్యుడును ఇతర రాజులు మోహరించారు.

దీనికి ప్రతిగా సవ్యసాచి తమసైన్యాలను అర్ధచంద్ర వ్యూహంగా అమ ర్చాడు. అందు అర్జునుడు మధ్యప్రదేశంలో ఉండి, భీమ, ధృష్టద్యుమ్నులను రెండు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శృంగాలయందు నిలిపాడు. యుధిష్ఠిర నకుల సహదేవులు వీరి వెన్నున ఉన్నారు.

కర్ణుడు సహదేవుణ్ణి సంహరించడానికి తగినసమయం వచ్చినప్పటికీ వదిలి వేశాడు. అట్లాగే ధర్మరాజునుకూడా. దీనికి కారణం అతడు తల్లికిచ్చిన మాట. సవ్యసాచిని సంహరించడమో అతనిచేత చావటమో జరగాలి.[100]

పదిహేడవరోజు సంగ్రామంలో పాండవులు బృహస్పతి ఉశనసుడు చెప్పిన అభేద్యమైన దుర్జయవ్యూహాన్ని ఏర్పాటు చేశారు. దీనికి ప్రతిగా కర్ణుడు కల్పించిన వ్యూహంపేరు తెలియదు. ఆవ్యూహంలో కృపాచార్యుడు, కృతవర్మ దక్షిణ పార్శ్వంలోను, సంశప్తకులు వామపార్శ్వంలోను, కర్ణుడు కేంద్రభాగం లోను, దుశ్శాసనుడు పృష్ఠభాగం లోను, ఉండగా అశ్వత్థామ రథసేనను నడి పించాడు.

శల్యసారథ్యాన్ని కర్ణుడు కోరుకొని తత్ఫలితంగా కర్ణుడు తన చావును తానే కొని తెచ్చుకున్నాడు.

దుశ్శాసన మరణానంతరం అశ్వత్థామ చివరి నిమిషంలో రారాజునుచేరి ఇప్పటికైనా సంధికి ఒడంబడమని హితవు చెప్తాడు. రాధేయుడు కూలిన రాత్రి కతిపయస్కంధా వారంతో రారాజు మంతనాలు సలిపాడు. కృపాచార్యుడు సంధి చేసుకోమని పోరాడు. కాని గాంధారేయుడు పట్టువదల్లేదు.

అశ్వత్థామ ఉపదేశానుసారం శల్యుని సర్వసేనాధిపతిగా అభిషేకించాడు. ఆరాత్రి శిబిరాల్లో ఉంటే పాండవులు దాడిచేస్తారని భావించి సరస్వతీ నదీతీరానికి పోయి అక్కడి వటకుటీరాల్లో ఉన్నారు.[101] ఈవిధంగా కౌరవులు యుద్ధపద్ధతిని సమయానుకూలంగా మార్చుకున్నారు. పలువురు వీరులుకలసి ఒక్కసారిగా ఎదుర్కోవాలి గాని ఒక్కొరొక్కరుగా తలపడరాదని నిర్ణయించుకున్నారు.

పద్దెనిమిదవరోజు సంగ్రామంలో శల్యుడు సర్వతోభద్రమనే వ్యూహాన్ని పన్నాడు. అందుముఖంలో తానుసల్పాడు. వలపట శకయవన సమేతుడై కృపా చార్యుడు, దాపట త్రిగర్త సహితుడైన కృతవర్మయు వెనుక కాంభోజ సహాయుడై

100. ఉద్యోగ. 4.68,69; 101. శల్య.1.74;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అశ్వత్థామయు, నడుమ కౌరవేశ్వరుడును అతని ముందట కరిపుటలతో శకునియు మోహరించారు. అప్పుడు పాండవుల సైన్యం మూడు మొగ్గరాలుగా మోహరించారు. యుద్ధం జరుగుతూ ఉండగా పాండవసేన మధ్యమ వ్యూహాన్ని పన్నారు. ఆయుద్ధంలో మద్రేశ్వరుడు సంహరింపబడ్డ తర్వాతకూడా సుయోధనుడు పట్టు విడిచి పెట్టలేదు. అశ్విక బలసహాయంతో శకుని చివరి ప్రయత్నంగా పాండవ సేనను వెనుకనుండి తాకి చీకాకు పరచాడు.

తర్వాత దుర్యోధనుడు అశ్వత్థామను అభిషిక్తుడ్ని చేశాడు. శత్రువులంతా నశించారనే విశ్వాసంతో పాండవులు రధికత్రయమైన కృప, కృతవర్మ, అశ్వత్థామలను ఏమరచారు. తత్ఫలితంగా పాంచాలురును, ద్రౌపదేయులును, అశ్వత్థామ పైశాచిక విహారానికిగురై దుర్మరణం పాలయ్యారు. కౌంతేయులు, కృష్ణ సాత్యకులు తమవిడుదలలకుపోక కౌరవశిబిరాల్లో విశ్రమించడంచేత వారు ఆ ఆపద నుంచి తప్పించుకున్నారు.[102]

5.3.6. యుద్ధరంగం-నియమాలు :

యుద్ధరంగంలో వివిధ సైనిక విభాగాల ఏర్పాటు క్రమంగా రధాలు, అశ్విక సేన, పదాతిదళం, ఏనుగులచే పరివేష్టింపబడ్తాయి. కత్తి, డాలును ధరించిన సేన సేనాముఖంలో ఉండాలి. బలసాహసాలలో ప్రఖ్యాతి చెందిన యోధులు సేనా ముఖంలో ఉండి యుద్ధం చెయ్యాలి.

1. శ్రేణులుగా ఏర్పడ్డ సైన్యాలమధ్య యుద్ధం జరగాలి. వారు తమశ్రేణులను దాటి యుద్ధం చేయరాదు.

2. అల్పమైన సేన అధికమైన సేనను ఎదుర్కొంటున్నప్పుడు తమలో తాము క్రమంగా శక్తిమంతులై పొడునాటి శ్రేణిగా ఏర్పడాలి.

3. మకర, శకటవ్యూహాలు, గారుడ, శ్యేనవంటి పక్షిఆకారంగం వ్యూహంతోనే ఎదుర్కోవాలి.

4. పక్షిఆకారంలో వున్నివ వ్యూహాలు అర్ధచంద్రాకారం కలిగిన వ్యూహాలతో ఎదుర్కోవాలి.

102. శల్య. 2.332.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

5.3.7. భారతం-యుద్ధపద్ధతులు :

సేనలు యుద్ధరంగంలోకి ప్రవేశించగానే యుద్ధ సంబంధిత వ్యూహాలన్నీ చెదరిపోయేవి. అప్పుడు సంకుల సమరంలో క్రమశిక్షణా రహితంగా విచక్షణ లేకుండా చంపుకోవటం జరిగేది. ఇద్దరు వీరుల మధ్యజరిగే పోరాటాన్ని ద్వంద్వ యుద్ధమని, రెండు పక్షాలకు చెందిన వీరుల్లో ఏకొంతమంది మధ్యనో విచక్షణా రహితంగా జరిగేయుద్ధాన్ని సంకుల సమరమని అంటారు. యుద్ధం ముఖ్యంగా పైరెండు పద్ధతుల్లో జరుగుతుండేది. యధేచ్ఛగా ఉండే సామాన్య యోధులపై వీరులకు అదుపుచేసే శక్తిలేదు.

ఐతిహాసిక కాలంనాటి యుద్ధరంగంలోని వీరుల్ని ఈప్రకారం ఉన్నారని చెప్పవచ్చు.

1. తమకున్న శౌర్య పరాక్రమాల మూలంగా గర్వించిన వీరులు యుద్ధ రంగంలో తమశక్తిసామర్థ్యాలను ప్రదర్శించడానికి పూనుకొనేవారు. ద్వంద్వ యుద్ధంలో వీరులు పోరాడటానికి అభిలషించేవారు. ఏవీరుడూ తన సైన్య విభాగం కోసం ఎదురు చూడటంగాని, ఆజ్ఞాపించి నడపించడంగాని, దాన్నిరక్షించడంగాని చేసేవాడుకాదు. తాను ఎదుర్కోవలసిన శత్రువుకోసం సరియైన అదునుకోసం వేచి యుండేవాడు కాదు. వీరుడు ప్రముఖమైన యోధుని వల్లె యుద్ధం చేసేవాడు. తత్ఫలితంగా యుద్ధం విజయం వీరుల వ్యక్తిగతమైన జయాపజయాల మీద ఆధారపడిఉంది.

2. సామాన్య యోధులకు యుద్ధంలో ఏమాత్రం ప్రాముఖ్యం ఉండేది కాదు. వారు ప్రత్యేకతను పూర్తిగా కోల్పోయేవారు. వ్యక్తిగా ఏసామాన్యయోధునికి ప్రాధాన్యం ఇచ్చేవారు కారు. వారి నాయకుడు మరణించినా, పలాయనం చిత్తగించినా సామాన్య యోధుడు నలుమైపులకు పారిపోయేవాడు. ఈవిధంగా వారు ఏఆశయ సిద్ధికోసం కాకుండా నాయకునికోసం యుద్ధంచేసేవారు.[103] ఈలోపాల వల్ల ఐతిహాసిక కాలంనాటి సేనకు సామూహికమైన క్రమశిక్షణాపాటవం లేనివిగా కన్పిస్తాయి.

1. రధికుడు-సారధి :

సాధారణంగా వీరులు రధికులుగా ఉండేవారు. రధికునికంటే అధికుడైన

103. JAOS, Vol.XIII:p.223;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వీరుడ్ని రథసారథిగా చేయటం ధర్మం. శివునకు, ఇంద్రునకు, అర్జుననకు, కర్ణునకు క్రమంగా బ్రహ్మ, మాతలి, కృష్ణుడు, శల్యుడు రథసారథులుగా ఉన్నారు. రథికుడు-సారథి పరస్పరం రక్షించుకోవడం ఒక పవిత్రమైన విధిగా భావించేవారు. రథసారథిస్థానభ్రంశం చెందితే రథికునికి ప్రమాదం కాబట్టి శత్రువుల బాణాహతి నుండి సారథిని రథికుడు రక్షించుకునేవాడు. సారథి గుఱ్ఱాలను అధీనంలో పెట్టుకొని రథాన్ని నడపటమే కాకుండా కష్టకాలంలో రథికునికి ఉత్సాహమివ్వాలి. యుద్ధతంత్రాలకు సంబంధించిన విషయాల్లో అతడు రథికునకు సలహా ఇవ్వాలి. యుద్ధంలో ఏదైనా తొందరపాటును రథికుడు చూపిస్తే దానివల్ల కలిగే పరిణామాల్ని సారథికి చెప్పినివారించాలి. సారథి యుద్ధతంత్రాన్ని గూర్చి రథికునికి చెప్పగల సామర్థ్యం. శస్త్రాస్త్రవిజ్ఞానం కలిగి ఉండటం అన్ని విధాలైన యుద్ధపద్ధతుల్లో సామర్థ్యం యుద్ధరంగంయొక్క భౌగోళికలక్షణ పరిజ్ఞానం, అశ్వబలాలుగాని, వీరుడుగాని, యుద్ధంలో అలసిపోయేస్థితిని ముందుగా నిర్ణయించగల సామర్థ్యం, శకునాలను వివరింపగల నేర్పు, జంతువుల, పక్షులకూతలను వివరించగల తీర్పు సారథికి ముఖ్యంగా ఉండాల్సిన లక్షణాలని శల్యుని అభిప్రాయం. వీరుడు రథంలో ఎడమవైపు నిలబడితే, సారథి కుడివైపుగా నిలబడేవాడు. మెరుపులా రథాన్ని నడిపించడం, శత్రువుల దాడికందకుండా సాగిపోవడం, సమర్థుడైన సారథి చేసే అద్భుతకృత్యాలు.

కౌరవులు పన్నిన పద్మవ్యూహంలోకి చొచ్చుకుపోవటం కష్టతర కార్యమని అంతేగాక అదిచాల ప్రమాదకరమైందని అభిమన్యుని సారథియైన సుమిత్రుడు హెచ్చరిక చేశాడు.

"బాలుఁడవు నీవు కుంభజప్రముఖసైన్య
పతులు ప్రౌఢులు పెక్కండ్రు బవరములకుఁ
జొచ్చి యెఱుఁగనినీచేతఁ జచ్చువారు
గారు బహువిధసమరకర్కశులు వారు"[104]

కర్ణుని రథసారథియైన శల్యుడు పాండవుల పరాక్రమాన్ని చెప్పి కర్ణుని ఉత్సాహానికి విఘ్నం కలిగించేట్లు మాట్లాడాడు.

104. ద్రోణ. 2.14;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"సత్యపరాక్రముల్ శౌర్యఘనులు
భుజవీర్యమహితులు భూరితేజోధను
లఖిలాస్త్రవిత్తము లార్యు; లమర
పతి కైన రణమున భయము పుట్టింపంగ
నోపుదు రప్పాండుభూపతనయు,
లేల వారల నింత దూలఁబో బలికెద ?

విప్పుడు వల్కరా దెట్లు నీకు,........

గాండివజ్యానినాదమ్ము గ్రమ్మి కర్ణ
విదళనము సేసినను, భీముగద మెఱుంగు
లొలసి చూడ్కులు మిఱుమిట్లు గొలిపినను, భ
యంబు పెల్లున నపుడు వా యడఁగఁ గాక"[105]

భీముని రథం శత్రువులచే భగ్నమైనపుడు భీముని సారథియైన అశోకుడు మరొక రథాన్ని తెచ్చి సహాయం చేశాడు. అర్జునుని సారథి శ్రీకృష్ణుడు అశ్వాలకు గుచ్చుకున్న బాణాలను తీసివేసి వాటిచేత నీరుత్రాగించి యుద్ధరంగంలో ముందుకు నడిపించాడు. యుద్ధరంగంలో రథికుడు అలిసిపోతే అతన్ని యుద్ధభూమి నుండి అవతలకు తీసుకొని వెళ్ళటం ద్వారా సారథి రక్షించాలి.

ప్రద్యుమ్నుడు, రుక్మరథుడు, దుర్యోధనుడు, శల్యుడు, ద్రుపదుడు, సాత్యకి, భీముడు, దుశ్శాసనుడు, సోమదత్తుడు, విరాటుడు, అశ్వత్థామ, ఉత్తమౌజుండు, శకుని మొదలైనవారు యుద్ధరంగంలో మూర్ఛితులు కాగా సారథులు రక్షించారు.

బలపరాక్రమాలు, ధైర్యం, బాణప్రయోగకౌశలం, వివేకం, వేగం, ఆయుధ ప్రయోగకౌశలం, యుద్ధంలో సంకోచ సందేహాలు, తత్తరపాటు లేకుండటం మొదలగు గుణాలు వీరునకుండాల్సిన లక్షణాలు. భారతంలోని అర్జునుడు, కర్ణుడు, భీష్ముడు, ద్రోణుడు, అభిమన్యుడు మొదలగు వీరులు తిరుగులేని లక్ష్యసిద్ధికి మెరుపు

105. కర్ణ.2.9;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లాంటి వేగానికి, ప్రసిద్ధి చెందారు. అర్జునుడు సవ్యసాచి. అతని లక్ష్యసిద్ధి ప్రసిద్ధం. భారతంలోని వీరులకు మానవ శరీరంలోని ఆయువుపట్లు తెలియడంచేత ఆభాగాల్లో గుచ్చుకొనేట్లు బాణాల్ని ప్రయోగించి శత్రువుల్ని నిస్సహాయుల్ని చేసేవారు. వీరు భుజబంధంపై బాణంతో కొట్టేవారు. కర్ణుడు, అభిమన్యుడు, శిఖండి, అర్జునుడు క్రమంగా నకుల, దుశ్శాసన, కృతవర్మ, అశ్వత్థామల భుజబంధంపై బాణప్రయోగం చేశారు. దుర్యోధనుడు, అర్జునుని ఫాలభాగంపై కొట్టాడు. అర్జునుడు దుర్యోధనుని అరచేతులను బాణాలతో చీల్చాడు.

2. గదాయుద్ధ ప్రాముఖ్యం :

భీమ, దుర్యోధన, శల్యులు గదాయుద్ధంలో నిపుణులు. ఇసుకలేని సమతల ప్రదేశం గదాయుద్ధానికి అనువుగా ఉంటుంది. శారీరకబలంకంటె గదాయుద్ధ నైపుణ్యమే శ్రేష్ఠమైందిగా భావింపబడేది. స్థిరచిత్తంతో శత్రువుమీదకు పురోగమించడం, అతడు కొట్టే దెబ్బల్ని తప్పించుకోవడం, అనేవి గదాయుద్ధంలో సామాన్యంగా ప్రదర్శించే అంశాలు. కురుక్షేత్రయుద్ధ చరమదశలో భీమదుర్యోధనులు గదాయుద్ధాన్ని చేశారు.[106] భీముడు ఆ గదాయుద్ధంలో వామమండలగమనాన్ని పాటించగా, దుర్యోధనుడు దక్షిణ మండలగమనాన్ని పాటించాడు. గదనుగదతో మెలివేసిలాగే వాళ్లు. చిత్రమైన గతుల్లో పోట్లాడారు. భీముణ్ని గెలవడంకోసం పద మూడేళ్ళు గదాపరిశ్రమ చేశాడు దుర్యోధనుడు. ఊర్ధ్వగతులతోను, తిర్యగ్గతుల తోను విజృంభిస్తున్నాడు. అధర్మంగా తొడలు విరగ్గొట్టమని కృష్ణుని సలహామీద అర్జునుడుకూడా సైగచేశాడు. ఇంకో విధంగా వీడులొంగకపోతే అదే చేస్తాను అని మనస్సులో నిశ్చయించుకున్నాడు భీముడు. సమయంచూచి తొడలమీద బాదేశాడు భీముడు. వజ్రాయుధంతో పడిన కొండలాగ, తొడలు విరిగి పడిపోయాడు దుర్యోధనుడు.

3) మల్లయుద్ధ ప్రాముఖ్యం :

మల్లయుద్ధం ఆనాటి వీరులకు ప్రీతిపాత్రమైన రణక్రీడ.

"కర్షితరిపు లన్యోన్యా,
కర్షణసంకర్షణాపకర్షణముల సా

106. శల్య.2.255;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మర్షు లయి పెసఁగి రాహవ
హర్షంబునఁ బవనసుతబృహద్రథపుత్రుల్."

"........భుజదర్ప మేర్పడఁగ సింహగజేంద్రములట్లు వజ్రప
ర్వతములయట్లు ఘోరతరవాసవవృత్రులయట్లు నిద్దఱున్"[107]

భీమజరాసంధుల మల్లయుద్ధం భారతంలో చాలసంక్షిప్తంగా వివరించ బడింది.

వలలుడు (భీముడు) విరాటనగరంలో మల్లునితో యుద్ధంచేసాడు.[108]

4. గజక్రీడ :

మహాభారత సంగ్రామంలో గజబలం ప్రముఖపాత్ర నిర్వహించింది. వ్యూహంచివర ఏనుగులను నిలబెట్టేవారు. శత్రువ్యూహాల్ని భేదించడానికి అవి చాల ఉపయోగకరంగా ఉండేవి. ప్రతిఏనుగును ఇద్దరు మావటీండ్రు నడిపేవారు. ఈమావటీంద్రతోపాటు ఇద్దరు ధానుష్కులు, ఇద్దరు ఖడ్గవిద్యానిపుణులు, ఈటెను శూలాన్ని ధరించిన వీరుడు ఏనుగుమీద నిలిచి, నేలమీదఉన్న సామాన్యయోధులను పరిమార్చేవారు. ఏనుగులపై అధిరోహించిన వీరులు రథికులతోయుద్ధంచేసే వారు.

వికర్ణుడు, దుర్యోధనుడు, మగధరాజు, భగదత్తుడు శల్యుడు మొదలైనవారు ఏనుగులపై ఎక్కి రథికులతో యుద్ధం చేశారు. శల్యుని ఏనుగు ధృష్టద్యుమ్నుని రథాన్ని, గుఱ్ఱాన్ని నాశనం చేసింది. పారిపోయే దుర్యోధనుని ఏనుగులు చాల మంది కౌరవయోధుల్ని మట్టుపెట్టాయి అని భీష్మపర్వంలో చెప్పబడింది. ఏనుగు నాలుగుకాళ్ళమధ్యదూరి దాన్ని మట్టుపెట్టే అంజలిక భేదమనే కళలో భీముడు నిపుణుడు.

భారతంలో అశ్వికదళానికి ప్రాముఖ్యంలేదు. శకుని, ఇరువంతుల అశ్విక దళాల మధ్యపోరాటం జరిగింది.

5. ద్వారకానగరరక్షణ :

శిశుపాలుని తమ్ముడైన సాల్వుడు సౌంభక నగరంతో సన్నద్ధుడై వెళ్ళి

107. సభా.1.204,206; 108. విరాట.2.14-20;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ద్వారకా పట్టణాన్ని ముట్టడించిన విధం అరణ్యపర్వంలో సంగ్రహంగా వివరించ బడింది.[109] ద్వారకావాసులు నగర రక్షణకు ఈక్రింది పద్ధతులను అనుసరించారు.

"తృణ జల ధాన్యసమిత్సమృద్ధంబయి శతఘ్నీ ప్రముఖానేక యంత్రంబుల, నలంఘ్యపరిఘాప్రాకారంబులను, నపారబలరక్షిత ఘనకవాట చతుర్గోపురంబులను, లబ్ధ ప్రభూతవేతన ప్రహృష్టపుష్టధృష్టవీరసుభట సంకులంబులను, నపరిమిత గజతురంగ శతాంగంబులను, ప్రదీప్తాలాతశాతశర చక్ర తోమర పరశు పాశాంకుశ కూటంబులను, వీర యోధారూఢ విశాలాట్టాలకంబులను నొప్పి పరుల కసాధ్యంబయిన ద్వారవతి భేదింప నేరక"[110] పోవడంతో సాళ్వుడు ద్వారకానగరానికి పోయే మార్గాన్ని, రహస్యప్రదేశాల్ని బంధించారు. ఈప్రకారం ద్వారకను రక్షించారు.

మహాభారతం ప్రతిపాదించిన యుద్ధపద్ధతుల్లోని సామాన్య నియమాల్ని ఈక్రింది విధంగా క్రోడీకరించవచ్చు.

1. యుద్ధంలో విజయం సాధించాలంటే సైన్యంలో ఐకమత్యం అత్యవసరంగా ఉండాలి.

2. శత్రువు యుద్ధరంగంలోకి వచ్చిన వెంటనే రాజు ఎదుర్కొనాలి.

3. తిరోగమించే లేక పరిగెత్తిపారిపోయే సేనల్ని సమీకరించడం కష్టమైనపని. ఆప్రకారం పారిపోయి మరల సమీకరింపబడే సేనపై దండయాత్ర చేయడం చాలా భయంకరమైంది.

4. యుద్ధరంగంలో యోధులు దృఢచిత్తంతో ఐకమత్యంతో తమ ప్రాణాల్నికూడా తృణప్రాయంగా అర్పించే నిశ్చయంతో యుద్ధం సాగించాలి.

5.4.0. యుద్ధనీతి : [Ethics of war]

యుద్ధానికి సంబంధించిన అనేక సూత్రాలను ఆంధ్రమహాభారతం స్పష్టంగా ప్రతిపాదించింది. యుద్ధరంగంలో ఈయుద్ధ సూత్రాలననుసరించే సమరం సాగింది. యుద్ధంయొక్క అమానుషత్వాన్ని బీభత్సాన్ని కొంతవరకు తగ్గించడమే యీసూత్రాల లక్ష్యం.

109. అరణ్య.1.153; 110. అరణ్య.1.153;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సమరంలో శత్రువులను జయించేప్పుడాచరించాల్సిన ధర్మాలీవిధంగా చెప్ప బడ్డాయి. రణధర్మాల గూర్చి మనువు ఇట్లా అన్నాడు. కోలలచేతను, అగ్నిచే జ్వలిస్తున్న ఆయుధాల్ని, విషదగ్ధములైన వానిని శత్రువులపై ప్రయోగించరాదు. తాను రథముపై ఉండి రథందిగినవాడ్ని, సిద్ధంగా లేనివాడ్ని, నగ్నంగా ఉన్న వాడ్ని, నిరాయుధుడ్ని, ఆర్తుని, యుద్ధవిముఖుని ఉత్తమ క్షత్రియులు కొట్టరాదు.[111] రణధర్మాల్ని వివరించడంలో భారతం మనువునే అనుసరించింది.

"పగవాఁడు బలములఁ బన్ని త్రోచినఁ దాను
సబలుఁడై యొంటిమై సంగరంబు
గోరిన నమ్మెయి గొనకొని మాయ లొ
నర్చిన మాయలఁ బేర్చి గెలుపు
గొనునది; వెన్నిచ్చినను బ్రమాదంబునం
బడినను గైదువు భగ్నమైన
శరణన్న మ్రొక్కినఁ దురగాళి యెడలిన
నొరుతోడఁ బోరుచునున్న నెట్టి

పగతునైనఁ జంపఁదగ; దధర్మంబునఁ
జంపుకంటె ధర్మసమర కేళిఁ
జావు మేలు; రాజు శయ్యఁ జచ్చుట గొఱ
గాదు; గాన యోడఁగాదు పోర"[112]

యుద్ధంలో తనకు తోడ్పడ్డవాడు బాధపడుతుంటే చూచికూడా రక్షించకపోతే నరేంద్రుడు ఘోరమైన పాపాన్ని పొందుతాడు. తానుగెలిచిన శత్రురాజుయొక్క రాజ్యంలోని ప్రజల్ని బంధిచడం రాజుకు తగనిపని. శరణాగతుల్ని రక్షించి, అనేక యాగాలు చేసిన నృపాలుడు ఉత్తమ సిద్ధిని పొందుతాడు.

కౌరవపాండవులు యుద్ధారంభంలో తమలోతాము కొన్నిరణనియమాల్ని ఏర్పరచుకున్నారు. ఒకవ్యక్తి తనతో సమానమైన బలంకల వానితోనే యుద్ధం

111. మనుస్మృతి.11.90;91;93; 112. శాంతి.2.420;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చెయ్యాలి. వెన్నిచ్చిన వాడ్ని విడిచి పుచ్చాలి. సూర్యాస్తమయాన యుద్ధం విరమించి సూర్యోదయంతో యుద్ధం ప్రారంభించాలి.

యుద్ధం క్షత్రియధర్మమని, క్షత్రియుడు వీరమరణం పొందితే స్వర్గాన్ని పొందుతాడని, ధర్మంకోసం చేసే యుద్ధంవల్ల క్షత్రియుడు ఇహపర సుఖాల్ని పొందుతాడని, అధర్మయుద్ధం శూరునకు స్వర్గాన్ని ప్రసాదిస్తుందనే ఇతిహాసాన్ని చెప్పాడు.

అంబరీషుడు అనేక యజ్ఞయాగాదులు చేసి స్వర్గం చేరాడు. అక్కడ ఉజ్జ్వలమైన విమానాన్నెక్కి క్రీడిస్తున్న తన భటుడైన సుదేవుని చూచాడు. తన భృత్యుడైన సుదేవుడు నానాధ్వరాలు చేసిన తనకంటే వైభవంగా ఉండటానికి కారణమేమని ఇంద్రుడ్ని అడిగాడు.

సుదేవుని వైభవానికి ఇంద్రుడారాజుతో ఇట్లా చెప్పాడు. పదముడు, విదముడు అనేరాక్షసులను గెలవడానికి నీచేత పంపబడి మహేశ్వర ఆశీర్వాదాలతో రాక్షసులను గెలిచి నీరాజ్యంలోని ప్రజలకు సుఖసంతోషాలను కలగజేసాడు. ఆసుకృతమే అతని వైభవానికి కారణం.

"పుణ్యతముం డగుటకుం దనువు దొఱంగ వలయునని లేదు తెగువతోడి యనివర్తనగతియ చాలు; నిట్టిది రణాచరణ ప్రభావంబు"113

ధర్మయుతమైన సంగ్రామయజ్ఞానికి ఏయజ్ఞాలు సాటికావు. మహాభారత యుద్ధంయొక్క సందేశంకూడా ఇదే.

వీరులు యోధులు ఒకక్రమపద్ధతిలో యుద్ధం చేయాలి. ఎవరైనా వాగ్యుద్ధానికి దిగితే వారితో వాగ్యుద్ధాన్నే ప్రదర్శించాలి.

యుద్ధరంగం నుండి విశ్రాంతి తీసుకునేవార్ని అందుకు అనుమతించాలి. ఏ విభాగానికి చెందిన వీరుడు అదే విభాగానికి చెందిన ప్రతివీరునితో యుద్ధంచేయాలి. రథికుడు మరో రథికునితో, గజారోహకుడు గజారోహకునితో, అశ్వికుడు మరొక అశ్వికునితో కాల్బలయోధులు కాల్బల యోధులతో మాత్రమే ఎదుర్కొనాలి. ఎముక మొనల ఆయుధాలు, విషంపూసిన శస్త్రాలు ఎంతటి పగవాడి మీదకూడా ప్రయోగించరాదు. అలా ప్రయోగిస్తే రాజు నరకంలో పడతాడు.

113. శాంతి.2.443;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గదా యుద్ధంలో నాభికి క్రింది భాగంలో కొట్టరాదు. క్షతగాత్రులైన సైనికులకు వైద్యసదుపాయం సమకూర్చాలి. శరణుచొచ్చిన శత్రువుతో యుద్ధం చేయరాదు. శత్రువుమీద దాడివెళ్లి అతడి పట్టణం ముట్టడించినప్పుడు అక్కడి ప్రజని బాధపెట్టటం అధర్మం.

ఈయుద్ధ సూత్రాలకు రెండు పుట్టుపూర్వోత్తరాలున్నట్లు భావింపవచ్చు.

1. మానవతాదృష్టి, దయాదాక్షిణ్యం.

2. క్షత్రియుల వీరోచిత ప్రవర్తన.

ఈరెండూ మహాభారతంలోని యుద్ధసూత్రాలకు ప్రాతిపదికలుగా కన్పిస్తున్నవి.

5.4.1. ఉపసంహారం :

మహాభారత యుద్ధంలో తరచుగా ఈరెండు యుద్ధసూత్రాలు ఉల్లంఘింపబడ్డాయని వేరే చెప్పనక్కరలేదు.

శత్రువుని చంపాలనే ఆకాంక్ష తీవ్రమైన ఆవేశకావేశాలు ఉండటం చేత ఈ యుద్ధ సూత్రాలు ఆచరణలో నిష్ఫలమయ్యాయి.

అభిమన్యుడు, భీష్మ, ద్రోణ, కర్ణ, దుర్యోధన, ధృష్టద్యుమ్నాదులైనవారు నీచంగా చంపబడ్డారు. వారియెడల దయాదాక్షిణ్యాలను చూపలేదు సరిగదా సక్రమమైన పద్ధతిలో యుద్ధసూత్రాలను అనుసరించలేదు. పదాతిదళాలు విచక్షణారహితంగా శత్రువుల్ని వధించారు. కాబట్టి యుద్ధసూత్రాలకు సైద్ధాంతిక ప్రాముఖ్యమేకాని ప్రయోగంలో ఆచరణశీలత కన్పించదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

6. అంతర్ రాజ్య సంబంధాలు

6.0.0. అంతర్ రాజ్య సంబంధాలు-దౌత్యనీతి :

ప్రాచీన భారతావనిలో అనేక చిన్న-పెద్ద రాజ్యాలున్నట్లు మహాభారతంవల్ల తెలుస్తున్నది. ప్రతి రాజ్యమూ ఒక స్వతంత్ర రాజకీయ సార్వభౌమాధికారం కలదిగా ఉంది. స్వయంరక్షణ, అభివృద్ధి అనేవే ప్రతి రాజ్యంయొక్క మౌలిక లక్ష్యాలు. ఈ రాజ్యాలు పరస్పరం సన్నిహితంగా ఉన్నవి. రాజ్యాలమధ్య సంభవించే రాజకీయ పరిణామాలు, వాణిజ్య వ్యాపార సంబంధాలు, అంతర్ రాజ్యాంగ నియమాలను ఏర్పాటు చేసుకొనేందుకు ప్రేరేపించాయి. ఈ రాజ్యాలు ఏర్పరచుకున్న పరస్పర సంబంధాలు, విధానాలు దండనీతిలో ఒక కీలకఅంశం. అంతర్ రాజ్య సంబంధాల సిద్ధాంతాలు - వాని ఆచరణ, దౌత్యనీతి, సార్వభౌమాధికార స్వభావాలు, ఈ అధ్యాయంలో విశ్లేషించబడ్తాయి.

6.1.0. అంతర్‌రాజ్య సంబంధాల సిద్ధాంతాలు-ఆచరణ :

ప్రాచీన భారతదేశంలోని అంతర్‌రాజ్య సంబంధాల సిద్ధాంతాలు వాని ఆచరణలను నిర్వహించే రెండు ప్రముఖమైన అంశాలను ముందుగా మనమిక్కడ పరిశీలిద్దాం.

1. ఆధునిక వ్యవహారంలో అంతర్జాతీయ చట్టాన్ని గురించి ప్రాచీన భారత దేశానికి తెలియదు. ఎందుచేతంటే ప్రాచీన భారతదేశంలో రాజ్యాలు పరస్పర సమానత్వాన్ని అంగీకరించకపోవడమేకాక రాజ్యాలపై శాసనాధికారాన్ని గౌరవించ లేదు. ప్రాచీన భారతదేశంలో అంతర్ రాజ్య నియమాలు రాజులయొక్క ప్రవర్తనను, సత్సంబంధాలను శాసించే ధర్మసూత్రాలు మాత్రమే. మతం రాజకీయ ఆవశ్యకత, మానవత్వాలనుంచి ఈ సూత్రాలు ఉద్భవించాయి. ఈఆచారాలు ప్రాచీన భారత నాగరికతకు విశిష్టలక్షణాలని ఆచార్య ఎ.యల్. భాష్యమ్ పేర్కొన్నారు.[1]

---

1. Basham, A.L.: The wonder that was India.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2. ప్రతి రాజ్యం తన అధికారాన్ని పెంపొందింప చేసుకోవటంవల్ల ఎక్కువ ఆసక్తిని కనపరచేది. అంతర్ రాజ్య సంబంధాల పరిధిలో ప్రతిరాజ్యమూ, శత్రువుల, మిత్రుల. తటస్థుల విధానాలను, అధికారాలను దేశకాలపరిస్థితులననుసరించి అంచనా వేయాలి.

ఈ విధమైన రాజకీయ వాతావరణం తంత్రంతోకూడిన అధికారంకోసం చేసే పోరాటంపైనే అంతర్ రాజ్య సంబంధాల సిద్ధాంతమంతా కేంద్రీకరింపబడి ఉంది. అంతర్ రాజ్య విధానాల ఆమలులో సైద్ధాంతికసారూప్యానికీ నైతిక విలువలకు చోటులేదు. రాజ్యం యొక్క విదేశీవిధానాలలో కేవలం రాజకీయ స్వప్రయోజనం ప్రధానపాత్ర వహించేది. అనాటి రాజ్యాలు విజయాన్ని సమకూర్చే విధానాలను మాత్రమే అనుసరించేవి.

6.1.1. రాజునకు మిత్రుని ఆవశ్యకత :

మిత్రుడు రాజ్యానికి ఒక అంగంవంటివాడు. భారత రాజ్యాంగం యొక్క విదేశీయ విధానాల్లో స్నేహితులను సమకూర్చుకోవడం కీలకమైన అంశం.

బలవంతులైన స్నేహితులున్న రాజు ఈభూమిపై ఏసార్వభౌమ శక్తి నైనా జయించగలడని అరణ్యపర్వంలో ధర్మరాజుకు హితవు చెప్పబడింది. అదేవిధంగా ఎటువంటి దుర్లభమైన విధులైనా మిత్రులు నిర్వహించగలరని ఉద్యోగ పర్వంలో చెప్పబడింది.

రాజ్యానికి మూడురకాలైన పొరుగువారుంటారని మహాభారతం చెప్తున్నది. వారెవరంటే: 1. స్నేహితులు 2. శత్రువులు 3. తటస్థులు.

రాజుకు నాలుగువిధాలైన స్నేహితులుండాలని కర్ణపర్వంలో చెప్పబడింది.

1. సహజమైన స్నేహితులు 2. రాజీభావంతో సంపాదించిన స్నేహితులు 3. డబ్బిచ్చికొనుక్కున్న స్నేహితులు. 4. పరాక్రమంతో సంపాదించుకున్న స్నేహితులు. శాంతి పర్వమాధారంగా రాజుకు ఐదువిధాలైన మిత్రులుంటారు.

1. ఒకేలక్ష్యాలు లేక ఆశయాలు కలిగిన మిత్రులు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2. రాజభక్తులు 3. రాజబంధువులు 4. కానుకలద్వారా సుహృద్భావంతో సంపాదించుకున్న మిత్రులు 5. ఒకేరాజును ఆశ్రయించిన సేవాభావం గల మిత్రులు.

ఐదవతరగతికి చెందిన స్నేహితునకు రాజు తన ఆశయాలను వెల్లడించ కూడదని చెప్పబడింది. మొదటి నాల్గు తరగతులకు చెందిన మిత్రులను విశ్వసింప కూడదని, రెండు-మూడు తరగతులకు చెందిన మిత్రులు మిగిలిన వారందరి కన్నా మేలైన వారని చెప్పబడింది.

రాజు స్నేహితులను గట్టిగా పరీక్షించి, వారిపై గట్టి నిఘా ఉంచాలని వివరింపబడింది.

రాజు తన స్నేహితుల్ని సంతృప్తిపరచాలి. అంతేకాక తన సంపదను, ఆహారాదుల్ని పంచుకోవాలి. వారి ఎదుట ప్రగల్భాలు కొట్టక నిష్కపటంగా ఉండాలి.

తనకు మేలొనరించు నాతండు మిత్త్రుఁ
డతడు నడపంగ నెల్లకార్యములు శుభము
నొందు; నేమిట నేమఱకునికి తోడ
నృపుఁడు మిత్త్రుపై గార్యముల్ నిలుపవలయు"2

తనకు మేలుచేసేవాడే మిత్రుడు. అతడు చేసేపనులే శుభం కలిగిస్తాయి. ఏమరుపాటు లేకుండా స్నేహితులతో పనులు చేయించుకోవాలి.

గౌరవానికి పొంగిపోకుండా, అవమానానికి కుంగిపోకుండా ఒకేవిధంగా పనులు చేసే మిత్రుడికి తనలాగే సిరిసంపద, అధికారం ఇచ్చి, గొప్పవాడ్ని చెయ్యాలి రాజు. అప్పుడే రాజుకు అన్ని సుఖాలూ అలవడతాయి.[3]

రాజు శత్రువులయొక్క మిత్రుల మధ్య విభేదాలను సృష్టించి వారిని నాశనం చెయ్యాలి.

1. రాజవంశం వారితో వివాహసంబంధాలను పెంపొందించుకోవడం ద్వారా.

---

2. శాంతి.2 352; 3. శాంతి.2.353;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2. రాజకీయ పరమైన రాజభక్తివల్లగాని, శత్రువులపట్ల మాత్సర్యం వల్లగాని రాజుతన మిత్రులను సంపాదించుకోవాలి.

కురుక్షేత్ర యుద్ధంలో పాండవుల-కౌరవుల పక్షానచేరిన రాజులను విశ్లేషిస్తే అంతర్‌రాజ్య సంబంధాలలో రాజవంశం వారితో వివాహసంబంధాలను పెంపొందించుకున్నారు; రాజకీయ శత్రుత్వం ఉన్నవారు మాత్రమే కనబడతారు.

6.1.2. కురుక్షేత్రసంగ్రామంలో ఈక్రిందసూచించిన రాజులు పాండవుల పక్షాన చేరారు.

1. సాత్వతవంశానికి చెందిన యుయుధానసాత్యకి, వృష్ణివంశజుడైన చేకితానుడు.

2. చేదిదేశాధీశ్వరుడైన శిశుపాలుని కుమారుడు ధృతకేతువు.

3. మగధదేశాధీశ్వరుడైన జరాసంధుని కుమారుడు సహదేవుడు.

4. పాంచాలదేశాధీశుడైన ద్రుపదుడు.

5. మత్స్యరాజైన విరాటుడు.

6. పాండ్యరాజైన సారంగధ్వజుడు (కృష్ణుని స్నేహితుడు)

7. పాండవులకు స్నేహితులైన కేకయరాజులైదుగురు.

8. కాశీశుండు నీలుండు, సూర్యదత్తుడు, మదిరాక్షుడు శంఖుడు, విరాటజ్ఞాతులు.

6.1.3. ఈక్రింద సూచించిన రాజులు కౌరవపక్షాన చేరారు :

1. జరాసంధుని స్నేహితుడు, ప్రాగ్జ్యోతిషపురాధిపతియైన భగదత్తుడు. [భగదత్తుని తండ్రియైన నరకాసురునితో అర్జుననకు రాజకీయ వైరముండటంతో కృష్ణుడు సంహరించాడు.]

2. దుర్యోధనునిచే అంగదేశానికి పట్టాభిషిక్తుడు, అర్జుననకు బద్ధవైరియైన కర్ణుడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3. ద్రౌపదిని అవమానించడంవల్ల పాండవులచే పరాభూతుడైనవాడు, ధృతరాష్ట్రుని అల్లుడు, సింధుదేశాధిపతియైన జయద్రథుడు.

4. ధృతరాష్ట్రుని బావమరది, గాంధారదేశపురాజైన శకుని.

5. మత్స్యరాజుతో యుద్ధానికి వెళ్ళినపుడు కౌరవులకు సహాయపడిన మిత్రుడు త్రిగర్తాధీశుడైన సుశర్మ.

6. మద్రదేశాధిపతి శల్యుడు, కాంభోజదేశాధీశుడు సుదక్షిణుడు.

7. సహదేవుడికి ఓడిన, మాహిష్మతికి రాజైన నీలుడు.

8. కేకయరాజసోదరులు ఐదుగురు (వీరి విరోధులు పాండవపక్షంలో చేరారు.)

9. అవంతికి రాజులైన విందానువిందులు.

10. కృతవర్మ.

11. సోమదత్తుని కుమారుడైన భూరిశ్రవసుడు.

ఈప్రకారం ఏడక్షౌహిణులతో పాండవులు, పదకొండక్షౌహిణులతో కౌరవులు యుద్ధంచేశారు. ఆకాలంలో భారతదేశమందున్న రాజులంతా ఏదో ఒక పక్షాన్ని అవలంబించి భారతయుద్ధంలో పాల్గొన్నారు.

బలహీనుడైన రాజు ఇతరరాజుల స్నేహాన్ని పెంపొందింప చేసుకొని బలవంతుడైన రాజును జయింప వచ్చని మహాభారతం చెప్తున్నది.

రాజులందరి సహాయాన్ని అర్థించడంకోసం కౌరవపాండవులు ఎంతో ఆత్రుతతో దూతల్ని పంపారు.

ధర్మనిరతులైన ఎక్కువమంది రాజులు ముందుగానే తమను అర్థించిన వారికి తమ అంగీకారాన్ని తెల్పారు.

కౌరవుల విధానాలపట్ల ప్రతికూలురైన రాజులు పాండవుల పక్షాన చేరారు. కృష్ణునకు పాండవులకు శత్రువులైన రాజులు కౌరవపక్షం వహించారు. బకుడనే రాక్షసునికి బంధువులైన రాజులు పాండవులకు విరోధులవటంచేత కౌరవ పక్షంలో చేరారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

6.1.4. మండలసిద్ధాంతం-లక్ష్యాలు :

అంతర్‌రాజ్య సంబంధాలకు సంబంధించిన మండలసిద్ధాంతానికి మహాభారతమే మూలాధారమని తెలుస్తున్నది. భౌగోళిక కారణాలచేత, పరస్పర ప్రయోజనాల దృష్ట్యా ఏర్పడ్డ మిత్రదేశాలకు, మిగిలిన రాజ్యాలు సృష్టించిన శత్రుకూటాలకు మధ్య అధికార సమతుల్యతను [Balance of Power] సాధించడమే మండల సిద్ధాంత లక్ష్యం.

1. శాంతి 2. యుద్ధం 3. తనసైన్యాన్ని నడపటం 4. ఎదిరిబలాన్ని నిరోధించటం 5. వైరాన్ని సృష్టించడం 6. ఒప్పందాన్ని కుదుర్చుకోవడం అనే ఈఆరు చర్యలు రాజ్యంయొక్క విదేశీవిధానాలలో ప్రధానమైన అంశాలుగా ఇమిడి ఉన్నట్లు ఆశ్రమవాస పర్వంలో చెప్పబడింది.[4] రాజుతన శత్రువుల యొక్క శత్రువులను గౌరవించడం; తన శత్రువులయొక్క మిత్రుల మనస్సు మార్చడం అనేదే మండల సిద్ధాంతంలోని మౌలికాంశం.

తన సింహాసనాన్ని ఆక్రమించడానికి ప్రయత్నించి ఓడిపోయి అవమానింపబడ్డ శత్రురాజులను సమీకరింపమని విదుల సింధురాజునకు సలహా ఇచ్చింది.

ఆప్తులైన అనేక రాజులు ప్రతి రాజును పరివేష్ఠించి ఉంటారు. అప్పుడు తన వ్యవహారాలను గూర్చి తెలుసుకుంటూ ఉండాలి.

మండల సిద్ధాంతాన్ననుసరించి పొరుగున ఉన్నరాజులే చక్రవర్తికి బలమైన శత్రువులయ్యే అవకాశం ఉందని ఆచార్య పి.వి.కాణే పేర్కొన్నారు.[5] ఇంతేకాక ఈరెండు రాజ్యాలమధ్య ఉండే శత్రురాజ్యాన్ని నాశనం చేసేందుకు ఆరాజ్యానికి దూరంగా ఉన్న రాజ్యాలతో ఒక అంగీకారానికి వచ్చే అవకాశం కూడా ఉంది. ఈసిద్ధాంతం ప్రకారం దౌత్యనీతి అప్పటిపరిస్థితుల కనుగుణంగా తగిన మార్గాన్ని అవలంబిస్తుంది.

6.1.5. షాడ్గుణ్యం-రాజ్యరక్షణ :

రాజ్యపాలనలో సప్తాంగాలకులాగా షడ్గుణాలకును అత్యంత ప్రాధాన్యంఉంది. రాజ్యం షడ్గుణాలవల్ల పరిరక్షింప బడుతుంది. ఇందు ఆరువిధాలైన సాధనాలున్నాయి.

4. ఆశ్రమ.1; 5. History of Dharma Sastra, Vol.III;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"సంధించ విగ్రహం చైవ యాన మాసన మేవచ
ద్వైధీభావం సంశ్రయం చ షడ్గుణాంశ్చింతయేత్"[6]

భూసంపాదనకు ప్రయత్నించు విజిగీషువు శత్రువుపట్ల అనుసరించదగ్గ నీతి విధానానికి షాడ్గుణ్యమనిపేరు.

1. సంధి 2. విగ్రహం 3. యానం 4. ఆసనం 5. ద్వైధీభావం 6. సమాశ్రయం. ఇవి షడ్గుణాలు.

1. శత్రువుకున్నంత బలం తనకులేనప్పుడు శత్రువుతో సఖ్యం చేయటాన్ని సంధి అంటారు (peace).

2. శత్రువుకన్నా తనకెక్కువబలం ఉన్నపుడు యుద్ధప్రకటన చేయటాన్ని విగ్రహమంటారు.(War)

3. బలమత్యధికంగా ఉన్నప్పుడు దండయాత్ర చేయటాన్ని యానం అంటారు.

4. సమానబలమున్నపుడు సమయనిరీక్షణ చేయటాన్ని ఆసనం అంటారు.

5. ఇతర రాజుల సహాయం లభించినప్పుడు ద్వివిధనీతిప్రవర్తనను ద్వైధీభావం అంటారు.

6. బలం కోల్పోయినప్పుడు శత్రుధనాన్ని పీడించడాన్ని సంశ్రయమంటారు.

రాజు ఈషడ్గుణాలను నడపాలని శాంతిపర్వం చెప్తున్నది. "సంధి విగ్రహ యానా సన ద్వైధీభావ సమాశ్రయంబులను షాడ్గుణ్యంబు నడపవలయునది"[7]

ఈవిధానాలన్నీ ధర్మ సమ్మతాలే. షాడ్గుణ్యాలలో యానం ప్రధానస్థానం వహిస్తున్నది. శత్రురాజ్యంపై దండెత్తటమే యానం. విజయానికి సాధనమైన ఉత్సాహ శక్తి, ప్రభుశక్తి, మంత్రశక్తి మున్నగు శక్తులధికంగా ఉన్నపుడే యానం చేయాలి. ఇవి లోపించినపుడు చేయరాదు. యానం చెయ్యటానికి పూర్వం దానిమూలాన సంభవించే లాభనష్టాల్ని లెక్కించి లాభం తప్పక కలుగుతుందని తోచినప్పుడే యానంచెయ్యాలి. తాను రాజ్యంలో లేనప్పుడు తనపై మంత్రి, పురోహితుడు, సేనాపతి, యువరాజు మొదలైనవారు కుట్రలుపన్ని తిరుగుబాటు లేవదీసే

6. మనుస్మృతి. 7 160; 7. శాంతి.2.286;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రమాదముంది. కాబట్టి అట్లాంటివి సంభవించకుండా ఉండటానికి కావాల్సిన ఏర్పాట్లు గావించి యానానికి పూనుకోవాలి. ఈవిధంగా పరిస్థితులనన్నింటిని అనుకూలపరచుకొని యానంలో సంభవించే కష్టాల్ని సహించగల సైన్యాన్ని వెంటబెట్టుకొని యుక్తమైన ఋతువులో విజిగీషువు శత్రువుపైదండెత్తాలి.

6.1.6. అంతర్ రాజ్యాల సంబంధాల నిర్దేశక సూత్రాలు :

అంతర్‌రాజ్య సంబంధాలను నిర్దేశిస్తూ పెక్కు సూత్రాలను మహాభారతం పేర్కొంది. సంగ్రహంగా కొన్నింటి నిక్కడ వివరిస్తాను.

1. ఎంత బలహీనుడైన శత్రువునైనా రాజు నిర్లక్ష్యం చేయరాదు.

2. శత్రుశేషం కూడా ఋణశేషం, రోగశేషం వంటిదే.

3. రాజు బలవంతుడైన పరరాజు సంరక్షణలో ఉండరాదు.

4. బలవంతుడైన శత్రురాజును దెబ్బతీసినంత మాత్రాన రాజు సంతృప్తి చెందరాదు.

5. రాజు అహంకారపూరితుడై మాట్లాడరాదు. అంతేగాక ప్రయోజన శూన్యమైన సంఘర్షణకు దిగరాదు.

6. రాజు తనబలాన్ని శత్రుబలహీనతల్ని గుర్తిస్తూ తానాచరించే విధానాలపై దేశకాల ప్రభావాన్ని గమనించాలి.

7. రాజు సరియైన సమయంకోసం వేచియుండి శత్రువుపై హఠాత్తుగా దాడి చెయ్యాలి.

8. శత్రురాజుల్ని ఒకకంట కనిపెట్టి రాజు మెలగాలి. దైవమానుషబలం తగ్గినప్పుడు, బలహీనుడుగా ఉన్నప్పుడు శత్రువుపై రాజు విజృంభించాలి. వైరి రాజుల మనసు విరిచి రిపురాజ్యం కైవసం చేసుకోవాలి.

"ఆత్మరంధ్రము లించు కైనను నొరులకు
నెఱుఁగ రాకుండఁగా మఱువు సేయు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మన్యరంధ్రంబుల నారసి కనుము శ
త్రులకడ బుద్ధియు బలుపుఁ గలుగు
వారల నెఱిఁగి భూవర యొక్కమై నీగి
మన్నన నెఱపి తన్మానసములు
నీయెడ రాగార్ద్రంబులై యుండఁ జేయుము
చేరువనృపులకు వైరబంధ

మెట్లు గలుగు దాని నేమఱ కుండుము
వారియవ్వల నున్నవారు మిత్రు
లగుదు రెల్లభంగి నధిప యుదాసీను
లట సమీపవర్తులైనవిభులు"[8]

నీ లోపాల్ని కొంచమైనా ఇతరులకు తెలియనీయకుండా దాచిపెట్టు. ఇతర్ల లోపాలు మాత్రం జాగ్రత్తగా కనిపెట్టుండు. పగవారియొద్దనున్న బుద్ధిమంతుల్ని బలవంతుల్ని తెలిసికొని సామదానాలవల్ల నీవైపుకు త్రిప్పుకో. కాబట్టి వాళ్ళ విషయంలో నీవెంతో మైమరపు లేకుండా ఉండాలి. ఆవిధంగా ఉండటంవల్ల వారు మిత్రులవుతారు. వారి అవతలవాళ్ళు ఉదాసీనులుగా ఉంటారు.

9. బలవంతుడు, ధర్మనిరతుడైన శత్రురాజుతో రాజు సంధిచేసుకోవాలి.

10. అప్పటికే యుద్ధంలో నిమగ్నుడై ఉన్నబలహీనుడైన రాజుతో రాజు యుద్ధానికి తలపడాలి.

11. రాజు ఒకేపర్యాయం పెక్కుమంది రాజులతో యుద్ధానికి తలపడరాదు.

12. పగవాడ్ని చంపడానికీ, చెరపడానికి వేచియుండటం మంచిది. పౌరుషాలు పలికి, పుల్లవిరుపు మాటలాడి, అబద్ధాలాడి, శత్రువును కలతపెట్టి రెచ్చగొడితే మాత్రం తన సంకల్పం నెరవేరదు.

13. అరమరికలు లేకుండా ఉన్నట్లు కనబడాలి. తియ్యగా మాటలాడుతుండాలి. నమ్మినట్లే నటిస్తూ లోపల నమ్మకుండా ఉండాలి.

8. ఆశ్రమ.1.66;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

14. యుద్ధాల్లో ఓడిన, దెబ్బతిన్న వ్యక్తులను రాజు నమ్మరాదు.

15. శత్రువుమీద దండెత్తి వెళ్ళినపుడు వాళ్ళకు సంబంధించిన వాళ్ళు వినేట్లు తేనెలొలికిస్తూ ప్రియంగా మాట్లాడటం మంచిది.

16. "వేమఱు శత్రునిం బరిభవించుట రిత్తకు రిత్తవైరముం
డా మదిఁ బెట్టుకోలు సుఖతంత్రము గాదు; సుసంధికాలమున్
సీమ దగంగ రూపడఁగఁ జేయుటయున్ వల దగ్గమైనవాఁ
డేమెయి నైన వధ్యుఁ డను నిట్టి వినిశ్చయ మాత్మ కల్గినన్"9

మాటిమాటికీ పగవాడ్ని పరాభవించడమూ, ఊరికే విరోధం మనసులో పెట్టుకోవడమూ మంచిదికాదు. సమయం వచ్చినపుడు సంధిచేసుకోవడంగానీ, శత్రువు ఏవిధంగానైనా మరణిస్తాడని రూఢి కల్గితే ఆదేశం పాడు చెయ్యకూడదు.

"బలము లెసఁగ దైవబలమును గలిగి లో
గుట్టు చేటు లేనియట్టి నృపతి
వలన మత్సరంబు వలదాశ్రయంబు చం
దంబు పొందు వడయఁ దగు నృపాల"10

బలం, దైవబలం కలిగి లోపలిగుట్టు బయటపడకుండా కాపాడుకుంటూ రాజ్యమేలే రాజును చూచి మాత్సర్యం పొందకూడదు. అందువల్ల వానితో మైత్రి చేసికోనడం మంచిది.

17. కాలం కలిసిరానప్పుడు తప్పనిసరిగా పగవానితో స్నేహం చెయ్యాలి. అతని స్వభావం తెలిసికొని సమయం చిక్కినపుడు పూర్తిగా అతణ్ణి తుదముట్టించాలి.

18. రాజవంశ సంబంధమైన స్పర్ధ రాజుల మధ్య వ్యక్తిగత ద్వేషాలకు దారితీస్తుంది కాబట్టి ఒకసారి ఏర్పడ్డ శత్రుత్వం సమసిపోదు.

19. "అనద తనంబును బెడిదపుఁ
దనమును లేకుండ బరిగి దరి యొత్తెడు నే

9. శాంతి.3-22; 10. ఆశ్రమ.1.71;

33)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఱునుబోలె నొత్తవలయును
మనుజేంద్రుఁడు మార్తురం గ్రమంబున నధిపా"11

అంతమెత్తగా కాకుండా, అంతబిరుసుగా కాకుండా వ్యవహరిస్తూ గట్లను తెంచుకున్న నీరులాగా క్రమక్రమంగా శత్రువుని ఆక్రమించాలి.

20. సురక్షితంగా తాము ఉన్నట్లు శత్రువును భ్రమింపచేసి పరియైన సమయంలో రాజు వానిపై దాడిచెయ్యాలి.

"కుడువ నిచ్చుతఱియుఁ గురువర కక్కించు
నవసరంబు నెఱిఁగి యరినృపాలు
నీవు ధీరవృత్తి నిడుఁద్రాటఁ బోనిమ్ము
క్రమ్మ కపిల యనఁగఁ గ్రమ్మ చెఱపు"12

ఎప్పుడు తినపెట్టాలో అప్పుడు పెట్టి, ఎప్పుడు కక్కించాలో అప్పుడు కక్కించి, సమయం తెలిసికొని శత్రురాజుకు వలసినంత అవకాశాన్నిచ్చి, లాగవలసినప్పుడు లాగి బిగించవలసినపుడు బిగించి జయించాలి.

21 రాజు బాహ్యప్రకృతిచే సౌమ్యుడుగా, విధేయుడిగా ఉండి అంతరంగంలో పదునైన కత్తిలాగా నిర్దాక్షిణ్యంగా ఉండాలి.

"నిండుమనంబు నవ్యనవనీతసమానము పల్కుదారుణా
ఖండలశస్త్రతుల్యము జగన్నుత విప్రులయందు నిక్కమీ
రెండును రాజులందు విపరీతము...."13

22. "పెక్కండ్రతోడ నీరస
మొక్కటతఱిన కొనక, తఱఁగియున్న పగతుతో
నుక్కాడి బంధుభావముఁ
దక్కటిపగఱ యెడ వలయుఁ దా నెఱపంగన్"14

పెక్కుమందితో ఒక్కసారే ఈర్ష్య పెట్టుకోకూడదు. ఒంటరిగా ఉన్న శత్రువును ఎదుర్కోవాలి. తక్కిన పగవాళ్ళతో చుట్టరికం కలుపుతూ ఉండాలి.

11. శాంతి.3-24; 12. ఆశ్రమ.1.72; 13. ఆది.1.101; 14. శాంతి.3.25;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

23. స్వతస్సిద్ధంగా రాజుకు నమ్మదగ్గ స్నేహితుడుగాని, శత్రువుగాని ఉండరు.

24 రాజ్యాలమధ్య మిత్రత్వం ఏర్పడ్డానికి ఏదైనా లాభంగాని స్వార్థంగాని ఉంటుంది.

25. స్వలాభాపేక్షతో రాజు శత్రువులతో మిత్రత్వాన్ని మిత్రులతో శత్రుత్వాన్ని నెరపవచ్చు. రాజు బాహ్యరాజ్య సంబంధాల విషయంలో ఎవర్నీ నమ్మరాదు.

ఈసూత్రాలు అంతర్ రాజ్య సంబంధాలయొక్క విధానాలను రూపకల్పన చేయడంలోనూ, అమలుపరచడంలోనూ ప్రగాఢంగా ప్రభావితం చేశాయి.

6.2.0. దౌత్యనీతి :

రాజకీయాలకు దౌత్యనీతి (మంత్రాంగం) మూలమని మహాభారతం చెప్తున్నది. ప్రాచీన భారతదేశంలో అంతర్ రాజ్య సంబంధాల రాజకీయాభివృద్ధికి దౌత్యనీతి మూలస్తంభం. సామ, దాన, భేద, దండ, మాయ, ఉపేక్ష, ఇంద్రజాలం అనే ఉపాయాలను ప్రయోగించడం అంతర్ రాజ్య సంబంధాలలో దౌత్యనీతి యొక్క ముఖ్యలక్షణం. దూతలు, గూఢచారులు దౌత్యనీతికి ప్రతినిధులు.

ప్రాచీన భారతదేశంలోని రాజ్యాల్లో శాశ్వతమైన దౌత్యాధికారులు (రాయబారులు) లేరు. కాని ఒక నిర్దిష్టమైన కార్యాన్ని నిర్వహించాలంటే రాజు సమాచారాన్ని అందించడానికి ఒక వ్యక్తినిగాని, దూతనుగాని, నియోగించేవారు. ఈ ప్రకారం అంతర్ రాజ్య సంబంధాలు నిర్వహింపబడేవి.

సాయం సమయాల్లో రాజు దూతలను కలిసికోవాలని ఆశ్రమవాస పర్వం పేర్కొన్నది.

"....సంధ్య వద్ద దూతలనుఁ జా
రుల సంభావింపుము"15

15. ఆశ్రమ.1.61;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క్రతువులలో పాల్గొనడానికి రమ్మని ఇతర రాజులను ఆహ్వానించడానికి, తుది హెచ్చరికలను అందజేయడానికి లేదా అంతర్‌రాజ్య సంఘర్షణలను పరిష్కరించేందుకు సంప్రదింపులు జరపమనడానికి మొదలైన కార్యక్రమాలకు రాజులు దూతలను నియోగించేవారు.

1. ధృతరాష్ట్రుని కొలువులో ఉన్న దౌత్యాధికారులకు కౌరవుల దూతయైన సంజయుని ద్వారా యుధిష్ఠిరుడు అభినందనలు తెలియజేశాడు.[16]

2. కృష్ణుడు - సంజయుడు వంటి మహనీయులైన వ్యక్తులను దూతలుగా నియమించడం ఆ కాలంలో దౌత్యాధికారులకు ఇవ్వబడ్డ ప్రాముఖ్యాన్ని తెలియజేస్తున్నది. అంతేకాక మహాభారతకాలంనాడు రాయబారులు పురోహితవర్గానికి చెందినవారుకూడా ఉండేవారు.

6.2.1. దూత లక్షణాలు :

ఋగ్వేదంలో దూతను గూర్చిన కొంత సమాచారం లభిస్తుంది. తొలుత దూత అనే మాటకు వార్తాహరుడనే అర్థం ఉంది.

"అగ్నిం దూతం వృణీమహే హోతారం విశ్వవేదసమ్
అస్య యజ్ఞస్య సుక్రతుమ్"[17]

ఆచార్య పి.వి. కాణే తన ధర్మశాస్త్ర చరిత్రలో దూతనుగూర్చి ఈ ప్రకారం పేర్కొన్నాడు.

"Agni is said to be the duta and is requested to bring the gods to the sacrifice. There is also attached to the word the meaning of espionage since sarama the bitch of gods is represented in Rigveda as sent by India to find out the treasures of pains"[18] దీన్ని బట్టి 'అగ్ని' దేవతలకు దూతగా ఉన్నాడు.

వ్యాస భారతంలోని ఉద్యోగ పర్వంలో దూతకు ఎనిమిది లక్షణాలు చెప్పబడ్డవి. కానితిక్కన అనువాదంలో వానిని చెప్పలేదు.

---

16. ఉద్యోగ.2.2; 17. ఋగ్వేద.X.108.2.4;
18. P.V. Kane : History of Dharma Sastra, Vol.III;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వ్యాసుడు దూతకుండాల్సిన లక్షణాలగురించి ఈ విధంగా చెప్పాడు.

1. అవ్యతశిరస్కుడు 2. ధైర్యవంతుడు 3. నిర్ద్వంద్వవైఖరి 4. దయామయుడు 5. స్నేహశీలి 6. రుగ్మతారహితుడు 7. వాక్చతురుడు 8. లొంగిపోయే లక్షణం లేనివాడు.

ఈ ప్రకారం చెప్పిన వ్యాసుడే శాంతి పర్వంలో దూతకు సప్తలక్షణాలుండాలని చెప్పాడు. మనుస్మృతి కూడా సప్తలక్షణాల్నే పేర్కొన్నది.

"కులీనః శీలసంపన్నో వాగ్మీ దక్షః ప్రియంవదః
యధోక్తవాదీ స్మృతిమాన్ దూతః స్యాత్సప్తభి ర్గుణైః"[19]

ఆంధ్రమహాభారతం శాంతిపర్వం దూత లక్షణాల నీవిధంగా చెప్తున్నది.

"కులము శీలంబు హితవాక్యములును నేర్పుఁ
గార్యవాదిత్వ సద్వచోగౌరవంబుఁ
దలఁపుఁ గలుగుట దక్షత యలఘుగుణము
లండ్రు దూతకు నియ్యేడు నార్యజనులు"[20]

కులశీలాలు కలిగి, హితవాక్యాలతో కార్యాన్ని సాధించగల దక్షుడే దూత. దూత రాజుకు ప్రతీకగా సందేశాన్ని అందించేవాడు. తన వద్దకువచ్చి పలికిన దూత పలుకులకు రాజులు కోపింపరాదు. పరిపాలనలో దూతలు ప్రధానపాత్ర వహిస్తారు. రాజు యొక్క సందేశాన్ని శత్రుమిత్రులకు యథాతథంగా విన్పించేవాడే దూత. దూతను చంపితే రాజుకు నరకం కల్గుతుంది.

"తనకడకు వచ్చి మొగమో
దని వాఁ డగు దూత పల్కుటకుఁ గోపింపం
జనదు జననాధునకు దూ
తునిఁ జంపిన నరక మగుట ధ్రువ మని రార్యుల్"[21]

సర్వశాస్త్ర విశారదుడు, ఇంగితంకలవాడు, చేష్టలచేతనే భావాలను గ్రహించగలవాడు, ధనాశ, స్త్రీవ్యసనం లేనివాడు, దక్షుడు, సమర్థుడు, మరుపులేనివాడు,

19. మనుస్మృతి.7.63,64: 20. శాంతి.2.379: 21. శాంతి. 2.378:

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

భయంలేనివాడు, దూతగా ఉండాలి. భేదమునొందిన వారిమధ్య సంధి చేకూర్చటంలో దూత పాత్ర కీలకమైందని మనుపు చెప్తాడు.

"దూతంచైవ ప్రకుర్వీత సర్వశాస్త్ర విశారదమ్
ఇంగితాకార చేష్టజ్ఞం శుచిం దక్షం కులోద్గతమ్"[22]

6.2.2. ఆంధ్రమహాభారతం-దౌత్య పద్ధతి :

ఉన్నత కుటుంబానికి చెందినవ్యక్తిని, సచ్ఛీలం కలవాడిని పాండవులకు అర్ధరాజ్యం ఇచ్చేట్లు కౌరవులను ఒప్పించగల సామర్థ్యం కలిగిన వ్యక్తిని కౌరవుల వద్దకు రాయబారిగా పంపాలని కృష్ణుడు పాండవులకు చెప్తాడు.

కౌరవపాండవ సంగ్రామాన్ని తప్పించడానికి భారతంలో మూడుమారులు దౌత్యం నిర్వహింపబడింది. మొదట ద్రుపద పురోహితుడు, తర్వాత సంజయుడు, ఆపిమ్మట కృష్ణుడు-వీరిచే దౌత్యం నిర్వహింపబడింది.

ఈముువ్వురు నిర్వహించిన దౌత్యాలను తులనాత్మక దృష్టితో పరిశీలించటం ప్రధానోద్దేశం.

పాండవాగ్రజుని మనోభీష్టానికి అనుగుణంగా ద్రుపదుడు తన పురోహితుడ్ని పంపగా అతడు ధృతరాష్ట్రుని సందర్శించి తనరాజు చెప్పమన్న నాలుగుమాటలు చెప్పి తనపని ముగిసిందనిపించుకొన్నట్లు తలపించే విధంగా పురోహితుడు వ్యవహరించాడు.

దూతలు వ్యవహరించవలసిన తీరున వ్యవహరించక, ఎదుటివారి మనస్సు బాధపడేటట్లుగాను, సమస్య మరింత జటిలమయ్యేట్లుగాను వ్యవహరించడం గర్హింపతగింది.

ప్రారంభంలోనే జరిగిపోయిన ద్యూతక్రీడను ద్రుపద పురోహితుడు వారికి గుర్తుచేస్తూ,

"బాహుబల మొప్ప నిజరాజ్యపదవిఁ బొంది
యున్న, వంచనమెయి మహిఁ గొన్న తెలుఁగు

22. మనుస్మృతి.7.63;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నెఱు(గుదుర కాదె; దీనికి నెల్ల నియ్య
కొనియె నీ పెద్దరాజు; నే మన(గ నేర్తు"23

అని పాండవులు వంచితులయినట్లుగా పేర్కొనటం అనౌచిత్యంగా తోస్తుంది.

వినమ్రభావాన్ని కనబరచకుండా, తాను తలంచిన భావాలను నిర్భయంగా పలకటం చింత్యం.

కురురాజు కొలువులో ఎన్నడో జరిగిన దురదృష్టకర సంఘటనాన్ని తిరగదోడి

"నారీరత్నము నట్లు దెచ్చి సభలోన న్వారలుం జూడ(గా(
జీరల్ ప్రోవులు గా(గ(జేయుటయు, లచ్చిం బుచ్చి కోలున్, మహో
గ్రారణ్యస్థలి నిల్వ(బంచుటయు దైన్యవ్యక్తిమై పల్కులున్
సైరింపం జను పాండవేయులకు నీ సంధిక్రమం బొప్పదే"24

అని చెప్పి సంధికి ఒడంబడవలసిందిగా కోరటం చిత్రంగా కన్పిస్తుంది. గతాన్ని గుర్తుచేసి, మీరు తప్పుచేశారని చెప్పటం దూతలక్షణంగా కన్పించదు. మానిని మధుర వచనాలలాగా భాషించి దూత కార్యం సాధించాలి కాని పుల్లవిరుపుడు మాటలతో కాదు. అఖిల జనక్షయ నివారణార్థం పాండవేయులు సంధివిధానం సరిదని భావించారని చెప్తూ

పాండవులు కౌరవులతోడి పగకు నొల్ల
రఖిలభూప్రజానాశన మగుట(జేసి
వార లస దని తల(పంగ వలవ; దధిక
ధర్మపరులై నకతమున(దగవు నడచె"25

ఒకవేళ పాండవులు బలహీనులన్నభావం మీఆలోచనకు వస్తే అటువంటి ఆలోచనలు దుష్ఫలితాలకు మూలకారణం కాగలవని హెచ్చరించిన విధంగా ఉంది.

23. ఉద్యోగ.1.231; 24. ఉద్యోగ.1.232; 25. ఉద్యోగ.1.234.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అంతేకాకుండా పాండవులబలం ఏడక్షౌహిణీలు, మీబలం పదకొండక్షౌహిణీలు అని భావిస్తారేమో అంటూ వరరాజు కొలువులో ఉన్నామనే తలంపు కూడా లేకుండా తనరాజు శక్తి సామర్థ్యాలను వీరరసాన్వితంగా ద్రుపద పురోహితుడు అభివర్ణించాడు. పాండవుల శౌర్యపటిమను వర్ణించటంతో తృప్తిచెందక ఇప్పటికి వర్ణింపబడ్డ వీరులంతా ఒకఎత్తు కృష్ణుడొకడూ ఒకఎత్తు అంటూ

"వివిధోపాయపరాయణుండు, రిపుదోర్వీర్యాపహారక్రియా
ప్రవణోద్యోగుడు, మంత్రరక్షణకళాప్రావీణ్యగణ్యుండు, ధై
ర్యవివేకాదిగుణోత్తరుఁ డఖిలవిద్యాజాలసంవేది మా
ధవుఁ డాదిక్కు నెః పాండవేయుల కసాధ్యం బెద్దియుం గల్గునే"26

అంటూచెప్పిన పురోహితుని ధోరణి పాండవపక్షాన కృష్ణుడున్నాడు సుమా! అని వెరపించినట్లుగా తలపిస్తున్నది. మాట్లాడిన ధోరణినిబట్టి దౌత్య పర్యవసానాన్ని బట్టి చూస్తే సంధి విఘ్నంకావాలన్న ధోరణిలో ద్రుపదపురోహితుడు ప్రసంగించినట్లు భావింపబడతాడు. దూతయొక్క ప్రవర్తన ఎట్లా ఉండాలో బలరాముడు

"మాటపొం దెఱింగి యోటమై నల్లన
చేరి కౌరవేంద్రుచిత్తవృత్తి
కనుగుణంబుగాఁగ నానతుం డగుచుఁ బ్రా
ర్థించి యడుగకున్నఁ దెఱఁగుపడదు"27 అని వివరించాడు.

ఇక్కడ దూత వ్యవహరించవలసిన తీరునకు భిన్నంగా వ్యవహరించి లక్ష్యానికి భంగం కలిగించడమైంది. పురోహితుడు మాట్లాడిన తీరును గమనించిన భీష్ముడు

"........................నీవాక్యము విప్రస్వా
భావిక మై, యిట్లు శ్రుతికిఁ బరుషం బై నన్"28 అని అంటాడు

పురోహితుడు దూతగా తగదని ధృతరాష్ట్రుడు భావించినట్లుగా

26. ఉద్యోగ.1.240; 27. ఉద్యోగ.1.21; 28. ఉద్యోగ.1.243;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"..........సౌమ్యు నొక్కరు, మదీయమనోగతి వారిఁ గూడ వ
ర్తించు తెఱంగు గైకొనుట"[29]

అని చెప్పటంచేత దుందుడుకుతనం కలిగిన వారిని దౌత్యవ్యవహర్తగా నియమించకూడదని సౌమ్యుని నియమించవలసి ఉంటుందని ధృతరాష్ట్రుని అభిప్రాయమని తెలుస్తున్నది.

2. సంజయుడు దూత ధర్మాన్ని పాటించాడు. ఇటువంటి కార్యనిర్వహణకు కౌరవపక్షంలో ఇద్దరేఇద్దరు వ్యక్తులు కనిపిస్తున్నారు. వారు విదుర సంజయులు. విదురుడు పాండవ పక్షపాతి. దోషాన్నంతా దుర్యోధనునిలోనే చూస్తుంటాడు. కౌరవ సామ్రాజ్యాన్ని సరియైన మార్గంలో నడిపించే ప్రధాన సచివుడు. ఇక సంజయుడు ధృతరాష్ట్రుని ఆంతరంగిక సచివుడు. ప్రభుభక్తి పరాయణుడు. రాచ కార్యాన్ని సమర్థవంతంగా చిత్తశుద్ధితో నిర్వహించగల దక్షుడు.

సంజయ రాయబారం విశిష్టమైన పద్ధతిలో నడిచింది. పనిని సాధించనెంచిన రాయబారి మాట్లాడే తీరులో, మైత్రవి మాటలతో సంభాషించి కార్యం సాధించటం గమనింపదగింది. అందుకే ధర్మరాజు సంజయుని వినయ సంపదను శ్లాఘించటం గుర్తింపదగింది.

"నీవొండె విదురుఁ డొండెను
గా వలయుంగాక, యిట్టి కార్యంబులకున్
రా పేఱ కలరె తగువా,
రీవినయము నేర్పు గలదె యితరుల కెందున్"[30]

రాయబారులుగా పంపదగినవారు, విదుర, సంజయులని ధర్మరాజు పేర్కొనడం గమనింపదగింది. సంజయుడు తమ ఏలిక అప్పగించిన బాధ్యతను ఎవ్వరి మనసులు నొవ్వనివిధంగా నెరవేర్చటం గుర్తింపదగింది.

29. ఉద్యో.1.256; 30. ఉద్యో.1.364;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3. ఇక కృష్ణరాయబారం సర్వోత్కృష్టమైంది. రారాజు సంధికంగీకరించ డన్న విషయం తెలియందికాదు. ఇక సహదేవుడు సంధిపొసగదని నిర్ద్వంద్వంగా చెప్పనేచెప్పాడు. అయినప్పటికి కృష్ణుడు రాయబారిగా వెళ్ళిఉంటే కార్యం సాను కూలమయ్యేదని అనుకోవడానికి అవకాశం ఉంటుంది. అందుకోసమే రాయబారిగా కృష్ణుడు కురుసభకు వెళ్ళటం జరిగింది. సంధికాకపోవటం, సమరం జరగటం, అందులో కౌరవులు నశించటం విధినియతి. అదితప్పదు.

శ్రేష్ఠమైన రాజనీతిజ్ఞుడు, అత్యంత పరిపాలనాదక్షుడు. మహాప్రతిభావంతు డైన పాండవులరాయబారి శ్రీకృష్ణుడు కౌరవులతో సంధిని నడిపేందుకు అన్ని అధికారాలు కలిగి రాయబారిగా వ్యవహరించాడు. కృష్ణుడు రాయబారిగా కౌరవుల ఆస్థానానికి వెళ్లేముందు తన ఉద్దేశాలను పాండవులతో ఈక్రింది విధంగా వెల్లడించాడు.

మీ ప్రయోజనాలకు భంగంకలగని విధంగా మీకూ కౌరవులకు మధ్య శాంతిని నెలకొల్పేందుకు ప్రయత్నిస్తాను. మీధర్మనిరతిని, కౌరవుల దుష్టత్వాన్ని తెలియ జెప్తాను. కౌరవుల యుద్ధప్రయత్నాలను వారిఉద్దేశ్యాలను తెలిసికొని వస్తానని చెప్పాడు.

పాండవుల రాయబారిగా కృష్ణునకు రెండు విధులున్నవి. 1. పాండవుల ప్రయోజనాలకు భంగం కలిగించకుండా కౌరవ పాండవులమధ్య శాంతిని నెల కొల్పటం. 2. పైన చెప్పిన విధానం విఫలమైనప్పుడు పాండవులయొక్క న్యాయ సమ్మతమైన కోర్కెను ప్రజలకు విన్నవించి పాండవులకు వారి సహాయాన్ని కోరటం. దౌత్యంవల్ల పాండవులయొక్క కోరికలను అంగీకరింపబడే విధంగా సఫలం చేయవచ్చని కృష్ణుడు గుర్తించాడు. కృష్ణుడు హస్తినాపురానికి వెళ్ళిన తర్వాత దుర్యోధనుని ఆహ్వానాన్ని తిరస్కరించి పాండవ శ్రేయోభిలాషియైన విదురుని ఇంట్లో విడిది చేశాడు. పాండవుల రాజకీయ సందేశాన్ని వినిపించేందుకు ధృతరాష్ట్రుని కొలువుకు వెళ్ళవలసిన నాటిముందు రోజే కౌరవశిబిరంలో జరిగిన కుట్రను, ధృతరాష్ట్రుని ఉద్దేశాలను విదురుని ద్వారా కృష్ణుడు తెలుసుకున్నాడు.

కౌరవుల ఆస్థానంలో కృష్ణుడు కౌరవపాండవులకు మధ్యనున్న దొర తనాన్ని గుర్తుచేసి పాండవులతో సంధి కుదుర్చుకోవడంవల్ల జరిగే రాజకీయ ప్రయోజనాల్ని వివరించాడు. అంతేకాక ధృతరాష్ట్రుని సామంతరాజులకు, మిత్రులకు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సదుద్దేశ్యంతో తన సందేశాన్ని వివరించాడు. కనీసం పాండవులకు ఐదూళ్లైనా ఇవ్వమని కృష్ణుడు కౌరవుల్ని అడిగాడు. తరువాత కృష్ణుడు మానవాతీతశక్తుల్ని ప్రదర్శించి, యుద్ధంవల్ల కలిగే భయంకర పరిణామాల్ని వర్ణించి కౌరవులకు, వారి మిత్రులకు భయోత్పాతాన్ని కలిగించాడు.

భీమునకు విషమిచ్చి చంపప్రయత్నించటం, వారణావతంలో పాండవులను చంప ప్రయత్నించటం, మాయాజూదమాడటం ద్రౌపదిని పరాభవించటం, మొదలైన అనేక దుష్కృత్యాలు దుర్యోధనుడు చేశాడని సభవారికి గుర్తుచేసి, కౌరవుల కుటిలత్వాన్ని రుజువుచేశాడు. కర్ణుని జన్మరహస్యాన్ని వెల్లడించి అతన్ని పాండవుల పక్షంచేరేలా ప్రయత్నించాడు. అంతేగాక అతన్ని సార్వభౌముడ్ని చేస్తాననికూడా వాగ్దానం చేశాడు.

ఈవిధంగా కృష్ణుడు కౌరవ పాండవులమధ్య సంధి కుదిర్చేందుకు సామ, దాన, భేదోపాయాలను ప్రయోగించాడు. చిట్టచివరిగా కౌరవులకు యుద్ధం అనివార్యమని తేల్చిచెప్పాడు. కౌరవ పాండవులమధ్య సంధి కుదర్చడంలో కృష్ణుడు చేసిన ప్రయత్నాలు విఫలంకావడంతో కురుక్షేత్రయుద్ధం అనివార్యమైంది. పాండవులు కలహకారకులు కారని ప్రపంచాన్ని విశ్వసింపచేసి, రాజుల్లో ప్రజల్లో మంచి అభిప్రాయాన్ని కలిగించాడు.

ద్రుపద పురోహితుని మాటల కాఠిన్యానికి, కృష్ణుని మాటల కాఠిన్యానికి, భేదంలేదు. కాకపోతే కృష్ణుడు తనకున్న ప్రాచుర్య ప్రభావాలతో ఎక్కువ సమయాన్ని కురురాజు కొలువులో వినియోగించుకోవడం జరిగింది. సంధిపొసగకూడదనే కృష్ణుని ఆంతర్యం. కాని చూచేవారికి సంధిపొసగడానికి ఎంతగానో కృషి చేసినట్లు కనిపిస్తుంది.

కృష్ణ ద్రుపద పురోహితుల్లో చిత్తశుద్ధి లేనికారణంగా సంధి పొసగలేదు. ఒకవేళ బలరాముడు చెప్పినవిధంగా దూతలు ప్రవర్తించినప్పటికి ఇక్కడ సంధి పొసగియుండెడిది కాదేమో అనిపిస్తున్నది.

దూత పరరాజు కొలువులో వ్యవహరించవలసిన తీరులు నయవినయాలు, ఎదుటివారు నొచ్చుకొనని విధంగా మాట్లాడటం సంజయుని సొత్తుగా కనిపిస్తుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కృష్ణ ద్రుపద పురోహితులు తత్భిన్నంగా ప్రవర్తించటం గమనింపతగింది కనుక ముగ్గురి దౌత్యాలలో సంజయుని దౌత్యం విశిష్టమైందిగా కనిపిస్తున్నది.

పాండవుల దూతయైన ద్రుపదపురోహితుని ధృతరాష్ట్ర, భీష్మ, విదురులు గౌరవించారు. పాండవరాయబారియైన శ్రీకృష్ణుడు మాట్లాడుతుండగా దుర్యోధనుడు సభామండపాన్ని వదిలివెళ్ళడంద్వారా శ్రీకృష్ణుడ్ని అవమానించాడు. అంతేగాక శ్రీకృష్ణుడ్ని బంధించేందుకు కూడా ప్రయత్నించాడు.

శ్రీకృష్ణుడు వచ్చినపుడు కౌరవ రాజధానియైన హస్తినాపురాన్ని అందంగా అలంకరించారు. అప్పుడు భీష్మ, దుర్యోధన, ద్రోణ, విదురాది ప్రముఖులు స్వాగతం పలికి కృష్ణుని విడిదికి సగౌరవంగా తోడ్కొని వచ్చారు. ఈసంఘటన ఆధారంగా రాయబారులకు ఆదరపూర్వకమైన స్వాగతం పలకటం ఆనాటి రాజ్య లక్షణమని తెలుస్తున్నది.

దుర్యోధనుడు శ్రీకృష్ణుని విందుకు ఆహ్వానించగా తమ లక్ష్యాన్ని విజయ వంతంగా నిర్వహించిన రాయబారులు మాత్రమే అటువంటి ఆహ్వానాన్ని మన్నించాలని కృష్ణుడు చెప్పి దుర్యోధనుని కోర్కెను తిరస్కరించాడు.

కౌరవుల రాయబారిగా పాండవుల యొద్దకు వెళ్ళి హస్తినాపట్టణానికి తిరిగి వచ్చిన సంజయునితో, ధృతరాష్ట్రుడు రాయబార విశేషాల్ని గూర్చి ప్రశ్నిస్తాడు. దానికి సంజయుడు రాయబారిగా నిర్వహించిన ముఖ్యమైన మూడు విషయాల్ని గూర్చి చెప్తాడు.

1. కౌరవుల ఉద్దేశ్యాలను పాండవులకు తెలియపరచడమేకాక, కౌరవుల వారి మిత్రరాజుల సైనికబలమెంతో పాండవులకు వెల్లడించడం 2. పాండవుల ఉద్దేశ్యాలను తెలిసికోవడం. 3. పాండవుల సైనికబలాన్ని, మిత్రబలాన్ని యుద్ధానికి వారు చేస్తున్న ప్రయత్నాలకు సంబంధించిన వివరాలను సేకరించడం. ఈప్రకారం సంజయుడు ఎంతోనేర్పుతో సామర్థ్యంతో కత్తిమీద సాములాంటి దౌత్య కార్యాన్ని నిర్వహించాడు.

ద్రుపదుడు ద్రౌపదీ స్వయంవరానంతరం మారువేషాల్లోఉన్న పాండవులను గుర్తించేందుకు తన పురోహితుడ్ని దూతగా పంపాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ద్రుపదునితో కలిసిఉన్న పాండవుల యొద్దకు ధృతరాష్ట్రుడు తనరాయబారియైన విదురుడ్నిపంపి, వానిద్వారా పాండవులను సమాధానపరచి హస్తినాపురానికి వారిని రమ్మని ఆహ్వానించాడు.

పాచికలాడేందుకు ఇంద్రప్రస్థపురానికి రమ్మని పాండవుల యొద్దకు ధృతరాష్ట్రుడు విదురుడ్ని పంపాడు.

శ్రీరాముని రాయబారిగా రాజకీయ సందేశాన్ని వినిపించేందుకు రావణుని ఆస్థానానికి అంగదుడు వెళ్ళాడు.

రావణాసురుడు రాముని రాయబారిగా వచ్చిన అంగదుని అవమానపరచి బంధించడాన్ని మనమిక్కడ గుర్తించాలి.

తాను నిర్వహిస్తున్న యజ్ఞానికి రమ్మని ఆహ్వానిస్తూ ధృతరాష్ట్రుడు రాజులందరి యొద్దకు వార్తాహరులను పంపాడు. హేమవర్మ తనతుది హెచ్చరికను తెల్పుతూ ద్రుపదునియొద్దకు దూతను పంపాడు.[31]

హేమవర్మ ద్రుపదులు వేదబ్రాహ్మణులను పరస్పరం వార్తాహరులుగా పంపుకున్నారు.

కురుక్షేత్రయుద్ధ ప్రారంభానికిముందు దుర్యోధనుడు పాండవులయొద్దకు ఉలూకుని దూతగా పంపాడు.

పైన వివరించిన విశ్లేషణవల్ల మహాభారతంలో చెప్పబడ్డ దౌత్యనీతి యొక్క సిద్ధాంతాలు వాని ఆచరణ విధానాలు మనకు అవగతమైనవి. అంతేగాక దూతలు నిర్వర్తించిన విధులను గూడా మనం గుర్తించవచ్చు.

1. సంప్రదింపుల ద్వారా అంతర్‌రాజ్య విభేదాలను పరిష్కరించి తన రాజ్య సంక్షేమాన్ని పరిరక్షించడం.

2. తనరాజ్యంపట్ల సదభిప్రాయాన్ని సృష్టించి మిత్రులను సమకూర్చడం.

3. ప్రచారం, కుట్రలు అనేవి ఆకాలంలో దౌత్యనీతిలో భాగంగా ఉండేవి.

4. దూతలు ప్రజలను ఉద్దేశించి ప్రసంగించాలి. శత్రురాజుల యొక్క ప్రధానోద్యోగులను అవినీతికి పురికొల్పి వారి మిత్రులకు వారికి మధ్య విభేదాలు సృష్టించాలి.

---

31. ఉద్యోగ.4.375;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

5. శత్రురాజులయొక్క ఉద్దేశ్యాలను అవగాహన చేసుకోవడమేగాక, వారి సైన్యం, భూభాగం, శక్తిసామర్థ్యాలు మొదలైనవాని గురించిన సమాచారాన్ని సేకరించాలి. ఇవిదూతలయొక్క విధులు.

6.3.0. సామ్రాజ్యవాదం :

రాజు ఇతర రాజుల భూభాగాన్ని, సంపదను ఆశించరాదని మహాభారతంలో కొన్ని అధ్యాయాల్లో చెప్పబడింది. పరరాజ్యాన్ని ఆక్రమించుకోవడంలో బలాన్ని వినియోగించి చూపే శ్రద్ధాసక్తులు రాజు తన ప్రజల క్షేమంపట్ల కూడా చూపాలని విదురుడు పేర్కొన్నాడు. బలహీనుడైన రాజు దుర్మార్గులను శిక్షించి సన్మార్గులను రక్షిస్తాడు. కాబట్టి బలవంతుడైనరాజు బలహీనుడైనరాజుపై దండెత్తరాదని ఆశ్రమ వాసపర్వంలో చెప్పబడింది. రాజు యుద్ధానికి దిగకుండా విజయం సాధించాలి. యుద్ధంద్వారా విజయం సాధించడం నీచమైనపని. రాజ్యాన్ని విస్తీర్ణపరచాలనే కోరిక రాజులందరికీ ఉన్న సహజమైన కాంక్ష. సామ్రాజ్యకాంక్ష రాజ్యంయొక్క విదేశీవిధానాలను అధికంగా ప్రభావితంచేస్తుంది. పరరాజ్యకాంక్ష ఆదర్శవంతులైన రాజుల్నికూడా నాశనం చేస్తుందని మహాభారతం హెచ్చరించింది.

6.3.1. రాజ్యకాంక్ష-రాజు ప్రవర్తించాల్సిన పద్ధతులు :

రాజ్యకాంక్ష కలిగిన రాజు ఏ విధంగా ప్రవర్తించాలని యుధిష్ఠిరుడు ప్రశ్నించి నపుడు భీష్ముడీవిధంగా సమాధానం చెప్పాడు.

ధర్మనిరతులైన ప్రజలను రక్షించేందుకు పరరాజ్యంపై దురాక్రమణ చేసే రాజు వానప్రస్థాశ్రమ జీవిత పుణ్యఫలాన్ని పొందేందుకు అర్హుడని శాంతి పర్వం వివరిస్తున్నది. సంపదను పొందటం, భూభాగాన్ని సంపాదించటం అనే రెండు లక్ష్యాలను సాధించడం కోసమే రాజు ఇతరరాజులపైకి దాడి చేసినప్పుడు

"అరిపయిఁ బోయి వానిపుర మగ్గలికం జెఱుపంగఁ దద్దరం
బర గుప్రజం జలంబుమెయి బాధలఁ బెట్టు టధర్మ మట్టిని
ష్ఠురత యొనర్చు టప్పటికిఁ జూడఁగ మానఁగ రాదయేని భూ
సురగృహ దేవగేహముల చూఱ నవశ్యము మాన్చు టొప్పగున్"[32]

అని చెప్పబడింది.

---

32. శాంతి. 2.424;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కురువంశ శత్రురాజులను ఓడించి వారి రాజ్యాలను పాండు మహారాజు ఆక్రమించుకొని దిగ్విజయం చేశాడు.

"శరనిధి పరివృత విశ్వం
భరఁ గలభూపతులు పాండు పతి కృతమునఁ గిం
కరులై ప్రతిసమకల్పిత
కరులై రది మొదలు గాఁగ గౌరవ్యులకున్"[33]

పరీక్షితుడు, వసుమహారాజు, ప్రతర్దనుడు, శత్రురాజులను ఓడించి వారి సంపదను, రాజ్యాలను స్వాధీనపరచుకున్నారు.

సౌవర్ణుడు, పాండురాజు, జరాసంధుడు, ధృతరాష్ట్రుడు, నహుషుడు, కర్ణుడు మొదలైన రాజులు తాము ఓడించిన రాజులనుండి సామంతులనుండి కప్పాలు కట్టించు కున్నారు.

భీమార్జున నకుల సహదేవులు పూర్వోత్తర పశ్చిమ దక్షిణదిక్కుల జయించి రాజులందరిని వశం చేసుకున్నారు. అంతేగాక వారినుండి కప్పాలు గ్రహించారు.

పాండురాజు, దుర్యోధనుడు, యుధిష్ఠిరుడు తమ సామంత రాజులపై అధికారాన్ని చలాయించడమే కాక వారినుండి విలువైన సేవలను పొందారు.

6.3.2. ఓడించిన శత్రువుపట్ల రాజెలా ప్రవర్తించాలి :

తాను ఓడించిన శత్రువులపట్ల రాజేవిధంగా ప్రవర్తించాలో మహాభారతం వివరించింది.

1. విజేత అయిన రాజు తానునూతనంగా ఆక్రమించుకున్న భూభాగాన్ని రక్షించుకుంటూ, తరిమి కొట్టబడ్డ శత్రువు అనుసరించకుండా తన సేనలను నిరోధించాలి.

"పరుల గెలిచి నిర్భయముగ
ధరణిఁ బ్రజం గాచు వెరవు ధర్మపథమునం
బరిపాలించిన వెలయుం
గురువర కృపపెంపు వదలకుము ప్రజలయెడన్"[34]

33. ఆది.5.40; 34. ఆశ్రమ. 1.75;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విజేత అయిన రాజు తాను ఓడించిన శత్రుశేషజనాన్ని దయతో చూడాలి. వారికి క్షమాభిక్ష ప్రసాదించాలి.

2. విజేత తాను జయించిన భూభాగాన్ని పరిపాలించేందుకు ఒక సమర్థుడైన వ్యక్తిని నియమించాలి. అనేక రాజ్యాలకు సంబంధించిన రాజులు కురుక్షేత్ర సంగ్రామంలో చనిపోవడంతో శత్రువుల యొక్క కుమారులనుగాని, సోదరులను గాని (వారికి కుమారులులేని పక్షంలో) మనుమలనుగాని, వివిధరాజ్యాలకు రాజులుగా నియమించాలని వ్యాసుడు యుధిష్ఠిరునకు సలహా ఇస్తాడు.

భీముడు జరాసంధుడ్ని చంపిన తర్వాత పాండవులు జరాసంధుని కుమారుడైన సహదేవుడ్ని మగధదేశానికి రాజుగా పట్టాభిషిక్తుడ్ని చేశారు. కృష్ణుడు శిశుపాలుడ్ని చంపిన తర్వాత శిశుపాలుని కుమారుడైన శంభుడ్ని చేది దేశానికి రాజుగా నియమించారు.

3. తండ్రికి కుమారునిపై కోపంవస్తే తన కుమారుడ్ని చంపకుండా మందలించినట్లు విజేతలైన రాజు తనచేత ఓడింపబడ్డ శత్రువులను లోబరచుకోవాలి. యుద్ధంలో ఓడిపోయిన శత్రువును స్వాధీనం చేసుకోవాలేగాని, చంపకూడదని శాంతి పర్వం చెప్తున్నది.

జరాసంధుడు చనిపోయిన తర్వాత....

> "జరాసంధుచేనిగృహీతు లయి యున్నపృధివీపతుల విడిపించి చెఱలు మోక్షితులైన సర్వక్షత్రియులచేత సంశుద్ధరత్నపుంజములఁ జేసి"[35]

ద్రౌపదిని బలాత్కారంగా ఎత్తుకుపోవడానికి ప్రయత్నించిన సైంధవుని ఓడించిన తర్వాత "ఓరీ! బ్రదుక వలతేని నేడు మొదలుగా నెల్లసభలయందును పాండవదాసుండ నని పలుకునది" యనిన వాఁడును దండాఘాత భయంబున "నట్ల చేయుదుననిమె;......భవదీయదాసుండయ్యెం గావున వీనిం బో విడువుం డని విడిపించె"[36]

అర్జునునిచే ఓడింపబడి అతనికి లొంగిన త్రిగర్త దేశాధీశుడు మేము నీకు దాసిసలం. మమ్ములను ఆజ్ఞాపించమని బహిరంగంగా ప్రకటించారు.

35. సభా.1.214;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4. వెన్నిచ్చి పారిపోయి, శరణాగతుడైన శత్రువునకు రాజు లొంగిపోరాదు. యుద్ధంలో ఓడిపోయిన శత్రువు తన్ను శరణు చొచ్చినపుడు రాజు అతనిని తన చిన్న కుమారుని వలె ఆదరించాలని సభాపర్వం పేర్కొంది.

6.3.3. రాజుల బిరుదులు-వైశిష్ట్యం :

రాజుల యొక్క సామ్రాజ్య వైభవాన్ని చాటేందుకు ఈక్రింది బిరుదులను గుర్తించినట్లు మహాభారతం చెప్తున్నది. 1. రాజరాజ 2. రాజేంద్ర 3. మహారాజు 4. సార్వభౌమ 5. చక్రవర్తి 6. సమ్రాట్.

భారతీయ రాజనీతి సిద్ధాంతంలో చక్రవర్తియొక్క ప్రాముఖ్యాన్ని గూర్చి వివరించబడింది.

ఇతరరాజ్యాలచేత గుర్తింపబడి, సైనికబలం కలిగిన దృఢమైన, రాజ్యాన్ని సామ్రాజ్యం అనవచ్చు. దిగ్విజయాల్ని సాధించడంవల్ల రాజసూయము, అశ్వమేధం వంటి యాగాలను నిర్వహించిన రాజ్యాన్ని సైనికంగా మిక్కిలి బలమైన రాజ్యంగా భావించవచ్చు. భారతీయచక్రవర్తి ఈక్రింది లక్ష్యాలు కలిగి ఉండేవాడు.

1. సామంతరాజులపై అధికారాన్ని చెలాయిస్తూ వారివద్దఉన్న ధనాన్ని, కప్పాన్ని-వసూలు చేయడం.

2. భూమిమీద ఆధిపత్యాన్ని, ప్రఖ్యాతిని సంపాదించడం.

3. స్వర్గంలో ఉన్నతస్థానాన్ని సాధించడం.

6.3.4. రాజులు-చక్రవర్తిత్వకాంక్ష :

ప్రాచీనకాలంలో ప్రతిదేశంలోను చాలామంది రాజులున్నప్పటికీ వారెవరూ చక్రవర్తి కాలేకపోయారని మహాభారతం చెప్తున్నది. అప్పట్లో చక్రవర్తి పదవిని సంపాదించటం చాలాకష్టం. కాని చాలామంది రాజుల్లో చక్రవర్తిపదవిని పొందాలనే ప్రాథమిక కాంక్ష మహాభారతకాలంలోని రాజకీయాల్లో సంక్షోభానికి దారితీసింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కురురాజైన పాండురాజు 'శరనిధి పరివృత విశ్వంభర గల భూపతులం'[37] దరిని జయించాడు. దీనివల్ల భారతదేశంలోని రాజులందరూ పాండురాజుయొక్క రాజకీయాధిక్యాన్ని గుర్తించారు.

పాండవులు ఇంద్రప్రస్థపురానికి వెళ్ళిన తర్వాత చాలామంది రాజులను పాదాక్రాంతం చేసుకున్నారు. యుధిష్ఠిరుడు చక్రవర్తి గౌరవాన్ని పొందడానికి మగధ రాజైన జరాసంధుడొక్కడే పాండవులకు ప్రధానశత్రువు. అంతేగాక చేదిరాజైన శిశుపాలుడు, కరూశరాజైన వక్రుడు, వంగపుండ్రదేశరాజులు అతని మద్దతుదార్లు. ప్రాగ్జ్యోతిషరాజైన భగదత్తుడు భోజరాజైన భీష్మకుడు జరాసంధునకు సహాయకారులు.

భూమిశ! హంసడిభకులు
నామగధాధీశ్వరుండు నమ్మర్వ్వురు ను
ద్దామభుజవీర్యసంపద
తో మూడుజగములు నోపుదురు సాధింపన్"[38]

అట్లే పౌండ్రుకవాసుదేవుడు, ప్రాగ్దక్షిణ దిగ్భాగముల రాజులు పురుజితుండును వానిని సేవిస్తారు. కాబట్టి అట్టి బలవంతుడైన జరాసంధుడ్ని చంపి ఉరుతర సామ్రాజ్యవైభవాన్ని పొందమని ధర్మరాజుకు కృష్ణుడు చెప్తాడు. అంతేగాక

"రక్షణంబున భగీరథుఁడు, జయంబున నయ్యౌవనాశ్వుండు నత్యుదగ్ర
బాహుబలంబున భరతుడు తపమునఁ గార్తవీర్యుండును గరముబుద్ధి
నమ్మరుత్తుండును నఖిల సామ్రాజ్యంబుఁ బడసిరి తొల్లి భూపాల యిప్పు
డిన్ని గుణంబులు నెన్నంగఁ గలవు నీకిదియేమి దుర్లభ మిద్దురాత్ము
డెంతబలియుఁడయ్యు నెంతగర్వితుఁడయ్యు
ఁదనకరోరదుష్ప్రతాపమునను

37. ఆది.5.40; 38. సభా.1.115;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విగతి విభవుఁడగు వివేక విహీనుల
కైన లక్ష్మి సుచిర మగునె యెందు"[39]

సామ్రాజ్యాన్ని స్థాపించడంలో ఐదువిధానాలను మహాభారతం పాటించినట్లు తెలుస్తున్నది.

1. భగీరథుడు తమ అధీనంలో ఉన్న సామంతరాజ్యాలను రక్షించి

2. యువనాశ్వుడనేరాజు కష్టాలను తగ్గించి

3. బలప్రయోగంతోగాని, దండయాత్రతోగాని భరతుడు రాజ్యాన్ని సంపాదించి

4. సౌమ్యమైన పరిపాలన, నైతికవ్యక్తిత్వంతో కార్తవీర్యుడు కఠోరమైన తపస్సుచేసి

5. తన అధీనంలో ఉన్న సామంతరాజ్యాల సౌభాగ్యాన్ని మరుత్తుడు బుద్ధి బలంతో సాధించి ప్రాచీనకాలంలో చక్రవర్తులయ్యారని కృష్ణుడు యుధిష్ఠిరునకు బోధించాడు. ప్రాచీన భారతావనిలో సామ్రాజ్యాన్ని ఏవిధంగా స్థాపించుకోవాలో దాని అంతర్గతమైన అభిప్రాయాన్నిగురించి పైన వివరించబడింది.

పిమ్మట పాండవులు జరాసంధుని ఎదుర్కొన్నారు. భీముడు జరాసంధుని చంపాడు. తత్ఫలితంగా భగదత్త భీష్మకులు స్వతంత్రరాజులయ్యారు. శిశుపాలుని నాయకత్వంలో చేది, కరూశరాజులు ఒక కూటమిగా నున్నారు. వంగ పుండ్రరాజులు కర్ణుని పక్షం వహించారు. పాండవులు భారతదేశంలో ప్రధాన రాజకీయాధికారులుగా అవతరించారు.

యుధిష్ఠిరుని సోదరులైన భీమార్జున నకుల సహదేవులు అనేకరాజ్యాలపై దండయాత్రసాగించి దిగ్విజయాన్ని విజయవంతంగా పూర్తిచేశారు. వారు భారతదేశంలోని రాజులందరినీ జయించి యుధిష్ఠిరుడు నిర్వహింపదలచిన రాజసూయయాగానికి వారందరిని ఆహ్వానించారు. పాండవులు నిర్వహించిన రాజసూయయాగ సందర్భంలో

39. సభా.1.121;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కృష్ణుడు శిశుపాలుని వధించాడు. రాజసూయయాగసందర్భంలో భారతదేశంలోని రాజులందరూ ధర్మరాజు యొద్దకు వచ్చి -

"జగదభినుత సామ్రాజ్యంబుతో నొప్పునీయ
త్యగణితగుణయుక్తం బైనధర్మ ప్రవృత్తిన్
మిగిలి వెలిఁగె నాజామీఢవంశంబు విద్వ
ద్గగనతపన! సర్వక్షత్త్రి వంశంబులందున్"[49]

అని అతని రాజకీయాధిక్యాన్ని అంగీకరించారు.

పిమ్మట పాండవులు కౌరవులతో జూదంలో ఓడిపోయినవారై రాజకీయ ప్రవాసానికి పంపబడ్డారు. తర్వాత కర్ణుడు అనేకమంది రాజులపై దండెత్తి వారిని ఓడించి కౌరవుల రాజకీయ నాయకత్వాన్ని స్థాపించాడు. దుర్యోధనుడు ఏకచ్ఛత్రాధిపత్యాన్ని వహించి సామంతరాజులందరినీ తన బానిసలుగా చేసుకున్నాడు. ఈ భూలోకంలో తిరుగులేని సార్వభౌమునిగా ప్రకాశించాలనే ప్రగాఢమైన కాంక్ష పాండవ కౌరవులమధ్య జరిగిన కురుక్షేత్ర సంగ్రామంలో ఉచ్ఛస్థితిని పొందింది.

సార్వభౌమత్వాన్ని పొందటానికి అశ్వమేధయాగాన్ని నిర్వహించమని యుద్ధానంతరం యుధిష్ఠిరునకు సలహాఇచ్చాడు. అప్పుడు అశ్వమేధయాగాన్ని చేయ సంకల్పించిన యుధిష్ఠిరుడు, పవిత్రమైన గుఱ్ఱాన్ని వదిలిపెట్టగా అది సంచరించిన ప్రదేశాల్లో ఎదురుతిరిగిన రాజులందరినీ అర్జునుడు ఓడించాడు. అప్పుడు భారతదేశంలో యుధిష్ఠిరుడు తిరుగులేని అధికారాన్ని సంపాదించాడు.

మహాభారతకాలంనాటి రాజకీయ సంఘటనల విశ్లేషణవల్ల రాజులకు సార్వభౌమత్వాన్ని పొందాలనే కాంక్షఉన్నట్లు తెలుస్తున్నది. బలవంతులైన రాజులు తమ రాజకీయాధిక్యాన్ని ప్రతిష్ఠింప చేసుకోవడానికి దిగ్విజయాలను నిర్వహించారు. దీనివల్ల ప్రాచీనభారతదేశంలో తరచూయుద్ధాలు సంభవించడం, తద్వారా రాజ్యాల యొక్క రాజకీయపుటెల్లలు మారటం జరిగింది.

---

49. సభా. 2.75;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

6.4.0. రాజసూయం-అశ్వమేధ-వాజపేయం యాగాల వైశిష్ట్యం

మిక్కిలి శక్తిమంతులైనరాజులు, రాజసూయ, అశ్వమేధ, వాజపేయయాగాలను నిర్వహించడం సార్వభౌమత్వగౌరవానికి లాంఛనప్రాయమైన ఆచారం. రాజకీయ, మతపరంగా ఈయాగాల లక్ష్యాలివి.

1. రాజులు తాము పొందిన అధికారాన్ని సుస్థిరం చేసుకోవడానికీ.

2. భూలోకంలో ఖ్యాతిని పొంది స్వర్గలోకంలో ఉన్నతస్థానాన్ని పొందటానికీ-ఈయాగాలు నిర్వహించారు.

రాముడు, మాంధాతృడు, శశిబిందు, సగరుడు, పృథుడు, జనమేజయుడు. బలి, పురూరవుడు, భగీరథుడు, దిలీపుడు, యయాతి, నాభాగుడు, రంతిదేవుడు, వేణుడు, భరతుడు మొదలైన రాజులు అశ్వమేధయాగాన్ని నిర్వహించారు. మాంధాతృడు, సుహోత్రుడు, రాజసూయయాగాన్ని; యయాతి, భగీరథుడు, వాజపేయ యాగాల్ని నిర్వర్తించారు. మరుత్తుడు విశ్వసృయాజ్ గాన్ని, దుర్యోధనుడు వైష్ణవ యాగాన్ని, యుధిష్ఠిరుడు రాజసూయ అశ్వమేధ యాగాల్ని నిర్వహించారు.

6.4.1. రాజసూయంవము-నిర్వహణ :

రాజసూయ యాగాన్ని గూర్చి మహాభారతంలో వర్ణించబడ్డ సందర్భాల్లో క్రతువును గురించి నిర్వహించే విధానాన్ని గురించి విపులంగా వివరించలేదు. కాని దిగ్విజయాన్ని విజయవంతంగా పూర్తిచేసిన బలవంతులైన రాజులు మాత్రమే రాజసూయయాగాన్ని చెయ్యాలని మహాభారతం చెప్తున్నది.

పాండవులు రాజసూయయాగాన్ని నిర్వహించడానికి ముఖ్యంగా జరాసంధుడు ప్రతిబంధకంగా ఉన్నాడు. భీమార్జునులు ప్రదర్శించిన శక్తియుక్తుల వల్లనే యుధిష్ఠిరుడు రాజసూయయాగాన్ని చేసే అర్హతను పొందాడని మహాభారతం స్పష్టంగా చెప్తున్నది. రాజసూయయాగం చేయడంవల్ల క్షత్రియ నాశనమే కాకుండా ప్రపంచానికే చెరుపు చెయ్యాల్సి వస్తుందని యుధిష్ఠిరునకు హెచ్చరించారు.

"అనంతవేదమూర్తులైన పైలధౌమ్యులు హోతలుగా, యాజ్ఞవల్క్యుం డధ్వర్యుండుగా, ద్వైపాయనుండు బ్రహ్మగా, సుసాముం డుద్గాతగా ....కసల జనానందకరం బయి రాజసూయం బతిరమణీయం బయిన"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"అమ్మహామఖమునం దగ్నిముఖంబున
విపులమంత్రాహుతివితతిఁ జేసి
సకలదేవతలును, సంపూర్ణ దక్షిణా దా
నోత్సవంబుల ధరణీసురులు,
సముచితసత్కారశతసహస్రంబుల
నఖిలరాజన్యులు, నభిమతాన్న
దానంబు పెంపున ధరణీజనంబులు
దద్దయుఁ దృప్తులై ధర్మచరితు
ననఘు ధర్మతనయు ననుజసమన్వితు
సంస్తుతించి రధిక సమ్మదమున
నని కురుప్రభునకు నట్లు వైశంపాయ
నోక్త మైనకథ రసోత్కటముగ"[41]

ధర్మరాజు ఆచరించిన రాజసూయ యాగాన్ని పై విధంగా భారతం వివరించింది.

రాజసూయ యాగంవల్ల కలిగే దుష్ఫలితాలను మహాభారతాధికారులు గుర్తించారని మనం ఊహించవచ్చు.

ఆ దుష్ఫలితాలేమంటే

1. దిగ్విజయంవల్ల రాజ్యాలమధ్య యుద్ధాలు సంభవించి దేశంలో రాజకీయ సంక్షోభం ఏర్పడుతుంది.

2. రాజకీయ వైషమ్యాలు, శత్రుత్వాలు ఏర్పడి శాశ్వతంగా కొనసాగుతాయి. అయినప్పటికి రాజసూయయాగ నిర్వహణవల్ల రాజుకు సార్వభౌమత్వ పదవి లభిస్తుందని మహాభారతం చెప్తున్నది.

6.4.2. అశ్వమేధయాగం-నిర్వహణ :

"అశ్వమేధయాగం చేయటంవల్ల రాజకీయాధికారం సుస్థిరమౌతుంది. అంతే గాక రాజు రాజకీయాధికారాన్ని ప్రదర్శిస్తాడు. అంటే రాజు సాహసంతోకూడి

41. సభా.1.293,294;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తలవంపులు కాని, తిరుగులేని ప్రాధాన్యాన్ని పొందాడని," ఆచార్య జూలియస్ ఎగ్గింగ్ అశ్వమేధయాగాన్ని గురించి అభిప్రాయపడ్డారు.

అశ్వమేధయాగాన్ని నిర్వహించ తలచినరాజు, దానికోసం నియమింపబడ్డ పవిత్రమైన గుఱ్ఱాన్ని వదిలిపెట్టి దాన్ని సరిగా సైనికులు రక్షించేట్లు చూడాలి. ఆ గుఱ్ఱం స్వేచ్ఛగా సంచరించేట్లు అవకాశం కల్పించాలి. లేదా రాజు ఏ దేశాల యందు తన రాజకీయాధిక్యాన్ని సుస్థిరం చెయ్యాలని కోరుకుంటాడో ఆ దేశాల్లో ఆ గుఱ్ఱం సంచరించేటట్లు చెయ్యాలి. రాజుకు అశ్వమేధయాగం చేసే తలంపు ఉన్న దానికి సూచనగా కేవలం గుఱ్ఱాన్ని వదలడంతో ఇతర రాజులను పురికొల్పినట్లవుతుంది. ఆ రాజులు తమ రాజకీయ స్వాతంత్ర్యాన్ని రక్షించుకోవాలంటే ఆ గుఱ్ఱాన్ని బంధించటానికి ప్రయత్నించాలి. లేదా తాము లొంగిపోయినట్లు గుర్తుగా ఆ గుఱ్ఱాన్ని తమ భూభాగం ద్వారా సంచరించేట్లు అనుమతించాలి. ఈ విధంగా అశ్వమేధం రాజ్యాలమధ్య యుద్ధాలను పురికొల్పుతుంది.

యుధిష్ఠిరుడు అశ్వమేధయాగాన్ని ప్రారంభించి గుఱ్ఱాన్ని వదిలిపెట్టాడు. దాన్ని రక్షించే బాధ్యత అర్జునునిపై మోపబడింది. అశ్వాన్ని యాగపశువుగా సమర్పించేముందు యుధిష్ఠిరుడు దాన్ని అలంకరించాడు.

"పాండవాగ్రజుదీక్షకు నర్హంబయిన దినంబు సంప్రాప్తంబగుటయు మౌహూర్తికదత్తశుభముహూర్తంబునం గృష్ణద్వైపాయనాదు లైనఋత్విజులు వేదవిహితవిధానమహితంబుగ నక్కురుక్షితిపతి దీక్షితుం జేసి రవ్వసుంధరావల్లభుండు సంవీతక్షౌమకృష్ణాజినుండును దండపాణియు నయి ఋత్విగ్గణంబులు బలయంబరమ సంయమి పరివృతప్రజాపతి ప్రఖ్యుండును కనత్కాంచనాభరణభూషితుండు నయి బహుళప్రభలు నిగుడ సందీప్తపావకసన్నిభుండును నగుచు వెలింగెఁ దత్తుల్యాకల్పనంబున ఋత్విగ్జన సమాజంబునుం దేజరిల్లె నావేదవ్యాస మహామునిచేత శాస్త్రోక్తప్రకారంబున ముక్తంబయి హయోత్తమంబు వెడలె"[42] తాను తలపెట్టిన అశ్వమేధయాగానికి రాజులనందరినీ ఆహ్వానించమని యుధిష్ఠిరుడు అర్జునుడ్ని ఆదేశించాడు. యుధిష్ఠిరుడు వదిలిన గుఱ్ఱం అనేక రాజ్యాలగుండా పయనించింది. అప్పుడు ఆ గుఱ్ఱాన్ని అడ్డగించిన రాజు లందరినీ అర్జునుడు ఓడించాడు. అర్జునుని రక్షణలో ఆ గుఱ్ఱం తిరిగి హస్తినాపురానికి వచ్చింది. అప్పుడు

42. అశ్వమేధ.4.2;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"విను మింద్రతురగసమభే
లనమున నవ్వాజి జనములకు నెల్లను లో
చనపర్వ మయ్యె వారివ
దనముల సంతోషమధురతరభాషణముల్"[43]

యుధిష్ఠిరుడు నిర్వహించిన అశ్వమేధయాగానికి జంబూద్వీపంలోనున్న రాజులు, రాజ వంశస్థులు వచ్చారు. బృహస్పతివంటి యాజ్ఞికులు క్రమయుక్తంగా క్రియలన్నీ సాగించారు. ఏస్ఖలితమూ లేకుండా, అపహూతమన్నది చొరకుండా చక్కగా జరిగింది యజ్ఞం. సావధానులై యజ్ఞక్రియలన్నీ పండిత సమ్మతంగా జరిపించారు ఋత్విజులు.

బంగారు ఇటుకలు పేర్చి, పద్దెనిమిదిచేతుల గరుడపక్షిరూపం లెక్కతో చేసి పూజించారు. మహనీయమైన యూపక్రియా ప్రదేశంలో ఆరు చంద్రకర్రలు, ఆరు మోదుగు కర్రలు, రెండు దేవదారుకర్రలు, ఒక విరుగుడు కర్ర, ఈ విధంగా ఇరవైయొక్క యూపాల, శోభకు మరికొన్ని బంగారు యూపాలు, శాస్త్రప్రకారం యాజకులు నిలిపారు. వానిలో నాల్గుకాళ్ళ జంతువుల్ని, పక్షుల్ని, జలచరాల్ని విధియుక్తంగా సంయోజించారు. ఆ ప్రకారం మూడు వందల పశువులు ఆ మహా యజ్ఞానికి అవసరమైనాయి. వాటిని యూపస్తంభానికి కట్టిన గుఱ్ఱంచుట్టూ నిల్పడంతో దక్షయజ్ఞం వలె సుందరంగా కన్పించింది. సమస్తమైన పశువులను వినియోగించి, యజ్ఞకర్మలో గుఱ్ఱాన్ని చంపినపుడు ఋత్విజులు ద్రౌపదిని తీసికొని వచ్చారు. గుఱ్ఱం అవయవాల మాంసం ఆయాదేవతలకు ఆహూతులిచ్చినపుడు ద్రౌపదీదేవి నిజహస్తాలతో చెయ్యదగిన పనులు ఆమెచేత చేయించారు. అనంతరం గుఱ్ఱం వప హోమపు సమయంలో ఆవాసచూసి ధర్మరాజు తమ్ములతో పరమానందం పొందాడు. మిగిలిన గుఱ్ఱపు అవయవాల్ని తగినవిధంగా యాజకులు వ్రేల్చారు.

అవిధంగా ధర్మరాజు అశ్వమేధం అఖిలలోకహితంగా నిర్వహించాడు. వ్యాసుడు ధర్మరాజును ఆశీర్వదించాడు. సదస్యులకు ధర్మరాజు భక్తిపూర్వకంగా కోటివేల నిష్కాలు ఇచ్చాడు. ఆ యజ్ఞంలో వివిధభోజనపదార్థాలతో తృప్తిపడకుండా వెళ్ళినవాడు ఒక్కడూ లేడు ధనధాన్యాలు, వస్త్రాలు పుచ్చుకొని దారిద్ర్యంతో

43. అశ్వమేధ.4.159;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉన్నవాడు ఒక్కడూలేడు. కోరినవస్తువు దొరకలేదని అసంతృప్తితో వెళ్ళినవాడు ఒక్కడూలేడు. 'తినండి', 'కట్టండి', 'ఇష్టంవచ్చిన వస్తువులు తీసుకోండి', దురవస్థ తొలగించుకోండి' అని భీముడు పలికేవాడు.

బంగారంతో చేసిన యజ్ఞశాల, యూపాలు, తోరణాలు, దండలు, శయ్యలు ఆసనాలు, అన్నీ బ్రాహ్మణులకు ధర్మరాజు పంచిపెట్టాడు. అంతేకాదు. రాజులకు, వైశ్యులకు, శూద్రులకు, అన్యజాతులకు, మ్లేచ్ఛులకు ఎనలేని ధనాన్ని బంగారాన్ని దానంచేశాడు. యావన్మందీ పరితృప్తులయ్యారు. ఈప్రకారం ధర్మరాజు దానంలో రెండవమరుత్తుడనిపించుకున్నాడు.[44]

6.4.3. వైష్ణవయాగం :

దుర్యోధనుడు పట్టణసమీపంలోనే ఒక పుణ్యస్థలంలో ఎంతో అందంగా యజ్ఞశాలలు తయారుచేయించాడు. యజ్ఞానికి అవసరమైన వస్తుసామాగ్రిని సిద్ధం చేయించారు. ఉత్తములయిన బ్రాహ్మణుల సహాయంతో యజ్ఞదీక్ష ఆరంభించాడు.

భూమండలంలోని రాజులు యావన్మందినీ ఆహ్వానిస్తూ దూతల్నిపంపాడు. వచ్చినవాళ్ళందరికి తగిన సత్కారాలు జరపటానికి పాత్రోచితంగా దానాలు ఇవ్వడానికి విదురుడ్ని నియమించాడు. వైష్ణవ యజ్ఞం అనుకున్నముహూర్తంలో ఆరంభమైంది. వచ్చిన వాళ్ళందరికి లేదనకుండా అన్నసంతర్పణ జరిగింది. యోగ్యులకు సంభావన లిచ్చారు. కోరిన వస్త్రాలు నగలు అందుకుని బ్రాహ్మణులు ఆశీర్వదించారు. ఎప్పుడు జరగాల్సిన పనులు అప్పుడు ముహూర్తం తప్పకుండా జరిగాయి. యజ్ఞం శాస్త్రప్రకారంగా నిర్విఘ్నంగా పరిసమాప్తమైంది. అవభృథ స్నానం చేసి అసంఖ్యాకమైన బంగారం రత్నాలు దుర్యోధనుడు బ్రాహ్మణులకిచ్చి పూజించాడు.

ప్రాచీనభారతదేశంలో అశ్వమేధ రాజసూయయాగాలాచరించిన ప్రదేశాలు వివిధరాజ్యాలలోని రాజులు కలిసికొనేందుకు సమావేశ వేదికలవుతున్నాయని డా॥ హెచ్.ఛటర్జి అన్నారు.[45]

---

44. అశ్వమేధ.4.176-190:
45. International Law and Interstate Relations in Ancient India.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉపయుక్త గ్రంథాలు
(BIBLIOGRAPHY)

1. SANSKRIT

Agni Purana : Venkateswara Press, Bombay.

Artha Sastra of Kautilya : Ed. R. Shama Shastry, Government Branch Press, Mysore, 1919.

Asvalayana Grhya Sutra : Ed. A.F. Stenjlar, Lipzig, 1864.

Bhagavadgita : Ed. & Trans, Sir S. Radha Krishnan, Ruskin House, Museum Street, London, 1953.

Gautama Dharma Sutra : Ed. L. Srinivasacharya, Mysore, 1917.

Kamandakiya Nitisara : Ed. J.P. Misra Venkateswara Press, Bombay, V.S.

Kamandaka Nitisara : Anandasram Series, No. 136; 1958.

Manu Smruti : with Kulluka's Commentary Manavartha muktavali, Ed. N.R. Acharya, Bombay, 1946.

Mahabharata : Vol. 10. Geeta Press, Gorakhpur, 1956-59.

Rajadharma Prakasa : Ed. V.S.S. Agnihotri Sangamanera, 1930.

Rugveda Samhita : Ed. Max Muller, London, 1890-92

Sukra Niti Sara : Ed. & Trans. G.P. Shastry, Hindu Jagat Karyalaya, Shamli, Muzaffar Nagar, V.S- 1898.

Vishnu Purana : Translated by H.H. Wilson, London, 1864-79.

Yajnavalkya Smruti : Ed. J.R. Gharpure, Bombay, 1914.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2. తెలుగు

అప్పలస్వామి, పురిపండా : వ్యావహారికాంధ్రమహాభారతం, 8 సంపుటములు, ప్రాచీన గ్రంథావళి, సరస్వతీపవర్ ప్రెస్, రాజమహేంద్రవరం. 1959-63.

ఇందిరారాణి, ఏ : ఆంధ్రమహాభారతం-ధర్మస్వరూపం, సిద్ధాంతగ్రంథం, శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి, 1983, అముద్రితము.

గోపాలకృష్ణమూర్తి, నందుల : ఆంధ్రమహాభారతం. ఔపదేశిక ప్రతిపత్తి, శ్రీపతి ప్రెస్, కాకినాడ, 1982.

బసవయ్య, వి : కవిత్రయభారతంలో శ్రీకృష్ణపాత్ర, అముద్రిత సిద్ధాంతగ్రంథం; నాగార్జున విశ్వవిద్యాలయం, 1983.

మృత్యుంజయరావు, జొన్నలగడ్డ : వ్యాసభారతము-నన్నయ పరిష్కారము, బి.వి. అండ్ కో ప్రెస్, త్యాగరాజనగర్, రాజమహేంద్రవరం, 1979

లలితకుమారి, జి : తిక్కన ఉద్యోగపర్వం-రాజనీతి అముద్రిత యం ఫిల్ గ్రంథం, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాదు, 1979

లక్ష్మీకాంతమ్మ, ఊటుకూరి : కృష్ణరాయాంధ్రసాహిత్య విజ్ఞానసర్వస్వము; విజయలక్ష్మీపురం, బాపట్ల, 1973.

లక్ష్మీనారాయణరావు, భూపతి : భారతము-తిక్కనరచన, సరస్వతీపవర్ ప్రెస్, రాజమహేంద్రవరం, 1949.

లక్ష్మీరంజనం, ఖండవల్లి : లక్ష్మీరంజన వ్యాసావళి, షష్టిపూర్తి మహోత్సవసంఘం హైదరాబాదు, 1968.

: (సం)ఆంధ్రమహాభారతము, 8సంపుటములు, [సంశోధిత ముద్రణము] తెలుగుశాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాదు, 1972.

వెంకటరంగయ్య, మామిడిపూడి : కౌటిల్యుని అర్థశాస్త్రము, ఆంధ్రాయూనివర్సిటీ ప్రెస్, వాల్తేరు, 1981.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వెంకటసుబ్బయ్య, అప్పజోడు : మహాభారతం-మానవస్వభావ చిత్రణ, లెక్చరర్ సిల్వర్ జూబ్లీ కళాశాల, కర్నూలు, 1979.
భారతం-సజీవశిల్పాలు, 1985.

వెంకటరామకోటిశాస్త్రి, కేతవరపు : తిక్కన కావ్యశిల్పము, విద్యారణ్యపురి, వరంగల్లు-1, 1973.

వ్యాసమూర్తి, కాశూరి : తిక్కనకళాసామ్రాజ్యము, ఉద్యోగపర్వం, శ్రీరామానుజ విలాస పవర్ ప్రింటింగు వర్క్సు, విజయనగరం, 1955

శేషాచార్యులు, గట్టుపల్లి : శ్రీమదాంధ్రమహాభారతరత్నములు, శశిరేఖాముద్రాక్షరశాల, చెన్నపురి, 1911.

సత్యనారాయణ, విశ్వనాథ : ఆంధ్రమహాభారతోపన్యాసములు, ఆంధ్రసారస్వత పరిషత్తు హైదరాబాదు, 1956.

సుమతీనరేంద్ర, పి : తిక్కనచేసిన మార్పులు-ఔచిత్యపు తీర్పులు, (విరాటోద్యోగ పర్వములు) బాలకృష్ణభారతి, విజ్ఞానపురి, హైదరాబాదు, 1982.

మాసపత్రికలు-వ్యాసాలు :

భారతి : 1. ఆంధ్రభారతమునందలి రాజ్యపద్ధతి, తనికెళ్ళ లక్ష్మీ నరసింహం,- జులై, 1925.

2. రాజ్యపాలనము-కౌటిల్యనీతి, కిరీటిరావు, జె. మార్చి, 1951

3. ప్రాచీనభారతము-సైనికవ్యవస్థ; సుబ్రహ్మణ్యశర్మ, పురాణం, నవంబరు, 1961.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3. ENGLISH

Alyangar, K.V.R. : Rajadharma, Adayar Library, Adayar, 1941.

Bandopadhyaya, N.C. : Development of Hindu Polity and Political Theories, Pt. I, 15, College Square, Calcutta.

Banerjee, R.D. : Prehistoric, Ancient and Hindu India, Blackie & Son Ltd., Bombay (N.D.)

Basham, A.L. : The Wonder that was India, Sidgwick and Jackson, London, 1954.

Beni Prasad : The Theory of Government in Ancient India, The Indian Press Ltd, Allahabad, 1927.

Bhandarkar, D.R. : Som Aspects of Ancient Indian Polity, Banaras Hindu University, 1929.

Chakravarty, P.C. : The Art of war in Ancient India, University of Dacca, 1941.

Chatterjee, H.L. : International Law and Interstate Relations in Ancient India, Banchharam Akrur Lane, Calcutta, 1958.

Date, G.T. : The Art of war in Ancient India, Oxford University Press, 1929.

Gandhi, M.K. : Hindu Dharma, Navajivan Press, Ahmadabad, 1950.

Ghoshal, U.N. : A History of Hindu Political Theories, Oxford University Press, 1923.

Hopkins, E.W. : Epic Mythology, Strassburg, 1915.
The great Epic of India, New Havan, 1913.
Ethics of India, New Haven, 1924.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

Jayaswal, K.P. : Hindu Polity, Calcutta, 1924.

J. A. O. S. : Journal of the American Oriental Society, Vol XIII.

Kane, P.V. : History of Dharma Sastra, Vols. 2 and 3, Bhandarkar Oriental Research Institute, Poona, 1941, 1946.

Law, N.N. : Aspects of Ancient Indian Polity, Clarendon Press, Oxford, 1921.

Macdonell, A.A. : History of Sanskrit Literature, William Heine Mann Ltd., London, 1928.

Manorama Jaohari : Politics and Ethics in Ancient India, Bharatiya Vidya Prakashan, Varanasi, 1968.

Radhakrishnan, Sir, S. : Indian Philosophy, 2 Vols, George Allen and Unwin Ltd., London, 1929, 1931.

Raghavan, V. : The Indian Heritage, Indian Institute of Culture, Bangalore, 1956.

Rao, N.J. : Age of the Mahabharata war, Bezawada, 1931.

Shama Sastry, R. : Evolution of Indian Polity, University of Calcutta, 1920.

Sinha, H.N. : Sovereignty in Ancient India, Luzac & Co., 46 great Russeu Street. London, 1938.

Venkateswarlu, K. : Political Philosophy of the Mahabha, rata, Unpublished thesis of Andhra University, Waltair, 1965.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గమనిక

ఎంతజాగరూకత వహించినను, అచ్చుతప్పులు తప్పలేదు. సవరించినవి కాక న–వ లను, ప-వ లను, స-న లను, స-ప లను సవరించుకొని పఠింప మనవి.

పుట	పంక్తి	ఉన్నది	ఉండవలసినది.
4	11	గాడాంధ్రులు	గౌడాంధ్రులు
5	2	అనుకరపార్థం	అనుకంపార్థం
5	12	సితం	స్థితం
6	23	లేని	లేక
6	24	అక	అని
7	10	నీజి	నీతి
8	6	వతు	వత్తు
16	13	పరిమాణ	పరిణామ
18	3	వాగానం	వాగ్దానం
19	5	ధర్మాతులు	ధర్మాత్ములు
22	25	బలవంకుడిదే	బలవంతుడిదే
30	7	సూచించడ్నం	సూచించడం

31వ పేజీనుండి 57వ పేజీవరకు శీర్షికలో [రాజ్యావిర్భావం] అని ఉన్నచోట [రాజ్యస్వభావం] అని ఉండాలి.

34	13	మంత్రగాన్ని	మంత్రాంగాన్ని
36	13	మెలఁవాఁడును	మెలఁగువాఁడును
37	10	నొనసరించితె	నొనరించితె
39	17	రాష్ట్రాని	రాష్ట్రాన్ని
46	12	పట	పట్ల
49	5	ప్రశ్నగు	ప్రశ్నకు
61	1	మహర్షు	మహర్షులు
64	6	ధర్మమున	ధర్మమునన
64	17	స్వాభౌముడు	సార్వభౌముడు
65	2	మూడజది	మూడవది

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

72	4	మడడమే	మవడమే
73	8	వైతాళిక్నాది	వైతాళికాది
74	11	నియోంగిచాలి	నియోగించాలి
79	25	1.2.3	2.2.3
84	21	2.0.7	2.2.7
89	13	2.3.4	2.3.2
101	24	విష్ణంశ	విష్ణ్వంశ
102	3	2.4.5	2.4.4
119	5	పేవలను	సేవలను
119	17	యవనాశ్యుడుపత్యము	యవనాశ్యుడపత్యము
123	8	5.2.7	—
123	1[illegible]	5.3.0	3.3.0
124	6	2.3.1	3.3.1
133	16	3.0.0	3.4.4
136	20	విడని	విడిచి
136	20	సాబలు	సౌబలు
139	6	3.4.9	—
157	24	—	4.1.11 బ్రాహ్మణ-క్షత్రియుల సంబంధాలు
160	13	ధారం	భారం
184	9	6.1.2	5.1.2
185	25	యపాన్నృత	యపావృత
211	8	6.2 8	5.2.8
212	11	డుచిజాం	రుచిజాం
220	13	చర	చర్చ
272	19	దావది	ద్రౌపది
277	12	విశ్వస్సృయాజ్ గాన్ని	విశ్వసృజ్ యాగాన్ని
277	25	కసం	సకల

6873

पुस्तकालय गुरुकुल कांगड़ी विश्वविद्यालय

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"Forwarded Free of Cost, and with the Complements of The Department of Education, Government of India, New Delhi."

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

GURU... KANGRI LIBRARY
Acc...on
Cla...
Cat ...
Tag etc
Checked
Any Othe...

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

KAVITRAYA BHARATAMU-RAJANEETI.

by

Dr. N. ANANTHA RAMA SASTRY

Price 50/-

జననము : ప్రమాదినామ సంవత్సర కార్తీక శుద్ధ పౌర్ణమి ఆదివారము

ఉద్యోగము : రీడర్, తెలుగు శాఖ, నాగార్జున విశ్వవిద్యాలయం, నాగార్జుననగరం.

రచనలు : 1. శ్రీనాథ భాషాపరిశీలన (స్వర్ణపతక బహూకృతినందిన సిద్ధాంత గ్రంథము)

2. వ్యాసపూర్ణిమ (సాహిత్య వ్యాసములు)

3. సంస్కృత వ్యాసమంజరి (సంకలన గ్రంథము)

ARUNA PUBLICATIONS

B 1-82 Pattabhipuram, GUNTUR-522 006.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar